ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
గుంటూరు
శనివారం 6 జనవరి 2018 | 20 | ★★★★★★★



## వైభవంగా మంగళ కలశ శోభాయాత్ర

అఖిల విశ్వగాయత్రి పరివార్ ఆధ్వర్యంలో జరగనున్న అశ్వమేధ గాయత్రి మహాయజ్ఞం సందర్భంగా శుక్రవారం మంగళగిరి పట్టణంలో వైభవంగా మంగళ కలశ శోభా యాత్ర నిర్వహించారు. మంగళగిరి దేవస్థానం నుంచి యజ్ఞ ప్రాంగణం ఎన్ఆర్ఐ వరకు యాత్ర సాగింది. 8



ప్రకృతి సేద్యానికి
## శాస్త్రీయత

- ఇది సైన్స్‌లో భాగమే...
- మెరుగైన సమాజం కోసం కలిసి రావాలి
- శిక్షణ తరగతుల్లో సుభాష్ పాలేకర్

7

# రహదా'రులు'

అధ్వాన రోడ్లపై అవస్థల ప్రయాణం ◆ భయంగొల్పుతున్న గ్రామీణ రహదారులు
గోతులతో ప్రమాదాలకు నెలవుగా మారిన వైనం ◆ మూణ్ణాళ్ల ముచ్చటగా మరమ్మతులు

రహదారులతోనే అభివృద్ధి సాధ్యం. కాని అభివృద్ధి వద్దు రాకపోకలు సాగించేందుకు అనువుగా రోడ్లు ఉంటే చాలు అని గ్రామీణులు విన్నవించుకుంటున్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. జిల్లాలో ప్రధాన గ్రామాలకు వెళ్లే రహదారులు గుంతలతో నిండి అధ్వానంగా ఉంటున్నాయి. రాళ్లు తేలిన రోడ్లపై ప్రయాణం ప్రమాదకరంగా ఉంటుంది. వర్షాలు పడిన సందర్భాల్లోనూ, రాత్రుళ్లు అధికంగా ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. తూతూమంత్రంగా మరమ్మతులు నిర్వహించే అధికారులు, కాంట్రాక్టర్లు జేబులు నింపుకుంటుండగా ప్రజలు ఈ రోడ్లపై రాకపోకలు సాగిస్తూ ప్రమాదాలు కొని తెచ్చుకుంటున్నారు.




● తాడేపల్లి పరిధిలో గ్రామీణ రోడ్ల పరిస్థితి ఇది..



● పెదకూరపాడు: అధ్వానంగా లగడపాడు వెళ్లే రోడ్డు

20లో..

### నరకం చూపుతున్న రోడ్లు

"గోతులు పడినచోట అతుకులు వేయక పోవటంతో వాహనాల కమాన్ కట్టలు విరుగుతున్నాయని వాహనచోదకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాళ్లు తేలిన రోడ్లపై వాహనచోదకులు నరకయాతన పడుతున్నా.. ఎవరూ పట్టించుకోవడంలేదు."



కిడ్నీ ఉదంతంపై
## సందేహాలెన్నో?

- ◆ ధ్రువపత్రాలు జారీ చేసిన అధికారుల హడావుడి
- ◆ పోలీసుల అదుపులో ఒకరు.. మరొకరి కోసం గాలింపు
- ◆ అక్టోబరులో వెలుగుచూసినా ముందుకు సాగని దర్యాప్తు

- మొదటిపేజీ

## తూలుతూ.. తోలొచ్చు

- మద్యం తాగే డ్రైవర్లపై ఆర్టీసీ కరుణ
- బ్రీత్ ఎనలైజర్‌లో 29 పాయింట్లున్నా ఓకేనట
- మారిన నిబంధనలతో ఊతం
- యాజమాన్యం నిర్ణయంపై ప్రయాణికుల్లో ఆందోళన

20లో..



**నాటక రంగంతో సమాజంలో గుర్తింపు**
- పురస్కార గ్రహీత పాటిబండ్ల ఆనందరావు 19

**నిస్వార్థసేవ చేయాలంటే ప్రభుత్వ ఉద్యోగాల్ని ఎంచుకోండి**
- ఏపీపీఎస్సీ చైర్మన్ డాక్టర్ పిన్నమనేని ఉదయభాస్కర్ 6

**అంతర్ జిల్లా దొంగల అరెస్టు**
- రూ.రెండున్నర లక్షల సొత్తు స్వాధీనం 3

మన హాస్పటల్ స్పెషాలిటీ





# హెచ్ఐవీ బాధితులకు.. భరోసా

- గుంటూరు ఏఆర్‌టీ సెంటర్‌లో చక్కటి సేవలు
- ఫస్ట్‌లైన్‌తోపాటు సెకండ్, థర్డ్‌లైన్ చికిత్సలు
- చికిత్సలతోపాటు రూ.వెయ్యి ఫింఛన్ కూడా

**గుంటూరు ప్రభుత్వ సమగ్రాస్పత్రి ఆవరణలోని ఎయిడ్స్ చికిత్స కేంద్రం 'ఏఆర్‌టీ ప్లస్ సెంటర్' బాధితులకు చక్కటి వైద్యసేవలు అందిస్తోంది. ఈ సెంటర్‌లో సుమారు ఆరు వేల మంది ఎయిడ్స్‌తో జీవించేవారు యాంటీ రెట్రోవైల్ థెరపీ చికిత్సలు పొందుతున్నారు. జిల్లా మొత్తానికి ఇది ఏఆర్‌టీ ప్లస్ థెరపీ సెంటర్‌గా సేవలు అందిస్తోంది. ఫస్ట్ లైన్ ఏఆర్‌టీ మందులు విఫలమైన రోగులకు ఈ కేంద్రంలో సెకండ్ లైన్‌థెరపీ చికిత్సలు ప్రారంభిస్తారు. ఇవి కూడా విఫలమైన రోగులకు థర్డ్ లైన్ ఏఆర్‌టీ థెరపీకి సిఫార్సు చేస్తారు.**

గుంటూరు (మెడికల్), జనవరి 5 : గుంటూరు జీజీహెచ్‌లో 15 ఏళ్ల కిందట ప్రారంభించిన ఈ ఎయిడ్స్ చికిత్స కేంద్రం బాధితుల సేవలో తనవంతు పాత్ర పోషిస్తోంది. హెచ్ఐవీ పాజిటివ్ వ్యక్తులు ఇక్కడ వైద్యచికిత్సలతో చక్కటి ఆరోగ్యం సంతరించుకొంటున్నారు. తద్వారా వీరు సాధారణ జనజీవన స్రవంతిలో కలిసిపోయి తమ దైనందిత కార్యక్రమాలు చేసుకొనేందుకు భరోసా కల్పిస్తోంది. గతంలో సీడీ-4 కౌంట్ 400 కంటే తక్కువగా ఉండే వారికి ఎయిడ్స్ చికిత్సలు ప్రారంభించేవారు. మారిన మార్గదర్శకాలతో నేడు హెచ్ఐవీ పాజిటివ్ అని తెలియగానే వెంటనే ఏఆర్‌టీ థెరపీ ప్రారంభిస్తున్నారు. దీనివల్ల బాధితులు శారీరకంగా బలహీనంగా మారక ముందే వైద్యచికిత్సలు లభిస్తున్నాయి. ఫలితంగా బాధితులు మందులు వాడుతూ ఆరోగ్యంగా తమ దైనందిన కార్యక్రమాల్లో పాల్గొనవచ్చని వైద్యవర్గాలు చెబుతున్నాయి.

## రక్తపరీక్షలు.. వెంటనే ఫలితాలు

ప్రభుత్వాస్పత్రిలో ఓపీ విభాగంలోని 11వ నెంబరు వార్డులో (వాలంటరీ కౌన్సెలింగ్ అండ్ టెస్టింగ్ సెంటర్) హెచ్ఐవీ/ఎయిడ్స్ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తారు. పరీక్షలు చేసిన రోజే పరీక్ష నివేదికలు అందజేస్తారు. వ్యక్తికి హెచ్ఐవీ సోకినట్లు నిర్ధారణ అయితే వెంటనే ఏఆర్‌టీ చికిత్సల కోసం ఎయిడ్స్ చికిత్స కేంద్రానికి సిఫార్సుచేస్తారు. ఈ కేంద్రంలో ముందుగా బాధితులకు రిజిస్ట్రేషన్



జీజీహెచ్‌లో చికిత్స కేంద్రం

చేస్తారు. బాధితులు తమ ధ్రువీకరణ పత్రాలు అందజేయాల్సి ఉంటుంది. ఏఆర్‌టీ చికిత్సలు ప్రారంభించడానికి ముందు బాధితులకు సీడీ-4, కిడ్నీ, లివర్ ఫంక్షన్, హెపటైటిస్-బీ,సీ వంటి ఐదు రకాల పరీక్షలు చేయిస్తారు. ఏవైనా ఇన్‌ఫెక్షన్లు ఉంటే వాటిని చికిత్స చేసి తగ్గించిన తర్వాత ఏఆర్‌టీ వైద్యం ప్రారంభిస్తారు. ఇన్‌ఫెక్షన్లను తగ్గించకుండా ఎయిడ్స్ చికిత్సలు చేస్తే ఇమ్యునో రీకాన్‌స్టిట్యూట్ ఇన్‌ఫ్లమేటరి సిండ్రోమ్ (ఐరిస్) అనే సమస్య ఏర్పడి బాధితులు అనారోగ్యానికి గురవుతారు. దీనిని నివారించేందుకు ఇతర ఇన్‌ఫెక్షన్లు లేవని నిర్ధారించాక, ఏఆర్‌టీ చికిత్స మొదలుపెడతారు. ఒకసారి ఏఆర్‌టీ చికిత్సలు ప్రారంభిస్తే జీవితాంతం వీటిని కొనసాగించాలి.

## కౌన్సెలింగ్ సేవలు ముఖ్యం...

ఎయిడ్స్ చికిత్స కేంద్రంలో సీనియర్ మెడికల్ ఆఫీసర్, ఇద్దరు మెడికల్ ఆఫీసర్లు, స్టాఫ్ నర్స్, కౌన్సెలర్లు, ల్యాబ్ టెక్నీషియన్, డేటా మేనేజర్ పని చేస్తుంటారు. ఏఆర్‌టీ చికిత్సలు ప్రారంభించేందుకు ముందు, రోగులకు, వారి కుటుంబ సభ్యులకు మూడుసార్లు కౌన్సెలింగ్ నిర్వహిస్తారు. మందులు వాడాల్సిన ఆవశ్యకత, తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరిస్తారు. చికిత్సలు మధ్యలో మానేయకుండా వాటిని కొనసాగించాల్సిన ఆవశ్యకత వివరిస్తారు. బాధితులు డిప్రెషన్‌కు గురికాకుండా నివారించేందుకు ఈ కౌన్సెలింగ్ ఉపయోగపడుతుంది. చికిత్స వాడుతున్న బాధితులకు ప్రతి ఆరు నెలలకు ఒకసారి సీడీ-4 పరీక్షలు చేస్తారు. చికిత్సలకు రోగ నిరోధక వ్యవస్థ ఏ విధంగా స్పందిస్తుందో వీటి ద్వారా తెలుస్తుంది.

## కమిటీ సూచనలు...సలహాలు !

ఎయిడ్స్ చికిత్స కేంద్రంలో ప్రతి వారం, పది రోజులకు క్లినికల్ ఎక్స్‌పర్ట్ ప్యానల్ సభ్యులు సమావేశమై అవసరమైన కేసులపై చర్చిస్తారు. ఈ కమిటీలో జనరల్ మెడిసిన్, పీడియాట్రిక్, డెర్మటాలజీ, గైనకాలజీ విభాగాలకు చెందిన వైద్యనిపుణులు ఉంటారు. ఫస్ట్ లైన్ ఏఆర్‌టీ మందులు పనిచేయని బాధితుల వివరాలను పరిశీలిస్తారు. వీరికి ప్లాస్మా వైరల్ లోడ్ తదితర పరీక్షలను పరిశీలించి అవసరమైతే సెకండ్ లైన్ ఏఆర్‌టీ థెరపీకి సిఫార్సు చేస్తారు. ప్రస్తుతం ఆరు వేల మంది ఫస్ట్‌లైన్ ఏఆర్‌టీ చికిత్సల్లో ఉండగా, 500 మంది బాధితులు సెకండ్‌లైన్ థెరపీలో ఉన్నారు. ఇవి కూడా పని చేయని బాధితులను థర్డ్ లైన్ ఏఆర్‌టీకి సిఫార్సు చేస్తారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు సంబంధించి హైదరాబాద్ లోని గాంధీ ఆసుపత్రిని నోడల్ సెంటర్‌గా ఎంపిక చేశారు. థర్డ్ లైన్ అవసరమైన రోగులను గాంధీ ఆసుపత్రికి పంపుతారు.

## 4744 మందికి పెన్షన్ సౌకర్యం...

జిల్లాలో అందుబాట్లో ఉన్న ఆరు ఎయిడ్స్ చికిత్సా కేంద్రాల్లో ఏఆర్‌టీ థెరపీ పొందుతున్న 4744 మంది ఎయిడ్స్ బాధితులకు ప్రతి నెల రూ.1000 ఫించను పొందుతున్నారు. ఏఆర్‌టీ చికిత్సలు పొందుతూ ఆరు నెలలు దాటిన వారిని ఫించను కోసం సిఫార్సు చేస్తారు. ప్రభుత్వం అందజేసే నగదుతో బలవర్ధకమైన ఆహారం తీసుకొనేందుకు బాధితులకు ఉపయోగపడుతుంది. చాలా మంది బాధితులు ప్రభుత్వాస్పత్రుల్లో ఎయిడ్స్ చికిత్సలు పొందుతున్నప్పటికీ సామాజిక వివక్ష కారణంగా ఫించను తీసుకొనేందుకు ముందుకురావడం లేదు. హెచ్ఐవీ/ఎయిడ్స్‌తో జీవించే వారికి అంత్యోదయ అన్నయోజన పథకం కార్డులు అందజేస్తున్నారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణ సదుపాయం అందిస్తున్నారు. బాధితులకు న్యాయపరమైన సాయం కోసం ఉచితంగా లాయర్ సేవలను అందిస్తున్నాయి. మహిళా శిశు సంక్షేమ శాఖ హెచ్ఐవీ పాజిటివ్ పిల్లలకు చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ నుంచి ప్రతి నెల రూ.500 చదువు కోసం అందజేస్తుంది.




## ఆందోళన కలిగిస్తున్న డ్రాపౌట్స్ సంఖ్య

- ఏఆర్‌టీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రభాకరరావు



డాక్టర్ ప్రభాకరరావు

గుంటూరు ప్రభుత్వాస్పత్రిలో ఎయిడ్స్ చికిత్సలు మధ్యలో మానేస్తున్నవారి సంఖ్య ఆందోళన కలిగిస్తోందని ఏఆర్‌టీ సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ తమలపాకుల ప్రభాకరరావు తెలిపారు. క్రమం తప్పకుండా బాధితులు ఏఆర్‌టీ చికిత్సలు వాడితే శరీరంలో హెచ్ఐవీ వైరస్ పెరగదని ఆయన వివరించారు. ప్రతిరోజూ రాత్రి ఒక ట్యాబ్లెట్ వేసుకొంటే సరిపోతుందని, చికిత్స ఇంత సులువుగా ఉన్నా పలువురు బాధితులు చికిత్సలను మధ్యలోనే మానేస్తున్నారని ఆయన వివరించారు. 30శాతం మంది బాధితులు డ్రాపౌట్స్‌గా నమోదు కావడం ఆందోళన కలిగిస్తోందన్నారు. డ్రాపౌట్ బాధితుల వివరాలను హెచ్ఐవీ పాజిటివ్ నెట్‌వర్క్ సభ్యులకు ఇచ్చి వారిని తిరిగి జీజీహెచ్‌లో చికిత్సలకు తెచ్చేలా వైద్యాధికారులు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఇందుకోసం జిల్లాలో విహాన్ అనే ప్రాజెక్ట్‌ను అమలు చేస్తున్నట్లు డాక్టర్ ప్రభాకరరావు తెలిపారు.

## చికిత్సలు మరింత సులువు!

- ఇంజెక్షన్‌ల రూపంలో ఏఆర్‌టీ మందులు
- నాలుగు వారాలకు ఒక ఇంజెక్షన్‌తో సరి



● సదస్సులో జ్ఞాపిక అందుకుంటున్న డాక్టర్ నాగేశ్వరమ్మ

ఎయిడ్స్ వైద్య చికిత్సలు మరింత సులువుగా మారనున్నాయి. ఇప్పటివరకు బాధితులకు యాంటీ రెట్రోవైరల్ థెరపీ (ఏఆర్‌టీ) మందులను ట్యాబ్లెట్ల రూపంలో చికిత్సకు వినియోగిస్తున్నారు. ఇకపై ఇవి ఇంజెక్షన్ల రూపంలో మార్కెట్‌లోకి రానున్నాయి. లాంగ్ యాక్టింగ్ ఏఆర్‌టీ ఇంజెక్షన్స్‌గా ఇవి దేశీయ ఔషధ మార్కెట్‌లోకి అడుగు పెట్టేందుకు రంగం సిద్ధమైంది. బాధితుల ఆరోగ్యస్థితిని బట్టి 4 వారాలకు /8 వారాలకు ఒక పర్యాయం ఇంజెక్షన్‌గా (ఒకేసారి రెండు ఇంజెక్షన్లు) ఇస్తారు. ప్రతిరోజూ మాత్రలు తీసుకోవాల్సిన అవసరం ఉండదు. నెలకు లేదా రెండు నెలలకు ఒకసారి ఇంజెక్షన్ తీసుకోడం ద్వారా బాధితులు పూర్తి ఆరోగ్యంగా జీవించే అవకాశం లభిస్తుంది. కొత్తగా హెచ్ఐవీ బారిన పడ్డవారికి స్టార్టింగ్ ప్యాక్ కింద ఏఆర్‌టీ ఇంజెక్షన్స్ ప్రారంభించేందుకు వైద్యవర్గాలు నిర్ణయించాయి. ప్రస్తుతం ఏఆర్‌టీ చికిత్సలు పొందుతున్న బాధితులు కూడా వైరల్ లోడ్ బాగా నియంత్రణలో ఉన్న వారికీ ఈ ఇంజెక్షన్స్‌ను ఇవ్వొచ్చని.. గుంటూరు ప్రభుత్వ సమగ్రాస్పత్రి చర్మ, సుఖవ్యాధుల వైద్య విభాగాధిపతి డాక్టర్ ఎస్.నాగేశ్వరమ్మ తెలిపారు. మరో ఆరు నెలల్లో ఏఆర్‌టీ ఇంజెక్షన్లు మార్కెట్‌లోకి వస్తాయని ఆమె పేర్కొన్నారు. కోవెటా గ్రామిన్, డిల్‌ప్రివెలిన్ అనే రెండు రకాల ఏఆర్‌టీ మందులు ఇంజెక్షన్‌ల రూపంలో రానున్నట్లు చెప్పారు. 'హెచ్‌పీటీఎన్ 052' పేరిట ప్రపంచవ్యాప్తంగా 35 దేశాల్లో 215 ఆసుపత్రుల్లో నిర్వహించిన శాస్త్రీయ అధ్యయనంలో హెచ్ఐవీ పాజిటివ్ వ్యక్తులకు వెంటనే ఏఆర్‌టీ చికిత్సలు ప్రారంభిస్తే మెరుగైన ఫలితాలు ఉంటాయని నిర్ధారణ అయిందని డాక్టర్ నాగేశ్వరమ్మ తెలిపారు. ఈ చికిత్సలు ప్రారంభించే ముందు రోగుల్లో క్షయ, ఫంగల్ మెనింజైటిస్ వంటి జబ్బులు ఉండకూడదన్నారు. ఇవి ఉంటే వాటికి చికిత్సచేసిన తర్వాత ఏఆర్‌టీ చికిత్సలు ప్రాంభించాలని ఆమె సూచించారు. యాంటీ రెట్రోవైరల్ థెరపీ వాడుతూ వైరల్ లోడ్ తక్కువగా ఉన్న వారికి త్రీ డ్రగ్ కాంబినేషన్‌ను తగ్గించి డ్యుయల్ డ్రగ్ కాంబినేషన్‌లోకి వెళ్లవచ్చని అంతర్జాతీయ అధ్యయనాలు వెల్లడించినట్లు ఆమె తెలిపారు.

### వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నాడని...

# బావతో కలసి భర్త హత్య

**కేసు ఛేదించిన పోలీసులు ● నిందితులను పట్టించిన చెప్పు**



నిందితులతో నరసరావుపేట డీఎస్పీ నాగేశ్వరరావు, రూరల్ సీఐ శోభన్‌బాబు

నాదెండ్ల, జనవరి 5: వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్న భర్తను బావతో కలసి హత్య చేయించిన కేసును చిలకలూరిపేట రూరల్ సర్కిల్ పోలీసులు ఛేదించారు. స్థానిక రూరల్ సర్కిల్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ కేసు వివరాలను డీఎస్పీ కె నాగేశ్వరరావు వెల్లడించారు.

ఫిరంగిపురం మండలం పొనుగుబాడుకు చెందిన నలబోతు నరేంద్ర(27)కు అదే గ్రామానికి చెందిన అతడి మేనమామ కుమార్తె శ్రీవిద్యతో నాలుగేళ్ల క్రితం వివాహమైంది. నరేంద్ర పేరేచర్లలోని ఆంధ్ర షుగర్ ఫ్యాక్టరీలో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నాడు. శ్రీవిద్య నరసరావుపేటలోని ఓ ప్రైవేటు స్కూలులో పనిచేస్తోంది. పెళ్లికి ముందే ఆమెకు ప్రకాశం జిల్లా కురిచేడు మండలం ఆవులమంద గ్రామానికి చెందిన తన అక్క భర్త గొట్టిపాటి వీరయ్య చౌదరితో వివాహేతర సంబంధం ఉంది. వీరయ్య చౌదరి ప్రస్తుతం నరసరావుపేటలో నివాసం ఉంటున్నాడు. శ్రీవిద్య వివాహం తరువాత కూడా వివాహేతర సంబంధం కొనసాగించింది. భర్త నరేంద్ర తమ సంబంధానికి అడ్డుగా ఉండటంతో శ్రీవిద్య వీరయ్య చౌదరితో కలసి అతడిని అంతమొందించేందుకు పథకం రచించింది. గత నెల 19వ తేదీ రాత్రి వీరయ్య చౌదరి తన స్నేహితులు గుంజి బాలరాజు, పూజల చౌడయ్యలతో కారులో బయలుదేరాడు. మద్యం తాగుదామని నరేంద్రకు మాయ మాటలు చెప్పి కారులో ఎక్కించుకున్నారు. గుంటూరు - కర్నూలు రోడ్డులో కొత్తపాలెం దాటిన తర్వాత మార్కాపురం రోడ్డులో మద్యం తాగేందుకు వీరు ఉపక్రమించారు. వీరయ్య చౌదరి సైనేడ్ కలిపిన మద్యాన్ని నరేంద్రకు ఇవ్వడంతో అది తాగి అతడు మృతిచెందాడు. నరేంద్ర మృతదేహాన్ని కారులో తీసుకెళ్లి నాదెండ్ల మండలం సాతులూరు గ్రామ పరిధిలోని కాల్వగట్టుపై పడవేశారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. మృతుడికి చెందిన ఒక చెప్పు మాత్రమే సంఘటనా స్థలంలో ఉంది. మరొక చెప్పు ఏమయి ఉంటుందనే అనుమానంతో పోలీసులు దర్యాప్తు చేపట్టి ఆ చెప్పు వీరయ్య చౌదరి కారులో ఉండడాన్ని గుర్తించారు. ఇదే కేసు ఛేదించేందుకు ఉపయోగపడిందని డీఎస్పీ వివరించారు. శ్రీవిద్య పరారీలో ఉంది. ఆమె బావ వీరయ్య చౌదరి, అతడికి సహకరించిన గుంజి బాలరాజు, పూజల చౌడయ్యలను పోలీసులు అరెస్టు చేశామన్నారు.

# రెండు ఆర్టీసీ బస్సుల ఢీ: 8 మందికి తీవ్ర గాయాలు

**• మరో 8 మందికి స్వల్ప గాయాలు • వేములూరిపాడులో ఘటన**



వేములూరిపాడులో ఢీకొన్న ఆర్టీసీ బస్సులు



108 అంబులెన్స్‌లో క్షతగాత్రులను తీసుకు వెళ్తున్న దృశ్యం

ఫిరంగిపురం/ నరసరావుపేట లీగల్ జనవరి 5: గుంటూరు - కర్నూలు రహదారిపై మండలంలోని వేములూరిపాడు గ్రామంలో శుక్రవారం మధ్యాహ్నం 1:45 గంటలకు రెండు ఆర్టీసీ బస్సులు ఎదురెదురుగా ఢీకొన్నాయి. దీంతో రెండు బస్సుల్లోని ఎనిమిది మంది ప్రయాణికులకు తీవ్ర గాయాలయ్యాయి. మరో ఎనిమిది మందికి స్వల్ప గాయాలయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం... నరసరావుపేట నుంచి ఆర్టీసీ ప్యాసెంజర్ బస్సు గుంటూరు వెళ్తూ వేములూరిపాడులో ప్రయాణికుల కోసం ఆగింది. అదే సమయంలో గుంటూరు నుంచి వినుకొండకు ఆర్టీసీ బస్సు వేగంగా వచ్చింది. ఇదిలావుంటే, నరసరావుపేట - గుంటూరు నాన్‌స్టాప్ బస్సు అతివేగంగా వస్తూ ఆగి వున్న ప్యాసింజర్ బస్సును తప్పించి ఎదురుగా వస్తున్న వినుకొండ డిపో బస్సును ఢీకొట్టింది. దీంతో రెండు బస్సుల్లోని ఎనిమిది మంది ప్రయాణికులకు తలలు, ముఖాలకు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో క్షతగాత్రుల హాహాకారాలు మిన్నంటాయి. వినుకొండ డిపో బస్సు డ్రైవర్ మస్తాన్‌వలి కాళ్ళు క్యాబిన్‌లో ఇరుక్కుపోయాయి. స్టీరింగ్ ఛాతీకి ఒత్తుకుపోవడంతో కుప్పకూలి పోయాడు.

తక్షణమే స్పందించిన గ్రామస్థులు పెద్ద సంఖ్యలో వచ్చి క్షతగాత్రులను బస్సుల నుంచి దించి సపర్యలు చేశారు. గ్రామంలోని ఆర్ఎంపీలు క్షతగాత్రులకు ప్రథమ చికిత్స చేశారు. 108 అంబులెన్స్‌లు క్షతగాత్రులను, వారి బంధువులను గుంటూరు, నరసరావుపేట ప్రభుత్వ ఆస్పత్రుల్లో చేర్చాయి. క్షతగాత్రుల్లో వినుకొండ ఆర్టీసీ బస్సు డ్రైవర్ మస్తాన్‌వలి, ప్రయాణికుల్లో మంగిలాల్ సుతార్, లక్కవద్దుల చంద్రశేఖర్, మల్లాది రమణ, మల్లాది సత్యనారాయణ, బొడపాటి ప్రకాశమ్మ, నిత్యానంద, సుహానాలు తీవ్ర గాయాల పాలయ్యారు.

### సంఘటనా స్థలాన్ని పరిశీలించిన నరసరావుపేట ఆర్టీసీ డీఎం సలాం

వేములూరిపాడులో రెండు ఆర్టీసీ బస్సులు ఢీకొని 8 మందికి తీవ్ర గాయాలైన విషయాన్ని తెలుసుకున్న నరసరావుపేట ఆర్టీసీ డీఎం సలాం సంఘటనా స్థలానికి వచ్చి సమాచారం సేకరించారు. తహసీల్దార్ జే పార్థసారథి, ఎస్ఐ ఎం ఆనంద్.. ఢీకొన్న బస్సులను పంపించి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

# అంతర్‌జిల్లాల దొంగల అరెస్టు

**• రూ.రెండున్నర లక్షల విలువైన సొత్తు స్వాధీనం**

గుంటూరు, జనవరి 5: ఇద్దరు అంతర్‌జిల్లాల దొంగలను రూరల్ సీసీఎస్ పోలీసులు అరెస్టు చేశారు. యడ్లపాడు మండలం బోయపాలెంకు చెందిన బత్తుల సాంబశివరావు, ప్రకాశం జిల్లా ఉలవపాడు మండలం కృష్ణాపురానికి చెందిన తమ్మిశెట్టి మధులను అరెస్టు చేసి వారి నుంచి రూ.రెండున్నర లక్షల విలువైన 12.5 సవర్ల బంగారు ఆభరణాలు, 700 గ్రాముల వెండిని స్వాధీనం చేసుకున్నారు. పోలీసు కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రూరల్ సీసీఎస్ అదనపు ఎస్పీ ఎం వెంకటేశ్వర్లు నిందితులను మీడియా ఎదుట హాజరుపర్చి వివరాలు వెల్లడించారు.

బత్తుల సాంబశివరావు 2009 నుంచి దొంగతనానికి పాల్పడుతున్నాడు. పల్లపు సాంబయ్య, కర్రి కిరణ్, వాడపల్లి శ్రీను, దేవరకొండ శివరామకృష్ణ, ఏల్చూరి రాఘవ, దాసు, శాంతి స్వరూప్, తదితరులు ముఠాగా ఏర్పడి రాత్రి సమయాల్లో తాళం వేసి ఉన్న ఇళ్లల్లో చోరీలకు పాల్పడుతున్నారు. ఈ ముఠా గతంలో చిలకలూరిపేట, యడ్లపాడు, దుర్గి, పెదనందిపాడు, ప్రకాశం జిల్లా అద్దంకి, మార్టూరు, దర్శి, గుంటూరు టౌన్‌తో పాటు ఖమ్మం జిల్లా మధిర, బండారుపల్లిలో చోరీలకు పాల్పడ్డారు. వీరిపై ఆయా స్టేషన్లలో 13 కేసులు ఉండగా అనేక సార్లు జైలుకు వెళ్ళి వచ్చారు.

**ఎంటెక్ చదివి నేరాల బాట...**

పట్టుబడిన ఇద్దరిలో మరో నిందితుడు తమ్మిశెట్టి మధు ఎంటెక్ పూర్తి చేశాడు. అయితే సాంబశివరావుతో పరిచయం పెంచుకుని నేరాల బాట పట్టాడు. సాంబశివరావును ద్విచక్ర వాహనంపై ఎక్కించుకుని దొంగతనం చేసే ప్రదేశానికి తీసుకెళ్ళి అక్కడ బయట బైకు వద్ద కాపలాగా ఉంటాడు. ఎవరైనా వస్తుంటే గమనించి సమాచారం అందిస్తుంటాడు. మధు ఓ కేసులో మాత్రమే నిందితుడికి సహకరించినట్లు పోలీసులు తెలిపారు.

**తీగలాగితే కదిలిన డొంక**

రూరల్ ఎస్పీ అప్పలనాయుడు ఆదేశాల మేరకు... అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇరువురిని అదుపులోకి తీసుకుని విచారించిన సీసీఎస్ పోలీసులకు తీగలాగితే డొంక కదిలినట్లు అయ్యింది. వీరిరువురు గుంటూరు, ప్రకాశం జిల్లాల పరిధిలో ఏడు నేరాలకు పాల్పడినట్లు విచారణలో తేలింది. చిలకలూరిపేట రూరల్, అద్దంకి, చీమకుర్తి, ఇంకొల్లు, మేదరమెట్ల పోలీస్‌స్టేషన్ల పరిధిలో ఐదు దొంగతనాలు, దర్శి పోలీస్‌స్టేషన్ పరిధిలో రెండు దొంగతనాలకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. వారి నుంచి రూ.రెండున్నర లక్షలు ఖరీదు చేసే సొత్తును స్వాధీనం చేసుకున్నారు.



వివరాలు వెల్లడిస్తున్న రూరల్ సీసీఎస్ అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు, ముందు కూర్చున్న నిందితులు

**అధికారులు, సిబ్బందికి రివార్డులు**

ఇద్దరు దొంగలను అరెస్టు చేసిన సీసీఎస్ పోలీసులకు రివార్డులు ఇవ్వనున్నట్లు రూరల్ సీసీఎస్ అదనపు ఎస్పీ ఎం.వెంకటేశ్వర్లు తెలిపారు. నరసరావుపేట రూరల్ ఎస్ఐ ఏవీ బ్రహ్మం, క్రైం సీఐ ఎ.శ్రీనివాసరాజు, ఎస్ఐ బి.నాగభూషణరావు, ఏఎస్ఐ ప్రభాకరరావు, హెడ్ కానిస్టేబుళ్ళు పోతురాజు, రమేష్, ఎంఆర్‌కె కిషోర్, కానిస్టేబుళ్ళు షేక్ ఆజం, షేక్ దరియా సాహెబ్, నారాయణరెడ్డి, రామకృష్ణ, కల్యాణ్, పి.శ్రీనివాసరావు, పరస శ్రీనివాసరావు, ఐటి కోర్ హెడ్ కానిస్టేబుల్ రాజకిశోర్, ఫింగర్ ప్రింట్స్ సిబ్బందిని అభినందించి వారికి రివార్డులు ఇవ్వనున్నట్లు తెలిపారు.

### రైలు కింద పడి

# గుర్తుతెలియని వ్యక్తి మృతి

పొన్నూరుటౌన్, జనవరి 5: మండలంలోని మాచవరం, చింతలపూడి గ్రామాల మధ్య గుర్తుతెలియని వ్యక్తి రైలు కిందపడి మృతిచెందిన సంఘటన శుక్రవారం వెలుగుచూసింది. రైల్వే పోలీసుల కథనం ప్రకారం... రెండు గ్రామాల మధ్య రైలు పట్టాలపై గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం ఛిద్రమై ఉంది. అతడి వయసు 45 నుంచి 50 ఏళ్లు ఉండవచ్చు. మృతుడు ముక్కుపొడుం రంగు లుంగీ, ఎరుపు చొక్కా ధరించి ఉన్నాడు. మృతుడు గుండు చేయించుకుని ఉన్నాడు. మృతుడి వివరాలు తెలిసినవారు బాపట్ల రైల్వే పోలీసులను సంప్రదించాలని సూచించారు. మృతదేహాన్ని బాపట్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## కనకదుర్గమ్మకు ప్రత్యేక పూజలు

రెంటచింతల, జనవరి 5: మండల పరిధి పాలువాయిజంక్షన్‌లోని కనకదుర్గ అమ్మవారి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు జరిగాయి. కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని అమ్మవారిని అందంగా తీర్చిదిద్దారు. పూజారి సాంబశివశాస్త్రి నేతృత్వంలో గణపతి పూజ, పుణ్యాహవచనం, నక్షత్రహారతి, లలిత సహస్రపారాయణం, దుర్గా లక్ష్మీ సరస్వతి హోమం, శ్రీ చక్ర పంచామృతాభిషేకం చేశారు.





## సంక్షిప్తం

### ముగిసిన పూర్ణాహుతి

రెంటచింతల, జనవరి 5: స్థానిక శివాలయ కల్యాణ మండపంలో 51 రోజుల నుంచి నిర్వహిస్తున్న హోమాలు శుక్రవారం ముగిశాయి. ప్రతి రోజు వేద పండితుడు జిగురు చంద్రశేఖర శర్మ నేతృత్వంలో లక్ష్మీగణపతి రుద్ర హోమం, సుదర్శన, నవగ్రహ హోమం, పురుషశ్రీసూక్త, దుర్గ సూక్త హవనములు జరిగాయి. శుక్రవారం పూర్ణాహుతి జరిపినట్లు నిర్వాహకులు తెలిపారు. మూడేళ్ల నుంచి హోమాలు చేస్తున్నామన్నారు.

### అన్నదానం

రెంటచింతలలోని శివాలయం కల్యాణ మండపంలో వివిధ మాలలు ధరించిన స్వాములకు ఏర్పాటు చేసిన అన్నదానం శుక్రవారం ముగిసినట్లు అయ్యప్ప సేవా సమితి సభ్యులు తెలిపారు. గత 12 సంవత్సరాల నుంచి నిర్వహిస్తున్న అన్నదానం నిర్విఘ్నాలు లేకుండా జరిగిపోయిందని అన్నారు. అన్నం పరబ్రహ్మ స్వరూపం అనే భావంతో ఆకలిగన్న ప్రతి ఒక్కరికి అన్నదానం చేశామని వివరించారు.

### పాల లారీ దగ్ధం

వెల్దుర్తి, జనవరి 5: మండలంలోని దావుపల్లి వద్ద పాల లారీ దగ్ధమైన సంఘటన శుక్రవారం జరిగింది. లారీలోని బ్యాటరీ వద్ద షార్ట్‌సర్క్యూట్ అవడంతో మంటలు వ్యాపించాయి. అప్రమత్తమైన డ్రైవర్ ప్రసాద్ లారీని రోడ్డు పక్కన నిలిపి కిందికి దిగేశాడు. నెల్లూరు జిల్లా కనిగిరి నుంచి నల్గొండ జిల్లా చిట్యాల మండలం గుండ్రంపల్లికి పాల ట్యాంకరుతో ఈ లారీ వెళ్తోంది. విషయం తెలుసుకున్న ఎస్ఐ శ్రీహరి సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు.

### కళాశాలలో మధ్యాహ్న భోజనం ప్రారంభం

గురజాల, జనవరి 5: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు గడిపూడి పెద చెన్నయ్య ఆధ్వర్యంలో డీఎస్పీ కెవిఎవిఎన్ ప్రసాద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చలగాని చంద్రశేఖరరెడ్డి, బంకా జయానన కుమారి, చిట్టిమాల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### మృతురాలి గుర్తింపు

దుర్గి, జనవరి 5: మండలంలోని అడిగొప్పల వద్ద డిసెంబర్ 31న జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన వృద్ధురాలిని శుక్రవారం గుర్తించారు. బొల్లాపల్లి మండలం గండిగనమలకు చెందిన వాంకడావత్ సోమీబాయిగా పోలీసులు తేల్చారు. ఆమె మృతదేహాన్ని ఇప్పటిదాకా మాచర్ల ప్రభుత్వాసుపత్రిలో భద్రపరిచారు. మృతదేహాన్ని ఆమె కుమారుడు స్వామినాయక్‌కు అప్పగించినట్లు ఎస్ఐ సుబ్బానాయుడు తెలిపారు.

# భైరవునిపాడులో పారని మురుగు

#### రోగాలబారిన పడుతున్నాం..



సైడు కాలువలు పూడిపోవడంతో దోమలు వృద్ధి చెంది రోగాల బారిన పడుతున్నాం. గృహాల్లో ఉపయోగించిన నీరు పారుదల లేక ఇంటి ముందరే నిలిచిపోతోంది. వర్షం పడినప్పుడు మురుగు నీరంతా రహదారిపై ప్రవహిస్తోంది.

**- ఆలేటి యోహాన్**

#### వర్షం కురిస్తే ఇబ్బందే..



వర్షం కురిస్తే వీధుల్లో మోకాళ్లోతు నీరు చేరుతోంది. సైడు కాలువలు పూడికతో నిండిపోతున్నాయి. గ్రామంలో మట్టి రోడ్లు అధికంగా ఉన్నాయి. అధికారులు స్పందించి సీసీ రోడ్ల నిర్మాణంతోపాటు సైడు కాలువలో పూడిక తొలగించాలి.

**- హనుమంతురావు**

విజయపురిసౌత్, జనవరి 5: మాచర్లకు కూతవేటు దూరంలోని భైరవునిపాడులో ప్రజలు నిత్యం పారిశుధ్య సమస్యతో ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలో సగానికి పైగా మట్టిరోడ్లే కనిపిస్తాయి. వీధుల్లో మురుగునీరు ప్రవహిస్తోంది. ఓ మోస్తరు వర్షం పడితే రహదారులన్నీ బురదమయంగా తయారై తటాకాలుగా మారుతున్నాయి. పంచాయతీ, అంగన్‌వాడీ కేంద్రాల ఆవరణలు కూడా అధ్వానంగా ఉన్నాయి. డంపింగ్ యార్డు లేక పోవడంతో ఖాళీ ప్రదేశాల్లో చెత్తా చెదారం పడవేస్తున్నారు. దోమలు వృద్ధి చెంది కంటిపై కునుకు లేకుండా చేస్తున్నాయి. సైడు కాలువలు పూడికతో నిండి మురికి కూపాలుగా తయారయ్యాయి. తాగునీటి ఎద్దడితో గ్రామస్థులు ప్రైవేటు బోర్లను ఆశ్రయిస్తున్నారు. ఖాళీగా ఉన్న గృహాల పరిసరాల్లో కంపచెట్లు పెరిగిపోయాయి. చెత్తా చెదారాలతో నిండిపోయాయి.



అధ్వానంగా పంచాయతీ కార్యాలయ ఆవరణ



పూడుకుపోయిన సైడు కాలువ



ఖాళీ స్థలంలో పిచ్చిమొక్కలు, చెత్తాచెదారం

## క్రికెట్ టోర్నమెంట్ కరపత్రాల విడుదల



మాచర్లటౌన్, జనవరి 5: మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 22వ వర్ధంతి, టీడీపీ యువనేత కొమ్మారెడ్డి శ్రీనివాసరెడ్డి జన్మదినాలను పురస్కరించుకొని కొమ్మారెడ్డి యూత్ ఆధ్వర్యాన పట్టణంలోని ఎస్‌కేబీఆర్ కళాశాల గ్రౌండ్‌లో ఈ నెల 12 నుంచి పల్నాడు స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన కరపత్రాలను శుక్రవారం కేసీపీ గెస్ట్‌హౌస్‌లో మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, టీడీపీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్మారెడ్డి చలమారెడ్డి, పురపాలక సంఘం చైర్ పర్సన్ నెల్లూరి మంగమ్మ పార్వతయ్య, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావులు నేతలు ఆవిష్కరించారు.

## విద్యార్థులతో ర్యాలీ



దుర్గి, జనవరి 5: విద్యా వికాశం అనే అంశంపై అవగాహన కల్పిస్తూ శుక్రవారం జన్మభూమి కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. అందరూ చదవాలి-అందరూ ఎదగాలి అంటూ నినాదాలు చేశారు. జిల్లా పరిషత్ హైస్కూల్, కస్తూర్బా పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## పేదల ముంగిటకే ప్రభుత్వ పథకాలు: వర్ల

గురజాల, జనవరి 5: సంక్షేమ పథకాలను పేదవాడి ఇంటి ముందుకే తెలుగుదేశం ప్రభుత్వం తీసుకొస్తుందని హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ వర్ల రామయ్య అన్నా రు. జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని శుక్రవారం మండలంలోని చర్లగుడిపాడులో సర్పంచ్ పల్నాటి సీతారామయ్య అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా వర్ల రామయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు గురజాల నియోజకవర్గానికి అందించిన నిధులు మరే నియోజకవర్గానికి అందజేయలేదన్నారు. రానున్న ఎన్నికల్లోపు నియోజకవర్గంలో అభివృద్ధి పనులు పెండింగ్ లేకుండా పూర్తి చేసేలా ముందుకు సాగుతున్నారన్నారు. ముం దుగా మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులను శాఖల వారీగా రివ్యూ నిర్వహించారు. పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. రైతు రథం పథకం ద్వారా 29 ట్రాక్టర్లు మంజూరు కాగా, చర్లగుడిపాడులో నాలుగు ట్రాక్టర్లను రైతులకు ఆయన అం దించారు. బ్రాహ్మణ సంఘం కార్పొరేషన్ ద్వారా ఇద్దరు విద్యార్థినులకు, చంద్రన్న బీమా లబ్ధిదారుల పిల్లలకు స్కాలర్‌షిప్‌లు అందజేశారు. చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం చేశారు. నూతనంగా మంజూరైన రేషన్‌కార్డులు, త్రైవాన్‌స్ప్రేయర్లతోపాటు చంద్రన్న సంక్రాంతి కానుకను అందజేశారు. ముందుగా జన్మభూమి ప్రతిజ్ఞ చేయించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సందేశాన్ని వినిపించారు. పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ సభలో జన్మభూమి కమిటీ చైర్మన్ పులుకూరి కాంతారావు, ఆర్డీవో మురళి, తహసీల్దారు వెంకట్, జన్మభూమి స్పెషలాఫీసర్ రవిబాబు, ఎంపీడీవో మేరికమలమ్మ, ఈవోపీఆర్డీ మోషే, వెలుగు ఏపీఎం వెంకట్రావు, ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఏపీవో కే మల్లికార్జున్, గనిపల్లి శ్యామ్, వెలుగు ఏరియా కోఆర్డినేటర్ శ్రీలక్ష్మి, పల్నాటి నాగేశ్వరరావు, పోట్ల లక్ష్మీనారాయణ, చలమయ్య, చావా రామారావు, యాగంటి రామారావు, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ గోపాల్‌సింగ్, విద్యుత్‌శాఖ ఏఈ మస్తాన్‌వలి, కెనాల్స్ జేఈ సౌజన్య, వ్యవసాయ శాఖాధికారి పుల్లారెడ్డి, ఎంఈవో వెంకటేశ్వరరావు, పశువైద్యాధికారి మల్లారెడ్డి, ఏఎస్‌డబ్ల్యూ అరుణకుమారి, డాక్టర్ రేవతి, పంచాయతీ కార్యదర్శి సుబ్బారావు, వీఆర్వో అబ్దుల్‌సాహెబ్, పిషరీష్ అధికారిణి పద్మజారెడ్డి, ఎస్ఐ సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.




ట్రాక్టర్‌ను అందజేస్తున్న రామయ్య

# అభివృద్ధి, సంక్షేమం చంద్రన్న బాట

**ఏపీ ట్రైబల్ అడ్వయిజరీ కౌన్సిల్ సభ్యుడు ధారునాయక్**

విజయపురిసౌత్, జనవరి 5: అభివృద్ధి, సంక్షేమమే ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్యేయమని ఏపీ ట్రైబల్ అడ్వయిజరీ కౌన్సిల్ సభ్యుడు ఎం ధారునాయక్ అన్నారు. విజయపురిసౌత్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ జన్మభూమి కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్నారన్నారు. టీడీపీ అధికారం చేపట్టాక సంక్షేమ హాస్టళ్లను గురుకులాలుగా మార్చి రైతు రుణమాఫీతోపాటు ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. పారిశ్రామిక, వ్యవసాయ టెక్నాలజీలో అనేక విధాలుగా రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తున్నారని కొనియాడారు. బడుగు, బలహీన వర్గాల కోసం పెళ్లికానుక, డ్వాక్రా మహిళల ఆర్థికాభివృద్ధికి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ప్రతి కుటుంబానికి పెద్ద దిక్కుగా పెళ్లికానుక పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధితో చంద్రబాబు గెలుపు ఖాయమని భావించిన వైసీపీ నేతలు అబద్ధాలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు.



## ఆఫీసర్స్ వాయిస్

### ఆరో తరగతి ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 8న

**మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ తులసీజ్యోతి**



దుర్గి, జనవరి 5: ఆదర్శ పాఠశాలలో ఆరో తరగతి ప్రవే శానికి ఏప్రిల్ 8న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నాం. ఈ నెల 10 నుంచి ఫిబ్రవరి 16లోగా ఆన్‌లైన్‌లో విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. పాఠశాలలో బోధనామాధ్యం ఆంగ్లంలోనే ఉంటుంది. వివరాలకు పాఠశాలలో సంప్రదించవచ్చు.

### మాచర్ల మండల అధికారుల ఫోన్ నంబర్లు

| | |
|---|---|
| తహసీల్దారు | : 9849904027 |
| ఎంపీడీవో | : 7032983499 |
| ఎంఈవో | : 9949510713 |
| మున్సిపల్ కమిషనర్ | : 9849905838 |
| మాచర్ల పట్టణ సీఐ | : 9440796240 |
| మాచర్ల రూరల్ సీఐ | : 9440796229 |
| ఆర్టీసీ డీఎం | : 9959225432 |
| విద్యుత్ శాఖ డీఈ | : 9440812260 |
| దేవాదాయ శాఖ ఈవో | : 9000756497 |
| ఎక్సైజ్ సీఐ | : 9440902487 |
| అగ్నిమాపక శాఖాధికారి | : 9701368988 |
| ఫారెస్ట్ రేంజర్ | : 9440810259 |
| మున్సిపల్ ఏఈ | : 9849906597 |
| ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ | : 9100121419 |
| ఈవోపీఆర్డీ | : 9848727127 |
| పట్టణ ఎస్ఐ | : 8333955962 |
| పట్టణ ఎస్ఐ | : 8333014489 |
| రూరల్ ఎస్ఐ | : 9440796241 |
| ఏపీవో | : 8500879340 |
| టౌన్‌ప్లానింగ్ అధికారి | : 9059190746 |

### సినిమా గైడ్

| | |
|---|---|
| వెంకటేశ్వర | 10 |
| శ్రీరామ | ఎంసీఏ |
| నాగార్జున | హలో |

### మాచర్ల కూరగాయల ధరలు (రూ.) 1 కిలో

టమోటా:రూ.10, పచ్చిమిర్చి: రూ.25, బెండ:రూ.20, దొండ:రూ.20, బంగాళదుంప: రూ.15, దోస:రూ.20, వంకాయలు: రూ.20, బీర:రూ.30, క్యారెట్:రూ.40, బీట్‌రూట్:రూ.30, ఉల్లిగడ్డలు:రూ.40 కీర: రూ.40, కాకర:రూ.25, క్యాబేజి రూ20, మునక్కాయ(1):రూ.5, సొరకాయ:రూ.10.

### హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవికాదు) సమస్యలు ఉన్నాయా? ఫోన్ చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

**సమయం :** ప్రతిరోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య

**ఫోన్ నెంబర్ : 9985411201**

# పేదల సంక్షేమమే చంద్రన్న లక్ష్యం

**టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి చలమారెడ్డి**

మాచర్లటౌన్, జనవరి 5: పేదల సంక్షేమమే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని టీడీపీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్మారెడ్డి చలమారెడ్డి అన్నారు. ఐదో విడత జన్మభూమి గ్రామసభను మండలంలోని లింగాపురంలో శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా చలమారెడ్డి మాట్లాడుతూ రాజధాని నిర్మాణం జరగాలన్నా, ప్రాజెక్టులు పూర్తి కావాలన్నా, యువతకు ఉద్యోగ అవకాశాలు కావాలన్నా రాబోవు ఎన్నికల్లో కూడా టీడీపీకి ఓటువేసి చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రజలు కృతనిశ్చయంతో ఉండాలని కోరారు. అనంతరం పసుపు కుంకుమ కింద గొడుగు నాగేం ద్రం, సూర్యతేజ కుటుంబాలకు రూ. 30 వేల విలువ గల బాండ్లను అందజేశారు. అలాగే మండలంలోని గన్నవరం, పట్టణంలోని 10, 11, 12 వార్డులకు సంబంధించి పురపాలక సంఘ కార్యాలయ ఆవరణ, చిన్న కాన్వెంట్‌లలో గ్రామసభలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో టీడీపీ నేత యాగంటి మల్లికార్జునరావు, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, పురపాలక సంఘ చైర్‌పర్సన్ నెల్లూరి మంగమ్మ పార్వతయ్య, తహసీల్దారు వెంకటేశ్వర్లు, ఎంఈవో వేముల నాగయ్య, ఈవోపీఆర్డీ గంగామోహన్, డాక్టర్ రామానాయక్, నెల్లూరి వెంకయ్య, పుల్లారెడ్డి, వేముల దుర్గ, నేరేటి వీరాస్వామి యాదవ్, కొమెర అనంతరాములు, దుర్భాకుల ప్రసాద్, అన్నెపోగు నరసమ్మ, వెంకయ్య, దిడుగు రవిశేఖర్, బొట్టు కోటేశ్వరరావు, ఏఎన్‌ఎంలు వీప లక్ష్మమ్మ, లిల్లీపుష్ప, దీన, హార్టికల్చర్ అధికారిణి శాంతి, హౌసింగ్ ఏఈ రామకృష్ణ, వీఆర్వో వెంకయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారి కుర్రి వీరారెడ్డి, ఐసీడీఎస్ అధికారిణి మాణిక్యమ్మ, మున్సిపల్ కమిషనర్ గిరికుమార్, కౌన్సిలర్లు వేముల వెంకట కల్యాణి, ట్రైబల్ అడ్వయిజరి కౌన్సిల్ కమిటి మెంబర్ ఎం ధారునాయక్, రంగా సత్యం, కృష్ణవేణి కళాశాల ప్రిన్సిపాల్ వెంకట్రామయ్య, రోటరీ క్లబ్ అధ్యక్షుడు బోసు, జన్మభూమి నోడల్ ఆఫీసర్ భీమయ్య తదితరులు పాల్గొన్నారు.



లింగాపురంలో పసుపు కుంకుమ బాండును అందజేస్తున్న చలమారెడ్డి

### ఈసారి మాచర్ల సీటు మనదే..

దుర్గి, జనవరి 5: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఈసారి మాచర్ల సీటు మనదే అన్న లక్ష్యంతో కార్యకర్తలు పనిచేయాలని మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ముటుకూరులో శుక్రవారం జరిగిన జన్మభూమి-మా ఊరు గ్రామసభలో ఆయన మాట్లాడారు. అనంతరం రైతు రథం పథకం కింద లబ్ధిదారులకు ట్రాక్టర్లతోపాటు నూతనంగా మంజూరైన రేషన్‌కార్డులు, పింఛన్లను అందజేశారు. ఈ గ్రామసభలో టీడీపీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్మారెడ్డి చలమారెడ్డి, నరసరావుపేట పార్లమెంట్ పరిశీలకుడు చమన్, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు, మండలపార్టీ అధ్యక్షుడు యేచూరి రవి, ఎంపీపీ హసీబాయి, సర్పంచ్ మానుపాటి పార్వతమ్మ, ఎంపీటీసీ మాచర్ల మాణిక్యం, టీడీపీ నేతలు నారాయణ, లింగా పుల్లయ్య, బ్రహ్మయ్య, నాసరయ్య, మాచర్ల ఇజ్రాయెల్, శెట్టిపల్లి యలమంద, దుగ్గెంపూడి జానకిరామయ్య, దొండపాటి అనంతరామయ్య, గొంధి నాసరయ్య, దొడ్డపాటి అనంతరామయ్య, స్వచ్ఛభారత్ స్పెషలాఫీసర్ ఏసురత్నం తదితరులు పాల్గొన్నారు.

### సాంకేతికత అందిపుచ్చుకోవాలి..

వెల్దుర్తి, జనవరి 5: కాలానుగుణంగా సాంకేతికతను అందిపుచ్చుకొని విద్యా ప్రమాణాలు పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మండల విద్యాశాఖాధికారి అల్లి సురేష్ అన్నారు. మండలంలోని రచ్చమలపాడులో జరిగిన జన్మభూమి సభలో ఆయన మాట్లాడారు. అలాగే శ్రీరాంపురంతండాలో తహసీల్దారు మువ్వా వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నూతన రేషన్ కార్డులు, పెన్షన్లు అందించడంతోపాటు గర్భిణులకు సీమంతం చేశారు. ఈ గ్రామసభల్లో మండల ప్రత్యేకాధికారి కబ్బిరెడ్డి, ఏఈలు శ్రీనివాసరెడ్డి, నాగా శ్రీనివాస్, ఆంజనేయులు, సాంబశివరావు, పశువైద్యాధికారి నాగమణి, సూపర్‌వైజర్ సలోమిని, ఎమ్మార్పీ పూర్ణచంద్రరావు, ఏవో లక్ష్మారెడ్డి, శివకృష్ణ, టీడీపీ మండల అధ్యక్షుడు కుర్రి శివారెడ్డి, సామినేని నరసయ్య, సర్పంచ్ అంజినాయక్, మల్లయ్య తదితరులు న్నారు.

### పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివించండి..

రెంటచింతల, జనవరి 5: రెంటాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జన్మభూమి సభను నిర్వహించారు. సర్పంచ్ బొబ్బా సుంకయ్య అధ్యక్షత వహించిన ఈ సభలో జన్మభూమి నియోజకవర్గ స్పెషలాఫీసర్ నాగేశ్వరరావు 10 రేషన్‌కార్డులను పంపిణీ చేయగా 160 దరఖాస్తులొచ్చినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ గర్నెపూడి లెవి, ఈవోపిఆర్డీ చంద్రశేఖర్, హెచ్‌ఎంలు జాలాది రవి, నాసరయ్య, సాగునీటి సంఘ చైర్మన్ చేర్రెడ్డి కృష్ణారెడ్డి, సర్వారెడ్డి, డాక్టర్ విజయరేఖ, డాక్టర్ దీప్తి, ఏపిఎం అంకమరావు, వ్యవసాయాధికారి పోట్ల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## జన్మభూమిలో కృష్ణవేణి విద్యార్థుల సేవ

మాచర్ల, జనవరి 5: పురపాలక సంఘ కార్యాలయంలో శుక్రవారం జరిగిన జన్మభూమి- మా ఊరు గ్రామసభలో పట్టణంలోని కృష్ణవేణి జూనియర్ కళాశాల విద్యార్థులు వాలంటీర్లుగా సేవలను అందించారు. ఏఎన్‌యూ ఎన్‌ఎస్ఎస్ లైను ఆఫీసర్ ఎస్‌కే మహ్మద్ భాషా నేతృత్వం వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రమేష్‌కుమార్, సుబ్బారావు, కళాశాల ప్రిన్సిపాల్ వెంకట్రామయ్య పాల్గొన్నారు.




కృష్ణవేణి ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థుల ర్యాలీ

## ముగ్గుల పోటీలు

మాచర్ల, జనవరి 5: పట్టణంలో శుక్రవారం లయన్స్ క్లబ్ ఆఫ్ పల్నాడు ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా ప్రభుత్వ వైద్యశాల వైద్యురాలు గోనుగుంట్ల సాయి సుష్మ విజేతలకు బహుమతులను అందజేశారు. చంద్రముఖి ఫ్యాషన్స్ బహుమతులను స్పాన్సర్ చేశారు. కొత్తమాసు విజయలక్ష్మి, పోలూరి సౌజన్య, మార్తాల సీతారావమ్మ విజేతలుగా నిలిచారు. ఈ కార్యక్రమంలో ఓరుగంటి చెన్నకేశవరావు, జెబీవుల్లా, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, సాయిమార్కొండారెడ్డి, రంగా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మద్యం తాగి వాహనం నడిపిన కేసులో జైలు, జరిమానా

గురజాల లీగల్, జనవరి 5: మద్యం తాగి వాహనం నడిపినందుకు డ్రైవర్లకు జైలు, జరిమానాను విధిస్తూ గురజాల అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి టీ జోత్స్నాదేవి శుక్రవారం తీర్పు చెప్పారు. దాచేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఏడుగురు వాహనాలను మద్యం మత్తులో నడుపుతుండగా పోలీసులు గుర్తించి గురజాల కోర్టులో హాజరుపరిచారు. డీసీఎం వ్యాను డ్రైవర్ జాకీర్‌హుస్సేన్‌కు రూ. 2 వేల జరిమానా, 7 రోజులు జైలు, లారీ డ్రైవర్ వెంకటరెడ్డి రూ. 2 వేల జరిమానా, 15 రోజులు జైలు, బైకు నడిపిన వ్యక్తి గాంధీకి రూ. 1000 జరిమానా, లారీ డ్రైవర్ ఉపేంద్రకు రూ. 2 వేలు జరిమానా, నాలుగు రోజులు జైలు, లారీ డ్రైవర్ ఎన్ సైదులుకు రూ.2 వేల జరిమానా, 2 రోజులు జైలు, డీసీఎం వ్యాను డ్రైవర్ విజయకుమార్‌కు రూ. 2 వేల జరిమానా, 4 రోజులు జైలు, లారీ డ్రైవర్ బాబుకు రూ. 2 వేల జరిమానా, 5 రోజుల జైలు విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు.

## హలో.. ఆంధ్రజ్యోతి

**ప్ర:** మాచర్ల ప్రాంతంలో 200 మందికి పైగా బెంగళూరులో ఉద్యోగం చేస్తున్న సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు ఉన్నారు. వ్యాపారాలపై కూడా అనేక మంది వెళ్లొస్తుంటారు. మాచర్ల డిపో నుంచి బెంగళూరుకు బస్సు సర్వీసు కోసం మూడు దఫాలు ఆర్ఎం, డీఎంలకు వినతిపత్రాలు ఇచ్చాము. వారంలో సర్వీసు పెడతామని హామీ ఇచ్చారు. ఇప్పటికీ స్పందించలేదు.

**- సోమవరపు రామ్మోహనరావు, గురజాల**

**జ:** సెంట్రల్ ఆఫీసు నుంచి అనుమతి రావాల్సి ఉంది. ఆర్ఎం ఆదేశాలతో వారాంతంలో సర్వీసు ఏర్పాటును పరిశీలిస్తున్నాం. సంక్రాంతి సెలవుల్లో ఎలాగూ బెంగళూరుకు బస్సు ఏర్పాటు ఉంటుంది. అది కొనసాగించేందుకు ప్రయత్నిస్తాం.

**- ముత్యాలునాయక్, డీఎం, మాచర్ల**

## క్లుప్తంగా..

### ద్విగ్విజయంగా ఏడాది

**టెయిల్‌పాండ్‌లో కొనసాగుతున్న విద్యుదుత్పత్తి**

రెంటచింతల, జనవరి 5: సత్రశాలలోని కృష్ణానదిపై నిర్మించిన నాగార్జునసాగర్ టెయిల్‌పాండ్ ప్రాజెక్టులో విద్యుదుత్పత్తి ప్రారంభమై శుక్రవారానికి ఏడాది పూరైంది. కిందటేడాది నిర్వహించిన ట్రయల్ రన్ విజయవతం కావడంతో గత ఏడాది జనవరి 5న విద్యుత్‌ను తయారు చేశారు. మొదటి టర్బయిన్ ద్వారా విద్యుత్ తయారీ సక్సెస్ కావడంతో అదే ఏడాది జనవరి 29న రెండో టర్బయిన్ ద్వారా విద్యుత్‌ను ఉత్పత్తి ఆరంభించారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు తయారీ జరుగుతూనే ఉందని ఎస్‌ఈ శేషారెడ్డి, డీఈ భీమదనరావు శుక్రవారం చెప్పారు. రోజుకు ఇక్కడ 50 మెగావాట్ల విద్యుత్ తయారు చేస్తామన్నారు. 2006 జులై రూ.464 కోట్లతో ప్రారంభమైన ప్రాజెక్టు పనులు పూర్తయ్యే సరికి రూ.200 కోట్ల వడ్డీతో రూ.1050 కోట్లకు చేరిందన్నారు. శుక్రవారం మధ్యాహ్నం వరకు 26.854 యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి జరిగిందన్నారు. డ్యాం కెపాసిటి 75.50 మీటర్లు కాగా ప్రస్తుతం 75.39 మీటర్ల నీరుందన్నారు. ఈ లెవల్ ఇలాగే మెయింటెన్ చేస్తామన్నారు.

### స్వచ్ఛ భారత్‌పై ర్యాలీ

రెంటచింతల, జనవరి 5: ఆంజనేయ స్వామి మాన్యం మండల పరిషత్ యూపీ పాఠశాల విద్యార్థులు శుక్రవారం స్వచ్ఛ భారత్‌పై పంచాయతీ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుర్రాల రాజు, కార్యదర్శి సయ్యద్ జాన్ పీరా, హెచ్‌ఎం సీతారామమ్మ, లింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### సవరణ

శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్, మాచర్ల బ్రాంచి వారు తుక్కి శెట్టి శీను తండ్రి వీరరాఘవులు గారికి సంబంధించిన ప్రకటనలో చు॥గ॥ 72.6కు బదులుగా చు॥గ॥ 217.8గా చదువుకొనగలరు.

[redacted] వార్తలు

## సముద్ర తాబేళ్ల సంరక్షణకు చర్యలు



మల్లికార్జునరావుకు జ్ఞాపికను అందిస్తున్న డాక్టర్ సుప్రజ ధరణి

గుంటూరు, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): సముద్ర తాబేళ్ల సంరక్షణకు అటవీ శాఖ చర్యలు తీసుకుంటున్నదని, మత్స్యకారులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామనీ అటవీ శాఖ ముఖ్య సంరక్షణ అధికారి (పీసీసీఎఫ్) పి. మల్లికార్జునరావు తెలిపారు. శుక్రవారం అటవీ శాఖ ప్రధానకార్యాలయంలో ట్రీ ఫౌండేషన్ ప్రతినిధులతో నిర్వహించిన సమావే శంలో ఆయన మాట్లాడారు. అటవీ శాఖ, ట్రీ ఫౌండేషన్ సంయుక్త అధ్వర్యం లో సముద్రతీర ప్రాంతంలో జనవరి నుంచి మే వరకు తాబేళ్ళు గుడ్లు పెట్టే సమయంలో వాటిని రక్షించి సముద్రం లో వదలడానికి ఫౌండేషన్ ప్రతినిధులు కృషి చేయాలని కోరారు. తాబేళ్లను రక్షిస్తే సముద్ర జీవులన్నిటినీ కాపాడి నట్లేనని అన్నారు. తాబేళ్లను చంపడం, వాటిని తినడం చట్ట ప్రకారం నేరమని చెప్పారు. కార్యక్రమంలో పాల్గొన్న ట్రీ ఫౌండేషన్ ఛైర్పర్సన్ డాక్టర్ సుప్రజ ధరణి మాట్లాడుతూ సముద్ర తాబేళ్ల సంరక్షణకు అటవీ శాఖ పూర్తి సహకా రం అందిస్తోం దన్నారు. ఇప్పటి వరకు పదహారు లక్షల తాబేళ్ళ పిల్లలను సురక్షితంగా సముద్రంలోకి వదిలామని చెప్పారు. ఈ సీజన్లో రెట్టింపు సంఖ్య లో తాబేళ్ళ పిల్లలను సముద్రంలో వదల డమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు.

## లాంచీల నిర్వహణకు అనుమతులు తప్పనిసరి

విజయపురిసౌత్, జనవరి 5: లాంచీల నిర్వహణకు పోర్టు అథారిటీ అనుమతులు తప్పనిసరి అని పర్యాటక శాఖ వాటర్ ఫీట్ జీఎం సుదర్శనరావు అన్నారు. శుక్రవారం స్థానిక లాంచీ స్టేషన్ను సందర్శించి విలేకరులతో మాట్లాడారు. బోట్ల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కొత్త పాలసీని తీసు కొచ్చిందన్నారు. గుంటూరు, కృష్ణ, ప్రకా శం, నెల్లూరు, రాయలసీమ జిల్లాలు మచిలీపట్నం కేంద్రంగా, విశాఖ, విజ యనగరం, తూర్పు గోదావరి, పశ్చిమగో దావరి జిల్లాలు కాకినాడ కేంద్రంగా పోర్టు రిజిస్ట్రేరింగ్ అథారిటీ ఏర్పాటు చేశారన్నారు. ప్రస్తుత పాలసీ మార్చి 31తో ముగుస్తుందన్నారు. నూతన పాలసీలో బోట్ల నిర్వహణకు ఫిట్నెస్ సర్టిఫికెట్, లైసెన్సులు మంజూరు చేయాలంటే బోట్లలో అన్ని సౌకర్యాలు తప్పనిసరిగా ఉండాలన్నారు. అనంత రం నాగసిరి, శాంతిసిరి లాంచీలను పరిశీలించి మరమ్మతు పనులపై డీవీ ఎం బాబ్జితో చర్చించారు. ఆయన వెంట లాంచీ యూనిట్ మేనేజర్ సూర్యచం ద్రరావు, పర్యాటక శాఖ ఏఈ శ్రీనివాస యాదవ్, అసిస్టెంట్ మేనేజర్ శివారెడ్డి, సూపర్వైజర్ భాస్కరరావు ఉన్నారు.

# నిస్వార్థ సేవకే ప్రభుత్వ ఉద్యోగాన్ని ఎంచుకోండి

- ఏపీపీఎస్సీ ఛైర్మన్ డాక్టర్ పిన్నమనేని ఉదయభాస్కర్
- ఆర్వీఆర్ అండ్ జేసీలో ప్రారంభమైన యూత్ ఫెస్ట్



పోటీల్లో గెలుపొందిన విద్యార్థికి బహుమతి అందజేస్తున్న డాక్టర్ ఉదయభాస్కర్

గుంటూరు (విద్య) జనవరి 5: 'డబ్బు సంపాదించాలనుకుంటే సమాజంలో ఎన్నో మార్గాలున్నాయి... నిస్వార్థసేవ చేయాలను కునే యువత మాత్రమే ప్రభుత్వ ఉద్యోగాల్ని ఎంచుకోవాలి... లేకపోతే సమా జానికి వారివల్ల ఎంతో నష్టం జరుగు తుంది... ' అని ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ క మిషన్ ఛైర్మన్ డాక్టర్ పిన్నమనేని ఉద యభాస్కర్ పేర్కొన్నారు. చౌడవరంలోని ఆర్వీఆర్ అండ్ జేసీ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ప్రారంభమైన జాతీయ స్థాయి యూత్ఫెస్ట్ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమానికి కళా శాల అధ్యక్షుడు డాక్టర్ కొండబోలు బసవపు న్నయ్య అధ్యక్షత వహించారు. ఉదయభా స్కర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగం అయితే సమాజంలో జీవితానికి భద్రత ఉంటుందని, ఇదే సమయంలో పోటీ ప్రపంచాన్ని తట్టుకునే సత్తా యువతకు ఉండాలనీ అన్నారు. మెరుగైన జీవితాన్ని ఇచ్చిన ప్రభుత్వ ఉద్యోగంలో ఉండి డబ్బు సంపాదనే ధ్యేయంగా పనిచేయరాదనీ, ఇది సమాజానికి తీవ్ర నష్టం కలిగిస్తుందనీ ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఉన్న 900 గ్రూపు 2 ఉద్యోగాల భర్తీకోసం ఇచ్చిన నోటిఫికేషన్కు 6 లక్షల దరఖాస్తులు వచ్చాయని చెప్పారు. ఇందులో 45 వేల మంది మాత్రమే తుది పరీక్షలకు అర్హత సా ధించారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలంటే ఎంత కృషి అవసరమో యువత గమనించాల న్నారు. యువత ఉన్నత స్థానాల్లోకి వచ్చిన తరువాత సమాజానికి తమవంతు చేయూ త ఇవ్వాలని హితవు పలికారు. మూస విధా నంలో ఉన్న ఇంజనీరింగ్ విద్యావిధానంలో మార్పులు అవశ్యమని, మెరుగైన నైపుణ్యా లను అందిపుచ్చుకోవాలని సూచించారు.

కళాశాల అధ్యక్షుడు డాక్టర్ కొండబోలు బసవపున్నయ్య ప్రసంగిస్తూ విద్యార్థుల్లో అంతర్లీన నైపుణ్యాలను పెంపొందించడానికే యూత్ఫెస్ట్ నిర్వహిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోని ఇంజనీరింగ్ కళాశాలలతోపాటు ఇతర రాష్ట్రాల నుంచి భారీ సంఖ్యలో యువత హాజరయ్యారని పేర్కొన్నారు. కళా శాల కార్యదర్శి రాయపాటి గోపాలకృష్ణ, ప్రి న్సిపల్ డాక్టర్ కోట శ్రీనివాస్, రిజిస్ట్రార్ నా ర్నె శ్రీనివాసరావు, డైరెక్టర్లు డాక్టర్ బి.రవీం ద్రబాబు, డాక్టర్ ఆలపాటి సుధాకర్ తదిత రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యా ర్థులు నిర్వహించిన పలు ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

# కిడ్నీల వ్యాపారంపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలి



ఆర్డీవో ఆర్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్న ప్రజా సంఘాల నాయకులు



వినతి పత్రం అందిస్తున్న దళిత బహుజన హక్కుల పోరాట సమితి ప్రతినిధులు

నరసరావుపేట టౌన్, జనవరి 5: కిడ్నీ వ్యాపారుల ముఠాపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో సమగ్ర న్యాయ విచారణ జరిపించాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆర్డీవో కార్యా లయం వద్ద ధర్నా చేసి అనంతరం ఏవో లక్ష్మయ్యకు వినతి పత్రం అందజేశారు. నరసరావుపేట రెవెన్యూ డిపార్ట్మెంట్, పోలీసుల విచారణలో కిడ్నీ రాకెట్కు చెంది న వారిలో పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారి, గుంటూరుకు చెందిన వేదాంత హాస్పటల్, విజయవాడకు చెందిన ఆయుష్ హాస్పటల్, నరసరావుపేట రెవెన్యూ అధి కారుల పాత్ర ఉన్నట్టు అనేక ఆధారాలు బయట పడ్డాయన్నారు. పీడీఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై వెంక టేశ్వరరావు మాట్లాడుతూ పేదల ఆర్థిక ఇబ్బందులు అవకాశంగా చేసుకుని కిడ్నీల వ్యాపారానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. సంఘం లో పెద్ద మనుషులుగా చెలామణి అవుతూ పేద ప్రజల అవయవాలను వ్యాపారంగా చేయటం దుర్మార్గమన్నారు. వేదాంత, ఆయుష్ ఆస్పత్రుల అనుమతులను రద్దు చేయాలనీ, ఈ మొత్తం వ్యవహారంపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలనీ కోరారు. కార్యక్రమంలో పీడీఎం జిల్లా కమిటీ సభ్యుడు నల్లపాటి రామారావు, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు జాన్పాల్, ఐక్యవేదిక ప్రతినిధి వీ పూర్ణచంద్రరావు, బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి బాదుగున్నల శ్రీను, ఎంఐఎం జిల్లా అధ్యక్షుడు షేక్ మస్తాన్వలి, మౌలాలి, కందికట్టు కృష్ణ, కుంచాల వెంకటరావు, బుల్లెబ్బాయి, అంబేద్కర్, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

కాగా నరసరావుపేట కేంద్రంగా కిడ్నీ వ్యాపారం నిర్వహిస్తున్న ముఠాను తక్షణమే అరెస్టు చేయాలని దళిత బహుజన హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు గోదా రమేష్ కుమార్ డిమాండ్ చేశారు. ప్రజల పేదరికాన్ని ఆసరాగా చేసుకొని ఒక ప్రైవేట్ వైద్యశాలలో కిడ్నీలు విక్రయిస్తున్న రాకెట్ను అరెస్టు చేసి శిక్షించాల న్నారు. అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించి అనంతరం ఆర్డీవో కార్యాల యానికి ర్యాలీగా వెళ్ళి వినతి పత్రం అంద జేశారు. ఈ కార్యక్రమంలో జి గాబ్రియేలు, మనోహర్, వసంత్, శిఖినం కోటి, మదముత్తం రామారావు, బోరుగడ్డ అంబేద్కర్, శ్రీను సింగ్, గుంటి ప్రశాంత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## 'కార్పొరేట్ల కోసమే మోటారు వాహనాల చట్ట సవరణ బిల్లు'

గుంటూరు(పాతగుంటూరు) జనవరి 5: రోడ్డు ప్రమాదాలు తగ్గించడానికి కాకుండా కార్పొరేట్ కంపెనీలను బాగుచేయడానికే కేంద్ర ప్రభుత్వం కొత్త చట్టాలను తీసుకొ స్తున్నదని ఆల్ ఇండియా రోడ్డు ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జనరల్ సెక్రెటరీ ఆర్.లక్ష్మణ్ ఆరోపించారు. శుక్రవారం పాత గుంటూరులోని సీఐటీయూ భవన్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మోటారు వాహనాల సవ రణ బిల్లు ప్రస్తుతం రాజ్యసభలో ఉంద న్నారు. ప్రమాదాలను అధ్యయనం చేయకుండా బిల్లు తీసుకువచ్చారని మండిపడ్డారు. ప్రమాదాలు డ్రైవర్ల వల్లే 80 శాతం జరుగుతున్నాయని ప్రభుత్వం చెబుతోందన్నారు. అయితే, ప్రమాదాల్లో 10 శాతం మాత్రమే డ్రైవర్ల వల్ల, మరో 80 శాతం వాహనాల ఫిట్నెస్, రోడ్ల కారణంగా జరుగుతున్నాయని ఇటీవలే ఢిల్లీలో ఓ యూనివర్సిటీ ప్రొఫెసర్ అధ్యయనంలో తేలిందని చెప్పారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కాకుమాను నాగేశ్వరరావు, శివాజీ, షేక్ మస్తాన్వలి తదితరులు పాల్గొన్నారు.

# రేపల్లె పోలీసు స్టేషన్లో యువకుడి ఆత్మహత్య

- ఇటీవలే బాలికతో ప్రేమ వివాహం
- పోలీసులకు ఆమె తల్లిదండ్రుల ఫిర్యాదు
- కౌన్సెలింగ్ అనంతరం తల్లిదండ్రులతో వెళ్లిన బాలిక
- పోలీసుల భయంతో ఉరేసుకున్న యువకుడు?



యరగళ్ళ శ్రీనివాసరావు మృతదేహం

రేపల్లె, జనవరి 5: ప్రేమించి పెళ్లి చేసు కున్న బాలిక పోలీసులు నచ్చజెప్పడంతో తల్లిదండ్రులతో ఇంటికి వెళ్లిపోయింది. దీంతో, తన కుటుంబ సభ్యులను పోలీసులు ఏమైనా చేస్తారేమోనని భయపడిన ఓ యువకుడు రేపల్లె పట్టణ పోలీసుస్టేషన్ బాత్రూమ్లో ఉరేసుకుని మృతిచెందాడు. గురువారం అర్ధరాత్రి ఈ ఉదంతం చోటు చేసుకుంది. దీంతో పోలీసులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. బాపట్ల డీఎస్పీ గంగాధర్ తెలిపిన సమాచారం ప్రకారం...

గుడ్డికాయలంకకు చెందిన యరగళ్ళ శ్రీని వాసరావు (21) పట్టణంలోని 16వ వార్డుకు చెందిన బాలికను ప్రేమించాడు. పెద్దలను ఎదిరించి గత డిసెంబరు 30న పెళ్లి చేసుకున్నాడు. బాలిక తల్లిదండ్రులు తర్వాతి రోజు రేపల్లె పట్టణ పోలీసుస్టేషన్లో శ్రీనివాసరావు తల్లిదండ్రులపై ఫిర్యాదు చేశారు. పట్టణ సీఐ పెంచలరెడ్డి ఇరువర్గాల పెద్దలను జనవరి 3వ తేదీన పిలిపించి బాలికను ఆమె తల్లిదండ్రులకు అప్పగిం చారు. శ్రీనివాసరావు భయపడి పోలీసు స్టేషనుకు రాలేదు. గురువారం సాయంత్రం 7 గంటల సమయంలో గ్రామపెద్దలను తీసుకుని పోలీసుస్టేషన్కు వచ్చాడు. సీఐ, ఎస్ఐలు పట్టణంలో వాహనాల తనిఖీలో ఉన్నారనీ, వారు వచ్చేసరికి 9 గంటలు అవుతుందనీ, మీరు బయట కూర్చోండి అనీ సెంట్రీ వారికి చెప్పాడు. పోలీసులు తనను, తన తల్లి దండ్రులను ఇబ్బంది పెడతా రేమోనని శ్రీనివాసరావు భయపడ్డాడు. ప్రేమించిన అమ్మాయి వెళ్ళిపోవడంతో మానసికంగా కుంగిపోయాడు. బాత్రూమ్ వస్తున్నదంటూ పోలీసుస్టేషన్ ఆవరణలోని బాత్రూమ్కు వెళ్ళాడు. ఎంతసేపటికీ రాకపో వడంతో బంధువులు బయటకు వెళ్ళాడేమో నని ఆ పరిసర ప్రాంతాలు పరిశీలించారు. ఎక్కడా కనపడకపోవటంతో పోలీసుస్టేషన్ ఆవరణలోని బాత్రూమ్లో పరిశీలించగా తాడుతో ఉరి వేసుకుని కొనఊపిరితో ఉన్నా డు. బంధువులు, పోలీసుల సహాయంతో పట్టణంలోని ఎయిమ్స్కు తీసుకెళ్ళగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతదేహాన్ని పోలీసుస్టేషన్కు తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. మృతదేహాన్ని తల్లిదండ్రుల కు అప్పగించారు. మృతుడికి తల్లి, తండ్రి, అన్న, చెల్లెలు ఉన్నారు. రూరల్ ఎస్పీ అప్పలనాయుడు, తెనాలి ఆర్డీవో నరసింహా లు సంఘటనా స్థలాన్ని పరిశీలించి పంచనామా నిర్వహించారు. సోదరుడు యరగళ్ళ గోపీకృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు డీఎస్పీ గంగాధర్ తెలిపారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ ప్రభుత్వ వైద్యశాలకు వచ్చి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.



శిక్షణలో పాల్గొన్న రైతులు, ఉద్యోగులు

# ప్రకృతి సేద్యానికి శాస్త్రీయత

● ఇది సైన్స్‌లో భాగమే... ● మెరుగైన సమాజం కోసం కలిసి రావాలి ● శిక్షణ తరగతుల్లో సుభాష్ పాలేకర్

గుంటూరు, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): 'ప్రకృతి సేద్యానికి శాస్త్రీయత ఉంది.. శాస్త్రవేత్తలు, అధికారులు దీనిని కొట్టివేయడం మంచిది కాదు.. జీరో బడ్జెట్, ప్రకృతి సేద్యంపై ఎక్కడైన చర్చించడానికి సిద్ధంగా ఉన్నాం' అని సుభాష్ పాలేకర్ స్పష్టం చేశారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎదుట ఆవరణలో జీరో బడ్జెట్, ప్రకృతి సేద్యంపై ఆరవ రోజు శుక్రవారం శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించారు. కార్యక్రమానికి వ్యవసాయ శాఖ ప్రభుత్వ సలహాదారుడు పెండేకంటి విజయకుమార్ అధ్యక్షత వహించారు. సుభాష్ పాలేకర్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ సహజ వనరులను ఉపయోగించి సేద్యం చేయడమే ప్రకృతి సాగు అని తెలిపారు. జీవామృతం, ఘన జీవామృతం తయారీ సైన్స్ ద్వారా వచ్చినట్లు చెప్పారు. రసాయనిక ఎరువులు, పురుగుమందులు విచ్చలవిడిగా ఉపయోగించి భూమి ఆరోగ్యాన్ని ఇప్పటివరకు దెబ్బతీశారు. ప్రస్తుతం భూమిలో మొక్కకు పూర్తిస్థాయిలో ఆహార పదార్థాలను అందించే శక్తి లేదన్నారు. రైతులు ఉపయోగించిన రసాయనిక ఎరువులు, పురుగు మందులు భూమిలో జీవరాసులను ధ్వంసం చేసినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. భూమి లోపలకు వెళ్లే కొద్ది మొక్కలకు మేలుచేసే పోషక పదార్థాలు కుప్పలు తెప్పలుగా ఉంటాయన్నారు. పైన రసాయనిక ఎరువులు, పురుగు మందుల కలుషితాలు పొరలుగా ఉంటూ లోపల ఉండే జీవరాశులను దెబ్బతీస్తున్నట్లు చెప్పారు.


**ఒంగోలు జాతి మేలు...**

ప్రకృతి సేద్యంలో ఒంగోలు జాతి ఆవులు ఎంతో మేలు చేస్తాయని సుభాష్ పాలేకర్ స్పష్టం చేశారు. విదేశీ రకాలైన జెర్సీ ఆవే కాదన్నారు. గుజరాత్, సౌరాష్ట్ర, బుందేల్‌ఖండ్, రాజస్థాన్, ఉత్తర కర్నాటక, తెలంగాణలో ఆవుల సంతతి ఎక్కువగా ఉందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఒంగోలు జాతి ఆవులు ఎంతో గుర్తింపు పొందినట్లు తెలిపారు. మన దేశానికి చెందిన ఒంగోలు జాతిని ప్రపంచంలో అందరూ గుర్తించారు. మనం మాత్రం ఒంగోలు జాతిని అభివృద్ధి చేయడం లేదని పాలేకర్ ఆవేదన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా 35 కోట్ల ఎకరాల భూములు ఉన్నాయి. దీనికి 4 కోట్ల ఆవులు సరిపోతాయన్నారు. ప్రస్తుతం దేశంలో 8 కోట్ల ఆవులు ఉన్నట్లు చెప్పారు. వ్యవసాయ రంగంలో రెండెకెల వృద్ధిరేటు, రైతుల ఆదాయాన్ని పెంచే విధంగా ప్రధాని నరేంద్ర మోదీ, ఏపీ సీఎం చంద్రబాబులు కృషి చేస్తున్నట్లు ప్రశంసించారు.

**రాష్ట్రంలో ప్రత్యేక విభాగం...**

ఆంధ్రప్రదేశ్‌లో ప్రకృతి సేద్యం కోసం ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసినట్లు వ్యవసాయ శాఖ స్పెషల్ కమిషనర్ డాక్టర్ హరిజవహర్‌లాల్ తెలిపారు. రాష్ట్రస్థాయిలో ఈ విభాగానికి సీనియర్ అధికారిని ప్రాజెక్టు డైరెక్టర్‌గా (పీడీ)ని నియమించబోతున్నట్లు చెప్పారు. ప్రభుత్వ సలహాదారుడు పెండేకంటి విజయకుమార్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా వ్యవసాయ ఉత్పత్తులు రసాయనిక పదార్థాలతో కలుషితాలుగా మారినట్లు చెప్పారు. ప్రజలకు నాణ్యమైన ఆహార ఉత్పత్తులు అందించడానికి అందరు ప్రకృతి సేద్యాన్ని చేపట్టాలన్నారు. కార్యక్రమంలో గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫా, వ్యవసాయ శాఖ జేడీ విజయభారతి, డీడీలు తిరుపయ్య, రామలింగయ్య, ప్రకృతి సేద్యం డీడీ సుబ్బారావు, జిల్లా అధికారి రామ్మోహన్ తదితరులు ప్రసంగించారు. ప్రధానంగా ఆవు వలన వ్యవసాయ రంగంలో కలిగే ప్రయోజనాలు, జీవామృతం, ఘన జీవామృతం తయారీ తదితర అంశాలను సుభాష్ పాలేకర్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు.

### శాస్త్రీయత లేదనటం అవివేకం



పెట్టుబడి లేని వ్యవసాయానికి శాస్త్రీయత లేదనటం అవివేకం. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా హైబ్రిడ్ విత్తనాలు కనిపెట్టారు. దశాబ్దకాలంగా హరిత విప్లవం ఫలితాలు అందటం లేదు. భూమి సైతం సారం కోల్పోయి కొన్ని ప్రాంతాల్లో నిస్సారంగా మారుతోంది. ఇలాంటి పరిస్థితిల్లో పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయం ఎంతో మేలు. గో ఆధారిత వ్యవసాయంతో భూమికి ఎంతో మేలు. ప్రభుత్వ ప్రోత్సాహం బాగుంది. దీంతోపాటు ప్రకృతి సేద్యం చేసే రైతులకు కొన్ని రాయితీలు కల్పించి, మార్కెటింగ్ సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉంది.

- రెహమాన్, వ్యవసాయ శాఖ విశ్రాంత ఏడీ, పశ్చిమ గోదావరి

### వ్యవసాయంలో ఆదాయం ఉంది



ఆరు సంవత్సరాలుగా ఇన్ఫోసిస్‌లో ఉద్యోగం చేస్తున్నా. కొన్ని సంవత్సరాలుగా వ్యవసాయంలో కొత్త పద్ధతుల గురించి వివరాలు తెలుసుకుంటున్నా. వీటన్నింటిలో ప్రకృతి సేద్యమే సరైనదని అనిపించింది. వ్యవసాయంలో ఆదాయంతో ఆనందం ఉందని అర్థమవుతుంది. ప్రకృతిలో జీవిస్తూ మంచి వాతావరణంలో సంపాదించుకునే అవకాశం ఉంది. అందుకే ఉద్యోగం వదిలేసి వ్యవసాయం చేస్తూ ఆరోగ్యకరమైన జీవనం సాగిద్దామనుకుంటున్నా.

- మణికంఠ, లచ్చన్నగుడిపాడు, తాడికొండ మండలం

### దళారులను అదుపు చేయాలి



పెటుబడి లేని వ్యవసాయంలో నాణ్యమైన దిగుబడులు వస్తున్నాయని అంటున్నారు. అయితే ఆ దిగుబడులను మార్కెటింగ్ చేసుకునే అవకాశాలు లేవు. ఇప్పుడున్న మార్కెటింగ్ వ్యవస్థ పూర్తిగా దళారుల చేతిలోకి వెళ్లింది. ఈ పరిస్థితుల్లో ప్రకృతి సేద్యం ఉత్పత్తులకు అధిక ధర వస్తుందనటం అనుమానమే. రైతే నేరుగా పంటను వినియోగదారుడి వద్దకు తీసుకువెళ్లలేరు. ప్రభుత్వాలు ఈ విషయంపై దృష్టి సారించాలి.

- ముసునూరు రమేష్‌బాబు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కార్యదర్శి, గుంటూరు

## ఫిబ్రవరి 9 నుంచి కాకినాడలో రెవెన్యూ ఆటల పోటీలు

**ఏపీఆర్ఎస్ఏ అధ్యక్షుడు బొప్పరాజు**

విజయవాడ, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రస్థాయిలో ఫిబ్రవరి 9, 10, 11 తేదీలలో మూడు రోజుల పాటు రెవెన్యూ ఆటల పోటీలు - సాంస్కృతిక ఉత్సవాలు' నిర్వహించనున్నట్లు ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి తాము ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. ప్రస్తుతం ఐదవ రాష్ట్రస్థాయి కార్యక్రమాన్ని కాకినాడ పట్టణంలో నిర్వహించాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఫిబ్రవరి 9న ప్రారంభమయ్యే ఈ కార్యక్రమానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర భూపరిపాలనా ప్రధాన కమిషనర్‌తో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొంటారని చెప్పారు. ఫిబ్రవరి 11న ముగింపు రోజున ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రులు నిమ్మకాయల చినరాజప్ప, కేఈ కృష్ణమూర్తి తదితరులు పాల్గొంటారని చెప్పారు. ప్రతి జిల్లా నుంచి 100 మంది క్రీడాకారులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని రెవెన్యూ ఉద్యోగులంతా ఐకమత్యంతో విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## 2వ గ్రేడ్ పురపాలక సంఘంగా తాడేపల్లి

అమరావతి, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): గుంటూరు జిల్లాలోని తాడేపల్లి పురపాలక సంఘం స్థాయిని 2వ గ్రేడ్ మున్సిపాలిటీగా పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీచేసింది. ఇప్పటి వరకూ 3వ గ్రేడ్ మున్సిపాలిటీగా ఉన్న దీనిని తక్షణమే 2వ గ్రేడ్‌కు పెంచుతున్నట్లు వాటిల్లో పేర్కొంది. దీని వార్షికాదాయం రూ.7 కోట్లు దాటినందున ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు ప్రకటించింది.

## ఓపెన్‌ఫోరంలో 15 దరఖాస్తులకు అనుమతులు

అమరావతి, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): విజయవాడలోని సీఆర్డీయే ప్రధాన కార్యాలయంలో శుక్రవారం జరిగిన ఓపెన్‌ఫోరంలో నిబంధనలకు అనుగుణంగా ఉన్న 15 దరఖాస్తులను డెవలప్‌మెంట్ ప్రమోషన్ విభాగం డైరెక్టర్ కె.నాగసుందరి ఆధ్వర్యంలోని అధికారులు అప్పటికప్పుడే ఆమోదించి, ప్రాథమిక అనుమతి పత్రాలను అందజేశారు. మొత్తం 17 అప్లికేషన్లు రాగా, వాటిల్లో ఒకదానికి సంబంధించి అదనపు సమాచారం కోరిన అధికారులు మరొకదానిని మాత్రం తిరస్కరించారు. లే అవుట్ల కోసం 9 దరఖాస్తులు రాగా అన్నింటినీ ఆమోదించగా, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ కోసం వచ్చిన మూడింట్లో రెండింటికి మంజూరు చేసి, మరొక దానికి అదనపు సమాచారంతో సమర్పించాల్సిందిగా సూచించారు. మార్ట్‌గేజ్ ఏరియా రిలీజ్, ఫైనల్ లేఅవుట్‌కు అనుమతుల కోసం ఒక్కొక్క దరఖాస్తు రాగా రెండింటినీ ఆమోదించారు. లేఅవుట్ అభివృద్ధికి గడువు పొడిగింపు కోరుతూ ఒక దరఖాస్తు అందగా అనుమతించారు. పరిశ్రమల కోసం 2 రాగా, ఒకదానిని ఆమోదించి, ఇంకొకదానిని తిరస్కరించారు. కార్యక్రమంలో డెవలప్‌మెంట్ ప్రమోషన్ విభాగం జాయింట్ డైరెక్టర్లు కె.ధనుంజయరెడ్డి, బి.బాలాజీ, ఇతర అధికారులు కూడా పాల్గొన్నారు.

[redacted] వార్తలు

## మరో ఏడు అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు నోటిఫికేషన్

ఏఎన్‌యూ, జనవరి 5: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పరిధిలో మలి దఫా అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల నియామకానికి శుక్రవారం వర్సిటీ నోటిఫికేషన్ జారీచేసింది. మొదటి దఫాలో ఏఎన్‌యూలో 60 అసిస్టెంట్ ప్రొఫెసర్ల ఉద్యోగాల నియామకానికి నోటిఫికేషన్ గురువారం జారీ చేసినవిషయం విదితమే. రెండో దఫాలో ఆయా విభాగాలలో ఏడు అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల నియామకానికి నోటిఫికేషన్ జారీ అయ్యింది. శాశ్వత ప్రాతిపదికన భర్తీ చేయనున్న అసిస్టెంట్ ప్రొఫెసర్‌ల నియామకానికి ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తుల ను స్వీకరించనున్నారు. రెండో దఫా నోటిఫికేషన్‌కు సంబంధించి శుక్రవారం నుంచి ఈనెల 28వ తేదీ లోగా దరఖాస్తులను పూర్తి చేయాల్సి ఉంటుంది. ఆన్‌లైన్‌లో పూర్తి చేసిన దరఖాస్తులను ఫిబ్రవరి ఒకటో తేదీలోగా అందజేయాల్సి ఉంటుంది. రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ గతేడాది విడుదల చేసిన జీవో 41 ప్రకారం మొత్తం 7 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు రోస్టర్ పాయింట్లను నిర్ణయించారు.

**అసిస్టెంట్ ప్రొఫెసర్‌ల ఖాళీల వివరాలు..**

ఇంగ్లీషు విభాగంలో 1(ఎస్సీ ఉమెన్), హిస్టరీ అండ్ ఆర్కియాలజీ 1 (ఓసీ), లా 1, (బీసీ- డి), ఎంబీఏ ఇంటర్నేషనల్ బిజినెస్ -1, (ఓసీ- మెన్), సోషియాలజీ అండ్ సోషల్ వర్క్-1 (ఎసీస), తెలుగు అండ్ ఓరియ ంటల్ లాంగేజ్ -1, (ఓసీ), స్టాటస్టిక్ విభాగంలో -1 (ఓసీ) పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేశారు. ఖాళీలు, రోస్టర్ పాయింట్లు, ఆన్‌లైన్ దరఖాస్తులు తదితర వివరాలను వర్సిటీ వెబ్‌సైట్ www.anu.ac.in, http://www. sche.ap.gov.in నుంచి పొందాల్సి ఉంటుంది.

## బైబిల్ మిషన్ ఉపవాస ప్రార్థనలు ప్రారంభం



పెదకాకాని, జనవరి 5: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎదుట బైబిల్ మిషన్ ప్రాంగణంలో ఈ నెల 27, 28, 29 తేదీల్లో జరిగే బైబిల్ మిషన్ 80వ మహోత్సవాలు విజయవంతం కావాలని శుక్రవారం బైబిల్ మిషన్ మహోత్సవాల కన్వీనర్ జె.శామ్యూల్‌కిరణ్ ఉపవాస ప్రార్థనలు ప్రారంభించారు. మూడు రోజుల పాటు జరిగే క్రైస్తవ ఆధ్యాత్మిక సమ్మేళనం విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ భక్తుల ఉపవాస, విజ్ఞాపన ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా శామ్యూల్ కిరణ్ మాట్లాడుతూ కుల, మత,వర్గ విభేదాలు లేకుం డా ప్రజలందరూ మహోత్సవాలకు హాజరు కావాలని కోరారు. మహోత్సవాలు దేశ శాంతి కోసం,ప్రజల సంక్షేమం కోరుతూ ప్రార్థనలు జరుగుతాయన్నారు. ప్రతి రోజూ ఉదయం 10నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ప్రార్థనలు భక్తిశ్రద్ధలతో కొనసాగిస్తారని మహోత్సవాలకు హాజరయ్యే ప్రతి ఒక్కరి క్షేమం, సమాధానం, సంతోషం లభించే విధంగా ప్రార్థనలు జరుగుతాయన్నారు. స్త్రీల సభల కన్వీనర్ ప్రమీలా సెల్వరాజ్, రీనా శామ్యూల్ బృందం భక్తిగీతాలను ఆలపించనున్నారు.



యజ్ఞశాలలో పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులు, గాయత్రీ పరివార్ ప్రతినిధులు

# వైభవంగా మంగళ కలశ శోభాయాత్ర

● పెద్దసంఖ్యలో తరలివచ్చిన మహిళా భక్తులు ● మంగళగిరి దేవస్థానం నుంచి ఎన్ఆర్ఐ వరకు సాగిన యాత్ర

మంగళగిరి రూరల్, జనవరి 5: అఖిల విశ్వగాయత్రి పరివార్ ఆధ్వర్యంలో జరగనున్న అశ్వమేధ గాయత్రి మహాయజ్ఞం సందర్భంగా శుక్రవారం మంగళగిరి పట్టణంలో వైభవంగా మంగళ కలశ శోభాయాత్ర నిర్వహించారు. మంగళగిరి శ్రీలక్ష్మీనరసింహ దేవస్థానం తూర్పు రాజగోపురం నుంచి బయలుదేరిన మంగళ శోభాయాత్ర కనుల పండువగా సాగింది. వివిధ ప్రాంతాలు, దేశ విదేశాల నుంచి వచ్చిన వేలాది మంది భక్తులు ఈ మంగళ శోభాయాత్రలో పాల్గొన్నారు. దేవస్థానం వద్ద నుంచి మెయిన్ రోడ్డు గుండా చినకాకానిలోని ఎన్ఆర్ఐ వైద్యకళాశాల ప్రాంగణంలోని యజ్ఞశాల వరకు సాగింది. భక్తులు కోలాటాలు నిర్వహిస్తూ వివిధ ప్రాంతాల నుంచి వచ్చినవారు బ్యానర్లను చేతపట్టి ప్రదర్శనగా వచ్చారు. విదేశాల నుంచి వచ్చినవారు సైతం వారి బ్యానర్లతో కలశాలను శిరస్సున ఉంచుకుని ప్రదర్శనలో పాల్గొనడం పలువురి దృష్టిని ఆకర్షించింది. యజ్ఞశాలకు చేరిన అనంతరం భక్తులు వారికి కేటాయించిన స్థానాలలో ఆశీనులై ప్రత్యేక పూజాకార్యక్రమాల్లో పాల్గొన్నారు. వేదికపై నుంచి గాయత్రి మాత మంత్ర శక్తి గురించి వివరించారు.

యజ్ఞశాలలో పాల్గొన్న వేలాది మంది మహిళలు, భక్తులు భక్తిపారవశ్యంతో పులకించిపోయారు. కలశ యాత్రలో 11 వేల కలశాలు, వివిధ ధార్మిక ఇతివృత్తాలు గల ప్రదర్శనలతో పాటు మంగళ శోభాయాత్ర ఆశించిన దానికంటే అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారని నిర్వాహకులు తెలిపారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి. చిన్నారులు చేసిన నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. యాత్రలో మునిసిపల్ చైర్మన్ గంజి చిరంజీవి దంపతులు, జడ్పీటీసీ సభ్యురాలు ఆకుల జయసత్య, శ్రీ లక్ష్మీనృసింహస్వామి దేవస్థానం ఈవో మండేపూడి పానకాలరావు, గాయత్రీ పరివార్ దక్షిణాది రాష్ట్రాల ఇన్‌చార్జి అశ్వని సుబ్బారావు, బ్రిడ్జ్ మోహన్‌గౌడ్, అశోక్ అధిర్వాల్, కచోలియా, ఉమేష్‌శర్మ, ప్రశాంతి, రమాదేవి, భోజనపల్లి ప్రసాద్, స్థానిక ప్రతినిధులు మాజేటి సూర్యవేణుగోపాలకృష్ణ, సంకా బాలాజీ గుప్తా, మన్నెం రమేష్ తదితరులు పాల్గొన్నారు.







మంగళగిరి పట్టణంలో నిర్వహించిన కలశ శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు

# పోర్టు భూములపై తుది కసరత్తు

● 8న సీఎంతో రైతుల ముఖాముఖి ● కొలిక్కిరానున్న భూముల సమస్య

(ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం)

పోర్టుభూములపై తుది కసరత్తు జరుగుతోంది. రైతులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో భేటీ కానున్నారు. ఈనెల 8న సీఎంతో రైతుల ముఖాముఖి జరగనుంది. ఈ సమావేశం సఫలీకృతమైతే భూముల సమస్య ఒక కొలిక్కివచ్చే అవకాశం ఉంది. పోర్టు నిర్మాణానికి అవసరమైన భూముల కోసం మూడేళ్ళ నుంచి కసరత్తు జరుగుతున్న విషయం విదితమే. దశాబ్దాలుగా మరుగున పడిన పోర్టు నిర్మాణంపై 2014 ఎన్నికల్లో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన ఆరునెలల్లో పనులు ప్రారంభిస్తామన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉన్నా భూముల సమస్య పరిష్కారం కాలేదు. ఈ నేపథ్యంలో పోర్టు నిర్మాణంపై దృష్టి సారించి మార్చి లేదా ఏప్రిల్‌లో పనులు ప్రారంభిం చాలనే సంకల్పంతో ఉన్నారు. ఈలోగా భూసమస్యలు పరిష్కారానికి చురుగ్గా అడుగులేస్తున్నారు.

పోర్టు నిర్మాణం కోసం ప్రభుత్వం 2015 నుంచే కసరత్తు ప్రారంభించింది. నిర్మాణానికి అవసరమైన భూముల కోసం ఆ ఏడాది భూసేకరణ నోటిఫికేషన్ విడుదల చేయగా, తదనంతర పరిణామాలతో భూసమీకరణ చేపట్టారు. అయినప్పటికీ లక్ష్యం నెరవేరలేదు. పోర్టుకు అవసరమైన భూముల్లో 3014ఎకరాల ప్రభుత్వ అసైన్డ్ భూములు గతేడాది మార్చిలోనే కాకినాడ పోర్టు డైరెక్టర్‌కు అప్పగించారు. పట్టా భూముల విషయంలోనే రైతులను ఒప్పించడంలో జాప్యం జరుగుతూ వస్తోంది. పోర్టు నిర్మాణానికి అవసరమైన 2282 ఎకరాల పట్టా భూముల్లో భూసమీకరణ ద్వారా ఇప్పటివరకు దాదాపు 700 ఎకరాలు సేకరించగలిగారు. ఆయా భూములకు మాత్రమే రైతుల నుంచి అంగీకారపత్రాలు రాగా, మిగిలిన భూముల సేకరణ సందిగ్ధంలోనే ఉన్నాయి. భూసమీకరణ ద్వారా పోర్టు నిర్మాణానికి భూములిచ్చిన రైతులకు అమరావతి తరహాలో ప్యాకేజీ అమలు చేస్తున్నా భూములిచ్చేందుకు రైతులు ముందుకు రావడంలేదు. దీనిపై రైతులకు అవగాహన కల్పించేందుకు ప్రజాప్రతినిధులతో పాటు అధికారులు, పోర్టు గ్రామాల రైతుల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. ఈ దశలో భూ సమీకరణ కాకుండా భూ సేకరణకు రైతులు మొగ్గు చూపే అవకాశం ఉందని గ్రహించి అందుకు అవసరమైన కసరత్తు మొదలు పెట్టారు. భూ సమీకరణ రైతులకు మేలైన ప్యాకేజీ అయినప్పటికీ అందుకు ఇష్టపడని రైతులకు భూసేకరణ అమలు చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఉన్నట్టు తెలుస్తోంది.ఈ విషయాన్ని స్వయాన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమక్షంలో స్పష్టం చేసేందుకు మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ కొనకళ్ళ నారాయణరావులతో పాటు 'ముడా' అధికారులు పావులు కదిపారు. దానిలో భాగంగానే ఈనెల 8న పోర్టు గ్రామాల రైతులను సీఎం చంద్రబాబునాయుడుతో భేటీకి ముహూర్తం ఖరారు చేశారు. ఈ ముఖాముఖిలో భూసమీకరణ వల్ల ప్రయోజనాలు, భూసేకరణ లాభనష్టాలు రైతులకు క్షుణ్ణంగా వివరించే అవకాశం ఉంది. అనంతరం రైతుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని వారికి అనుగుణంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ముఖాముఖి తరువాత పోర్టు భూముల సమస్య ఒక కొలిక్కి వస్తుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.పోర్టు నిర్మాణానికి అవసరమైన భూములివ్వడానికి రైతులు వ్యతిరేకం కాకపోయినప్పటికీ వారిలో నెలకొన్న అనుమానాలు, అపోహలతో ముందుకు రాలేకపోతున్నారు. ముఖ్యంగా కొన్ని గ్రామాల్లో మాగాణి భూములుగా ఉన్న తమ భూములను మెట్టభూములుగా నమోదుచేశారని, తద్వారా తక్కువ లీజు పొందాల్సివస్తుందనే అభిప్రాయం రైతులలో ఉంది. భూసమీకరణ ద్వారా భూమిలిచ్చిన రైతులకు పదేళ్ళపాటు కౌలు చెల్లిస్తారు. మాగాణికి ఏడాదికి రూ.50 వేల వంతున,మెట్ట భూమికి 30 వేల రూపాయల వంతున ప్రతి ఏడాది10 శాతం పెంపుతో ఈ కౌలు చెల్లింపు జరుగుతుంది. దీంతో మెట్ట భూమిగా గుర్తించిన తమ భూములను మాగాణి భూములుగా పరిగణించాలనే డిమాండ్ రైతులలో ఉంది. తమ భూములకు బదులుగా తమకు కేటాయించే కమర్షియల్, రెసిడెన్షియల్ భూములు ఎక్కడిస్తారో స్పష్టం చేయాలనే అభిప్రాయంతో ఉన్నారు. భూ సమీకరణకు రైతులంతా వ్యతిరేకం కానప్పటికి అవసరాల రీత్యా భూ సేకరణ కోరుతున్న రైతుల విన్నపాన్ని ప్రభుత్వం ఆలకిస్తుందేమో చూడాల్సి ఉంది.

### సానుకూలత..

పోర్టు నిర్మాణ పనులు త్వరితగతిన ప్రారంభించాలనే అభిప్రాయంతో ప్రభుత్వం ఉంది. భూ సేకరణ ద్వారా రైతులకు చేకూరే ప్రయోజనాలు వివరించి, కానిపక్షంలో భూ సేకరణ అంశాన్ని సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకు వెళతాం. దానిలో భాగంగానే ఈనెల 8న పోర్టు గ్రామాల రైతులను సీఎంతో భేటీకి ఏర్పాటు చేశాం. ఆ రోజు సాయంత్రం 6 గంటలకు రైతులతో ముఖాముఖిలో ముఖ్యమంత్రి పాల్గొంటారు. ఈ సమావేశం ఫలితాలు సానుకూలంగా ఉంటాయని ఆశిస్తున్నాం.

\- మంత్రి కొల్లు రవీంద్ర

# రేషన్‌కార్డుల సిఫార్సు అధికారం నోడల్ ఆఫీసర్లకు

**గుంటూరులో ఒక్కో డివిజన్‌కు 50 చొప్పున కేటాయింపు**

**ఇదే రీతిన గ్రామాలకూ వర్తింపు**

గుంటూరు, జనవరి 5(ఆంధ్రజ్యోతి): జన్మభూమి-మా ఊరు గ్రామసభల సందర్భంగా దారిద్ర్య రేఖకు దిగువున నివసిస్తూ రేషన్‌కార్డు అవసరం ఉన్న వారి పేర్లను సిఫార్సు చేసే అధికారం నోడల్ ఆఫీసర్లకు ప్రభుత్వం కేటాయించింది. ఒక్కో నియోజకవర్గానికి ఇంచుమించు 500 నుంచి వెయ్యి కార్డులను వారు ప్రభుత్వానికి సూచించ వచ్చు. నోడల్ ఆఫీసర్లు సూచించిన పేద కుటుంబాలకు ఈ జన్మభూమిలోనే రేషన్ కార్డులు మంజూరు అవుతాయని అధికారవర్గాలు తెలిపాయి. జనాభా సంఖ్య అధికంగా ఉన్న గుంటూరు నగరంలో ఒక్కో డివిజన్‌కు 50 కార్డులు మంజూరు చేసే అధికారాన్ని ఇచ్చారు. దీంతో గ్రామసభల వద్ద రేషన్‌కార్డుల కోసం పేద ప్రజలు పెద్దఎత్తున దరఖాస్తు చేసుకొంటున్నారు.

జిల్లాకు ఈ దఫా జన్మభూమి సందర్భంగా 20 వేల కొత్త తెల్లరేషన్ కార్డులను ప్రభుత్వం మంజూరు చేసింది. అవి ప్రస్తుతం గ్రామ సభల్లో పౌరసరఫరాల శాఖ అధికారులు లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నారు. అయితే దారిద్ర్య రేఖకు దిగువున నివసిస్తూ ఇప్పటివరకు దరఖాస్తు చేసుకోకుండా గ్రామసభల వద్దకు వచ్చే పేద వాళ్లని కూడా పరిగణనలోకి తీసుకోవాలని జిల్లా మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఇటీవలే ముఖ్య మంత్రికి నివేదించారు. ఇప్పుడు కార్డు ఇవ్వ లేకపోతే మళ్లీ సంవత్సరం వరకు నిరీక్షించాల్సి ఉంటుందని, దీని వలన పేదవాళ్లు అసంతృప్తికి గురయ్యే అవకాశం ఉందని చెప్పారు. మంత్రి ప్రత్తిపాటి సూచనను సీఎం పరిగణనలోకి తీసుకొని సానుకూలంగా స్పందించారు. గ్రామసభల వద్ద తెల్లరేషన్‌కార్డుల కోసం దరఖాస్తు చేసుకొనేందుకు వచ్చే వారి వివరాలు పరిశీలించి అర్హులకు కొత్త కార్డులు మంజూరు చేయాలని ఆదేశించారు. ఈ బాధ్యతను జిల్లాలో ని 17 అసెంబ్లీ నియోజకవర్గాలకు నియమించిన నోడల్ ఆఫీసర్లకు కేటాయించారు.

జిల్లా కేంద్రంలో ఒక్కో డివిజన్‌కు 50 చొప్పున కేటాయించారు. దీంతో గ్రామసభల వద్ద కార్డుల కోసం ప్రజలు బారులుదీరుతోన్నారు. వారి అర్హతలను పరిశీలిస్తోన్న నోడల్ ఆఫీసర్లు అక్కడికక్కడే వారికి కార్డులు మంజూరు చేయొచ్చని ప్రభుత్వానికి నివేదికలు పంపిస్తోన్నారు. వారందరికి జన్మభూమి పూర్తి అయ్యేలోపు కొత్త కార్డులను ప్రభుత్వం ముద్రించి పంపుతుందని అధికారులు చెబు తోన్నారు. దీనివలన అర్హతలు కలిగి రేషన్‌కార్డు లేని కుటుంబాలు జన్మభూమి ముగిసేనాటికి జిల్లాలో చాలావరకు ఉండవని స్పష్టం చేస్తోన్నారు. జిల్లా నుంచి మొత్తం 10 వేల కొత్త కార్డులకు సిఫార్సు చేసే అధికారం నోడల్ అధికారులకు ప్రభుత్వం ఇవ్వడంతో అధి కారవర్గాలు ఊపిరి పీల్చుకొంటున్నాయి.

## టెయిల్‌పాండ్ ఏడీఈ సతీష్ బదిలీ

రెంటచింతల, జనవరి 5: సత్రశాలలోని నాగార్జునసాగర్ టెయిల్‌పాండ్ ప్రాజెక్టులో ఏడీఈగా పనిచేస్తున్న సతీష్‌ను విజయవాడలోని ఏపీఎస్ సీఆర్‌డీఏకు బదిలీ చేస్తూ జెన్‌కో ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. సతీష్ ప్రాజెక్టు ప్రారంభం నుంచి సుమారు 13 సంవత్సరాలుగా ఇక్కడ పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా సతీష్ విధి నిర్వహణలో సహకరించిన ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.





# లైట్ అప్ 2018

ప్రపంచంలోనే అతి ఎత్తయిన బిల్డింగ్ బుర్జ్‌ఖలీఫా.. మరో రికార్డును తన ఖాతాలో వేసుకుంది. 2018 నూతన సంవత్సరంలోకి అడుగుపెడుతూనే గిన్నిస్ రికార్డును సొంతం చేసుకుంది.

- బుర్జ్‌ఖలీఫా వేదికగా జరిగిన కొత్త సంవత్సరం వేడుకల్లో 'లైట్ అండ్ సౌండ్ షో' పర్యాటకులకు వినోదం పంచింది.
- కొత్త సంవత్సరం అనగానే ఏ దేశంలో అయినా సాధారణంగా బాణాసంచా కాల్చి వేడుకలు జరుపుతారు. దానికి భిన్నంగా యూఏఈ మాత్రం దుబాయ్‌లో అదిరిపోయే లైటింగ్‌షోను ఏర్పాటు చేసింది.

**ఈ షోకు 'లైట్‌అప్ 2018' అని పేరు పెట్టారు. ఈ షోను అద్భుతంగా తీర్చిదిద్దేందుకు ఐదు నెలల ముందు నుంచే సన్నాహాలు ప్రారంభించారు. మొత్తం 300 మంది నిపుణులు అన్ని రోజుల పాటు పరిశ్రమించి అద్భుతమైన లైటింగ్ దృశ్యాలను ఆవిష్కరించారు.**

- కొత్త సంవత్సరం వేడుకల కోసం దుబాయ్‌లోని బుర్జ్‌ఖలీఫా వద్ద యూఏఈ ఏర్పాటు చేసిన లైటింగ్ అండ్ సౌండ్‌షోకు అనేక ప్రత్యేకతలున్నాయి. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ)స్థాపకులు షేక్ జాయేద్ బిన్‌కు నివాళిగా ఈ లైట్ అండ్ సౌండ్ షోను ఏర్పాటు చేశారు. 2018 సంవత్సరాన్ని 'ఇయర్ ఆఫ్ జాయెద్'గా యూఏఈ ప్రకటించింది.
- ఇది ప్రపంచంలోనే అతిపెద్ద లైట్ అండ్ సౌండ్ షోగా గిన్నిస్ రికార్డులకెక్కింది.

✧ లైట్‌అప్‌షోకు అవసరమైన వస్తువులను వివిధ దేశాల నుంచి తెప్పించారు.
✧ 7 కి. మీ. పొడవైన విద్యుత్ వైర్లను, 25 కి. మీ. పొడవైన తాళ్లను వాడారు.
✧ నేపథ్య సంగీతాన్ని దుబాయ్, కైరోల్లోని స్టూడియోల్లో రికార్డు చేశారు.
✧ 80 మంది సంగీత కళాకారులు పాల్గొన్నారు.

- బుర్జ్ ఖలీఫా బిల్డింగ్ మొత్తానికి లైట్‌షోతో ఏర్పాటు చేశారు.
- ఇది విస్తీర్ణంలో 20 ఫుట్‌బాల్ మైదానాలంత (సుమారు 27 ఎకరాలు) ఉంటుంది.
- ఇంతకు ముందు ఈ రికార్డు చైనాలోని ఐసీసీ బిల్డింగ్ పేరు మీద ఉంది.

## నోరు తిరుగుతోందా?

How much wood, would a woodchuck chuck if a woodchuk, could chuck wood?




## పొడుపు కథ

కాళ్లు లేవు గానీ నడుస్తుంది. కళ్లు లేవు గానీ ఏడుస్తుంది. ఏమిటది?



## పజిల్ పూరించండి




## పద్యం

నిండునదులు పారు నిలిచి గంభీరమై
వెర్రివాగు పారు వేగఁబొర్లి
అల్పుడాడురీతి నధికుండు నాడునా?
విశ్వదాభిరామ వినురవేమ.

**భావం :** సెలయేరు వేగంగా ప్రవహించి అన్నింటినీ ధ్వంసం చేసినట్టే జ్ఞానం లేని వాడు ఆవేశంతో అన్ని పనులూ చెడగొడుతాడు. వివేకవంతుడు నిండు నది వలె పనులు సక్రమంగా పూర్తి చేస్తాడు.

## జంతర్ మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. ణపయంరి ▶..............
2. భవంవై ▶..............
3. శ్చితానిర్థం ▶..............
4. ధుబంత్రులుమి ▶..............
5. కరాపోలుక ▶..............

## ఆణిముత్యం

ఓర్పు అనేది ఎంత చేదుగా ఉంటుందో, దానివల్ల లభించే ప్రతిఫలం అంత తియ్యగా ఉంటుంది.



## జతపరచండి

ఈ ప్రముఖులనూ, వారి స్మారక స్థలాలనూ జతపరచండి

| | |
|---|---|
| 1. మహాత్మాగాంధీ | ఎ. శక్తిస్థల్ |
| 2. జవహర్‌లాల్‌నెహ్రూ | బి. విజయ్‌ఘాట్ |
| 3. లాల్‌బహదూర్ శాస్త్రి | సి. రాజ్‌ఘాట్ |
| 4. ఇందిరాగాంధీ | డి. శాంతివనం |
| 5. బాబూ జగ్జీవన్‌రామ్ | ఇ. చైత్రభూమి |
| 6. బి.ఆర్. అంబేద్కర్ | ఎఫ్. సమతాస్థల్ |

## పదాలు కనుక్కోండి

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| shoe | x | k | c | o | l | b |
| duck | l | n | e | e | r | g |
| doll | l | g | l | o | b | e |
| globe | o | q | n | c | w | c |
| block | d | n | s | h | o | e |
| green | u | w | k | c | u | d |

## జంబ్లింగ్ వర్డ్స్



1. LICPOE ________
2. IRF ________
3. RICME ________
4. MMCOISIONRE ________
5. SPINEORCT ________

## దారి కనుక్కోండి



చిత్రంలో కనిపిస్తున్న వాటిని తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!

**ఒకటికి మూడు**

1. కుక్క
2. DOG
3. कुत्ता



## నీడలు గుర్తించండి



## జవాబులు

**పజిల్ పూరించండి :** 17 (కనుక్కోవాల్సిన సంఖ్య ఎదురుగా ఉన్న రెండు అంకెలను కూడాలి 9+8=17), **జతపరచండి:** 1 సి, 2 డి, 3 బి, 4 ఎ, 5 ఎఫ్, 6 ఇ. **జంబ్లింగ్ వర్డ్స్ :** 1. POLICE, 2. FIR, 3. CRIME, 4. COMMISSIONER , 5. INSPECTOR, **పొడుపు కథ :** మేఘం, **జంతర్‌మంతర్ :** 1. పరిణయం, 2. వైభవం, 3. నిశ్చితార్థం, 4. బంధుమిత్రులు, 5. రాకపోకలు

# What is myopia?

N. Sunilkumar
Senior Faculty



Sr. Inter PHYSICS

## RAY OPTICS

### VERY SHORT ANSWER QUESTIONS

**1. Define focal length and radius of curvature of a concave lens.**

Ans: Focal length of a concave lens is the distance between optical centre and principal focus of the lens.
Radius of curvature of a concave lens is the radius of the sphere from which the lens is cut.

**2. What are the laws of reflection through curved mirrors?**

Ans: **Laws of reflection:**
1. The angle of reflection is equal to the angle of incidence.
2. The incident ray, reflected ray and the normal to the reflecting surface at the point of incidence lie in the same plane.

**3. Define 'power' of a convex lens. What is its unit?**

Ans: The power of a convex lens is defined as the tangent of the angle by which a lens converges a beam of light falling at unit distance from the optical centre. It is reciprocal of focal length $P = \frac{1}{f}$

SI unit of power of lens is dioptre (D).

**4. What is dispersion? Which composite colour gets relatively more dispersed?**

Ans: The phenomenon of splitting of white light into its constituent colours is known as dispersion.
Violet colour is relatively more dispersed.

**5. What is myopia? How can it be corrected?**

Ans: When the light from a distant object get converged at a point infront of retina then the distant object is not clearly visible. This defect is called myopia or short-sightedness.
Myopia is corrected by using spectacles having divergent lens (concave lens)
(or)
If the image of a distant object is focussed before the retina then it can not be seen clearly. This defect of eye is called myopia.

**6. What is hypermetropia? How can it be corrected?**


Ans: When the image of near object is formed behind the retina then near objects are not clearly visible. This defect of eye is called hypermetropia. Hypermetropia can be corrected by using spectacles having convergent lens.

### SHORT ANSWER QUESTIONS

**7. Define critical angle. Explain total internal reflection using a neat diagram.**

Ans: The angle of incidence corresponding to an angle of refraction of $90^0$ is called critical angle. i.e for a given pair of media.

When light travelling from denser medium towards rarer medium is incident on the interface of two media at an angle greater than critical angle it is totally reflected back into denser medium. This phenomenon is called total internal reflection.



**Explanation:**

When light ray enters from denser medium to a rarer medium it bends away from normal as shown by the ray $AO_1B$.

The incident ray $AO_1$ is partially reflected $(O_1C)$ and partially refracted $(O_1B)$. Here angle of refraction 'r' is greater than angle of incidence (i).


As the angle of incidence increases the angle of refraction also increases and finally bacomes $\frac{\pi}{2}$ as shown for ray $AO_3$. Here refracted ray $AO_3D$ grazes the interface.

Now, if the angle of incidence is further increased as shown for ray $AO_4$ the refraction is not possible and the incident ray is totally reflected back into denser medium which is called total internal reflection.


**8. With a neat labelled diagram explain the formation of image in a simple microscope.**

Ans: A simple microscope is a converging lens of small focal length.

In a simple microscope object is to be kept at a distance less than or equal to focal length of lens and eye is very close to lens. This forms an erect, magnified and virtual image between object and infinity.



When the object is at distance equal to focal length of the lens, the rays from the object after passing through the lens are parallel to each other. Hence image is formed at infinity as shown in figure (a)



When the object is at a distance less than focal length f of the lens, the rays after passing through the lens diverge away. When these diverging rays are produced back they meet between object and infinity i.e. image is formed between object and infinity (generally at near point) as shown in figure (b).


### LONG ANSWER QUESTIONS

**9. (a) Define snell's law. Using a neat labelled diagram derive an expression for the refractive index of the material of an equilateral prism.**
**(b) A ray of light, after passing through a medium, meets the surface separating the medium from air at an angle of $45^0$ and is just not refracted. What is the refractive index of the medium?**

Ans: **Snell's law:** The ratio of sine of angle of incidence (i) to the sine of angle of refraction (r) is a constant. This is called Snell's law.

$\frac{\sin i}{\sin r} = \text{constant}$ or $\frac{\sin i}{\sin r} = \mu_{21}$

Here, $n_{21}$ is refractive index of second medium with respect to first medium which is a constant for a given pair of media and for a given wave length of light.



**Expression for refractive index of material of prism:**
Consider a triangle prism ABC
Let the angle of incidence and angle of refraction of first face AB are $i$ and $r_1$
The angle of incidence at second face AC be $r_2$ and angle of refraction or angle of emergence be $e$.
Here, The angle between emergent ray RS and direction of incident ray PQ is called angle of deviation $\delta$.
From quadrilateral AQNR

$\underline{|A} + \underline{|QNR} = 180^0$ ...(i) ($\because$ angles at vetices Q and R are right angles)

From triangle QNR, $r_1 + r_2 + \underline{|QNR} = 180^0$ ...(ii)

from Eq. (i) and (ii), $r_1 + r_2 = A$ ...(iii)

As total deviation $\delta$ is external angle in triangle QMR

$\delta = (i - r_1) + (e - r_2)$

$\delta = i + e - A$ ...(iv)

From Eq.(iv) it is clear that angle of deviation depends upon angle of incidence.
From the graph between angle of incidence ($i$) and angle of deviation ($\delta$) as shown in figure except for $i = e$ the ray will have same deviation for two values of $i$ and e

At minimum deviation $D_m$ the refracted ray inside the prism is parallel to base BC.

When $\delta = D_m$ we have $i = e$ and $r_1 = r_2$

$\therefore$ from Eq. (iii) $2r = A$ or $r = \frac{A}{2}$

from Eq. (iv) $D_m = 2i - A$ or $i = \frac{A + D_m}{2}$

The refractive index of prism material with respect to surroundings is

$$\mu_{21} = \frac{\mu_2}{\mu_1} = \frac{\sin i}{\sin r} = \frac{\sin\left(\frac{A + D_m}{2}\right)}{\sin\left(\frac{A}{2}\right)}$$

$$\therefore \mu_{21} = \frac{\sin\left(\frac{A + D_m}{2}\right)}{\sin\left(\frac{A}{2}\right)}$$


(b) Angle of incidence $i = 45^0$
angle of refraction $r = 90^0$
refractive index $n = ?$
As the ray of light is travelling from denser towards rarer (air) medium

$$\mu = \frac{\sin r}{\sin i} = \frac{\sin 90^0}{\sin 45^0} = \frac{1}{\left(\frac{1}{\sqrt{2}}\right)} = \sqrt{2} = 1.414$$

**10. (a) Using a neat labelled diagram derive the mirror equation. Define linear magnification.**
**(b) An object is placd at 5cm from a convex lens of focal length 15cm. What is the position and nature of the image?**

Ans. Mirror equation is the relation between object distance ($u$) image distance ($v$) and focal length ($f$)

$$\frac{1}{v} + \frac{1}{u} = \frac{1}{f}$$



**Derivation:** Consider a concave mirror MPN of focal length $f$
Let an object AB is kept on the principal axis at a distance '$u$' from the pole 'P' of the mirror. Consider three rays from A as shown in figure.
The ray AM parallel to principal axis after reflection passes through focus F.
The ray ACN passing through centre of curvature retraces its path after reflection.
The ray AP incident at pole 'P' is reflected back following the laws of reflection.
Now the point $A'$ where all these rays meet is in the image of point 'A'. In the same way the image of point B is at $B'$.
Here for the object AB image $A'B'$ is formed at a distance $v$ from the pole.
For paraxial rays MP is almost a straight line perpendicular to CP.
From similar triangles $A'B'F$ and MPF

$$\frac{B'A'}{PM} = \frac{B'F}{FP} \text{ or } \frac{B'A'}{BA} = \frac{B'F}{FP} \quad (\because PM = AB) \quad ...(i)$$

Also as $\underline{|APB} = \underline{|A'PB'}$ the triangles $A'B'P$ and $ABP$ are also similar.

$$\therefore \frac{B'A'}{BA} = \frac{B'P}{BP} \quad ....(ii)$$

From Eq.(i) and (ii)

$$\frac{B'F}{FP} = \frac{B'P}{BP} \quad ....(iii)$$

But $B'F = B'P - FP$

$\therefore$ Eq. (iii) becomes. $\frac{B'P - FP}{FP} = \frac{B'P}{BP}$

Now taking the cartesian sign convention

$B'P = -v, FP = -f$ and $BP = -u$

$$\frac{-v - (-f)}{-f} = \frac{-v}{-u} \text{ or } \frac{v}{f} - 1 = \frac{v}{u}$$

$$\frac{v}{f} = 1 + \frac{v}{u} \quad \therefore \frac{1}{f} = \frac{1}{v} + \frac{1}{u}$$

This relation is mirror equation.

**Linear magnification:** Linear magnification is defined as the ratio of height of the image to height of the object.

$m = \frac{h'}{h} = -\frac{v}{u}$

(b) Object distance $u = -5cm$
focal length $f = 15cm$
image distance $v = ?$

from lens formula, $\frac{1}{v} - \frac{1}{u} = \frac{1}{f}$

$$\frac{1}{v} + \frac{1}{5} = \frac{1}{15}$$

$$\frac{1}{v} = \frac{1}{15} - \frac{1}{5} = \frac{1-3}{15} = \frac{-2}{15}$$

$\therefore v = -7.5cm$
Image is virtual.

# సామవేదంలో 'సామ' అనే పదానికి సరైన అర్థం?

## ప్రాచీన భారతదేశ చరిత్ర



ఎస్.రాజా చక్రధర్
సీనియర్ ఫ్యాకల్టీ

**1. ఆర్యులు భారతదేశంలో స్థిరపడిన సంవత్సరం?**
ఎ) క్రీ.పూ.2000 బి) క్రీ.పూ.1750
సి) క్రీ.పూ.1500 డి) క్రీ.పూ.1000

**2. ఆర్యులు భారతదేశంలో నివసించిన తొలి ప్రాంతానికి గల పేరు?**
ఎ) గంగా యమున అంతర్వేది బి) ఎగువ సింధు
సి) హిమాలయాలు డి) సప్తసింధు

**3. ఆర్యులు స్థానికంగా నివాసం ఏర్పర్చుకొన్న సింధు ప్రజలను ఏ పేరుతో వ్యవహరించేవారు?**
ఎ) ద్రవిడులు బి) దస్యులు
సి) పాణీలు డి) దేశీయులు

**4. ఆర్యులు ఆగమనం, వారి స్వస్థలాలకు సంబంధించి, రచయితల అభిప్రాయంలో సరైనది?**
ఎ) ఆర్యులు జన్మస్థలం యురేషియా - మాక్స్‌ముల్లర్
బి) ఆర్యుల తొలి నివాసం పర్షియా - రోడ్స్
సి) ఆర్యులు టిబెట్ ప్రాంతవాసులు - దయానంద సరస్వతి డి) పైవన్నీ

**5. ఆర్యులు ఆర్కిటిక్ ప్రాంతం నుంచి వలసవచ్చారని పేర్కొంటూ 'ద ఆర్కిటిక్ హోమ్ ఆఫ్ ఆర్యన్స్' గ్రంథాన్ని రచించింది?**
ఎ) లాసెన్ బి) బాలగంగాధర్ తిలక్
సి) రాజారామ్మోహన్‌రాయ్ డి) ఎవరూ కాదు

**6. ఆర్యుల గురించి, వారి ఇష్ట దైవాల గురించి తెలిపే భోగజ్‌కోయి శాసనాన్ని ఎక్కడ కనుగొన్నారు?**
ఎ) టర్కీ బి) ఇరాన్ సి) ఇండోనేషియా డి) చైనా

**7. ఆర్య సంస్కృతికి ప్రతీకమైన వేదాలను 'అపౌరుషేయాలు' అనడానికి కారణం?**
ఎ) ప్రపంచంలో తొలి మత గ్రంథాలు కావడం
బి) వీటిని మానవులు సృష్టించలేదు
సి) ప్రాచీన కాలానికి చెంది ఉండటం డి) పైవన్నీ

**8. కర్మ, భక్తి, యోగ, జ్ఞాన మార్గాలను గురించిన చర్చలు ఉన్న వేద భాగం?**
ఎ) అరణ్యకాలు బి) బ్రాహ్మణాలు
సి) ఉపనిషత్తులు డి) ఏవీకావు

**9. భారత ఆధ్యాత్మిక చింతనకు మూలాధారాలు?**
ఎ) ఉపనిషత్తులు బి) అరణ్యకాలు
సి) ఉపవేదాలు డి) బ్రాహ్మణాలు

**10. ప్రపంచంలో అతి ప్రాచీన గ్రంథం?**
ఎ) రుగ్వేదం బి) జెండ్ అవెస్తా
సి) ఓల్డ్ టెస్టమెంట్ డి) పంచ్‌జంగ్

**11. రుగ్వేదానికి సంబంధించి కింది వాటిలో వాస్తవాన్ని గుర్తించండి?**
ఎ) రుగ్వేదంలో మండలాలు 10
బి) రుగ్వేదంలో శ్లోకాలు 1028
సి) రుగ్వేదంలో 1028 సార్లు ప్రయోగించిన పదం 'ఓం'
డి) పైవన్నీ

**12. పురుష సూక్తంలో చాతుర్వర్ణ వ్యవస్థను ప్రస్తావించిన వేదం?**
ఎ) రుగ్వేదం బి) సామవేదం
సి) యజుర్వేదం డి) అధర్వణవేదం

**13. రుగ్వేదంలో ప్రస్తావించిన జంతువు, ముఖ్యనదిని పేర్కొనండి?**
ఎ) ఆవు - గంగానది బి) ఏనుగు - సింధునది
సి) పులి - గంగానది డి) సింహం - సరస్వతి

**14. ఆంధ్రుల ప్రస్తావన ఉన్న ఐతరేయ బ్రాహ్మణం ఏ వేదంలో ఉంది?**
ఎ) రుగ్వేదం బి) సామవేదం
సి) యజుర్వేదం డి) అధర్వణవేదం

**15. సామవేదంలో 'సామ' అనే పదానికి సరైన అర్థం?**
ఎ) సంగీతం బి) మధురం సి) గీతం డి) శ్రావ్యం

**16. బ్రాహ్మణాల్లో పెద్దదైన శతపథ బ్రాహ్మణం ఏ వేదంలో ఉంది?**
ఎ) రుగ్వేదం బి) యజుర్వేదం
సి) సామవేదం డి) అధర్వణవేదం

**17. 'సత్యమేవ జయతే' అనే వాక్యం ఉన్న మండోక ఉపనిషత్తు ఏ వేదంలో ఉంది?**
ఎ) రుగ్వేదం బి) సామవేదం
సి) యజుర్వేదం డి) అధర్వణవేదం

**18. కింది వాటిలో అధర్వణవేదానికి సంబంధించి వాస్తవం ఏది?**
ఎ) ఆయుర్వేద వైద్యానికి నిలయం
బి) మంత్రాలు, వశీకరణ శక్తులకు నిలయం
సి) గణిత శాస్త్రానికి నిలయం డి) పైవన్నీ

**19. కింది వాటిలో వేదాంగాలు, వాటి అంశాల సరిజత క్రమం.**

| | |
|---|---|
| 1. కల్ప | ఎ. సక్రమ ఉచ్చారణ |
| 2. శిక్ష | బి. సూత్రాలు |
| 3. నిరుక్త | సి. స్వర ఉచ్ఛారణ |
| 4. చందస్సు | డి. భాషోత్పత్తి |
| 5. జ్యోతిష్యం | ఇ. భవిష్యత్ తరం |

ఎ) ఎ, బి, సి, డి, ఇ బి) ఇ, డి, సి, బి, ఎ
సి) బి, ఎ, డి, సి, ఇ డి) ఎ, డి, సి, ఇ, బి

**20. కింది వాటిలో ప్రాచీన కాలం నాటి నదులను నూతన పేర్లతో జతపరచండి.**
ఎ) అస్కిణి - చీనాబ్ బి) సురౌపి - సరస్వతి
సి) సుతుద్రి - సట్లెజ్ డి) పైవన్నీ

**21. ఆర్యుల రాజ్యాలకు గల పేరు?**
ఎ) నగర రాజ్యాలు బి) తెగల రాజ్యాలు
సి) ఉన్నత రాజ్యాలు డి) వలస రాజ్యాలు

## పోటీ పరీక్షల ప్రత్యేకం

### ఇండియన్ హిస్టరీ

**22. ఆర్య తెగల మధ్య జరిగిన చారిత్రక యుద్ధం?**
ఎ) దశరాజగణ యుద్ధం బి) తెగ రాజుల యుద్ధం
సి) కురుక్షేత్ర యుద్ధం డి) ఏదీకాదు

**23. దశరాజగణ యుద్ధంలో విజయం సాధించిన భరత తెగ పాలకుడు?**
ఎ) సుధాముడు బి) శత్రుఘ్నుడు సి) తక్షుడు
డి) భరతుడు

**24. ఆర్యుల పరిపాలనలో వివిధ స్థాయులను తెలిపే పాలన క్రమం.**
ఎ) గ్రామ - విష్ - కుల - జన
బి) కుల - గ్రామ - విస్ - జన
సి) జన - కుల - విష్ - గ్రామ
డి) విస్ - గ్రామ - కుల - జన

**25. ఆర్యుల కాలంలో సభ, సమితుల కర్తవ్యం?**
ఎ) పన్నుల వసూళ్లు బి) సలహా సంస్థలు
సి) శాసన సంస్థలు
డి) గ్రామ పాలన సంస్థలు

**26. రుగ్వేదం కాలంలో అత్యంత ప్రాముఖ్యం పొందిన ప్రభుత్వ ఉద్యోగి?**
ఎ) సేనాని బి) యువరాజు
సి) పురోహితుడు డి) గ్రామణి

**27. ఆర్యుల కాలంలో ప్రజాస్వామ్య విధానానికి నిదర్శనంగా నిలిచే లక్షణం?**
ఎ) గ్రామ పాలన బి) రాజును ఎన్నుకోవడం
సి) స్త్రీలకు ఉన్నత అవకాశాలు ఇవ్వడం
డి) కుల వ్యవస్థ లేకపోవడం

**28. తెగలోని ప్రజలందరికీ సభ్యత్వం కలిగి, రాజన్‌ను ఎన్నుకొనే సంస్థ?**
ఎ) సభ బి) సమితి
సి) విధాత డి) గణ

**29. రుగ్వేద ఆర్యుల ప్రధాన వృత్తి?**
ఎ) వడ్రంగం బి) వ్యవసాయం
సి) పశుపోషణ డి) వాణిజ్యం

**30. పశువుల మందల కోసం ఆర్య తెగల మధ్య జరిగే యుద్ధాలు?**
ఎ) పాణీలు బి) గోవిష్టులు సి) గవిష్టి డి) గణాలు

**31. ఆర్యులకాలంలో పరిపాలన అధికారులు, విధులకు సంబంధించి సరైనది?**
ఎ) గూఢచారి - స్పాస బి) రక్షక భటుడు - జీవగృభ
సి) పచ్చిక మైదానాల పర్యవేక్షకుడు - వ్రజపతి
డి) పైవన్నీ

**32. ఆర్యుల కాలంలో సోమ, సుర అనేవి?**
ఎ) గ్రామసభలు బి) రెవెన్యూ డివిజన్లు
సి) మత్తు పానీయాలు డి) న్యాయస్థానాలు

**33. రుగ్వేద ప్రజలు తమ రక్షణ కోసం రాజుకు చెల్లించే పన్ను?**
ఎ) బలి బి) భాగ సి) సుల్క డి) పైవన్నీ

**34. రుగ్వేద కాల యుద్ధాల్లో తరచూ వాడే పదం 'పురుచరిస్ను' అంటే?**
ఎ) పదాతి దళాలు బి) రథాల వరుసలు
సి) అశ్విక దళాలు డి) కదిలే కోటలు

**35. ఆర్యుల కాలంలో విశ్వపర, లోపాముద్ర, గార్గి, ఘోష్ అనేవారు?**
ఎ) వేద పండితులు బి) మహిళా విద్వాంసులు
సి) మహిళా పాలకులు డి) రాజు బంధువులు

**36. ఆర్యులు ఎక్కువగా ధరించే వస్త్రాలు?**
ఎ) పట్టు వస్త్రాలు బి) నూలు వస్త్రాలు
సి) ఉన్ని వస్త్రాలు డి) పైవన్నీ

**37. ఆర్యుల ఆభరణంగా, ప్రామాణిక ద్రవ్యంగా చెలామణి అయినది?**
ఎ) నిష్కం బి) శతమానం సి) కర్షాపణం డి) సువర్ణం

**38. ఆర్యులు గుర్రాలను ఎక్కువగా ఏ కార్యక్రమాలకు ఉపయోగించారు?**
ఎ) వ్యవసాయం బి) యుద్ధాలు
సి) రథ పందేలు డి) రవాణా

**39. ఆర్యులకు సంబంధించి వస, అభివసు, నివి అనేవి దేనికి సంబంధించినవి?**
ఎ) వస్త్రాలు బి) ఆహార పదార్థాలు
సి) పన్నులు డి) నాణేలు

**40. ఆర్యుల ప్రధాన ఆరాధ్య దైవం?**
ఎ) ఇంద్రుడు బి) బ్రహ్మ
సి) మహేశ్వరుడు డి) శ్రీరాముడు

**41. రుగ్వేద ఆర్యులు ఇంద్రుడిని ఏ పేరుతో పూజించేవారు?**
ఎ) విజయుడు బి) పురంధరుడు
సి) వజ్రాయుధుడు డి) సురరాజు

**42. సర్వాంతర్యామిగా, నీతి పాలకుడిగా ఆర్యులు ఏ దేవుడ్ని ఆరాధించారు?**
ఎ) ఇంద్రుడు బి) వరుణుడు
సి) ఆశ్వని దేవతలు డి) అగ్ని

**43. ఆర్యులు మధ్యవర్తి, పథకృతి అనే పేర్లతో ఆరాధించే దైవం?**
ఎ) ఇంద్రుడు బి) వరుణుడు సి) అగ్ని డి) సోముడు

**44. నార్డిక్ జాతికి చెందిన ఆర్యులు అనుసరించిన మతాన్ని 'హెనోథీయిజం' అంటారు. దాని అర్థం?**
ఎ) ప్రకృతి ఆరాధన బి) దేవుడు సర్వాంతర్యామి
సి) అన్ని మతాలు ఒక్కటే
సి) దేవుడు ఒక్కడే,
రూపాలు వేరు

**45. రాజకీయ అంశాల్లో రుగ్వేద, మలివేద కాలాల మధ్య తేడాల్లో సరైనది.**
ఎ) రాజన్ విరాట్, సామ్రాట్ బిరుదులు ధరించారు
బి) సభ, సమితులు ప్రాధాన్యం కోల్పోయాయి
సి) మహిళల స్వేచ్ఛ అడుగంటింది డి) పైవన్నీ

**46. పురోహితుడికి వధువును కానుకగా ఇవ్వడాన్ని ఏ వివాహంగా పరిగణిస్తారు?**
ఎ) ఆర్ష వివాహం
బి) దైవ వివాహం
సి) బ్రహ్మ వివాహం
డి) ప్రజాపత్య వివాహం

**47. వరకట్నం, కన్యాశుల్కం లేకుండా జరిగే వివాహాలను ఆర్యుల కాలంలో ఏమని పిలిచారు?**
ఎ) ఆర్ష వివాహం
బి) అసుర వివాహం
సి) ప్రజాపత్య వివాహం
డి) బ్రహ్మ వివాహం

**48. భారతదేశంలో క్రీ.పూ. 1000లో ఇనుమును కనుగొన్న ప్రాంతం?**
ఎ) గాంధార బి) తక్షశిల సి) వారణాసి డి) గిరివజ్రం

**49. మలివేద కాలంలో విధులు నిర్వహించే ఉద్యోగుల్లో సరైనది.**
ఎ) సంగ్రాహిత - కోశాధికారి
బి) బాగదఘ - పన్నుల వసూళ్లు
సి) అక్షవహ - జూదగృహ పర్యవేక్షణ డి) పైవన్నీ

**50. భారతీయ సంస్కృతిని ప్రతిబింబించే గ్రంథాలు వాటి సంఖ్యను తెలిపే సరైన క్రమం?**
ఎ) వేదాలు 4, ఉపవేదాలు 4, ఉపనిషత్తులు 108, పురాణాలు 18
బి) వేదాలు 4, ఉపవేదాలు 5, ఉపనిషత్తులు 100, పురాణాలు 3
సి) వేదాలు 4, ఉపవేదాలు 4, ఉపనిషత్తులు 100, పురాణాలు 21
డి) వేదాలు 4, ఉపవేదాలు 6, ఉపనిషత్తులు 108, పురాణాలు 18

**51. పంచమవేదం, జయసంహితగా పేరుపొందిన భారత ఇతిహాస గ్రంథం?**
ఎ) రామాయణం బి) మహాభారతం
సి) భాగవతం డి) ఏదీకాదు

**52. కురుక్షేత్రంలో కౌరవ పాండవుల మధ్య చారిత్రక యుద్ధం జరిగిన సంవత్సరం?**
ఎ) క్రీ.పూ.800 బి) క్రీ.పూ.750
సి) క్రీ.పూ.700 డి) క్రీ.పూ.620

### సమాధానాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1) సి | 12) ఎ | 23) ఎ | 34) డి | 45) డి |
| 2) డి | 13) డి | 24) బి | 35) బి | 46) బి |
| 3) బి | 14) ఎ | 25) సి | 36) సి | 47) సి |
| 4) డి | 15) డి | 26) సి | 37) ఎ | 48) ఎ |
| 5) బి | 16) బి | 27) బి | 38) ఎ | 49) డి |
| 6) బి | 17) డి | 28) బి | 39) ఎ | 50) ఎ |
| 7) బి | 18) డి | 29) సి | 40) ఎ | 51) బి |
| 8) సి | 19) సి | 30) సి | 41) బి | 52) బి |
| 9) ఎ | 20) డి | 31) డి | 42) బి | |
| 10) ఎ | 21) బి | 32) సి | 43) సి | |
| 11) డి | 22) ఎ | 33) ఎ | 44) డి | |



## అడ్మిషన్స్

### ఏపీ ఆదర్శ పాఠశాలల్లో ప్రవేశాలు

**ఆం**ధ్రప్రదేశ్‌లోని 164 ఆదర్శ పాఠశాలల్లో 2018-19 విద్యా సంవత్సరానికి 6వ తరగతిలో ప్రవేశానికి రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ దరఖాస్తులు కోరుతోంది.
**అర్హత:** సంబంధిత జిల్లాలో ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 2017-18 విద్యా సంవత్సరం చదువుతున్న అభ్యర్థులు అర్హులు. ఆయా పాఠశాలల్లో 2016-17, 2017-18 సంవత్సరాల్లో నిరవధికంగా చదివి ఉండాలి.
**వయసు:** 01-09-2016 నుంచి 31-08-2008 మధ్య జన్మించివారై ఉండాలి. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.
**ఎంపిక:** ప్రవేశ పరీక్ష ద్వారా
**ప్రవేశ పరీక్ష తేదీ:** 2018 ఏప్రిల్ 8
**దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా
**దరఖాస్తు ప్రారంభం:** 2018 జనవరి 16
**చివరి తేదీ:** 2018 ఫిబ్రవరి 16
**వెబ్‌సైట్:** http://cse.ap.gov.in/DSE/

### మ్యాట్ - ఫిబ్రవరి 2018

**దే**శవ్యాప్తంగా ఉన్న వివిధ మేనేజ్‌మెంట్ సంస్థలోని ఎంబిఏ, పిజిడిఎం కోర్సుల్లో ప్రవేశానికి ఆలిండియా మేనేజ్‌మెంట్ అసోసియేషన్(ఎఐఎంఏ) దరఖాస్తులు కోరుతోంది.
**అర్హత:** ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత. డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్న అభ్యర్థులు కూడా అర్హులే.
**ఎంపిక:** మేనేజ్‌మెంట్ ఆప్టిట్యూడ్ టెస్ట్(మ్యాట్) ద్వారా
**ప్రవేశ పరీక్ష తేదీ:**
2018 ఫిబ్రవరి 4 (పేపర్ బేస్డ్ టెస్ట్), 2018 ఫిబ్రవరి 10 (కంప్యూటర్ బేస్డ్ టెస్ట్)
**దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్
**చివరి తేదీ:** 2018 జనవరి 26
**వెబ్‌సైట్:** http://apps.aima.in/matfeb18/

# అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

● ప్రాధాన్యతా క్రమంలో సమస్యలన్నీ పరిష్కరిస్తాం..
● శాసన సభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు

గుజ్జర్లపూడి(సత్తెనపల్లిరూరల్), జనవరి 5: ప్రభుత్వం అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తోందని శాసనసభ స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు అన్నారు. మండలంలోని గుజ్జర్లపూడిలో శుక్రవారం జరిగిన జన్మభూమి- మా ఊరు గ్రామసభలో స్పీకర్ పాల్గొని ప్రసంగించారు. ప్రజల కోసమే ప్రభుత్వం జన్మభూమి సభలు నిర్వహిస్తోందన్నారు. సభల ద్వారా సమస్యలు పరిష్కరించడం, అర్హులను గుర్తించి సంక్షేమ ఫలాలు అందేలా చూస్తామన్నారు. ఈ మూడున్నరేళ్లలో గుజ్జర్లపూడిలో 5 కోట్ల రూపాయలకుపైగా అభివృద్ధి పనులు జరిగాయన్నారు. గ్రామం నుంచి లగడపాడు వెళ్లే రహదారి అధ్వానంగా ఉందని, పీహెచ్‌సీ సబ్-సెంటర్‌కు మరమ్మతులు, అర్హులకు మరికొన్ని ఎన్టీఆర్ గృహాలు మంజూరు చేయాలని సర్పంచ్ పుట్టా శివపార్వతి చల


గుజ్జర్లపూడి జన్మభూమి గ్రామసభలో మాట్లాడుతున్న స్పీకర్ డాక్టర్ కోడెల

మయ్యలు స్పీకర్‌ను కోరారు. స్పీకర్ సమాధానమిస్తూ ప్రాధాన్యతా క్రమంలో సమస్యలన్నీ పరిష్కరిస్తామని చెప్పారు. ముందుగా జన్మభూమి ప్రతిజ్ఞ చేశారు. గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. చిన్నారులతో అక్షరాలు దిద్దించారు. విద్యార్థులకు యూనిఫాం, ఆటల పోటీల విజేతలకు ప్రశంసాపత్రాలు, కొత్త రేషన్‌కార్డులు, పింఛన్లు, చంద్రన్న బీమా చెక్కులు అందజేశారు. ఎంపీపీఎస్‌లో డిజిటల్ తరగతి గదిని స్పీకర్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ బొర్రా కోటేశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షుడు మక్కెపాటి రామచంద్రరావు, సంగం డెయిరీ డైరెక్టర్ పోపూరి కృష్ణారావు, టీడీపీ నేతలు కోమటినేని శ్రీనివాసరావు, కొనికినేని సత్యనారాయణ, గంగూరి అమరేశ్వరరావు, ఆళ్ళ సాంబయ్య, పలువురు స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు. మండలంలోని పణిదం, గోరంట్ల గ్రామాలలో జరిగిన జన్మభూమి గ్రామ సభల్లో రేషన్ కార్డులు, పింఛన్లు మంజూరు కోరుతూ ప్రజల నుంచి వచ్చిన అర్జీలు అధికారులు స్వీకరించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు బాణావత్ శివబాయి, బెజ్జంకి వేణాద్రి, ఎంపీటీసీ నిమ్మగడ్డ సుశీల పాల్గొన్నారు.

## సంక్షిప్తం

### రోడ్డు మంజూరు చేసి ఊళ్లో అడుగుపెట్టండి

● అధికారులు, ప్రజాప్రతినిధులకు స్పష్టం చేసిన వేపకంపల్లి గ్రామస్థులు

కారంపూడి, జనవరి 5 : మండలంలోని వేపకంపల్లి గ్రామానికి వెళ్లే రహదారి రెండు దశాబ్దాలుగా చిన్నాభిన్నంగా ఉన్నా ఏ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, ఆ రోడ్డుకు నిధులు మంజూరు చేసిన తరువాతే గ్రామంలో జన్మభూమి-మా ఊరు సభ నిర్వహించాలని గ్రామస్థులు, స్థానిక టీడీపీ నాయకులు అధికారులు, ప్రజాప్రతినిధులకు స్పష్టం చేశారు. జన్మభూమి గ్రామసభ నిర్వహించేందుకు శుక్రవారం గ్రామానికి వెళ్లిన అధికారులకు గ్రామస్థులు, అధికార పార్టీ కార్యకర్తల నుంచి నిరసన వ్యక్తమైంది. ఎంపీపీ రామావత్ నాగులునాయక్, జడ్పీటీసీ వలపా బాలస్వామి టీడీపీ కార్యకర్తలకు నచ్చజెప్పినా ప్రయోజనం లేకపోయింది. జిల్లా అధికార యంత్రాంగం స్పందించి రోడ్డు సమస్యను పరిష్కరించాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు. పార్టీ ఆవిర్భావం నుంచి టీడీపీకి కంచుకోటగా ఉన్న గ్రామానికి కేవలం ఒకటిన్నర కిలోమీటర్ల రోడ్డు మంజూరు చేయకపోవడం తమ దురదృష్టమని సర్పంచ్ బొల్నేడి వెంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గ ప్రత్యేకాధికారి, ఉద్యాన శాఖ ఉపసంచాలకులు ఎంజీ దేవముని రెడ్డి మాట్లాడుతూ రహదారి నిర్మాణానికి ముఖ్యమంత్రి స్పెషల్ గ్రాంటు రూ.88 లక్షలు మంజూరైె రెండు నెలలైందని, అయితే నిధుల విడుదలలో జాప్యం జరుగుతోందన్నారు. ఎంపీపీ, జడ్పీటీసీలు కలుగజేసుకొని అందరం కలిసి ముఖ్యమంత్రి పేషీకి వెళ్లి గ్రామ రహదారి పరిస్థితిని విన్నవిద్దామని నచ్చజెప్పిన అనంతరం గ్రామసభ నిర్వహించారు.

### మల్లవరానికి అధికార యంత్రాంగం

● ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

రెంటచింతల, జనవరి 5: మల్లవరం చెరువకు టెయిల్‌పాండ్ డ్యాం నీరు శీర్షికతో గురువారం ఉదయం ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన వార్తకు అధికార యంత్రాంగం స్పందించింది. రెవెన్యూ, పోలీసు, ఇంజనీరింగ్ అధికారులు శుక్రవారం మల్లవరం వచ్చి గ్రామస్థులతో సమావేశమయ్యారు. పైర్లు నీట మునిగాయని, భవిష్యత్‌లో భారీ వర్షాలు వస్తే పరిస్థితి ఏంటని గ్రామస్థులు ఈ సందర్భంగా అధికారులను ప్రశ్నించారు. అధికారులు డ్యాం ఎస్ఈ శేషారెడ్డితో సంప్రదింపులు జరిపి ఇకపై నీరు నిల్వ ఉంచే అవకాశం లేదని స్పష్టం చేశారు. తహసీల్దార్ లెవి మాట్లాడుతూ గ్రామస్థులు అధైర్యపడాల్సిన పనిలేదని భరోసా కల్పించారు. సర్వేయర్ శ్రీనివాస్, ఎస్ఐ కోటేశ్వరరావు, ఆర్ఐ రాజారావు, ప్రాజెక్టు ఏడీఈ బాషా తదితరులున్నారు.

## సీఆర్‌లో అంతర్ కళాశాలల తైక్వాండో పోటీలు

గణపవరం(నాదెండ్ల), జనవరి 5 : మండలంలోని సీఆర్ కళాశాల ప్రాంగణంలోని చుండి సుబ్బారావు ఆడిటోరియంలో ఏఎన్‌యూ అంతర్ కళాశాలల తైక్వాండో ఒక్కరోజు పోటీలు శుక్రవారం జరిగాయి. కళాశాల పాలకవర్గ అధ్యక్షుడు చుండి వేణుగోపాల్ పోటీలు ప్రారంభించారు. వివిధ కళాశాలల నుంచి సుమారు 50 మందికి పైగా పోటీలలో పాల్గొన్నారు. బాలురు, బాలికల విభాగాలలో అండర్ 54, 58, 63, 68, 74, 80పైన కిలోల విభాగాలలో నాకౌట్ పద్ధతిలో జరిగిన పోటీలు ఆసక్తికరంగా సాగాయి.

బాలుర 54 కిలోల విభాగంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను జి.శాంతివర ప్రసాద్(వీఆర్ఎస్ అండ్ వైఆర్ఎన్ చీరాల), పి.మహేష్‌బాబు(జేకేసీ కళాశాల గుంటూరు), షేక్ బాషా(ఎస్ఎస్ఎన్, నరసరావుపేట)లు సాధించారు 58 కిలోల విభా


తైక్వాండో పోటీలు ప్రారంభిస్తున్న వేణుగోపాల్

గంలో షేక్ అమీర్(జేకేసీ, గుంటూరు), జి.ప్రవీణ్‌కుమార్(జేకేసీ, గుంటూరు) పి.శాంసన్(ఏఎన్‌యూ సీపీఈఎస్ఎస్)లు, 63 కేజీల విభాగంలో సీహెచ్ ప్రసన్న మణికుమార్(వాగ్దేవి, నరసరావుపేట), డి.రాజ్‌కుమార్‌నాయక్(చలపతి ఫార్మసి), యు.నరేంద్ర(జేకేసీ, గుంటూరు), 68 కేజీల విభాగంలో పి.అఖిల్(ఎస్ఎమ్ కళాశాల, ఎస్‌కొండ), డి.వెంకట గంగాధర్(జేకేసీ, గుంటూరు), కె.శ్రీనివాసరావు(ఎస్ఎస్ఎన్, నరసరావుపేట), 74 కేజీల విభాగంలో ఎస్.సాయితేజ(చైతన్యభారతి, చీరాల), పీఎన్ వెంకటేశ్వర్లు(ఎస్ఎస్ఎన్, నరసరావుపేట), కె.దివ్య సాయిబాలాజి(జేకేసీ, గుంటూరు)లు ప్రథమ, ద్వితీయ స్థానాల్లో గెలుపొందారు.

బాలికల 46 కేజీలలోపు విభాగంలో వి.పింకి సంయుక్త(ఏఎంరెడ్డి ఫార్మసి, నరసరావుపేట), సాయి కిరణ్మయి(ఏఎన్‌యూ), వై.శ్రీలక్ష్మి(వైఏ గవర్నమెంటు డిగ్రీ కళాశాల), 53 కేజీలలోపు విభాగంలో పి.మాధురి(వైఏ గవర్నమెంటు డిగ్రీ కళాశాల), 73 కేజీలలోపు విభాగంలో కె.శిరీష(వైఏ గవర్నమెంటు డిగ్రీ కళాశాల, వి.వినీత(చైతన్య భారతి కళాశాల, చీరాల), వి.మానసప్రియ(వైఏ గవర్నమెంటు డిగ్రీ కళాశాల)లు గెలుపొందారు. పోటీలను ప్రిన్సిపాల్ ఎం.శ్రీనివాసరావు, పీడీ బుజ్జిబాబు తదితరులు పర్యవేక్షించారు.

### గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి

● జడ్పీ చైర్‌పర్సన్ జానీమూన్


సీమంతాలు నిర్వహిస్తున్న జానీమూన్

కాకుమాను, జనవరి 5: గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం విశేష కృషి చేస్తోందని జడ్పీ చైర్‌పర్సన్ షేక్ జానీమూన్ అన్నారు. మండలంలోని కొఠివానిపాలెంలో శుక్రవారం జరిగిన జన్మభూమి - మా ఊరు సభలో ఆమె పాల్గొని ప్రసంగించారు. సామాజిక పింఛన్లు పెంచిన ఘనత సీఎం చంద్రబాబుదేనన్నారు. నదులు అనుసంధానం చేసిన రైతు బాంధవుడు అని కొనియాడారు. ఎంపీపీ శైలజ మాట్లాడుతూ అభివృద్ధిలో అందరూ భాగస్వాములవ్వాలన్నారు. కన్నతల్లిని, జన్మభూమి, మాతృభాషను మరువకూడదన్నారు. గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. సర్పంచి గార్లపాటి సుబ్బాయమ్మ, ఎంపీటీసీ రెడ్డి నందకుమారి, మండల ప్రత్యేక అధికారి మోహనరావు, తహసీల్దార్ జగన్మోహన్‌రావు, ఏవో ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుసేవలో రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దుతా

● దుగ్గిరాల మార్కెట్ యార్డు నూతన చైర్మన్ కేసంనేని శ్రీధర్


యార్డు నూతన పాలకవర్గ సభ్యులతో చైర్మన్ శ్రీధర్, కార్యదర్శి బ్రహ్మయ్య

దుగ్గిరాల, జనవరి 5: రైతు పక్షపాతిగా దుగ్గిరాల యార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతాననియార్డు చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన కేసంనేని శ్రీధర్ తెలిపారు. స్థానిక పసుపు మార్కెట్ యార్డు నూతన పాలకవర్గ సభ్యులు శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. చైర్మన్‌గా కేసంనేని శ్రీధర్, వైస్ చైర్మన్‌గా చందు సాయిబాబు, పాలకవర్గ సభ్యులు(డైరెక్టర్లు) బాధ్యతలు స్వీకరించారు. కార్యదర్శి వై.బ్రహ్మయ్య కేసంనేనికి బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి తనపై నమ్మకం ఉంచి అప్పగించిన బాధ్యతకు న్యాయం చేస్తానన్నారు. ప్రభుత్వ సహకారంతో రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు సకాలంలో అందించడం, పసుపు విస్తీర్ణం పెంచేందుకు కృషి చేస్తానన్నారు. డైరెక్టర్లుగా మంద్రు శివనాగేశ్వరరావు, చొప్పర రత్నకుమారి, అంచె హరినాథ్‌బాబు, ఆరుమళ్ల నాగిరెడ్డి, పుయ్యూరు శ్రీనివాసరెడ్డి, ఆరె శేఖర్, మున్నంగి దావీదు, దేశబోయిన శివరామకృష్ణ, పీతా సాంబయ్య, పాలడుగు సుబ్బారావు, మైలా వెంకట సుబ్బయ్య, షేక్ బాషా, చుండూరు ఉమామహేశ్వరరావు, కఠారు వరప్రసాద్, సొసైటీ అధ్యక్షుడు(అత్తోట), దుగ్గిరాల సర్పంచ్ మేషావత్ పార్వతీబాయి బాధ్యతలు స్వీకరించారు. తాళ్ల అశోక్‌యాదవ్, యలవర్తి ప్రసాద్, అంచే మారుతీవరప్రసాద్, శంకర్‌లాల్, కేసంనేని వాసు, వల్లూరు నరసింహారావు, నాయుడు సీతయ్య, ప్రసంగి కొండలు, తాడిబోయిన రామకృష్ణ తదితరులు నూతన పాలకవర్గానికి అభినందనలు తెలిపారు.

## రైతు వాకిట్లోకి రాయితీ పథకాలు

● ఎమ్మెల్సీ అన్నం సతీష్


అన్నఅమృతం పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ సతీష్ ప్రభాకర్

కర్లపాలెం జనవరి 5 : రాష్ట్రంలో వ్యవసాయాన్ని అగ్రగామిగా చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పలు రాయితీ పథకాలను ప్రవేశపెట్టారని, రైతుల వాకిళ్లలోకి అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని తీసుకొస్తున్నారని శాసన మండలి సభ్యుడు అన్నం సతీష్ ప్రభాకర్ అన్నారు. మండలంలోని పేరలిలో శుక్రవారం జరిగిన జన్మభూమి-మా ఊరు సభలో సతీష్ ప్రభాకర్ పాల్గొని ప్రసంగించారు. వృద్ధులను, వికలాంగులను ఆదుకునేందుకు పింఛన్లు అందజేస్తున్నారన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఎన్టీఆర్ పక్కాగృహం మంజూరు చేస్తున్నారన్నారు. ఈ ఏడాది కృష్ణా కెనాల్‌లో చుక్కనీరు లేకపోయినా పట్టిసీమ ద్వారా గోదావరి జలాలు తెప్పించి రాష్ట్రంలో పంటలు పండించిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. రాష్ట్రాన్ని ఆదర్శ ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దటానికి చంద్రబాబు నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. రాష్ట్రంలోని ప్రతి ఇంటికి మంచినీటి కుళాయి ఏర్పాటు చేసే దిశగా మంత్రి నారా లోకేష్ చర్యలు చేపడుతున్నారన్నారు. అనంతరం లబ్ధిదారులకు గృహ మంజూరు పత్రాలు, రాయితీపై వ్యవసాయ పనిముట్లు, అన్నఅమృతం ప్యాకెట్లు, రేషన్ కార్డులు, పింఛను మంజూరు పత్రాలు, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందజేశారు. చిన్నారులకు అన్నప్రాసన, గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. గ్రామంలో నిర్మాణం జరుగుతున్న చర్చికి ఎమ్మెల్సీ అన్నం రూ.5 లక్షలు మంజూరు చేశారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు నక్కల వెంకటస్వామి, ఎంపీపీ మాడా వెంకటరత్నం, మార్కెట్ యార్డు చైర్మన్ పెనుమెత్స ఆంజనేయరాజు, మంతెన నాగరాజు, మద్దిబోయిన తిరుపతయ్య, సర్పంచ్ కాగిత రూన్సీరాణి, కాగిత విజయరాజు పలువురు నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

**ముఖ్యమైన అధికారుల ఫోన్ నెంబర్లు**

| | |
|---|---|
| మున్సిపల్ చైర్‌పర్సన్ | : 9866154289 |
| ఆర్డీవో | : 9849904015 |
| పిడుగురాళ్ల తహసీల్దార్ | : 9949096535 |
| పిడుగురాళ్ల ఎంపీడీవో | : 9849903365 |
| మునిసిపల్ కమిషనర్ | : 9849900755 |
| ఎస్‌హెచ్‌వో(టౌన్) | : 9440796236 |
| సీఐ(రూరల్) | : 9440796223 |
| ఎంఈవో | : 9177604099 |
| వైద్యాధికారి 1 | : 9032888145 |
| వైద్యాధికారి 2 | : 9908229840 |
| ఏడీఏ రామాంజనేయులు | : 8886614145 |
| వ్యవసాయ అధికారి | : 8886614206 |
| ఎక్సైజ్ సీఐ | : 9440902486 |

## సంక్షిప్త సమాచారం..

### విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

దాచేపల్లి: జన్మభూమి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని కేసానుపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు స్వచ్ఛభారత్‌లో విద్యార్థుల పాత్ర అన్న అంశంపై వ్యాసరచన పోటీ నిర్వహిం చారు. మాదినపాడు, ముత్యాలంపాడు, తంగెడ పాఠశాల్లో ముగ్గులు, కబడ్డీ, వాలీబాల్, కోకో పోటీలు నిర్వహించారు. ఎంఈవో గోపాలరావు, విజయ భాస్కరరెడ్డి, దీపాల కృష్ణప్రసాద్, శంకరశెట్టి వెంకటేశ్వర్లు, సుదర్శనం, చెట్టిపోగు రాము, రోశిరెడ్డి, పప్పుల పెర్లస్ తదితరులు విజేతలకు బహుమతులు అందజేశారు.

## 'జన్మభూమి' సమస్యల పరిష్కార వేదిక

• చైర్‌పర్సన్ హైమావతి
• ప్రత్యేక అధికారి మధు

పిడుగురాళ్ల, పిడుగురాళ్ల టౌన్, జనవరి 5: జన్మభూమి కార్యక్రమం ఎన్నో సమస్యలకు పరిష్కార వేదిక అని చైర్‌పర్సన్ భవనాశి హైమావతి, ప్రత్యేక అధికారి మధు అన్నారు. పిడుగురాళ్ల పట్టణంలోని జడ్పీ పాఠశాలలో, మండలంలోని చెన్నాయపాలెంలో శుక్రవారం జన్మభూమి కార్యక్రమం జరిగింది. హైమావతి మాట్లాడుతూ, జన్మభూమి నాల్గో విడతలో ఇచ్చిన అనేక దరఖాస్తులు దశలవారీగా పరిష్కారమవుతున్నాయన్నారు. సరైన ధ్రువపత్రాలు లేకుండా ఆన్‌లైన్ చేయడం వల్ల కొన్ని దరఖాస్తులు తిరస్కరించబడ్డాయన్నారు. వైస్‌చైర్మన్ రత్నాకరరావు, మాట్లాడుతూ, జన్మభూమిలో అందిన ప్రతి సమస్యను పరిష్కరిస్తామన్నారు. స్వచ్ఛభారత్ అమలులో భాగంగా ప్రతి ఇంట్లో మరుగుదొడ్డి నిర్మించుకోవాలన్నారు. కమిషనర్ శివరామిరెడ్డి మాట్లాడుతూ విద్య, వైద్యం, ఆరోగ్యంపై ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ పెట్టి, పరిసరా శుభ్రతపై సమీక్షలు నిర్వహిస్తున్నారన్నారు. మధు మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన దరఖాస్తులు ఒక్కొక్కటిగా పరిష్కారమవుతాయన్నారు. తహసీల్దార్ రవిబాబు మాట్లాడుతూ, రైతుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఎంపీడీవో పాండు మాట్లాడుతూ మరుగుదొడ్లు నిర్మించుకోనివారికి ప్రభుత్వ పథకాలు నిలిచిపోతాయన్నారు. కార్యక్రమాల్లో కౌన్సిలర్లు హనుమంతరావు, రవి, అమీర్ అలీ, డీఈ యెర్రినాయుడు, డాక్టర్ శ్యామల, మేఘమాల, వెంకటరెడ్డి, వార్డెన్ సుమణి, ఏఎస్ఐ వెంకటేశ్వరరావు, వీఆర్వో మధు, టీడీపీ మండల కన్వీనర్ సాంబశివరావు, ఆర్ఐ శర్మ, పీఆర్ఏఈ వీరస్వామి, పలువురు అధికారులు పాల్గొన్నారు.




పిడుగురాళ్లలో జన్మభూమి ప్రతిజ్ఞ చేస్తున్న చైర్‌పర్సన్ హైమావతి, వైస్ చైర్మన్ రత్నాకరరావు, కమిషనర్ శివరామిరెడ్డి, కౌన్సిలర్లు
చెన్నాయపాలెం సభలో పాసుపుస్తకాలు పంపిణీ చేస్తున్న తహసీల్దార్ రవిబాబు, ఎంపీడీవో పాండు, ప్రత్యేక అధికారి మధు

## సమస్యలు లేని గ్రామంగా కందిపాడు

### ఎమ్మెల్యే కొమ్మాలపాటి



సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

కందిపాడు (బెల్లంకొండ), జనవరి 5: మండలంలోని కందిపాడును సమస్యలు లేని గ్రామంగా తీర్చిదిద్దుతానని పెదకూరపాడు ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. శుక్రవారం గ్రామంలో రూ.20 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణానికి టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వెన్నా సాంబశివారెడ్డితో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కందిపాడును మట్టి రోడ్డు లేని గ్రామంగా మారుస్తానన్నారు. ఇప్పటికే రెండు వంతులకు పైగా గ్రామంలో సీసీ రోడ్లు ఉన్నాయని, అదనంగా రూ.20 లక్షలు సీసీ రోడ్ల నిర్మాణానికి వెచ్చిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా సీఎం చంద్రబాబు పనిచేస్తుంటే కొందరు స్వార్థపరులు అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నారని ధ్వజమెత్తారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మస్తాన్‌షరీఫ్, వి.సీతారామిరెడ్డి, ఎ.వెంకటరామిరెడ్డి, బలరామిరెడ్డి, డి.సింధర్‌రెడ్డి, జి.కొండలు, ఎంపీడీవో భ్రమరాంబ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి : ఎంపీపీ

రాజుపాలెం, జనవరి 5 : తెలుగుదేశం ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని మండలపరిషత్ అధ్యక్షురాలు నర్రా సంధ్యారాణి పిలుపునిచ్చారు. మండలంలోని బలిజేపల్లి, కొత్తపాలెం గ్రామాలలో శుక్రవారం జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆమె మాట్లాడుతూ, తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడున్నర సంవత్సరాల కాలంలో ప్రజాసంక్షేమానికి పెద్దపీట వేసి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిందన్నారు.



సభలో మాట్లాడుతున్న మండల పరిషత్ అధ్యక్షురాలు నర్రా సంధ్యారాణి

వాటిలో చంద్రన్నబీమా అందరికీ ఉపయోగపడే పథకమని ఆమె పేర్కొన్నారు. గతంలో మాదిరి కాకుండా ఇప్పుడు వ్యవసాయ పరికరాలు, ఎరువులు సకాలంలో రైతులకు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలియజేశారు. జన్మభూమి కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి ప్రజల వద్దకే అధికారులను పంపించి వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని, పరిష్కరించే దిశగా ప్రభుత్వం పనిచేస్తున్నదని తెలిపారు. అనంతరం డ్వాక్రా మహిళలకు రుణాలు, అర్హులకు రేషన్‌కార్డులు, గర్భిణీలకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్ పూజల చినవెంకట కోటయ్య, అనుపాలెం సొసైటీ అధ్యక్షుడు దగ్గుల శ్రీనివాసరెడ్డి, సాగర్ కెనాల్ కమిటీ డైరెక్టర్ అంకాళ్ల ప్రభుదాసు, బీసీ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు ఆలా అనంతరామయ్య, మండల ప్రత్యేక అధికారి విమలకుమారి, తహసీల్దార్ నగేష్, ఎంపీడీవో రాజేష్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పొలం సర్వేకు లంచం అడుగుతున్నారు

• గ్రామసభలో సర్వేయర్ అవినీతిపై ఇన్‌చార్జి సర్పంచ్, రైతుల ఆరోపణ

మాదినపాడు (దాచేపల్లి), జనవరి 5 : భూములు సర్వే చేయాలంటే లంచం ఇవ్వాల్సిందే.. లేకుంటే సర్వే చేయరు.. ఒకటికి రెండుసార్లు వెళ్లి అడిగితే, చీదరించుకుంటారని మాదినపాడు జన్మభూమి సభలో రైతులు ప్రత్యేక అధికారి ఐఏఎస్ శామ్యూల్ ఆనంద్ కుమార్‌కు తమ ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని మాదినపాడు పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం ఐదో విడత 'జన్మభూమి' కార్యక్రమం జరిగింది. సభకు ముఖ్య అతిథిగా డివిజనల్ ప్రత్యేక అధికారి శామ్యూల్ ఆనంద్ కుమార్ హాజరయ్యారు. ఇన్‌చార్జి సర్పంచ్ సాదినేని రామారావు మాట్లాడుతూ, 2015 జూన్‌లో పంట భూమికి సర్వే చేయాలని మీ సేవలో ఆర్జీ పెట్టుకుంటే 2016 జూన్‌లో భూమి సర్వే చేశారు. భూమి కొలతలు తదితర వివరాల సర్టిఫికెట్‌ను ఇంతవరకు ఇవ్వలేదు. పలుమార్లు దాచేపల్లి సర్వేయర్ వద్దకు వెళ్లి అడిగితే, కొలతల పత్రం ఇవ్వాలంటే ఎనిమిది వేలు అడిగారని తెలిపారు. ఆ తరువాత రూ.ఆరు వేలు ఇవ్వబోతే తీసుకోలేదని, మొత్తం అమౌంట్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఇప్పటివరకు సర్టిఫికెట్ ఇవ్వలేదని చెప్పారు. ఇంకా గ్రామానికి చెందిన తూమాటి నరసింహారావు, ఆర్లల నర్సయ్య, సాదినేని వెంకటేశ్వర్లు తదితరులు సర్వేయర్ రాజుపై అధికారికి ఫిర్యాదు చేశారు. ఆయన అవినీతి సంపాదన రూ.కోటి పైనే ఉంటుందని ఆరోపించారు. దీంతో శామ్యూల్ ఆనంద్ కుమార్ మాట్లాడుతూ, ఈ ఫిర్యాదులను కలెక్టర్ దృష్టికి తీసుకెళతామని వారికి తెలిపారు. అనంతరం రాజును ప్రశ్నించగా, నేను ఎవరినీ డబ్బులు అడగ లేదని తెలిపారు. శిక్షణ పొందిన సర్వేయర్లు కొలతలు వేశారని చెప్పారు.



మాదినపాడు జన్మభూమి సభలో సర్వేయర్ రాజుపై ప్రత్యేకాధికారి శామ్యూల్ ఆనంద్ కుమార్‌కు ఫిర్యాదు చేస్తున్న ఇన్‌చార్జి సర్పంచ్ రామారావు

**'చిన్నారులను ఒత్తడికి గురి చేయొద్దు'**

తల్లిదండ్రులు చిన్నారులను బాగా చదవమని ఒత్తడికి గురిచేయొద్దని శామ్యూల్ ఆనంద్‌కుమార్ తల్లిదండ్రులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో శిక్షణ పొందిన ఉపాధ్యాయులున్నారని తెలిపారు. మన రాష్ట్ర ప్రభుత్వం స్థూల ఆదాయంలో ఐదు శాతం విద్యకు ఖర్చు చేస్తున్నదని అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో ముందుండాలన్నారు. డీటీ నెహ్రూబాబు, ఎంపీడీవో కృష్ణకుమారి, విద్యుత్, తదితర శాఖల అధికారులు వారు అందుతున్న సేవలను వివరించారు. మీ సేవా ద్వారా ఆన్‌లైన్ సేవలు పొందే విధానాన్ని ప్రజలకు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సైదమ్మ, గుడె సైదయ్య, సాదినేని కోటేశ్వరరావు, పతకమూరి పూర్ణచంద్రరావు, సాదినేని శ్రీనివాసరావు, కార్యదర్శి గుండ్రెడ్డి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### టీడీపీ నేత నాగయ్యకు కొమ్మాలపాటి పరామర్శ

బెల్లంకొండ, జనవరి 5: అనారోగ్యంతో బాధపడుతున్న కందిపాడు గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు బూదా నాగయ్యను ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్, రాష్ట్ర టీడీపీ కార్యదర్శి వెన్నా సాంబశివారెడ్డి పరామర్శించారు. నాగయ్య త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు. వారి వెంట టీడీపీ నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

# రూ.50 కోట్లతో నియోజకవర్గ అభివృద్ధి

- యరపతినేనికి ప్రజలందరూ అండగా ఉండాలి
- జన్మభూమి గ్రామసభలో రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రామయ్య

మాచవరం, జనవరి 5: జిల్లాలో ఇతర ఎమ్మెల్యేలు 10 కోట్ల నిధులు తెస్తే యరపతినేని రూ.50 కోట్లతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నారని రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ చైర్మన్ వర్ల రామయ్య తెలిపారు. శుక్రవారం మండలంలోని మల్లవోలు గ్రామంలో జరిగిన జన్మభూమి గ్రామసభలో ఆయన ప్రసంగించారు. యరపతినేని సమర్థుడని, 2019లో కూడా అందరూ ఆయనకే మద్దతు ఇవ్వాలన్నారు. ఇంటింటికీ టీడీపీలో గ్రామాల్లో చేపట్టిన సీమంతాలు, షష్ఠి పూర్తి తదితర కార్యక్రమాలను చూసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు యరపతినేనిని ప్రతి ఒక్క ఎమ్మెల్యే ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారన్నారు. కొందరు మహిళలు తమకు పింఛన్లు రావడం లేదని, బియ్యం రావడం లేదని రామయ్య దృష్టికి తీసుకొచ్చారు. దీనికి స్పందించిన ఆయన సంబంధిత అధికారులను పిలిచి సమస్యను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆర్డీవో మురళి తెలిపారు. అనంతరం లబ్దిదారులకు రేషన్‌కార్డులు, స్కాలర్‌షిప్ మంజూరు పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కత్తి సరోజిని, మండల ప్రత్యేక అధికారి రెడ్డి శంకర్, మండల అధికార ప్రతినిధి జమ్మిగుంపుల వెంకటేశ్వర్లు, టీడీపీ కన్వీనర్ జీవీఆర్ చౌదరి, ఎంపీడీవో రాంబాబు, మల్లిఖార్జునరావు, ఎంపీటీసీ చింతల అంజమ్మ, మార్కెట్ యార్డు వైస్‌చైర్మన్ కొల్లి కృష్ణమూర్తి, మాజీ వైస్‌చైర్మన్ యారాశి వెంకటరావు, మాలపాటి మల్లయ్య, వడ్లమూడి వెంకటరావు, రామిశెట్టి శ్రీనివాసరావు, కె రామయ్య, పలు ప్రభుత్వ శాఖల అధికారులు, సర్పంచ్ ఏసుపొంగు అనురాధ తదితరులు పాల్గొన్నారు.

### పేదలకు బాసట చంద్రబాబు పాలన

పిడుగురాళ్ల టౌన్, జనవరి 5: పేదలకు బాసట చంద్రబాబు పాలన అని వర్ల రామయ్య అన్నారు. శుక్రవారం పిడుగురాళ్ల ఆర్అండ్‌బీ బంగ్లాలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న జన్మభూమి కార్యక్రమంతో అధికారులను పేదవాడి ముంగింటకు తీసుకువచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందన్నారు. పలు నియోజకవర్గాల్లో ప్రతిపక్షానికి చెందిన నాయకులు కూడా జన్మభూమి కార్యక్రమంలో పాల్గొని పింఛన్లు, రేషన్ కార్డులు మంజూరు చేయించుకుంటున్నారన్నారు. జన్మభూమిలో ప్రతి దరఖాస్తును రిజిష్టర్లో నమోదుచేసి, పరిష్కారం చూపుతున్నారన్నారు. వర్ల వెంట నియోజకవర్గ ప్రత్యేక అధికారి శామ్యూల్ ఆనంద్ కుమార్, ఆర్డీవో మురళి పాల్గొన్నారు.



గ్రామసభలో సమస్యలపై ప్రజలతో మాట్లాడుతున్న రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ వర్ల రామయ్య తదితరులు

### ఆస్తుల జప్తుపై జగన్ వివరణ ఇవ్వాలి

జగన్ స్థిరాస్థులు రూ.22,524 కోట్లను ఈడీ జప్తు చేసిందని వర్ల రామయ్య తెలిపారు. జప్తు చేసినట్లు ఎగ్జిక్యూటివ్ అథారిటీ ధ్రువీకరించిందన్నారు. దీంతో జగన్ అవినీతికి పాల్పడ్డట్టు సాక్షికంగా రుజువయిందన్నారు. ఇప్పటికైనా జగన్ ఈడీ జప్తు చేసిన ఆస్తులపై రాష్ట్ర ప్రజలకు వివరణ ఇవ్వాలని రామయ్య డిమాండ్ చేశారు.

## సంక్షిప్త సమాచారం..

### అసలైన నిందితులను శిక్షించాలి

- ముస్లిం సంఘాల జేఏసీ

పిడుగురాళ్ల రూరల్, జనవరి 5: డిసెంబర్ 29న రాజమండ్రిలోని లాలాచెరువులో జరిగిన మౌజన్ దారుణ హత్యను పిడుగురాళ్ల ముస్లిం సంఘాల జేఏసీ తీవ్రంగా ఖండించింది. ఈ కేసులో నిందితులను వదిలేసి, వేరేవారిని అదుపులోకి తీసుకోవడం కేసును పక్కదోవ పట్టించడమేనంది. సభ్యులు శుక్రవారం పిడుగురాళ్ల పట్టణంలోని మర్కస్ మసీదు వద్ద నుంచి తహసీల్దారు కార్యాలయం వరకు శాంతి ర్యాలీ నిర్వహించారు. అనంతరం సూపరింటెండెంట్‌కు వినతిపత్రం అందించారు. అసలైన నిందితులను శిక్షించి, ముస్లింల మనోభావాలు దెబ్బతినకుండా చూడాలని కోరారు. కార్యక్రమంలో అంజుమన్ కమిటీ అధ్యక్షుడు ఉస్మాన్ మేస్త్రి, ముస్లిం నాయకులు గఫార్, అక్బర్, ముస్తఫా, జబ్బార్, లతీఫ్, ముజీబు, ఇస్మాయిల్, పట్టణ ముస్లిం యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# రాష్ట్రాభివృద్ధి, ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## ఎమ్మెల్యే కొమ్మాలపాటి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్

బెల్లంకొండ, జనవరి 5: రాష్ట్రాభివృద్ధి, సంక్షేమమే టీడీపీ ప్రభుత్వ ధ్యేయమని పెదకూరపాడు ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. మండలంలోని కందిపాడులో శుక్రవారం జరిగిన జన్మభూమి-మావూరు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ముందుగా ఎమ్మెల్యే కొమ్మాలపాటి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వెన్నా సాంబశివారెడ్డి, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు పీఎస్‌కె మస్తాన్‌షరీఫ్‌లకు టీడీపీ నేతలు ఘనంగా స్వాగతం పలుకుతూ గ్రామసభ వద్దకు తీసుకెళ్లారు. సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, కందిపాడులో 2014కు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి నెలా రూ.20 వేల పెన్షన్ మాత్రమే అందించిందని, ప్రస్తుత ప్రభుత్వం రూ.2 లక్షల పెన్షన్ నగదు అందిస్తోందన్నారు. 1, 2, 3 విడతల జన్మభూమిలో దీపం కనెక్షన్ల కోసం దరఖాస్తులు వచ్చాయని, వాటిని పరిశీలించామని, 4, 5 జన్మభూమి కార్యక్రమాల్లో ఇంతవరకు ఒక్క దరఖాస్తు కూడా రాలేదని, దీపం పథకం అమలులో నూరు శాతం ఫలితాలు సాధించామన్నారు. గ్రామంలో 150 మరుగుదొడ్లను నిర్మించారని తెలిపారు. పేదల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. గ్రామానికి 30 ఎన్టీఆర్ గృహాలు మంజూరయ్యాయని, జనవరి నెలాఖరులోపు వాటిని పూర్తిచేయాలని అధికారులకు ఆదేశాలు జారీచేశారు. మహిళలను అన్నివిధాల ఆదుకునేందుకు ప్రభుత్వం మరిన్ని సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. గర్భం దాల్చిన మొదలు ప్రసవం అయ్యేవరకు మహిళకు అన్ని సదుపాయాలతోపాటు తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్‌లో నగదుతో ఇంటికి పంపుతున్న ఘనత చంద్రబాబునాయుడుకే దక్కిందన్నారు. కందిపాడులో రూ.1,14,50,000 రుణమాఫీ జరిగిందన్నారు. కొందరు స్వార్థపరులు జన్మభూమిలో వచ్చిన అర్జీలు పట్టించుకోవడం లేదంటూ విమర్శలు చేస్తున్నారని, నాలుగు విడతల జన్మభూమిల్లో వచ్చిన అర్జీలు పరిష్కరించినట్టు చెప్పారు. వీఆర్వో, తహసీల్దారు రైతుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని అన్నారు. విద్యతోపాటు రాష్ట్రంలో మెరుగైన వైద్యం అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు వర్ల వెంకటేశ్వర్లు, సర్పంచ్ లక్ష్మీనారాయణ, మైనార్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ హసన్, మాజీ సర్పంచ్ బెజ్జం వెంకటనరసయ్య, శ్రీహరి, పల్లెకొండ, మండల తెలుగు యువత అధ్యక్షుడు సయ్యద్ జబ్బార్, చిట్యాల సర్పంచ్ నూన్సావత్ బుజ్జి కుమారిబాయి హనుమా నాయక్, అక్కల వెంకటరామిరెడ్డి, వెన్నా వెంకటరెడ్డి, సీతారామిరెడ్డి, తెలుగు మహిళా అధ్యక్షురాలు నాగమణి, గుడిసె కొండయ్య, జిల్లా సర్పంచ్‌ల సంఘం ప్రధాన కార్యదర్శి జగన్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో వివరాలు తెలుపుతున్న గురజాల డీఎస్పీ ప్రసాద్ తదితరులు

# మద్యం మత్తులోనే హత్య

- బాబాయిని చంపిన రాజేష్
- వివరాలు వెల్లడించిన డీఎస్పీ ప్రసాద్

కారంపూడి, జనవరి 5 : మండలంలోని మిరియాలకు చెందిన గంటినపల్లి రాజేష్, గంటెనపల్లి ఇస్సాకులకు ఈ నెల 27వ తేదీన ఘర్షణ జరిగింది. ఆ సమయంలో రాజేష్ బాబాయ్ గంటెనపల్లి వెంకటేశ్వర్లు సర్దిచెప్పబోగా, రాజేష్ అతనిపై గొడ్డలికర్రతో తలపై మోదాడు. వెంకటేశ్వర్లు కోడలు స్వప్న మామను ఇంట్లోకి తీసుకెళ్లగా, మళ్లీ రాజేష్ లోనికి వెళ్లి బాబాయ్ గొంతుపట్టుకొని బయట ఉన్న రాళ్లగుట్టపైకి నెట్టాడు. మురుగు కాల్వ మధ్యలో పడిపోయిన వెంకటేశ్వర్లును పక్కనే ఉన్న సరివి బాదుతో కొట్టాడు. గ్రామస్థులు అడ్డుకొని, గాయాలపాలైన వెంకటేశ్వర్లును స్థానిక ఆర్ఎంపీ డాక్టర్ వద్ద ప్రథమ చికిత్స చేయించి, గురజాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం గుంటూరు తీసుకెళ్లగా డిసెంబరు 29న ఆయన చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుడు ఇచ్చిన వాంగ్మూలం ప్రకారం రాజేష్‌పై కేసు నమోదు చేసి, శుక్రవారం ఉదయం ఒప్పిచర్ల గ్రామంలోని వైజంక్షన్ వద్ద అరెస్టు చేసినట్లు డీఎస్పీ తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ డి మురళీ, తదితరులున్నారు.

### విద్యార్థినులకు ప్రోత్సాహక బహుమతి అందజేత



మండలంలోని కొత్తూరు గ్రామంలో జరిగిన జన్మభూమిలో విద్యార్థినులు విద్య ప్రాముఖ్యాన్ని నాటక రూపంలో తెలియజేయడంపై పలువురు అభినందనలు తెలిపారు. విద్యార్థినులను అభినందిస్తూ ఎంపీపీ నర్రా సంధ్యారాణి, అనుపాలెం సొసైటీ అధ్యక్షుడు దగ్గుల శ్రీనివాసరెడ్డిలు రూ.500 అందజేశారు.

(రాజుపాలెం)

# పెదకొదమగుండ్లలో 'జన్మభూమి'

కారంపూడి, జనవరి 5 : మండలంలోని పెదకొదమగుండ్లలో జరిగిన గ్రామసభలో ఇళ్ళ స్థలాలు లేవని పేదలు గగ్గోలుపెట్టారు. వారంతా కలిసి తహసీల్దార్ లక్ష్మీ ప్రసూనకు అర్జీలు అందజేశారు. అనంతరం ఆనందలహరి కార్యక్రమంలో భాగంగా నూతన స్కూల్ గదిని తహసీల్దార్ ప్రారంభించారు. ఇక్కడ ల్యాబ్‌టాప్ సహాయంతో చిన్నారులకు విద్యాబోధన జరుగుతుందని హెచ్ఎం శ్రీనివాసరావు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో హీరాలాల్, టీడీపీ మండల అధ్యక్షుడు రాము, జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మీనారాయణ, మాజీ ఉపాధ్యక్షుడు అంజయ్య, ఉప ఎంపీపీ వీరాంజనేయులు, మాజీ ఉప ఎంపీపీ పుల్లయ్య, హౌసింగ్ ఏఈ కోటయ్య, పీఆర్ ఏఈ శ్రీలత, సర్పంచ్ అంజమ్మ, ఎంపీటీసీ కోటేశ్వరమ్మ, మాజీ ఎంపీపీ గంగారావు, ఎంఈవో వీరయ్య చౌదరి తదితరులు పాల్గొన్నారు.



ఇళ్లస్థలాల కోసం అర్జీలు అందజేస్తున్న గ్రామస్థులు

# విద్యతోనే వికాసం : తహసీల్దార్

మాచవరం, జనవరి 5: విద్యతోనే వికాసం కలుగుతుందని తహసీల్దారు మస్తాన్ అన్నారు. శుక్రవారం మండలంలోని వేమవరంలో జన్మభూమి-మావూరు గ్రామసభ సర్పంచ్ షేక్ మాబుసుభాని అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా తహసీల్దారు మాట్లాడుతూ, జన్మభూమి కార్యక్రమంలో భాగంగా ఈ విద్యావికాశం ఏర్పాటుచేశామన్నారు. సర్పంచ్ మాబుసుభాని గర్భిణులకు కావాల్సిన వివిధ రకాల పౌష్టికాహార వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ శేషగిరిరావు, మార్కెట్ యార్డు డైరెక్టర్ ఆనందరావు, వైస్ చైర్మన్ ఉల్లి కృష్ణమూర్తి, మండల కోఆప్షన్ సభ్యుడు దరియా సాహెబ్, జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి రామారావు, జన్మభూమి కమిటీ సభ్యులు కొలగాని శివ, గోళ్ల గంగాధర్, పలు ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.



వేమవరం గ్రామసభలో గర్భిణులకు సీమంతం చేస్తున్న తహసీల్దారు మస్తాన్, సర్పంచ్ మాబుసుభాని తదితరులు

# దినఫలాలు

## అదృష్టసంఖ్యలు : 6,8,9

**మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20):** ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఆస్పత్రులు, ఫార్మా, రెస్టారెంట్లు, రిక్రియేషన్ రంగాల వారు పై అధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వ్యవసాయం, పరిశ్రమల రంగాల వారికి ప్రోత్సాహకరం. విందు, వినోదాల్లో ఉల్లాసంగా పాల్గొంటారు.

**వృషభరాశి: (ఏప్రిల్21-మే20):** పొదుపు పథకాలు లాభిస్తాయి. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రియతములకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. బంధుమిత్రులతో సమావేశాలు, వేడుకల్లో పాల్గొంటారు.

**మిథునరాశి: (మే21-జూన్21):** సమీక్షలకు అనుకూలం. గృహావసరాల కోసం అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. ఆర్థిక విషయాల్లో కుటుంబ సభ్యుల సహకారం లభిస్తుంది. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకర సమయం.

**కర్కాటకరాశి: (జూన్22-జూలై23):** వేడుకల్లో పాల్గొంటారు. శుభవార్త అందుకుంటారు. బంధుమిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది. జన సంబంధాలు విస్తరిస్తాయి. స్టేషనరీ, ప్రింటింగ్, కమ్యూనికేషన్ల రంగాల వారికి శుభప్రదం. ప్రియతములతో ఉల్లాసంగా గడుపుతారు.

**సింహరాశి: (జూలై24-ఆగస్ట్23):** అదనపు ఆదాయం లభిస్తుంది. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అనుకూలం. సహోద్యోగుల ఆర్థిక విషయాల్లో జోక్యం చేసుకోవాల్సి రావచ్చు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, చిట్‌ఫండ్‌లలో పనిచేసే వారికి ప్రోత్సాహకరం.

**కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23):** సంతతి విషయాల్లో శుభప్రదం. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమానుబంధాలు బలపడతాయి. చిట్‌ఫండ్‌లు, పొదుపు పథకాలు లాభిస్తాయి. చిన్నారుల వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది.

**తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23):** వాయిదాపడుతున్న పనులు పూర్తి చేస్తారు. దూరంలోఉన్న ప్రియతములు ఇల్లు చేరుతారు. వేడుకలు, బృంద కార్యక్రమాలకు ఏర్పాట్లు చేస్తారు. రాజకీయ, సినీ రంగాల వారు కీలక పదవులు అందుకుంటారు.

**వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22):** కొత్త స్నేహాలు చిగురిస్తాయి బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం లభిస్తుంది. సమావేశాలు, చర్చలు ఫలిస్తాయి. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు.

**ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21):** ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. ప్రముఖుల్ని కలుసుకుంటారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు. లక్ష్యం నెరవేరుతుంది. ప్రమోషన్లకు అనుకూలం.

**మకరరాశి(డిసెంబర్22-జనవరి21):** ప్రత్యర్థులపై విజయం సాధిస్తారు. కొత్త వ్యూహాలు అమలు చేసి సత్ఫలితాలు సాధిస్తారు. న్యాయ, బోధన, రవాణా రంగాల వారికి అనుకూలం. నూతన ప్రాజెక్టులను విజయవంతంగా చేపడతారు.

**కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18):** సంస్మరణలు, ఆధ్యాత్మిక సమావేశాల్లో పాల్గొంటారు. పూర్వ మిత్రులకు సంబంధించిన చర్చలు ఫలిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. యోగ, ధ్యానాలపై దృష్టి పెడతారు.

**మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20):** బృంద కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటారు. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. పందాలు, పోటీల్లో విజయం సాధిస్తారు. ప్రేమలు ఫలిస్తాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

# గన్నవరం విమాన సమాచారం

**ఎయిర్ పోర్టు ఫోన్ నెంబర్ : 0866- 2846729**

- **హైదరాబాద్** : ఉదయం 9.35, సాయంత్రం 5.20, 5.35, రాత్రి 9.55 (ప్రతి రోజు), మధ్యాహ్నం 1.20 (బుధవారం మినహా)
- **విశాఖపట్నం** : ఉదయం 10.55 (బుధవారం మినహా), మధ్యాహ్నం 3.35 (బుధవారం మాత్రమే)
- **బెంగళూరు** : ఉదయం 7.45, రాత్రి 8.00 (ప్రతిరోజు), మధ్యాహ్నం 2.00 (మంగళవారం మినహా)
- **ఢిల్లీ** : ఉదయం 9.05, సాయంత్రం 5.20 (హైదరాబాద్ మీదుగా), రాత్రి 8.40 (ప్రతిరోజు)
- **చెన్నై** : ఉదయం 7.55, సాయంత్రం 5.20 (ప్రతిరోజు)
- **తిరుపతి** : ఉదయం 7.55 (బుధవారం మినహా)

## దుర్గగుడిలో ఆర్జిత సేవలు



- తెల్లవారు జాము 3.00గంటలకు కవాట ఉద్ఘాటన. అనంతరం సుప్రభాత సేవ, ప్రాతఃకాలార్చన, బాలభోగనివేదన, హారతి
- ఉదయం 6-7, 10.45-11.45, 4.45 నుంచి 5.45వరకు త్రికాలార్చన
- 4 గంటలకు సర్వదర్శనం, 5 గంటల వరకు ఖడ్గమాల పూజ
- 6.30గం. అమ్మవారికి నివేదన
- ఉదయం 7 - 9గంటల మధ్య రుద్రహోమం
- ఉదయం 9 - 12.00 మధ్య లక్ష కుంకుమార్చన, శ్రీచక్రార్చన, చండీహోమం, శాంతి కల్యాణం
- 11 - 12 మధ్య సౌభాగ్య ప్రదాయని పూజ
- మధ్యాహ్నం 12 గంటలకు మహానివేదన
- సాయంత్రం 6- 6.30 గంటల మధ్య పంచహారతులు
- రాత్రి 10 గంటలకు ఆలయం మూసివేత

## శ్రీవారి సమాచారం



తిరుమల తిరుపతి శ్రీవారి ఆర్జిత సేవల వివరాలు (సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం) టీటీడీ కళ్యాణ మండపంలోని ఈ దర్శనం కౌంటర్‌లో..

**ప్రత్యేక దర్శనం :** జనవరి 29, 30 తేదీలు , ఫిబ్రవరి1 నుంచి మార్చి 31 వరకు ఖాళీలు ఉన్నాయి.

**ఆర్జిత సేవలు:** కల్యాణం, ఊంజల్ సేవ, వసంతోత్సవం, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకరణ, విశేషపూజ సేవలకు సంబంధించి మార్చి 7వ తేదీకి శనివారం జారీ చేస్తారు.

**కాటేజీలు:** ఫిబ్రవరి 27 నుంచి మార్చి 31వరకు ఖాళీలు ఉన్నాయి.

రూ.300 ప్రత్యేక దర్శనం టిక్కెట్లు ఒక్కరు ఎంత మందికైనా పొందవచ్చు. సేవాటిక్కెట్లు ఇద్దరికే జారీచేస్తారు. టిక్కెట్ల కోసం వెళ్లే భక్తులు ఆధార్‌కార్డు, టిక్కెట్లు ఎవరికి తీసుకుంటున్నారో వారి ఆధార్ కార్డులను తీసుకువెళ్లాలి. సేవా టిక్కెట్లు 60 రోజుల ముందుగా, ప్రత్యేక దర్శనం టిక్కెట్లు, కాటేజీలు 120 రోజుల ముందు జారీచేస్తారు.

**ఈదర్శన్ కౌంటర్‌లు పనిచేయు వేళలు :** సోమవారం నుంచి శనివారం వరకు ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, తిరిగి సాయంత్రం 3 గంటల నుంచి 6 గంటల వరకు, ఆదివారం సాయంత్రం 7 గంటల వరకు కేంద్రం పనిచేస్తుంది. ప్రతి మంగళవారం సెలవు.

- చిలకలూరిపేట టౌన్

# 'పోలవరం బాధ్యతను కేంద్రమే తీసుకోవాలి'



మహా పాదయాత్ర పోస్టర్లు విడుదల చేస్తున్న కాంగ్రెస్ నేతలు

గుంటూరు, జనవరి 5: నవ్యాంధ్రప్రదేశ్ వరప్రదాయని పోలవరం ప్రాజెక్టు నిర్మాణ బాధ్యతను కేంద్ర ప్రభుత్వమే తీసుకోవాలని పీసీసీ ఉపాధ్యక్షుడు తులసిరెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం గుంటూరు రాజీవ్‌గాంధీ భవన్‌కు విచ్చేసిన ఆయన ఈనెల 7, 8, 9 తేదీల్లో తూర్పు గోదావరి జిల్లా ధవళేశ్వరం నుంచి పోలవరం వరకు జరిగే 'పోలవరం కోసం కాంగ్రెస్ మహాపాదయాత్ర' కార్యక్రమానికి జిల్లా నుంచి కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ పోలవరం నిర్వాసితులకు పూర్తి న్యాయం చేయాలన్నారు. ప్రాజెక్టు పనులన్నీ మరో ఏడాదిలోపు పూర్తి చేయాలన్న డిమాండ్‌తో ఈనెల 10న పోలవరంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో సామూహిక సత్యా గ్రహం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సమావేశంలో డీసీసీ అధ్యక్షుడు మక్కెన మల్లికార్జునరావు, మాజీ ఎమ్మెల్యేలు లింగంశెట్టి ఈశ్వరరావు, షేక్ మస్తాన్‌వలి, పీసీసీ నాయకులు వణుకూరి శ్రీనివాసరెడ్డి, ఈరి రాజశేఖర్, వహీద్, రాధాకృష్ణ, వెంకటేశ్వరరావు, రోహిత్, శ్రీకాంత్, రమేష్ పాల్గొన్నారు.



## బ్రాయిలర్ ధరలు

**అమరావతి**

| | |
|---|---|
| బ్రాయిలర్ బర్డ్ | 89.00, 96.00, 106.00 |
| చికెన్ విత్ స్కిన్ | 172.00 |
| చికెన్ స్కిన్‌లెస్ | 182.00 |

## బ్రాయిలర్ ధరలు

**వెన్‌కాబ్**

| | |
|---|---|
| రైతు ధర | 86.00 |
| రిటైల్ లైవ్ | 108.00 |
| విత్‌స్కిన్ | 157.00 |
| స్కిన్‌లెస్ | 178.00 |

## జిల్లాలో నేటి వాతావరణం



గుంటూరు, జనవరి 5: జిల్లాలో శనివారం ఉష్ణోగ్రతలు ఈ విధంగా ఉండవచ్చు. గుంటూరులో పగలు అత్యధికంగా 31 డిగ్రీల సెల్సియస్, రాత్రి అత్యల్పంగా 15 డిగ్రీల సెల్సియస్. జిల్లాలో కొన్ని ముఖ్య ప్రాంతాల్లో గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు. జంగమహేశ్వరపురం 32-15, తెనాలి 31-16, మాచర్ల 32-15, బాపట్ల 31-18, నరసరావుపేట 32-14 డిగ్రీల సెల్సియస్ ఉండవచ్చు.

## ఆర్టీసీ సమాచారం

గుంటూరు, జనవరి 5: స్థానిక ఎన్‌టీఆర్ బస్టాండ్ నుంచి శనివారం రాత్రి బయల్దేరు దూరప్రాంత సర్వీసుల సీట్ల ఖాళీల వివరాలను ఆర్ఎం జ్ఞానంగారి శ్రీహరి తెలిపారు. రిజర్వేషన్ కోసం సెల్ నం: 99590 61597కు సంప్రదించాలని కోరారు. రాత్రి 11.00- గుంటూరు- కేపీహెచ్‌బీ-గరుడ(ఏసీ)-46, రాత్రి 10.50-గుంటూరు- కేపీహెచ్‌బీ- అమరావతి (ఏసీ)-40, రాత్రి 10.15-గుంటూరు- కేపీహెచ్‌బీ-ఇంద్ర (ఏసీ)-39, రాత్రి 9.45- గుంటూరు-కేపీహెచ్ బీ-ఇంద్ర (ఏసీ)-39, రాత్రి 8.30-గుంటూరు-చెన్నై-సూపర్ లగ్జరీ-32 అని తెలిపారు.

## సాగర్‌లో 539.00 అడుగుల నీటిమట్టం

విజయపురిసౌత్, జనవరి 5 : నాగార్జునసాగర్ నీటిమట్టం శుక్రవారం నాటికి 539.00 అడుగులు ఉంది. ఇది 186.24 టీఎంసీలకు సమానం. ఎస్ఎల్‌బీసీ ద్వారా 2146 క్యూసెక్కులు, కుడికాలువ ద్వారా 9394 క్యూసెక్కులు, ఎడమ కాలువ ద్వారా 7299 క్యూసెక్కులు, డైవర్షన్ టర్నల్ ద్వారా 10 క్యూసెక్కులు, రివర్స్‌బుల్ పంపు ద్వారా 257, లాసెస్ ద్వారా 121 క్యూసెక్కులు, మొత్తం ఔట్‌ఫ్లో వాటర్‌గా 18970 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలం నీటిమట్టం 869.40 అడుగులుంది. ఇది 139.29 టీఎంసీలకు సమానం.

## పులిచింతలలో 5.10 టీఎంసీల నీటి నిల్వ

అచ్చంపేట, జనవరి 5: పులిచింతల ప్రాజెక్టులో శుక్రవారం 5.10 టీఎంసీల నీటినిల్వ ఉన్నట్లు పులిచింతల ప్రాజెక్టు ఏఈ జీవీ ప్రసాద్ తెలిపారు. ఎగువ నుంచి 613 క్యూసెక్కుల నీరు పులిచింతల ప్రాజెక్టుకు చేరుతుందన్నారు. పులిచింతల వద్ద 2 వేల 018 క్యూసెక్కుల నీటిని దిగువ కృష్ణకు స్లూయిజ్‌ల ద్వారా విడుదల చేస్తున్నామన్నారు.

## పశ్చిమ డెల్టాకు 1,016 క్యూసెక్కుల నీరు

దుగ్గిరాల, జనవరి 5: కృష్ణాపశ్చిమడెల్టాకు విజయవాడ ప్రకాశం బ్యారేజీ నుంచి 1016 క్యూసెక్కుల నీరు శుక్రవారం విడుదల చేసినట్లు నీటిపారుదలశాఖ అధికారులు తెలిపారు. బ్యారేజీ వద్ద 11.2 అడుగుల నీటిమట్టం ఉంది. దుగ్గిరాల సబ్‌డివిజన్ నుంచి కొమ్మమూరు కాల్వకు 523 క్యూసెక్కుల నీరు, రేపల్లె కాల్వకు 100 క్యూసెక్కుల నీరు, నిజాంపట్నం కాల్వకు 41 క్యూసెక్కుల నీరు, తూర్పుకాల్వకు 45 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు.

## 45,309 టిక్కీల మిర్చి విక్రయం

గుంటూరు, జనవరి 5: గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీకి శుక్రవారం 44,585 మిర్చి టిక్కీలను రైతులు విక్రయానికి తీసుకొచ్చినట్లు యార్డు ఉన్నతశ్రేణి కార్యదర్శి ఎన్ శ్రీనివాసరావు తెలిపారు. యార్డులో నిల్వవున్న వాటితో కలుపుకొని 45,309 టిక్కీలు విక్రయం జరగగా, ఇంకా 3,427 టిక్కీలు నిల్వ ఉన్నట్లు వెల్లడించారు. యార్డులో శుక్రవారం నాన్ ఏసీ కామన్ వెరైటీలైన నెంబర్. 334కి క్వింటాల్ ధర కనిష్ఠంగా రూ. 2,000, గరిష్ఠంగా రూ. 8,400, నెంబర్. 5కు రూ.4,000, రూ.8,500, నెంబర్. 273కి రూ.5,200, రూ.9,500, నెంబర్ 341కి రూ. 3,000, రూ.9,800, సూపర్ 10కి రూ.5,100, రూ.6,100 ధర లభించింది. నాన్ ఏసీ స్పెషల్ వెరైటీలైన తేజకు రూ.3,400, రూ.11,200, బ్యాడిగికి రూ.4,000, రూ.12,500, దేవనూరు డీలక్స్‌కి రూ.4,000, రూ.10,300, తెల్లకాయలు రూ.500, రూ.5,000 ధర లభించింది. ఏసీ కామన్ వెరైటీలైన నెంబర్ 334కి రూ.3,000, రూ.9,500, నెంబర్.5కి రూ. ,800, రూ.8,700, నెంబర్. 273కి రూ.7,000,రూ.7,300, నెంబర్ 341కి రూ.3,400, రూ.9,000, సూపర్ 10కి రూ. 4,500, రూ.6,600 ధర లభించింది. ఏసీ స్పెషల్ వెరైటీలైన తేజకు రూ.3,000, రూ.9,000, బ్యాడిగికి రూ.3,500, రూ.13,000, దేవనూరు డీలక్స్‌కి రూ. 6,500, రూ. 9,700, తెల్లకాయలకు రూ.1,600, రూ.4,000 ధర లభించినట్లు తెలిపారు.

## 395 బస్తాల పసుపు విక్రయం

దుగ్గిరాల, జనవరి 5: స్థానిక పసుపుమార్కెట్ యార్డులో శుక్రవారం ఈ-నామ్ ద్వారా జరిగిన కొనుగోళ్లలో రైతులు 395 బస్తాల పసుపును వ్యాపారులకు విక్రయించారు. కొమ్ములు క్వింటాల్‌కు కనిష్ఠధర రూ.1111, గరిష్ఠధర రూ. 6785, మోడల్‌ధర రూ. 6785 పలికాయి. కాయ క్వింటాల్‌కు కనిష్ఠధర రూ.3621, గరిష్ఠధర రూ. 6785, మోడల్‌ధర రూ. 6785 పలికాయి. పలికాయి.

## రాయపూడి నిమ్మ మార్కెట్ ధరలు

తుళ్లూరు, జనవరి 5: రాయపూడి నిమ్మకాయల మార్కెట్ శుక్రవారం జరిగిన లావాదేవీలు ఈ విధంగా ఉన్నాయి. పచ్చికాయ, లావురకం టిక్కీ రూ.450నుంచి 500 వరకు ఉంది. పండు కాయ, సన్నరకం రూ.300 నుంచి 400 వరకు ధరలు పలికాయి.

# నాటక రంగంతో సమాజంలో గుర్తింపు

## పురస్కార గ్రహీత పాటిబండ్ల ఆనందరావు

గుంటూరు (సాంస్కృతికం), జనవరి 5 : సమాజంలో నాటకరంగంపై మంచి గుర్తింపు వచ్చిందని నాటక రచయిత, నటుడు, దర్శకుడు, గాయకుడు పాటిబండ్ల ఆనందరావు అన్నారు. గుంటూరు శ్రీ వేంకటేశ్వర విజ్ఞాన మందిరంలో అజో విభో కందాళం ఫౌండేషన్, సంస్కృతి సంగీత సాహిత్య నృత్య, నాటకసంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఫౌండేషన్ రజతోత్సవాల సందర్భంగా శుక్రవారం పాటిబండ్ల ఆనందరావు పురస్కార సభ జరిగింది. సభకు రాష్ట్ర ప్రణాళికాసంఘ సభ్యుడు డాక్టర్ పెద్ది రామారావు అధ్యక్షత వహించారు. పురస్కార గ్రహీత ఆనందరావు మాట్లాడుతూ నేడు నాటకరంగ అభివృద్ధి చెందే దశలో ఉందని, తన పడమటి గాలి వంటి నాటకాలు నిరూపించాయన్నారు. సంస్కృత నాటకాలు చదవడం వల్ల నాటక లక్షణాలు తెలుసుకునే అవకాశం కలిగిందన్నారు. నాటక రంగం ద్వారా అనేక ప్రాంతాల్లో ఎందరో ఆప్తులను సంపాదించుకున్న ధనవంతుడినని ఆయన అన్నారు.



పాటిబండ్ల ఆనందరావును సత్కరిస్తున్న ఆచార్య అప్పాజోస్యుల, సత్రాజు బాలచందర్ తదితరులు

సభలో అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సాకం నాగరాజు, డాక్టర్ భాస్కర్ హనుమత్ కోంపల్లె, ఫౌండేషన్ అధ్యక్షులు ఆచార్య అప్పాజోస్యుల సత్యనారాయణ, సంస్కృతి వ్యవస్థాపకులు సత్రాజు బాలచందర్ తదితరులు పాటిబండ్ల ఆనందరావును 'సరిలేరు నీకెవ్వరు' విశిష్ట రంగస్థల పురస్కారం, రూ. 25వేల నగదుతో ఘనంగా సత్కరించారు. ప్రముఖ రంగస్థల నటుడు ఉప్పలపాటి సైదులును రూ. 10 వేల నగదుతో రంగస్థల సేవామూర్తి జీవితకాల సాధన పురస్కారంతో సన్మానించారు.

### ఆకట్టుకున్న నాటక ప్రదర్శనలు

అనంతరం ప్రదర్శించిన నాటికలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. తొలుత శ్రీకళానికేతన్ హైదరాబాద్ వారి మనసు చెక్కిన శిల్పం నాటికకు మూలకథ, నాటకీకరణ, రావుల పుల్లాచారి చేయగా వెంకట్ గోవాడ దర్శకత్వం వహించారు. రెండో ప్రదర్శనగా జనశ్రేణి విజయవాడ వారి 'గుర్తుతెలియని శవం' నాటిక ప్రదర్శించారు. ఏఎన్ జగన్నాథశర్మ మూల కథకు యల్లాప్రగడ భాస్కరరావు నాటకీకరణ చేశారు. వైఎస్ కృష్ణేశ్వరరావు దర్శకత్వం వహించారు. మూడో ప్రదర్శగా మణికంఠ ఆర్ట్స్ కొండెవరం వారి 'బంధాల బరువెంత' ప్రదర్శించారు. జాస్తి రమాదేవి మూల కథకు, నాటకీకరణ, దర్శకత్వం చెలికాని వెంకటరావు వహించారు. కార్యక్రమానికి సాహితీవేత్త దాసరి చంద్రశేఖర్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు.



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న బలరామయ్య, డాక్టర్ కందిమళ్ల, ఆచార్య అప్పాజోస్యుల తదితరులు

### బహుముఖ ప్రజ్ఞాశాలి పాటిబండ్ల

నాటక రచయితగా, నటుడుగా, దర్శకుడిగా, గాయకుడిగా తన ప్రతిభా పాటవాలను ప్రదర్శించిన బహుముఖ ప్రజ్ఞాశాలి పాటిబండ్ల అనందరావు అని సాహితీ సదస్సులో పాల్గొన్న వక్తలు పేర్కొన్నారు. ఉదయం విజ్ఞాన మందిరంలో పాటిబండ్ల అనందరావు రంగస్థల కృషి, సమాలోచన సదస్సుకు ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ ఉపాధ్యక్షుడు, సాహితీవేత్త డాక్టర్ కందిమళ్ల సాంబశివరావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న విశ్రాంత ఐఏఎస్ అధికారి గుమ్మళ్ల బలరామయ్య మాట్లాడుతూ ఆనందరావు రచించిన పడ మటి గాలి నాటకం గురించి ఎంతమంది ఎన్ని చెప్పినా ఇంకా చెప్పాల్సింది మిగిలే ఉంటుందన్నారు. ఊహించలేని, సమీక్షించలేని అద్భుత సృష్టి పడమటి గాలి నాటకమని అన్నారు. కన్యాశుల్కం తరువాత పోటీ పడిన నాటకం పడమటి గాలే నంటే అతిశయోక్తి కాదన్నారు. సినీనటుడు నల్లూరి వెంకటేశ్వర్లు (అన్న) మాట్లాడుతూ తెలుగునాటక రంగంలో చరిత్ర సృష్టించిన సాంఘిక నాటకం పడమటి గాలి అని, నాలుగున్నర గంటలపాటు ప్రేక్షకులను కట్టిపడేసిన విధానం ఆనందరావు సామాజిక స్పృహను తెలియజేస్తుందన్నారు. కేంద్రీయ విశ్వవిద్యాలయం డాక్టర్ శ్రీపతి రాముడు మాట్లాడుతూ పాటిబండ్ల ఆనందరావు పడమటి గాలి నాటకంలో ప్రపంచీకరణ వలన రాబోయే ప్రమాదాలను 1998లోనే ఊహించిన విధానం ఆయన భావనా స్పృహకు నిదర్శనమన్నారు. మానవ సంబంధాలు గ్రామాలను ఎలా ఛిద్రం చేస్తాయనే విషయాన్ని మనసుకు హత్తుకునేలా ఉన్నాయన్నారు. సభలో ఫౌండేషన్ అధ్యక్షులు ఆచార్య అప్పాజోస్యుల సత్యనారాయణ, ఆచార్య కందాళం రామానుజాచారి, వాసవి తదితరులు డాక్టర్ హనుమత్ కొంపల్లె రచించిన అశ్వఘోష విరచిత బుద్ధ చరితం టీకా తాత్పర్య సహిత పుస్తకాన్ని ఆవిష్కరించారు.



మనసు చెక్కిన శిల్పం నాటికలో ఓ సన్నివేశం

# నదుల అనుసంధానంతో డెల్టా సస్యశ్యామలం



సభలో మాట్లాడుతున్న మంత్రి ఆనందబాబు

## • మంత్రి ఆనందబాబు

భట్టిప్రోలు, జనవరి 5: నదుల అనుసంధానం చేసి పట్టిసీమ ద్వారా 15 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించి డెల్టాను సస్యశ్యామలం చేసిన అపర భగీరథుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని మంత్రి నక్కా ఆనందబాబు తెలిపారు. జన్మభూమి-మా ఊరు సభలను శుక్రవారం మండలంలోని పల్లెకోన, రాచూరు గ్రామాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనందబాబు మాట్లాడుతూ పట్టిసీమను యుద్ధప్రాతిపదికన పూర్తిచేసి నీరు అందించకపోయినట్లయితే డెల్టా ప్రాంతం బీడు భూములుగా మారే ప్రమాదం లేకపోలేదన్నారు. ప్రభుత్వం అమలుచేసే సంక్షేమ పథకాలపై 75 శాతం ప్రజలు సంతృప్తిని కనపరుస్తున్నట్లు సర్వేల ద్వారా తెలియవచ్చిందని, సంతృప్తిస్థాయిని పెంచేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. అనంతరం సీఎం సహాయనిధి చెక్కులు, నివేశన స్థలాలకు పత్రాలు, రేషన్ కార్డులు, ఉపకార వేతనాలను పంపిణీ చేశారు. పల్లెకోన గ్రామాన్ని దత్తత తీసుకున్న కంఠంనేని రత్నబాబును ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ ముమ్మనేని వెంకట సుబ్బయ్య, మార్కెట్ యార్డు చైర్మన్లు వేములపల్లి సుబ్బారావు, జొన్నలగడ్డ విజయ్‌బాబు, ప్రత్యేక అధికారి ఆర్.మల్లికార్జునరావు, సర్పంచ్ రాయన ప్రసాదరావు, ఎంపీపీ వాకా సుధ, మాజీ ఎంపీపీ వేజళ్ళ సతీష్, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు కె.సుదరరావు, తహసీల్దార్ కేఎల్ ప్రసాద్, ఎంపీడీవో సాంబశివరావు, టీడీపీ జిల్లా, మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.

### ప్రతిభ కనపర్చిన విద్యార్థులను ప్రోత్సాహం

ప్రతిభ కనపర్చిన విద్యార్థులను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహించేందుకు అనేక పథకాలను ప్రవేశపెట్టిందని మంత్రి నక్కా ఆనందబాబు అన్నారు. పల్లెకోనలో శుక్రవారం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులతో ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్‌ను ఆయన తిలకించి ఆనందం వ్యక్తం చేశారు. విద్యను ప్రోత్సహించేందుకు బడ్జెట్‌లో 22 వేల కోట్ల నిధులు కేటాయించినట్లు ఆనందబాబు తెలిపారు.

# రహదార్‌లు



అధ్వానంగా ఉన్న కరాలపాడు రోడ్డు

(ఆంధ్రజ్యోతి న్యూస్ నెట్‌వర్క్)

అడుగుకో గుంతతో రాళ్లు తేలి గ్రామీణ రోడ్లు అధ్వానంగా ఉంటున్నాయి. జిల్లా, పట్టణ కేంద్రాల నుంచి సమీప గ్రామాలకు వెళ్లే రహదారులు భారీ గోతులతో ప్రమాదకరంగా ఉన్నాయి. ఇక తండాలు, మారుమూల పల్లెలకు వెళ్లే మార్గాల పరిస్థితి అయితే చెప్పనలవికాదు. జాతీయ, ఆర్‌అండ్‌బీ రోడ్లను అద్దంలా తీర్చిదిద్దుతున్న పాలకులు గ్రామీణ రోడ్ల గురించి పట్టించుకోవడంలేదు. ముఖ్యులు ఎవరైనా వస్తున్నారంటే వారి వాహనాలు వెళ్లేందుకు అనువుగా పైపై మరమ్మతులు చేస్తున్నారు. ఇలా తరచూ మరమ్మతుల పేరిట రూ.లక్షల్లో వెచ్చిస్తున్నారు. శాశ్వతంగా సమస్య పరిష్కరిస్తే పల్లె నుంచి పనిమీద పట్టణం, సమీప ముఖ్య కేంద్రానికి వెళ్లేందుకు వెళ్లాలంటే తీవ్రంగా ఇబ్బంది పడుతున్నామని పల్లె ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధ్వాన్న రోడ్ల కారణంగా తరుచూ ప్రమాదాలు జరుగుతూ పలువురు మృతి చెందుతుండగా, పలువురు గాయాల పాలవుతున్నారు. ఈ రహదారులు ఏళ్ళ తరబడి మరమ్మతులకు నోచుకోవటం లేదు. అనారోగ్యంతో ఈ రోడ్లపై రోగిని తీసుకెళ్తే వారి ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయని వాపోతున్నారు. రోడ్లు అధ్వానంగా ఉండటంతో ఆర్టీసీ బస్సులు కూడా తమ పల్లెల వైపు చూడటంలేదంటున్నారు.అధికారులకు, ప్రజాప్రతినిధులకు రోడ్ల బాగు గురించి ఎన్నిమార్లు విన్నవించుకున్నా ఎవరూ ఆలకించడంలేదంటున్నారు. జిల్లాలో పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంట్ల రోడ్ల పొడవు 3,995 కిలోమీటర్లు ఉండగా, పంచాయతీ రోడ్ల 7,445 కిలోమీటర్లు ఉన్నాయి. అయితే వీటిలో ఎక్కువగా అధ్వానంగా ఉన్నాయి.

▸ చిలకలూరిపేట మండలంలో రాజాపేట-మురికి పూడి రహదారి అధ్వానంగా ఉంది. మూడేళ్ల క్రితం నిర్మించిన రోడ్డు పూర్తిగా దెబ్బతిని గోతులతో నిండి ఉంది. నాదెండ్ల మండలంలో గణపవరం-లింగంగుంట్ల రహదారి గత ఏడాది కుప్పగంజి వరదల కారణంగా దెబ్బతిన్నది.రహదారి అంచులు కోతకు గురై ప్రమాదాన్ని తలపిస్తోంది. యడ్లపాడు మండలంలో జాలాది-గుత్తావారిపాలెం రోడ్డు అధ్వానంగా ఉంది. ఏడాదిన్నర కాలం క్రితం ఏర్పాటు చేసిన లింగారావుపాలెం-మైదవోలు మధ్య రహదారి కొంతమేర దెబ్బతింది. లింగారావుపాలెం-నాదెండ్ల రహదారి అక్కడక్కడా దెబ్బతిన్నది.

▸ నరసరావుపేట నియోజక వర్గంలోని వివిధ గ్రామాల రహదారులు అధ్వానంగా ఉన్నాయి. రొంపిచర్ల మండలంలోని ఓల్డ్ మద్రాసు రోడ్డు, కుంకలగుంట - సంతగుడిపాడు రహదారి అధ్వాన్నంగా మారింది. నరసరావుపేట మండలంలోని కోటప్పకొండ, కొత్తపాలెం రోడ్డు గోతులమయంగా మారింది. గుంటూరు రోడ్డు నుంచి సత్తెనపల్లి రోడ్డు వరకు ఉన్న బైపాస్ రోడ్డు పై భారీ గోతులు ఏర్పడ్డాయి. రావిపాడు నుంచి తురకపాలెం రహదారి ప్రమాదకరంగా మారింది.

▸ పిడుగురాళ్ల నియోజకవర్గ పరిధిలోని కోనంకి వెళ్లే రహదారి గుంతల మయంగా మారింది. బ్రాహ్మణపల్లి హైస్కూల్ నుంచి కరాలపాడు గ్రామం వరకు ఉన్న జిల్లాపరిషత్ రోడ్డు నడిచేందుకు వీలుకాని విధంగా రాళ్లు మొనతేలి ఉన్నాయి. చిన్నఅగ్రహారం నుంచి పందిటివారిపాలెం, జూలకల్లు వెళ్లే రహదారి పరిస్థితి కూడా అలాగే ఉంది. అనుపాలెం నుంచి పెద నెమలిపురి వరకు ఉన్న తొమ్మిది కిలోమీటర్ల రహదారి ఏడేళ్లుగా మరమ్మత్తులకు నోచుకోలేదు. దీంతో నాలుగు గ్రామాలకు చెందిన ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. దాచేపల్లి మండలంలోని తంగెడ, భట్రుపాలెం వెళ్లే రహదారులు కొంతమేర పాడైపోయాయి. రాజుపాలెం మండలంలోని అనుపాలెం నుంచి అంచులవారిపాలెం వెళ్లే రహదారి గోతుల మయంగా తయారైంది.



అధ్వానంగా ఉన్న నాదెండ్ల మంలం గణపవరం - లింగంగుంట్ల రహదారి

▸ ఏళ్ళ తరబడి పొన్నూరు మండలంలోని తారురోడ్లు అధ్వానంగా మారాయి. ఏడేళ్ళ క్రితం అభివృద్ధి చేసిన గ్రామీణ ప్రాంత రోడ్లు అస్తవ్యస్తంగా మారాయి. మండలంలోని నండూరు-బోడిపాలెం, కట్టెంపూడి-తాళ్ళపాలెం మీదగా ఆలూరు, కట్టెంపూడి-దండమూడి మీదగా మామిళ్ళపల్లి, కోమలి-జడవల్లి రోడ్లు అధ్వానంగా తయారయ్యాయి. రోడ్లను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

▸ సత్తెనపల్లి, క్రోసూరు, ముప్పాళ్ళ, అచ్చంపేట, పెదకూరపాడు మండలాల్లోని పలు గ్రామాలకు వెళ్ళే రహదారులు అధ్వానంగా ఉన్నాయి. క్రోసూరు మండలంలో యర్రబాలెం నుంచి 88 తాళ్ళూరు, 88 తాళ్ళూరు నుంచి గుడిపాడు, గాదెవారిపాలెం నుంచి హసానాబాద్ వెళ్ళే రహదారులు రాళ్ళులేచి ప్రమాదకరంగా ఉన్నాయి. సత్తెనపల్లి మండలంలో అబ్బూరు నుంచి ఫణిదం, ఫణిదం నుంచి దీపాలదిన్నెపాలెం గ్రామాలకు వెళ్ళే రహదారులు అధ్వానంగా ఉన్నాయి. పెదకూరపాడు మండలంలో బుచ్చయ్యపాలెం, హుస్సేన్‌నగరం, పాటిబండ్ల, లగడపాడుకు వెళ్ళే రహదారులు అధ్వానంగా ఉన్నాయి. ముప్పాళ్ళ మండలం పలుదేవర్లపాడు రోడ్డు గోతులమయమైంది. అచ్చంపేట మండలంలో కోనూరు అడ్డరోడ్డు నుంచి ఊటుకూరు వరకు, అంబడిపూడి నుంచి కోనూరు వరకు, పెదపాలెం నుంచి కొండూరు వరకు ఉన్న రహదారులు గోతులతో నిండి ఉన్నాయి.

▸ తెనాలి మండలంలోని తేలప్రోలు గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.12 లక్షలు విడుదల చేసి ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ గత ఏడాది అక్టోబర్‌లో శిలాఫలాకాన్ని ఆవిష్కరించారు.అయినా ఇప్పటికీ ఆ పనులు పూర్తి కాలేదు. కారణం గ్రామంలో ప్రజాప్రతినిధుల మధ్య అంతర్గత కుమ్ములాట, ఆధిపత్య పోరువెరసి గ్రామంలో రోడ్ల దుస్థితి దారుణంగా పరిణమించింది. షాదిఖానాకు వెళ్లే రహదారి, షేక్ గౌస్ ఇంటి నుంచి షేక్ ఉమర్ ఇంటి వరకు రోడ్లు అధ్వానంగా ఉన్నాయి.

▸ తాడేపల్లి ప్రాంతంలో అధ్వాన రోడ్లతో ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. ఉండవల్లి దళితవాడ నుంచి పోలకంపాడు వరకూ ఉన్న రహదారి ద్విచక్రవాహన రహదారి సైతం వెళ్ళేందుకు కూడా అవకాశం లేకుండా ఉంది. రాత్రి సమయాల్లో ఈ మార్గాన ప్రయాణించే ద్వి చక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. తాడేపల్లి 1వ వార్డు పరిధిలోని కనకదుర్గమ్మ వారధి విజయవాడ క్లబ్ మార్గంలోని కృష్ణా కుడికట్ట రహదారి నిర్మాణం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందాన నిలిచిపోయింది. దీంతో ఈ రహదారి మార్గంలో వెళ్ళే వాహనాల వల్ల దుమ్మూ, ధూళి, ఎర్రమట్టి నిండిపోతుంది. ఈ మార్గంలో ప్రయాణించే వారు, ఇళ్లలోని వారు అనారోగ్య సమస్యలతో అల్లాడుతున్నారు.





గోతులమయమైన ఫణిదం రహదారి, గులకరాళ్ళు లేచి అధ్వానంగా మారిన దీపాలదిన్నెపాలెం వెళ్ళే రహదారి



తాడేపల్లి విజయవాడ క్లబ్ మార్గంలో ఎర్రమట్టితో ఇబ్బంది పెడుతున్న రహదారి

# తూలుతూ.. తోలొచ్చు

- మద్యం తాగే డ్రైవర్లపై ఆర్టీసీ కరుణ
- బ్రీత్ ఎనలైజర్‌లో 29 పాయింట్లున్నా ఓకేనట
- మారిన నిబంధనలతో మందుబాబులకు ఊతం
- యాజమాన్యం నిర్ణయంపై ప్రయాణికుల్లో ఆందోళన

గుంటూరు, జనవరి 5: ఇకపై ఆర్టీసీ డ్రైవర్లు మద్యం తాగి బస్సు నడపొచ్చు. ఇదేం నిబంధన అని అనుకుంటే పొరపాటే. బ్రీత్ ఎనలైజర్‌లో 29 పాయింట్లు వచ్చినా డ్రైవర్‌లపై ఎటువంటి చర్యా ఉండదు. మద్యం తాగే డ్రైవర్‌లపై ఆర్టీసీ చూపించిన కరుణ ఇది. గతంలో ఐదు శాతం ఉన్నా సస్పెన్షన్ లాంటి కఠిన చర్యలు తీసుకునే ఆర్టీసీ యాజమాన్యం తాజాగా సవరించిన నిబంధనలతో సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ నిర్ణయంపై ఆర్టీసీ ప్రయాణికుల్లో ఆందోళన రేకెత్తితుంది. సాధారణంగా డిపో గ్యారేజ్‌ల నుంచి ఆర్టీసీ బస్సును తీసే సమయంలో డ్రైవర్‌కు బ్రీత్ ఎనలైజర్‌తో పరీక్షలు నిర్వహిస్తారు. మద్యం తాగినట్లు కనీసం ఒకటి నుంచి ఐదు పాయింట్లు చూపితే వెనువెంటనే సస్పెన్షన్ చేస్తారు. మరోసారి అదే డ్రైవర్ అలానే పట్టుపడితే ఉద్యోగం నుంచి సైతం తొలగించే కఠినమైన నిబందనలు ఉన్నాయి. కొన్ని కార్మిక సంఘాల నాయకుల కారణంగా గతనెలాఖరును ఆర్టీసీ యాజమాన్యం మద్యం తాగేడ్రైవర్‌లపై అవ్యాజ్యమైన ప్రేమ చూపుతూ నిబంధనలను సడలించింది. డ్రైవర్‌కు బ్రీత్‌ఎనలైజర్ పరీక్షల్లో 29 శాతం చూపినా ఎటువంటి చర్యలు తీసుకోవద్దంటూ ఆదేశాలు జారీ చేసింది. 30 పాయింట్లు మించితే మూడు రోజుల పాటు విధుల నుంచి తొలగించాలని ఆదేశాలు జారీ చేశారు. నాలుగో రోజున డిపో మేనేజర్లతో కౌన్సెలింగ్ ఇప్పించి విధులకు పంపాలని సూచించారు. అదే డ్రైవర్ రెండో సారి పట్టుపడితే దూర ప్రాంత డిపోలకు బదిలీ చేయటం, ఏడాది పాటు తిరిగి వచ్చే పరిస్థితి ఉండదన్నారు. మూడో సారి పట్టుబడితే చార్జిషీటు నమోదు చేసి, ఇంక్రిమెంట్ నిలిపివేయటం జరుగుతుందని తెలిపారు. అలాగే నాలుగోసారి పట్టుబడితే సస్పెండ్ చేసి విచారణ జరిపి విధుల నుంచి తొలగించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అదే మంటే హైకోర్టు సైతం 30 పాయింట్‌లు లోపు చూపినా ఎటువంటి చర్యలు తీసుకోవాల్సిన అవసరం లేదని ఓ తీర్పులో పేర్కొనటాన్ని యాజమాన్యం వైపు నుంచి కొందరు చెబుతున్నారు. మొత్తానికి ఆర్టీసీ యాజమాన్యం సవరించిన నిబంధనలపై ప్రయాణికులు, పలువురు అధికార వర్గాల నుంచి కూడా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అసలు మద్యం తాగి బస్సు నడపటమే నేరమయితే అందులో 29 పాయింట్‌లు, 50 పాయింట్లు ఏంటని ప్రశ్నిస్తున్నారు. మద్యం తాగి వాహనం నడపటమే ప్రమాదమని, అందులో 20 పాయింట్లు, 30 పాయింట్లు ఏంటని 2016లోనే సర్వోన్నత న్యాయస్థానం ప్రశ్నించిందని గుర్తుచేస్తున్నారు. మద్యం తాగినట్లు ఐదు పాయింట్లు చూపినా చర్య లు తీసుకోవాల్సిందేనని సుప్రీంకోర్టు ఓ కేసులో వ్యాఖ్యానించిందని ఉదహరిస్తున్నారు.

### రీజియన్‌లో కఠిన చర్యలే...

యాజమాన్యం ఒక వైపు ఉత్తర్వులు జారీ చేసినా గుంటూరు రీజియన్‌లో మాత్రం మద్యం బాబులపై కఠినంగా వ్యవహరిస్తున్నారు. నెల రోజుల వ్యవధిలోనే గుంటూరు-1లో ఒకరు, పొన్నూరు, మాచర్ల, తెనాలి ఇలా అనేక డిపోల్లో 20పాయింట్లు, 15 పాయింట్లలో చూపినా డ్రైవర్‌లపై చర్యలు తీసుకుంటున్నారు. ముందుగా వారి నుంచి మరో సారి చేయకుండా ఉంటామంటూ లిఖితపూర్వకంగా రాయించుకుంటున్నారు. ఆర్‌ఎం కార్యాలయానికి పిలిపించుకొని స్వయంగా కౌన్సెలింగ్ ఇస్తున్నారు.

# నరసరావుపేట



## కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో క్యాంపస్ ఇంటర్వ్యూలు

నరసరావుపేట టౌన్, జనవరి 5 : స్థానిక కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో వర్టెక్స్ కంపెనీ శుక్రవారం క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించింది. 73 మంది విద్యార్థులు మొబైలిటీ వాయిస్ ప్రాసెస్, 13 మంది ఈమెయిల్ సర్వీసెస్‌కు ఎంపికయ్యారు. క్యాంపస్ డ్రైవ్‌లో రాత పరీక్షలు, గ్రూపు డిస్కషన్, హెచ్ఆర్ రౌండ్‌ను నిర్వహించి ఉద్యోగాలకు ఎంపిక చేశారు. వారికి హెచ్ఆర్ మహమ్మద్ నియామక పత్రాలు అందజేశారు. మే నెల 5వ తేదీన చెన్నై కంపెనీ కార్యాలయంలో ఎంపికైన విద్యార్థులు రిపోర్టు చేయాలన్నారు. విద్యార్థులను ప్రిన్సిపల్ నాతాని వెంకటేశ్వర్లు, టీపీవో ఎం బాలకోటేశ్వరరావు, అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు.

## సంక్షిప్త వార్తలు

### అదనపు జిల్లా కోర్టు ఏజీపీగా సుధీర్

నరసరావుపేట లీగల్, జనవరి 5 : స్థానిక 13వ అదనపు జిల్లా కోర్టు అదనపు గవర్నమెంట్ ప్లీడర్‌గా పట్టణానికి చెందిన న్యాయవాది జీ.సుధీర్‌కుమార్‌ను నియమిస్తూ ఈనెల 3న ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పట్టణంలోని సీనియర్ న్యాయవాది జీఎల్‌వీ రమణమూర్తి కుమారుడైన సుధీర్ తండ్రి బాటలోనే న్యాయశాస్త్రాన్ని అభ్యసించి 2000 సంవత్సరంలో న్యాయవాదిగా నమోదయ్యారు. తన నియామకానికి సహకరించిన స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు, యువ నాయకులు కోడెల శివరామ్‌లను మర్యాదపూర్వకంగా కలసి కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట అదనపు సహాయ సెషన్స్ కోర్టు ఏపీపీ రావిళ్ళ లక్ష్మీనారాయణ ఉన్నారు. సుధీర్ కుమార్‌ను పలువురు న్యాయవాదులు అభినందించారు.



స్పీకర్‌కు ధన్యవాదాలు తెలియ జేస్తున్న సుధీర్

### అప్రోచ్ రోడ్ల పనులు ప్రారంభం

నరసరావుపేట, జనవరి 5 : ప్రకాష్ నగర్ రైల్వే గేటు వద్ద రైల్వే శాఖ నిర్మించిన భూగర్భ రైల్వే బ్రిడ్జికి ఇరువైపులా రహ దారుల నిర్మాణాన్ని పురపాలక సంఘం చేపట్టింది. శుక్రవారం ఈ పనులు ప్రారంభమయ్యాయి. సుమారు రూ.3.50 కోట్ల వ్యయంతో అప్రోచ్ రోడ్లను నిర్మించ నున్నారు. ఈ పనులను పబ్లిక్ హెల్త్ శాఖ పర్య వేక్షిస్తున్నది. ప్రకాష్‌నగర్ వైపు ఆర్ అండ్ బీ కార్యాలయ ఆవరణలో గుండా టౌన్‌హాల్ వెనుక రహదారి నిర్మిస్తున్నారు. మరో వైపు గాంధీ పార్కు నుంచి స్టేషన్ రోడ్డు ప్రధాన రహదారి వరకు ఆర్‌యూబీ నుంచి అప్రోచ్ రహదారిని నిర్మించనున్నారు. వచ్చే శివరాత్రి కల్లా ఈ నిర్మాణ పనులు పూర్తి చేసే విధంగా సంబంధిత అధికారులు కృషి చేస్తున్నారు.



ఆర్‌యూబీ అప్రోచ్ రోడ్డు నిర్మాణ పనులు

# పట్టణంలో మెప్మా బజారు ఏర్పాటు

● నరసరావుపేటను నేర రహితంగా తీర్చిదిద్దుతాం ● స్పీకర్ కోడెల

నరసరావుపేట, జనవరి 5 : డ్వాక్వా సంఘాలు తయారు చేస్తున్న ఉత్పత్తులను విక్రయించుకొనేందుకు పట్టణంలో మెప్మా బజారును ఏర్పాటు చేయనున్నట్టు స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు తెలిపారు. శ్రీరాంపురంలో 15, 16, 17 వార్డుల జన్మభూమి సభలో ఆయన మాట్లాడారు. 15 రోజుల్లో మెప్మా బజారు ఏర్పాటు పూర్తి చేయాలని మునిసిపల్ అధికారులను కోడెల ఆదేశించారు. పట్టణాన్ని సమస్యలు లేని, నేరరహిత నరసరావుపేటగా తీర్చిదిద్దుతానని స్పష్టం చేశారు. ఇప్పటికే కొంత సాధించటం జరిగిందన్నారు. ఒకప్పుడు పట్టణంలో రౌడీయిజం అధికంగా ఉండేదని, దీనిని పూర్తిగా అణచి వేయగలిగామని చెప్పారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీసు శాఖ కృషి చేయాలని ఆదేశించారు. పట్టణంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉండేదని, నాడు ముఖ్య మంత్రిగా ఉన్న ఎన్‌టీఆర్ రెండో రక్షిత మంచినీటి పథకాన్ని మంజూరు చేయటం వలనే రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా రెండు పూటలా తాగునీటి సరఫరా ఇక్కడ మాత్రమే జరుగుతుందని వివరించారు. ప్రకాష్ నగర్ రైల్వే గేటు వద్ద చేపట్టిన ఆర్‌యూబీ శివరాత్రి కల్లా పూర్తవుతుందని చెప్పారు. ఈ మూడు వార్డులలో 165 మంది లబ్ది దారులకు గృహాల మంజూరు, 472 మందికి పింఛన్‌ల పంపిణీ, 32 మందికి వివిధ కార్పొరేషన్ ద్వారా రుణాలు పంపిణీ జరిగిందన్నారు. రూ.1.20 కోట్ల వ్యయంతో సిమెంట్ రోడ్లు నిర్మించినట్టు చెప్పారు. ఈ వార్డులలోని 425 డ్వాక్వా గ్రూపులకు రూ.1.33 కోట్ల రుణాలు పసుపు, కుంకుమ కింద పంపిణీ చేసినట్టు తెలిపారు. సభలో చంద్రన్న బీమా పత్రాలు, పింఛన్‌లు, చంద్రన్న కానుక సరుకులను డాక్టర్ కోడెల పంపిణీ చేశారు. పురపాలక సంఘం ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతాల, చీరలు పంపిణీ చేశారు. సభలో మునిసిపల్ చైర్మన్ నాగసరపు సుబ్బరాయ గుప్తా, వైస్ చైర్మన్ షేక్ మీరావలి, కౌన్సిలర్ కదం నాగజ్యోతి, మునిసిపల్ కమిషనర్ ఏ.భాను ప్రతాప్, మునిసిపల్ ఇంజనీరు జీ.వెంకటేశ్వరరావు, అధికారులు పాల్గొన్నారు.



సభలో గర్భిణులకు సీమంతాలు చేస్తున్న స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు

### పమిడిమర్రులో...

నరసరావుపేట రూరల్, జనవరి 5 : మండలంలోని పమిడిమర్రులో రూ.4.63 కోట్లతో అభివృద్ధి పనులు చేశామని స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు అన్నారు. శుక్రవారం పమిడిమర్రులో జన్మభూమి - మా ఊరు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సీ సబ్ ప్లాన్ కింద రూ.20 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లకు ప్రారంభోత్సవం చేశారు. మరో రూ.20 లక్షల పనులకు శంకుస్థాపనలు చేశారు. స్వచ్ఛ భారత్ కింద వ్యాస రచనలో, ప్రభుత్వ పథకాలపై విద్యా వికాసం కింద రాసిన వ్యాస రచనకు విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. గొర్రెలకు వ్యాధి నిరోధక వ్యాక్సిన్‌లు వేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కొమ్మాలపాటి ప్రభాకరరావు, ఎంపీడీవో జీ.శివ ప్రసాదరావు, తహసీల్దార్ సీహెచ్ విజయ జ్యోతి కుమారి, వివిధ శాఖల అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు. లబ్ధిదారులకు చంద్రన్న కానుకలు, విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీ చేశారు.

## డ్రెయినేజ్ కనెక్షన్ల పరిశీలన

నరసరావుపేట, జనవరి 5 : భూగర్భ డ్రెయినేజ్‌కి సంబంధించిన గృహాలకు మురుగునీటి కనెక్షన్‌ల పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. ఈ కనెక్షన్‌లు అస్తవ్యస్తం గా జరుగుతున్నాయన్న విమర్శలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో పబ్లిక్ హెల్త్ ఈఈ కే.నాగమల్లేవ్వరరావు శుక్రవారం రామిరెడ్డిపేటలో మురుగు నీటి కనెక్షన్‌లు పరిశీలించారు. ప్రతి ఇంటికి మురుగు నీటి కనెక్షన్‌లను తప్పనిసరిగా ఇవ్వటం జరుగుతుందన్నారు. ఒక్కొక్క వార్డు నూరు శాతం కనెక్షన్‌లు ప్రక్రియను చేపట్టామని ఈఈ నాగమల్లేశ్వరావు తెలిపారు.



పరిశీలిస్తున్న పబ్లిక్ హెల్త్ ఈఈ కే.నాగమల్లేశ్వరరావు

## ఫిబ్రవరిలో క్యాంపస్ ఇంటర్వ్యూలు

నరసరావుపేట రూరల్, జనవరి 5 : ఏకలవ్య స్మార్ట్ లెర్నింగ్ సొల్యూషన్ ఆధ్వర్యంలో స్థానిక శ్రీ కృష్ణ చైతన్య డిగ్రీ కళాశాలలో క్యాంపస్ ఇంటర్వ్యూలు ఫిబ్రవరిలో జరుగుతాయని ప్రిన్సిపల్ ఎంఆర్ రమేష్‌రెడ్డి శనివారం తెలిపారు. చైర్మన్ కొల్లి బ్రహ్మయ్య, కంపెనీ సీఈవో సంతోష్ పాల్గొని విద్యార్థులకు మాక్ ఇంటర్వ్యూలు నిర్వహించారు.

## అభివృద్ధి జరగలేదని చెప్పటం అబద్ధం : ఎంపీపీ



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ కొమ్మాలపాటి, టీడీపీ నాయకులు

నరసరావుపేట టౌన్, జనవరి 5 : మండలాల్లో వికలాంగ, వితంతువులకు వంద శాతం పెన్షన్‌లు ఇస్తున్నామని, అభివృద్ధి జరగలేదని చెప్పటం అబద్ధమని ఎంపీపీ కొమ్మాలపాటి ప్రభాకరరావు అన్నారు. శుక్రవారం పట్టణ టీడీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ప్రభాకరరావు మాట్లాడుతూ 70 వికలాంగుల, 347 వృద్ధుల, 265 వితంతు, నాలుగు చేనేత, ఐదు కల్లు గీత కార్మికులకు పింఛన్‌లు ఇస్తున్నామన్నారు. ఎస్సీ సబ్ ప్లాన్ కింద గ్రామం నడిబొడ్డులో ఏ విధంగా వుందో ఎస్సీ కాలనీల్లో కూడా అదే విధంగా అభివృద్ధి చేసిన ఘనత స్పీకర్ కోడెల శివప్రసాదరావుదని చెప్పారు. టీడీపీ ప్రచార కార్యదర్శి కొల్లి ఆంజనేయులు మాట్లాడుతూ 50 వేల లోపు రుణాలు రైతు రుణమాఫీలో ఒకేసారి జరిగాయని, మిగిలిన రుణాలను విడతల వారీగా రైతుల ఖాతాలలో జమ చేస్తున్నారని చెప్పారు. ప్రతి గ్రామంలో ఆర్‌వో ప్లాంట్ ఏర్పాటు చేస్తామని ఇతర దేశాల నుంచి తెచ్చిన విరాళాలకు సమాధానం చెప్పాలన్నారు. మాజీ ఎంపీపీ కడియం కోటి సుబ్బారావు మాట్లాడుతూ స్పీకర్ కోడెల ఏ సమావేశంలో చెప్పినా నచ్చిన వారికి ఓటు వేసుకోమంటున్నారని, అభివృద్ధిలో అందరినీ పాలు పంచుకోమంటున్నారని చెప్పారు. సమావేశంలో మార్కెట్ యార్డు చైర్మన్ బొడ్డపాటి పేరయ్య, గంగుల పెద్దిరెడ్డి, దాసరి నరసింహారావు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

నరసరావుపేట రూరల్, జనవరి 5 : ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య లభిస్తుందని ఎంపీపీ కొమ్మాలపాటి ప్రభాకరరావు అన్నారు. శుక్రవారం మండలంలోని యలమందలో జరిగిన విద్యా వికాసం ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం వై.హనుమంతరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. కాగా ఎస్‌బీ పురం జడ్పీహెచ్‌ఎస్ ఉన్నత పాఠశాల విద్యార్థులు నిర్వహించిన విద్యా వికాసం ర్యాలీలో ఆర్‌జేడీ కే శ్రీనివాసరెడ్డి, ఉప విద్యా శాఖ అధికారి పీవీజే రామారావు, హెచ్‌ఎం బీవీఎఎల్ వర ప్రసాదు పాల్గొన్నారు. ఆర్‌జేడీ కే.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఉచిత నాణ్యమైన విద్య, మధ్యాహ్న భోజనం, స్వచ్ఛ విద్యాలయం, విశాలమైన తరగతి గదులు, డిజిటల్, వర్చువల్ క్లాస్ రూమ్‌లు ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నాయన్నారు. కాగా సాయి తిరుమల ఎన్‌వీఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో మండలంలోని పెదరెడ్డిపాలెంలో విద్యా వికాస్ కార్యక్రమం కింద ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ బీ.శౌరిరాజు, కే.మురళీకృష్ణ, ఎం.శ్రీనివాసరావు, ఎన్‌ఎస్‌ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ బీ రాజేంద్రబాబు, ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు. కాగా ఎస్‌కేఆర్‌బీఆర్ జూనియర్, డిగ్రీ కళాశాలల ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో విద్యా వికాసం అవగాహన కార్యక్రమాన్ని పట్టణంలో 31వ వార్డు, కాసు వెంగళరెడ్డి కాలనీలలో నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ టీజే చంద్రశేఖర్ బాబు, డిగ్రీ ప్రిన్సిపల్ కే.మాధవి, యూనిట్-2 ప్రోగ్రాం అధికారి వీ.వెంకటేష్, ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు, ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ సీహెచ్ సురేష్, విద్యార్థులు పాల్గొన్నారు. కాగా కేసానుపల్లి గ్రామంలో కృష్ణవేణి మహిళా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినిలు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం ఎస్‌కే మహబూబ్ సభానీ, ప్రిన్సిపల్ రాయపాటి వెంకట్, కళాశాల విద్యార్థులు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న ఆర్జేడీ కే.శ్రీనివాసరెడ్డి, ఉప విద్యా శాఖ అధికారి రామారావు తదితరులు

### హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవి కాదు) సమస్యలు ఉన్నాయా? అలా ఉన్న సమస్యల గురించి ఫోన్ చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

**సమయం:** ప్రతిరోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య **సెల్ నెంబర్**: 9985411239

### సినిమా గైడ్

| | |
|---|---|
| ఈశ్వరమహల్ | జవాన్ |
| విజేత | ఎంసీఏ |
| చిత్రాలయ | 2 కంట్రీస్ |
| శారదాంబ | ఒక్క క్షణం |
| రవికళామందిర్ | హలో |
| లక్ష్మీనరసింహ | అమేజాన్ అడ్వెంచర్ |

### నరసరావుపేట కూరగాయల ధరలు 1 కిలో రూపాయల్లో

టమోటా:10, బెండ:30, గోరుచిక్కుళ్లు:30, వంకాయలు:30, బీర:40, పచ్చిమిర్చి:30, క్యారెట్:50, బంగాళదుంప:25, దోస:25, దొండ:25, క్యాబేజి:30, కాకర:30, బీట్‌రూట్:50, పెద్ద చిక్కుళ్లు:50, క్యాలీఫ్లవర్:20, కీరదోస:30, సొరకాయ(1):10, ములక్కాయ(1):రూ.8



## శ్రీ సీతారామస్వామికి ప్రత్యేక పూజలు

నకరికల్లు, జనవరి 5 : గుండ్లపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో శుక్రవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధనుర్మాస పూజలతో పాటుగా స్వామి వార్లను విశేషంగా అలంకరించారు. పూజలను ఎంఎస్ఎంఎ లక్ష్మణాచార్యుల పర్యవేక్షణలో నిర్వర్తించారు.

# పరిష్కారం కాని జన్మభూమి దరఖాస్తులు

ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి

రొంపిచర్ల, జనవరి 5 : గత నాలుగు జన్మభూమి కార్యక్రమాలలో ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిష్కరించలేదని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం బుచ్చిపాపన్నపాలెం గ్రామంలో జరిగిన జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. చంద్రన్న సంక్రాంతి కానుకలను కార్డుదారులకు పంపిణీ చేశారు. రేషన్ కార్డులను అందజేశారు. గ్రామస్థులు పలువురు మాట్లాడుతూ వ్యక్తిగత మరుగుదొడ్ల నిధులు రావాలంటే లంచం అడుగుతున్నారని, రేషన్ బియ్యం సక్రమంగా ఇవ్వటం లేదని, రైతుల పొలాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయటానికి వీఆర్వో ఇబ్బందులు పెడుతున్నారన్నారు. వీఆర్వోపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలో వంద మంది రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకుంటే ఆరుగురికి వచ్చాయన్నారు. పంచాయతీలో రూ. 40 లక్షలు, ఎంపీ నిధులు రూ.15 లక్షలు ఉన్నా పంచాయతీ తీర్మానాలకు స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు అడ్డుపడుతున్నారన్నారు. దీనిపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామని, అయినా ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. తన స్వగ్రామం కావటంతో అభివృద్ధి పనులకు ఆటంకం కలిగిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సుబ్బారెడ్డి, ముసలారెడ్డి, పచ్చవ రవీంద్రబాబు, మండలంలోని పలు గ్రామాల వైకాపా నాయకులు పాల్గొన్నారు.

### ఎడ్వర్డుపేటలో...

రొంపిచర్ల, జనవరి 5 : మండలంలోని సుబ్బయ్యపాలెం, బుచ్చిపాపన్నపాలెం, ఎడ్వర్డుపేట గ్రామాలలో జన్మభూమి, మా ఊరు కార్యక్రమం శుక్రవారం జరిగింది. చిన్నారులకు ఆయా గ్రామాలలో అక్షరాభ్యాసం చేయించారు. ఎడ్వర్డుపేటలో ఎనిమిది మందికి ఎస్సీ, బీసీ కార్పొరేషన్ ద్వారా రెడ్డిపాలెం చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో చెక్కులను పంపిణీ చేశారు. ఉచిత పశు, వైద్య శిబిరాలు నిర్వహించారు. యార్డు చైర్మన్ లింగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ యార్డు ద్వారా మెరుగైన సేవలు అందజేస్తామన్నారు. టీడీపీ నాయకులు చిరుమామిళ్ళ బ్రహ్మయ్య మాట్లాడుతూ రైతులకు రుణమాఫీ చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుదన్నారు. డీసీ చైర్మన్ కొలికొండ కొండలు మాట్లాడుతూ కాలువల ద్వారా చివరి భూములకు సాగునీరు అందటానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసి వాటికి మరమ్మతులు జరిగేలా చర్యలు తీసుకుందన్నారు. టీడీపీ మండల అధ్యక్షుడు మెట్టు వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ గత జన్మభూమిలో దరఖాస్తు చేసుకున్న వారందరికీ ప్రభుత్వం ద్వారా ధ్రువీకరణ పత్రాలు అందజేయటం జరుగుతుందన్నారు. ఎడ్వర్డుపేట జన్మభూమి, మా ఊరు కార్యక్రమంలో సర్పంచ్ కోడూరి వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నాయకులు అభివృద్ధికి అడ్డుపడుతున్నారని తెలిపారు. దీంతో టీడీపీ నాయకులకు, సర్పంచ్‌కి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. అనంతరం అధికారులు సర్దిచెప్పటంతో సద్దుమణిగింది. ఆయా కార్యక్రమాలలో ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు, ఎంపీడీవో కే.మాధ్యూబాబు, తహసీల్దార్ కోమటినేని నాసరయ్య, ఏవో సరళ, సర్పంచ్ ఇంటూరి చిన వెంకటరావు, కోనేటి శ్రీనివాసరావు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు. కాగా శనివారం సంతగుడిపాడు, తురుమెళ్ళ, రామిరెడ్డిపాలెం గ్రామాలలో జన్మభూమి - మా ఊరు కార్యక్రమం నిర్వహించనున్నారు.



సంక్రాంతి కానుకలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి



ఎడ్వర్డుపేటలో లబ్ధిదారులకు రేషన్ కార్డు పంపిణీ చేస్తున్న ఎంఎల్‌సీ షరీఫ్

జన్మభూమి కార్యక్రమం ద్వారా అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని ఎంఎల్‌సీ షరీఫ్ తెలిపారు. శుక్రవారం మండలంలోని ఎడ్వర్డుపేటలో జరిగిన జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మహిళలకు నిర్వహించిన ముగ్గుల పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. చంద్రన్న సంక్రాంతి కానుకలు, రేషన్ కార్డులను లబ్ది దారులకు అందించారు. ఈ కార్యక్రమంలో డీసీ చైర్మన్ కొలికొండ కొండలు, ఏవో సరళ పాల్గొన్నారు.

### దేచవరంలో...

నకరికల్లు, జనవరి 5 : జన్మభూమి-మా ఊరులో దరఖాస్తు చేసుకొని, ప్రజలు పరిష్కారాన్ని పొందాలని మండల ప్రత్యేకాధికారి చావా ఆషారాణి తెలిపారు. శుక్రవారం మండలంలోని దేచవరం గ్రామంలో జన్మభూమి-మా ఊరు గ్రామసభ నిర్వహించారు. రైతులకు ఆన్‌లైన్ 1బిని పంపిణీ చేశారు. గర్భిణులకు సీమంతం చేశారు. మహిళలకు ముగ్గుల పోటీలను, వైద్యశిబిరం నిర్వహించారు. మోడల్‌స్కూల్ విద్యార్థులు ప్రాజెక్ట్‌లను ప్రదర్శించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఎ.శ్రీనివాసరావు, తహసీల్దార్ ఎంఎల్ సంజీవకుమారి, ఆర్‌ఐ షేక్ జానీ బాషా, ఈవోపీఆర్డీ విజయ్‌కుమార్ ఎంపీపీ కొర్రా లక్ష్మీబాయి, డాక్టర్ కే.మురళీకృష్ణ, కంకణంపాటి వీరయ్య, పెమ్మసాని వెంకట్రావు, కందుల వేమారెడ్డి, పెమ్మసాని శ్రీనివాసరావు, గంగవరపు కృష్ణయ్య, కొండవీటి మరియదాసయ్య, ముప్పాళ్ల కామేశ్వరరావు, కంకణంపాటి హరికృష్ణ, కందుల లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



దేచవరంలో సీమంతాలు చేస్తున్న ఎంపీపీ లక్ష్మీబాయి, ప్రత్యేకాధికారి ఆషారాణి, తహసీల్దార్

## సంక్షిప్త వార్తలు

### ప్రభుత్వ భూములను అమ్మితే క్రిమినల్ కేసులు

నకరికల్లు, జనవరి 5 : ప్రభుత్వ భూములను అమ్మేవారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయనున్నట్లు తహసీల్దార్ ఎంఎల్ సంజీవకుమారి హెచ్చరించారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ మండలంలోని ప్రభుత్వ భూముల ఇంటి నివేశన స్థలాలను, పొలాలను అమ్మడానికి యత్నిస్తున్న విషయం ఆమె దృష్టికి తీసుకెళ్లగా స్పందించారు. స్థలాలు కొనుగోలు చేసే ముందు అమ్మేవారికి హక్కు ఉందో లేదో తెలుసుకోవాలన్నారు. నకరికల్లు ఇందిరమ్మ కాలనీలో ప్రాథమిక పాఠశాలలో నకిలీ పట్టాలతో ఇంటిని నిర్మించ యత్నం చేయడంతో పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు నమోదైన విషయం తెలిసిందే. ప్రభుత్వ భూములను అమ్ముతున్నారని ఫిర్యాదు చేస్తే క్రిమినల్ కేసుల నమోదు చేస్తామన్నారు.

### రేషన్‌కార్డు జిరాక్స్ అందజేయాలి

నకరికల్లు, జనవరి 5 : రేషన్‌కార్డులో బయోమెట్రిక్‌లో వేలిముద్రలు పడని సమస్యకు ఈ జన్మభూమిలో పరిష్కారం చూపుతున్నట్లు తహసీల్దార్ సంజీవకుమారి తెలిపారు. శుక్రవారం దేచవరంలో ఆమె మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో వేలిముద్రపడడంలేదని రేషన్ రాని వారంతా ఆయా గ్రామాల్లోని నోడల్ అధికారులను కలిసి రేషన్‌కార్డు, ఆధార్ కార్డు జిరాక్స్‌లు అందించాలన్నారు.

### రేపు సంక్రాంతి ముగ్గుల పోటీలు

నకరికల్లు, జనవరి 5 : నకరికల్లులో ఈ నెల7వ తేదీ మధ్యాహ్నం జిల్లా స్థాయి సంక్రాంతి ముగ్గుల పోటీలను నిర్వహించనున్నట్లు జిల్లా వాసవీ సేవా సమితుల సమాఖ్య అధ్యక్షుడు కూరపాటి లక్ష్మీపూర్ణచంద్రరావు తెలిపారు. పోటీల్లో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు ప్రోత్సాహక బహుమతులు, పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఒక కామన్ బహుమతి అందించనున్నట్లు ఆయన తెలిపారు.

### విద్యాజ్యోతి మెటీరియల్ పంపిణీ

రొంపిచర్ల, జనవరి 5 : మండలంలోని రెడ్డిపాలెం జడ్పీ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు చంద్రన్న విద్యా జ్యోతి మెటీరియల్ పంపిణీ చేశారు. ఎంపీపీ ఎం.రామారావు మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం మాదవిలత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. జన్మభూమి, మా ఊరు ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు.

### ఎమ్మార్పీఎస్ రాస్తారోకో

నకరికల్లు, జనవరి 5: ఎమ్మార్పీఎస్ నేత మందా కృష్ణమాదిగ అరెస్ట్‌ను నిరసిస్తూ శుక్రవారం అద్దంకి-నార్కెట్‌పల్లి ప్రధాన రహదారిపై నకరికల్లులో ఎమ్మార్పీఎస్ నేతలు, కార్యకర్తలు రాస్తారోకో నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గంటా అగస్టీన్ పాల్గొన్నారు.

### కార్డుల పంపిణీ

మండలంలోని గుండ్లపల్లి గ్రామంలో కొత్తగా మంజూరైన రేషన్‌కార్డులను పంచాయతీ కార్యాలయంలో వీఆర్వో సైదా, జన్మభూమి కమిటీ సభ్యులు పంపిణీ చేశారు.

## జడ్పీ పాఠశాలకు సౌండ్ సిస్టం వితరణ

రొంపిచర్ల, జనవరి 5 : మండలంలోని గోగులపాడు జడ్పీ పాఠశాలకు మెత్వా ఛారిటబుల్ ట్రస్ట్ చిలకలూరిపేట వారి ఆధ్వర్యంలో రూ.9 వేల విలువ చేసే సౌండ్ సిస్టమ్‌ను శుక్రవారం బహూకరించారు. గతంలో కూడా ఈ పాఠశాలకు మంచినీటి శుద్ధి పరికరాన్ని కూడా అందజేశారు. చైర్మన్ యూసఫ్ దౌలాకు హెచ్ఎం అన్నపూర్ణాదేవి, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## చల్లగుండ్ల జడ్పీకి ప్రింటర్...

నకరికల్లు, జనవరి5: మండలంలోని చల్లగుండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు సోషల్ అసిస్టెంట్ డివి కృష్ణారెడ్డి ప్రింటర్ కమ్ స్కానర్‌ను అందజేసినట్లు ప్రధానోపాధ్యాయుడు వి.వెంకట్రావు తెలిపారు. ఆంగ్ల ఉపాధ్యాయురాలు సీహెచ్ రుక్మిణి ఆటలలో పాల్గొనే విద్యార్థులకు యూనిఫాంను అందజేసిందని ఆయన చెప్పారు. కండ్లగుంట, నకరికల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులతో విద్యావికాసం గురించి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కట్టా కోటేశ్వరరావు, కే.రంగాదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చీమలమర్రిలో నృత్యపోటీలు

నకరికల్లు, జనవరి 5: మండలంలోని చీమలమర్రిలో జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. నృత్యపోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రమేష్, పెమ్మసాని వీరయ్య, నల్లగట్ల శ్రీనివాసరావు, సీసీ ఎన్.కోటేశ్వరరావు, కంకణంపాటి దేవి, యనమదల రాజ్యలక్ష్మి, ప్రమీల, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంసెట్ మొబైల్ యాప్ ఆవిష్కరణ

నరసరావుపేట రూరల్, జనవరి 5 : నరసరావుపేట ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు కంప్యూటర్ ఆధారిత పరీక్షలలో ఎదురవుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని శుక్రవారం నమూనా యాప్‌ను రూపొందించామని కళాశాల వైస్ చైర్మన్ మిట్టపల్లి చక్రవర్తి అన్నారు. ఎన్ఐటీ మాక్ ఎంసెట్ అనే ఈ మొబైల్ యాప్‌ను గూగుల్ ప్లే స్టోర్ నుంచి ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకోవటం ద్వారా సులభంగా నమోదు అవ్వవచ్చన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డీ.వెంకటరావు, సెక్రటరీ మిట్టపల్లి రమేష్ బాబు, సీఎస్ఈ విభాగాధిపతి లక్ష్మి పాల్గొన్నారు.

## నేడు మండల స్థాయి ఆటల పోటీలు

నరసరావుపేట రూరల్, జనవరి 5 : జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో భాగంగా మండల స్థాయి ఆటల పోటీలు శంకర భారతీపురం జడ్పీహెచ్ఎస్‌లో శనివారం ప్రారంభమవుతాయని ఎంపీడీవో జీ.శివ ప్రసాదు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 6న కబడ్డీ, 8న ఖోఖో, 9న వాలీబాల్, 10న అథ్లెటిక్స్ పోటీలు ఉంటాయన్నారు. వివరాలకు పీడీ యూన్స్ సెల్ నెంబర్ 9949533234ను సంప్రదించాలన్నారు.

## లారీ ఢీ : ఒకరికి గాయాలు

రొంపిచర్ల, జనవరి 5 : మండలంలోని అన్నవరప్పాడు నుంచి రొంపిచర్ల వెళ్ళే రహదారిలో ఎదురెదురుగా వస్తున్న లారీలు శుక్రవారం ఢీకొన్నాయి. అన్నవరప్పాడు నుంచి రొంపిచర్ల వైపు వెళ్ళటానికి వెళ్తున్న బొగ్గు లారీ, రొంపిచర్ల వైపు నుంచి సంతమాగులూరు అడ్డరోడ్డు వెళ్తున్న ధమ్సఫ్ లారీ ఎదురెదురుగా ఢీకొన్నాయి. ధమ్సఫ్ లారీ బోల్తా పడింది. ఈ లారీలోని డ్రైవర్ తలకు గాయాలవ్వటంతో నామ్ ఎక్స్‌ప్రెస్ హైవే అంబులెన్స్‌లో నరసరావుపేటలోని ప్రభుత్వ వైద్యశాలకు చికిత్స కోసం తీసుకు వెళ్ళారు.

## ఈశ్వర్ కళాశాలలో ఫెస్ట్ - 2018

నరసరావుపేట రూరల్, జనవరి 5 : ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఫెస్ట్ - 2018 కార్యక్రమంలో భాగంగా శుక్రవారం విద్యార్థులకు పోర్ట్‌ఫోలియో పోటీలు డ్యాన్స్, రంగోలీ పోటీలు నిర్వహించారు. పోర్ట్‌ఫోలియోకు న్యాయ నిర్ణేతగా హాజరైన రిటైర్డు సబ్ రిజిస్ట్రార్ యజ్ఞవల్క్య శర్మ మాట్లాడుతూ విద్యార్థులు ఇలాంటి ప్రోగ్రామ్‌లతో సినీ రంగంలో వున్న అవకాశాలను అందిపుచ్చుకోవటానికి అవకాశం వుంటుందన్నారు. రంగోలీ న్యాయ నిర్ణేత, మెకానికల్ విభాగాధిపతి ఫణి సుష్మ, డాక్టర్ యలవర్తి స్పందన మాట్లాడుతూ చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించు కోవచ్చన్నారు. గ్రూపు డ్యాన్స్‌లో ప్రథమ బహుమతి పీ.అరుణ్ కుమార్, ద్వితీయ బహుమతి షేక్ అజీజ్, సోలో డ్యాన్స్‌లో మొదటి బహుమతి షేక్ మస్తాన్, రెండవ బహుమతి షేక్ షిబాషా, మూడవ బహుమతి ఈ ప్రియాంక, నాల్గవ బహుమతి యశస్విని కైవసం చేసుకున్నారు. పోర్ట్‌ఫోలియోలో మొదటి బహుమతి చెలియా నన్ను విడిచి వెళ్ళిపోకే, రెండవ బహుమతి బీపీబీడీ, మూడవ బహుమతి నైట్ అవుట్స్, రంగోలీ పోటీలలో మొదటి బహుమతి వీ ఉదయశ్రీ, రెండవ బహుమతి జీపీఎన్ఎల్ దుర్గ, మూడవ బహుమతి టీ పుష్పలత, నాల్గవ బహుమతి పీ.మీనా, ఐదవ బహుమతి ఎస్.చాముండేశ్వరి, ఆరవ బహుమతి పీ.ప్రవల్లిక కైవసం చేసుకున్నారు. పోటీల విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వీ మూర్తిరావు ఖోకలే, వైస్ ప్రిన్సిపల్ సయ్యద్ ఖాశిం, చైర్మన్ షేక్ మీరావలి, కరస్పాండెంట్ షేక్ కరీం మొహిద్దీన్, ఎండీ మస్తాన్ షరీఫ్, జీ బాల త్రిపుర సుందరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి చంద్రన్న బీమాతో పేదలకు భరోసా

పెదకూరపాడు, జనవరి 5: ప్రధానమంత్రి చంద్రన్న బీమాతో పేదలకు ఆసరా అని టీడీపీ మండల అధ్యక్షుడు బెల్లంకొండ రామగోపాలరావు అన్నారు. మండలంలోని పాటిబండ్లలో శుక్రవారం మస్తాన్ శౌరీలు మృతి చెందటంతో నామిని మేరీ జసింతకు 5 వేల రూపాయలను అందించారు. కార్యక్రమంలో ఎంపీపీ పాటిబండ్ల శివమ్మ, మాజీ ఎంపీపీ గల్లా బాబురావు, టీడీపీ నాయకులు ఏరువ బాలిరెడ్డి, పాటిబండ్ల బాలయ్య, గంటా రామయ్య, వేమూరి వెంకటప్పయ్య, యోహాన్, బీమామిత్ర సుమలతలు పాల్గొన్నారు.

### సంక్షిప్త వార్తలు

#### డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



టీఎన్‌యూఎస్ డైరీ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కొమ్మాలపాటి

అచ్చంపేట, జనవరి 5 : తెలుగునాడు ఉపాధ్యాయ డైరీ, క్యాలెండర్‌ను ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ శుక్రవారం ఆవిష్కరించారు. తాళ్ళచెరువులో జరిగిన కార్యక్రమంలో టీఎన్‌యూఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు పి.లక్ష్మీనారాయణ, నియోజకవర్గ ఇన్‌చార్జి జె లక్ష్మీనారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాంబాబు, మండల అధ్యక్షుడు నరసింహారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

#### భారతీయ సంప్రదాయానికి ప్రతీకలు రంగవల్లులు

• ఎస్ఐ ప్రత్తిపాటి సురేష్



విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎస్ఐ సురేష్

క్రోసూరు, జనవరి 5: సంక్రాంతి భారతీయ సంప్రదాయానికి రంగవల్లులు ప్రతీకలని క్రోసూరు ఎస్ఐ ప్రత్తిపాటి సురేష్ అన్నారు. శుక్రవారం క్రోసూరులోని వేణుగోపాలస్వామి ఆలయంలో జరిగిన ముగ్గుల పోటీల విజేతలకు ఆయన బహుమతులు అందజేశారు. సంతూర్ సంస్థ, సమరతత సేవా ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ పోటీలను నిర్వహించారు. పోటీల్లో విజేతలుగా ప్రథమ బహుమతి పెంగళి భాగ్యలక్ష్మీ కైవసం చేసుకున్నారు. సూరె వెంకటనాగ శిరంజని ద్వితీయ బహుమతి, ములుగూరి లీలావతి తృతీయ బహుమతిని అందుకున్నారు. మరో 17 మందికి సంతూర్ వారు ప్రత్యేక బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు, సమరతత ఫౌండేషన్ ప్రతినిధులు, సంతూరు కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

మండలంలోని పలు పాఠశాలల్లో శుక్రవారం విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలైన వారికి ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు. క్రోసూరు ఎస్టీ కాలనీ పాఠశాలలోను, హసానాబాద్‌లోను, గుడిపాడు, యర్రబాలెం పాఠశాలల్లోను ముగ్గుల పోటీలు జరిగాయి. ముగ్గుల పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# అర్హులందరికీ రుణవిముక్తి

• ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్
• రూ.4 కోట్లకు పైగా రుణవిముక్తి
• విద్యార్థులకు ఉపకార వేతనాలు

అచ్చంపేట, జనవరి 5: అర్హులందరికీ రుణవిముక్తి జరిగిందని పెదకూరపాడు శాసనసభ్యుడు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. శుక్రవారం తాళ్ళచెరువు గ్రామంలో ఆర్‌సీఎం చర్చి వద్ద జరిగిన జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కొమ్మాలపాటి మాట్లాడుతూ తాళ్ళచెరువులో 1543 మంది రైతులకు 4 కోట్ల రూపాయలకుపైగా రుణ విముక్తి జరిగిందన్నారు. 1057 మంది డ్వాక్రా గ్రూపు సభ్యులకు రుణాలు మంజూరు అయ్యాయని తెలిపారు. గ్రామంలో 136 నూతన రేషన్‌కార్డులు ఇచ్చామని తెలిపారు. 50 మందికి ఎన్‌టీఆర్ హౌసింగ్ ఇచ్చి 363 మరుగుదొడ్ల పూర్తి చేశామని తెలిపారు. 381 మంది విద్యార్థులకు ఉపకారవేతనాలు అందించామని, సీఎం రిలీఫ్‌ఫండ్ ద్వారా 2 లక్షల 70 వేల రూపాయలు అందజేశామని తెలిపారు. పేదల ఉపాధే టీడీపీ ప్రభుత్వం లక్ష్యమని తెలియజేశారు. చంద్రన్న బీమా ద్వారా 2 లక్షల రూపాయల చెక్కును అందజేశారు. గ్రామాన్ని మూడున్నరేళ్లలో 84 లక్షల రూపాయల నిధులతో అభివృద్ధి చేశామన్నారు. రాష్ట్రంలో ఎరువుల కోసం ఇబ్బందులు పడిన రైతులు ఇప్పుడు ఎరువులు, మందులు, విత్తనాలు సులభంగా దొరుకుతున్నాయని తెలిపారు. సమస్యలు లేని తాళ్ళచెరువుగా మార్చేందుకు కృషి చేస్తున్నామని ఆయన అన్నారు. గ్రామంలో 1398 ఎకరాల భూమి సాగవుతోందని, పంట దిగుబడికి యాజమాన్య పద్ధతులు అవలంబించాలని ఏవో ప్రసాద్ సభలో తెలియజేశారు.

ఉపాధ్యాయులకు బయోమెట్రిక్ విధానం రావటం వల్ల 95 శాతం ఉపాధ్యాయుల హాజరు మెరుగుపడిందని, మండలంలో 5 డిజిటల్ తరగతులు పాఠశాలల్లో నడుస్తున్నాయని మండల విద్యాశాఖ అధికారి వెల్లూరి రాజశేఖర్ తెలిపారు. 35 వేల పుస్తకాలు పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు అందజేశామని, మధ్యాహ్న భోజన పథకంలో వారానికి మూడుసార్లు కోడిగుడ్లు అందిస్తున్నారని తెలిపారు. మండలంలో 63 మధ్యాహ్న భోజన ఏజెన్సీలు ఉన్నాయని ఆయన అన్నారు.



తాళ్ళచెరువు జన్మభూమి కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్



ఎస్సీ కాలనీలో సిసి రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

#### ప్రభుత్వ పథకాలు ఉపయోగం

ప్రభుత్వ పథకాల వల్ల విద్యార్థులకు ఎంతో ఉపయోగమని రాష్ట్ర పరిశీలకుడు గంధం చంద్రుడు అన్నారు. తాళ్ళచెరువులో జరిగిన జన్మభూమి -మాఊరు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గ్రామాల్లో మహిళలతో ముఖాముఖి సంభాషించారు. చంద్రన్న బీమా ద్వారా పాలసీదారులకు ఉపయోగకరంగా ఉంటుందని మహిళలకు వివరించారు. గ్రామంలో 3 వేల 444 మంది చంద్రన్న బీమాలో రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని తెలిపారు. ప్రభుత్వం పేదలకు సంక్రాంతి సరుకులు అందిస్తోందని తెలిపారు.

#### శంకుస్థాపనలు, పంపిణీలు

తాళ్ళచెరువులో 20 లక్షల రూపాయలతో ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. తుపాకుల వెంకటేశ్వర్లుకు ట్రైవాన్ స్ప్రేయర్లను అందజేశారు. చంద్రన్న బీమా చెక్కును, సంక్రాంతి కానుకలను లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందించారు. సమావేశంలో రాష్ట్ర పరిశీలకుడు గంధం చంద్రుడు, వెన్నా సాంబశివారెడ్డి, డీఆర్‌డీఏ పీడీ హబీబ్‌బాషా, జడ్పీటీసీ నల్లమేకల వెంకటేశ్వర్లు, ప్రత్యేకాధికారి మురళీ, ఎంఆర్వో జి.కరుణకుమార్, ఎంపీపీ గుడేటి మార్థమ్మ, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు పొన్నెకంటి రామారావు, తాళ్ళూరి సుబ్బారావు, రాయిడి విశ్వేశ్వరరావు, బత్తుల శ్రీనివాసరావు, నందిగం ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు.

# బాబూరావు సేవలు అభినందనీయం

• జీడీసీసీ బ్యాంకు డైరెక్టర్ ఎన్‌వీవీఎస్ వరప్రసాద్



విద్యాశాఖ ఆధ్వర్యంలో బాబూరావుకు సన్మానం

పెదకూరపాడు, జనవరి 5 : ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల అభివృద్ధికి బాబూరావు చేస్తున్న సేవలు అభినందనీయమని జీడీసీసీ బ్యాంకు డైరెక్టర్ ఎన్‌వీవీఎస్ వరప్రసాద్ తెలిపారు. మండలంలోని లింగంగుంట్లలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలకు సర్పంచి మేదరమెట్ల బాబూరావు చేయూతను అందించినందుకు విద్యాశాఖ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి ఏకుల ప్రసాదరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు బూట్లు, పాఠశాలకు టీవీ, పుస్తకాలు, దుస్తులను అందించటంతో పాటు ఎప్పుడూ ప్రోత్సాహిస్తూ ఉంటారని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో కావూరి గీతారాణి, టీడీపీ మండల అధ్యక్షుడు బెల్లంకొండ రామగోపాలరావు, మాజీ ఎంపీపీ గల్లా బాబూరావు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్ వడ్లమూడి అప్పారావు, మండల పరిషత్ ప్రాథమిక ఉపాధ్యాయులు శీలంనేని సాంబశివరావు, గంగినేని లీలావతి, నూతక్కి రమేష్, మద్ది రాల గంగాధర్, గంగినేని లీలావతి, పగడాల సామ్రాజ్యం తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత బాబూరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల ప్రహరీ నిర్మాణానికి కృషి చేస్తానని తెలిపారు.

## చంద్రన్న బీమాతో బాధిత కుటుంబాలకు ఆసరా

అమరావతి, జనవరి 5: రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం అమలు చేస్తున్న చంద్రన్న బీమా పథకం బాధిత కుటుంబాలకు భరోసాను కల్పిస్తుందని శ్రీవెంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీ పాలక మండలి సభ్యురాలు కోవూరి ప్రభావతి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని లేమల్లెలో జరిగిన జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో ఆమె పాల్గొని గ్రామస్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఇంటిలో కుటుంబసభ్యులు మరణించిన పుడు ప్రభుత్వం చంద్రన్న బీమా ద్వారా అందించే సాయం ఆసరాగా నిలుస్తోందని అన్నారు. రూ15తో సభ్యత్వం తీసుకుని బీమా సౌకర్యం పొందవచ్చునన్నారు.

# స్వచ్ఛభారత్‌లో భాగస్వాములు కావాలి

• ర్యాలీలో పిలుపునిచ్చిన ఎమ్మెల్యే కొమ్మాలపాటి




స్వచ్ఛభారత్ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్

క్రోసూరు, జనవరి 5: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న స్వచ్ఛభారత్ కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ పిలుపునిచ్చారు. శుక్రవారం క్రోసూరులో గ్రామ పంచాయతీ, క్రోసూరు జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులతో జరిగిన స్వచ్ఛభారత్ ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పరిసరాలు శుభ్రంగా ఉంటే సమాజం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. గ్రామాల్లో ఎవరికివారు బహిరంగ మలవిసర్జనపై నిషేధం విధించుకోవాలన్నారు. మండలంలో ఇప్పటికే వందశాతం మరుగుదొడ్ల నిర్మాణ లక్ష్యాన్ని పూర్తి చేసినట్లు చెప్పారు. అధికారుల కృషితో 4 వేల మరుగుదొడ్లు మండలంలో నిర్మాణం అయ్యాయన్నారు. గ్రామ పంచాయతీ సర్పంచులు, ఆయా గ్రామాల్లోని అధికారులు, ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంఘాల వారు, ముఖ్యంగా అన్నివర్గాల ప్రజలు తమతమ ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకునేందుకు మహిళలతో సహా అందరూ మరుగుదొడ్లు ఉపయోగించుకునేందుకు చైతన్యపరచాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో క్రోసూరు ప్రధాన వీధిలో ర్యాలీ నిర్వహించారు. సర్పంచి చిలకా లీలావతి, మాజీ ఎంపీపీ అనుముల వెంకటరామిరెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు కూరపాటి సైదా, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ కొమ్మినేని సతీష్, మండల కార్యదర్శి నలజాల కోటేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ షేక్ ముస్తఫా, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు నర్రావుల గంగారావు, అధికారులు, ప్రజాప్రతినిధులు ర్యాలీలో పాల్గొన్నారు.

## ముగిసిన ఎమ్మార్పీఎస్ దీక్షలు

అచ్చంపేట, జనవరి 5: మండల కేంద్రమైన అచ్చంపేటలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఐదు రోజులుగా జరిగిన రిలే దీక్షలు శుక్రవారం సాయంత్రంతో ముగిశాయి. శీతాకాల పార్లమెంట్ సమావేశంలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలంటూ దీక్షలు చేశారు. అనంతరం తహసీల్దార్‌కు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సందెపోగు నాగేశ్వరరావు, కె.బాలస్వామి, ఎం.నాగయ్య, ఎస్.మహేష్, ఎం.దేవరాజు, డి.కోటేశ్వరరావు, ఎస్.లాలూ, టి.నవీన్, ఆర్.స్వామి, టి.ఇమ్మానియేలు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయం

**జీడీసీసీ బ్యాంకు డైరెక్టర్ వరప్రసాద్**

పెదకూరపాడు, జనవరి 5: అర్హులందరికీ ప్రభుత్వ పథకాలను అందించటమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని జీడీసీసీ బ్యాంకు డైరెక్టర్ ఎన్‌వీవీఎస్ వరప్రసాద్ శుక్రవారం అన్నారు. మండలంలోని లింగంగుంట్లలో జన్మభూమి - మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు వరప్రసాద్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్రాభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నారన్నారు. డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ షేక్ హబీబ్ బాషా మాట్లాడుతూ పొదుపు సంఘాల మహిళలకు నెలకు 10 వేల రూపాయలు ఆదాయం కల్పించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. జిల్లా సర్పంచుల సంఘం నాయకులు గ్రామసర్పంచి మేదరమెట్ల బాబూరావు మాట్లాడుతూ అర్హులందరికి పింఛన్లు, రుణాలను ప్రభుత్వం అందిస్తుందన్నారు. ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకు ప్రభుత్వం జన్మభూమి - మా ఊరు కార్యక్రమాలను నిర్వహిస్తోందని టీడీపీ మండల అధ్యక్షుడు బెల్లంకొండ రామగోపాలరావు, మాజీ ఎంపీపీ గల్లా బాబూరావు అన్నారు. ప్రభుత్వం ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందాలని జిల్లా పరిషత్ సభ్యుడు షేక్ మస్తాన్‌షరీఫ్, అన్నారు. కార్యక్రమంలో డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్ వడ్లమూడి అప్పారావు, మండల నాయకులు మద్దిరాల గంగాధర్, ఎంపీడీవో కావూరి గీతారాణి, ఏకుల ప్రసాదరావు, తెలుగు మహిళా మండల అధ్యక్షురాలు గంగినేని లీలావతి, మండల నాయకులు నూతక్కి రమేష్, పంచాయతీ కార్యదర్శి నాతాని అనిల్, వెలుగు ఏపీఎం బొబ్బా సునీత, మండల నాయకులు కాల్వ అప్పారావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లింగంగుంట్లలో 115 మంది అర్జీలను అందించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ చిన్నారులకు భోగి పండ్లను పోసి ఆశీర్వదించారు.


లింగంగుంట్ల గ్రామసభలో మాట్లాడుతున్న జీడీసీసీ బ్యాంకు డైరెక్టర్ వరప్రసాద్


చిన్నారులకు భోగిపండ్లు పోస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

**ముస్సాపురం, పాడపాడులో..**

మండలంలోని ముస్సాపురం, పొడపాడు గ్రామాల్లో జన్మభూమి - మాఊరు గ్రామసభలను నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందుతున్న విధానంపై ఎంపీపీ పాటిబండ్ల శివమ్మ వివరించారు. ముస్సాపురం గ్రామసభలో 62 అర్జీలు, పొడపాడు గ్రామసభలో 56 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో తెలిపారు. ఆయా గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో మండల స్పెషల్ ఆఫీసర్ జి.వెంకటేశ్వరరెడ్డి, తహసీల్దార్ ఎస్వీ శ్రీనివాసులు, ఎంపీడీవో కావూరి గీతారాణి, ఆర్‌ఐ సిద్దయ్య, స్త్రీ శిశు సంక్షేమశాఖ అధికారి జొన్నలగడ్డ శ్రీవల్లి, గృహ నిర్మాణశాఖ ఏఈ ఇందూరి ఓబుల్‌రెడ్డి, వ్యవసాయశాఖ ఏఓ కె.అంజిరెడ్డి, ఎంపీటీసీలు పాటిబండ్ల మరియమ్మ, సామ్రాజ్యం, సర్పంచి షేక్ మస్తాన్ వలి, పంచాయతీ అధికారులు, ప్రజాప్రతినిధులు, తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రహదారులు.. గుంతలమయం..

**• కాశిపాడు రోడ్డు అధ్వానం • రాకపోకలకు ఇబ్బందులు**

పెదకూరపాడు, జనవరి 5: మండలంలోని పలు గ్రామాలకు వెళ్లే రోడ్లు గుంతలమయంకావటంతో ఆయా గ్రామాల ప్రజలు పలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ రహదారులు సంవత్సరాల తరబడి మరమ్మతులకు నోచుకోకపోవటంతో ఆయా గ్రామాల ప్రజలకు అవస్థలమయమై వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ మార్గంలో ప్రయాణించాలి అంటే భయాందోళనకు గురి కావాల్సి వస్తోందని, నిత్యం వివిధ పనుల నిమిత్తం మండల కేంద్రానికి వచ్చే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఆటోలు, ద్విచక్ర వాహనాలపై వెళ్లాల్సి వచ్చినప్పుడు గర్భిణీలు, వృద్ధులు పడే ఇబ్బందులు వర్ణనాతీతం. అధికారులు స్పందించి ఈ రహదారుల్ని మరమ్మతులు చేయించాలని స్థానికులు కోరుతున్నారు. ప్రధానంగా మండలంలోని 75 తాళ్ళూరు నుంచి తమ్మవరం వెళ్లే రోడ్డు పెదకూరపాడు నుంచి లగడపాడు వెళ్లే రోడ్డు, బుచ్చయ్యపాలెం రహదారులు గోతులతో పడుతున్నారు.


గుంతలమయంగా తమ్మవరం వెళ్లే రోడ్డు


అధ్వానంగా లగడపాడు వెళ్లే రోడ్డు

### టీడీపీ నేత నాగయ్యకు కొమ్మాలపాటి పరామర్శ

బెల్లంకొండ, జనవరి 5: అనారోగ్యంతో బాధపడుతున్న కందిపాడు గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు బూదా నాగయ్యను ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్, రాష్ట్ర టీడీపీ కార్యదర్శి వెన్నా సాంబశివారెడ్డి పరామర్శించారు. నాగయ్య త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు. వారి వెంట టీడీపీ నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

## సమస్యల పరిష్కారానికే జన్మభూమి

**ఎంపీపీ వల్లాల సుభాషిణి**

క్రోసూరు, జనవరి 5: ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం ఐదో విడత జన్మభూమి కార్యక్రమాన్ని అమలు చేస్తోందని క్రోసూరు ఎంపీపీ వల్లాల సుభాషిణి అన్నారు. మండలంలోని గుడిపాడులో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఆమె ప్రసంగించారు. ఎంపీడీవో అనురాధ ఆధ్వర్యంలోని అధికారుల బృందం గ్రామంలో పర్యటించి సమస్యల గురించి తెలుసుకున్నారు. గ్రామంలో మొత్తం 114 అర్జీలు స్వీకరించారు. వాటిలో రేషన్‌కార్డులకు సంబంధించినవి 37, మరుగుదొడ్లు 4, పెన్షన్ల అర్జీలు 14, పక్కా గృహాల అర్జీలు 59 ఉన్నాయి. కార్యక్రమంలో గ్రామసర్పంచి షేక్ బాషాతో పాటు మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఏపూరి నాగేశ్వరరావు, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు గాదె సూర్యనారాయణ ఉన్నారు. గరికపాడులో జరిగిన జన్మభూమి గ్రామసభలో మార్కెట్‌యార్డు ఛైర్మన్, టీడీపీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి నలజాల సదాశివరావు పాల్గొన్నారు. క్రోసూరు తహసీల్దార్ విశ్వేశ్వరరావు అధికారుల బృందానికి ఆధ్వర్యం వహించారు. గ్రామంలో పక్కా గృహాలకు సంబంధించిన 10, పెన్షన్లు 3, రేషన్‌కార్డులకు సంబంధించిన అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో అధికారులతో పాటు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.


గుడిపాడులో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ప్రసంగిస్తున్న ఎంపీపీ సుభాషిణి

## సమస్యలు లేని గ్రామంగా కందిపాడు : కొమ్మాలపాటి

కందిపాడు (బెల్లంకొండ), జనవరి 5: మండలంలోని కందిపాడు గ్రామాన్ని సమస్యలు లేని గ్రామంగా తీర్చిదిద్దుతానని పెదకూరపాడు ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. శుక్రవారం గ్రామంలో రూ.20 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణానికి టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వెన్నా సాంబశివారెడ్డితో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కందిపాడును మట్టి రోడ్లు లేని గ్రామంగా మారుస్తానన్నారు. రూ.20 లక్షలు సీసీ రోడ్ల నిర్మాణానికి వెచ్చిస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మస్తాన్‌షరీఫ్, సీతారామిరెడ్డి, ఎ.వెంకటరామిరెడ్డి, ఎంపీడీవో పాల్గొన్నారు.

### [redacted] వార్తలు

## విద్యార్థుల ర్యాలీలు


ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

పెదకూరపాడు, జనవరి 5: మండలంలోని పెదకూరపాడు, కంభంపాడు గ్రామాల్లో మరుగుదొడ్లు నిర్మించుకోవాలంటూ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. పెదకూరపాడులోని ఆర్‌సీఎం పాఠశాలకు చెందిన విద్యార్థులు, కంభంపాడులోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ర్యాలీని నిర్వహించారు. మరుగుదొడ్లు నిర్మించుకోవాలి ఆరోగ్యంగా ఉండాలి. మరుగుదొడ్లు వాడండి ఆరోగ్యాన్ని కాపాడుకోండి అంటూ నినాదాలు చేశారు.

**అచ్చంపేటలో..**


జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల ర్యాలీ

అచ్చంపేట, జనవరి 5 : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. జన్మభూమి - మా ఊరు కార్యక్రమం విజయవంతం చేయాలంటూ ర్యాలీలో నినాదాలు చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి అచ్చంపేటలోని ఎన్‌టీఆర్ విగ్రహం వరకు తహసీల్దార్ కార్యాలయం వరకు బీసీ, ఎస్సీ, ఎస్టీ కాలనీలో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు పి.లక్ష్మీనారాయణ, శీలం యలమంద, ఈవో ఏపీ సుబ్బారావు, వీఆర్వో పుల్లయ్య పాల్గొన్నారు.

**పెదకూరపాడులో..**



మండలంలోని లింగంగుంట్లలో జన్మభూమి - మా ఊరు కార్యక్రమంపై శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ మేదరమెట్ల బాబూరావు, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబశివరావు, యానిమేటర్ గంగినేని లీలావతి, వెలుగు సీసీ కనకారావు, నాగేశ్వరరావు, సైదా పాల్గొన్నారు.

## బెల్టుషాపులో మద్యం బాటిళ్ళు స్వాధీనం

పొన్నూరు, జనవరి 5: పట్టణంలోని కసుకర్రు రోడ్డులోని ఓ బెల్టు షాపులో అక్రమంగా మద్యం విక్రయిస్తుండగా స్థానిక ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సీఐ కె.వినయ్‌కుమార్ తమ సిబ్బందితో శుక్రవారం దాడిచేశారు. ఈ దాడుల్లో మద్యం విక్రయిస్తున్న ఎం.నాగరాజు వద్ద ఉన్న 8 మద్యం బాటిళ్ళు స్వాధీనం చేసుకున్నారు. ముద్దాయిని అరెస్ట్ చేసి స్థానిక కోర్టులో హాజరుపరుచగా న్యాయమూర్తి రిమాండ్ విధించారని ఎక్సైజ్ సీఐ కె.వినయ్‌కుమార్ తెలిపారు.

# ప్రజా సంక్షేమం కోసం పాటుపడతా

## సుద్దపల్లి జన్మభూమి - మా ఊరు సభలో ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్


సుద్దపల్లి జన్మభూమి సభలో రేషన్‌కార్డులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే నరేంద్రకుమార్

చేబ్రోలు, జనవరి 5 : ప్రజలకు కావాల్సిన అభివృద్ధి పనుల్లో తన సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని పొన్నూరు ఎమ్మెల్యే, సంగండెయిరీ చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. మండలంలోని సుద్దపల్లి గ్రామంలో శుక్రవారం ఐదో విడత జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో గ్రామసర్పంచి పిల్లి జ్యోతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్రకుమార్ మాట్లాడుతూ సుద్దపల్లి గ్రామంలో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు పూర్తిచేశామని, వడ్లమూడి క్వారీ గుడి దగ్గర నుంచి సుద్దపల్లి గ్రామానికి రూ. 1.5 కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణం చేశామన్నారు. రూ. 5 కోట్లతో సుద్దపల్లి గ్రామ లిఫ్ట్ ఇరిగేషన్‌కు ప్రతిపాదనలు పంపామని, గుంటూరు చానల్ నుంచి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సాగు నీరు అందించేందుకు కృషి చేస్తానన్నారు. గ్రామంలో అంతర్గత, సిసి రోడ్లు, వివిధ ప్రభుత్వ కార్యాలయాలు నిర్మాణం చేశామన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి జన్మభూమి సభలు ఉపయోగపడతాయని తెలిపారు. ఈ సందర్భంగా 12 మంది మహిళలకు రేషన్‌కార్డులు, రైతు రథం కింద రెండు ట్రాక్టర్లు, 25 మంది చంద్రన్న సంక్రాంతి కానుకలు, ముగ్గుల పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేశారు. గర్భిణులకు సీమంతాలు నిర్వహించి ఆశీర్వదించారు. పాఠశాల విద్యార్థులతో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఖాదర్‌బాషా, ఎంపీడీవో బి.శివనారాయణ, తహసీల్దార్ కె.శివరామప్రసాద్, ఏఈలు మోషే, వరప్రసాద్, శ్రీనివాసరావు, సాంబశివరావు, ఎంఈవో రామనరసింహారావు, వ్యవసాయ అధికారి పి.సంధ్యారాణి, ఏపీవో సుభాషిణి, వెలుగు ఏపీఎం శ్రీలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి అప్పాజీ, గ్రామ టీడీపీ అధ్యక్షుడు మైలా సైదులు, మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు నన్నపనేని కోటేశ్వరరావు పాల్గొన్నారు.

### నేడు గొడవర్రు, గుండవరంలో....

మండలంలోని గొడవర్రు, గుండవరం గ్రామాల్లో శనివారం ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద జన్మభూమి - మా ఊరు ఐదో విడత గ్రామసభలు జరుగుతాయని ఎంపీడీవో బి.శివనారాయణ శుక్రవారం తెలిపారు. మండలంలోని అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పూర్తి సమాచారంతో హాజరుకావాలని ఆయన వెల్లడించారు.

# పట్టణాభివృద్ధిలో భాగస్వాములు కావాలి

## జన్మభూమి - వార్డు సభల్లో చైర్‌పర్సన్ డాక్టర్ సజ్జా హేమలత పిలుపు


గర్భిణులకు సీమంతాలు చేసి ఆశీర్వదిస్తున్న చైర్‌పర్సన్ డాక్టర్ సజ్జా హేమలత

పొన్నూరు, జనవరి 5: పట్టణాభివృద్ధి, సుందరీకరణ పరిశుభ్రతపై ఆధారపడి ఉందని మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ సజ్జా హేమలత అన్నారు. నేతాజీనగర్ మున్సిపల్ హైస్కూల్‌లో 16, 17 వార్డుల జన్మభూమి మా ఊరు వార్డు సభలు నిర్వహించారు. ఈ సభకు స్థానిక మున్సిపల్ కమిషనర్ అన్నం వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ సజ్జా హేమలత మాట్లాడుతూ పారిశుధ్యం మెరుగుపరిచేందుకు పారిశుధ్య కార్మికులు తమ సిబ్బందితో సహకరించి ప్లాస్టిక్ కవర్లు, వ్యర్థ పదార్థాలు, చెత్త, చెదారాలు కాల్వల్లో పడవేయకుండా చెత్తబండికి అందించాలన్నారు. 8, 9, 10 తరగతి మున్సిపల్ విద్యార్థులకు ఐఐటి కెరీర్ ఫౌండేషన్ కోర్సులో శిక్షణతో పాటు నైపుణ్యాభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. పోటీ పరీక్షలు సులువుగా రాసేందుకు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయన్నారు. మున్సిపల్ కమిషనర్ అన్నం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పురసేవ యాప్ సేవలను పట్టణ పౌరులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్వచ్ఛ పర్యవేక్షణ్ - 2018 సర్వేకు పౌరులు సహకరించాలన్నారు. పెట్రోల్‌బంక్‌ల వద్ద విధిగా మరుగుదొడ్లు నిర్మాణం చేసి ఉండాలన్నారు. పట్టణంలోని కూడలి ప్రాంతాల్లో మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టనున్నామన్నారు. అంతకుముందు ఆయన ముఖ్యమంత్రి సందేశంను చదివి వినిపించి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కొత్తగా మంజూరైన కొత్త రేషన్‌కార్డులు, చంద్రన్న బీమా బాండ్లు, లింకేజీ రుణాలు, కొత్త గ్రూపులకు పొదుపు రుణాలు, చంద్రన్న సంక్రాంతి బీమా కానుకలను చైర్‌పర్సన్ డాక్టర్ సజ్జా హేమలత పంపిణీ చేశారు. అనంతరం గర్భిణీలకు సీమంతాల కార్యక్రమం నిర్వహించి ఆశీస్సులు అందచేశారు. ఈ సభలో మున్సిపల్ వైస్‌చైర్మన్ ఆకుల సాంబశివరావు, పట్టణ టీడీపీ అధ్యక్షుడు అహ్మద్‌ఖాన్, టీడీపీ అధికార ప్రతినిధి పిన్నమనేని కోటేశ్వరరావు, వార్డు కౌన్సిలర్లు బోయిన శివనాగరాజు, దాసరి శ్రీనివాసరావు, కో-ఆప్షన్ సభ్యులు షేక్ కరిముల్లా, జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి టి.లక్ష్మీనారాయణచౌదరి, వల్లభరావుపాలెం ఆయుర్వేద డిస్పెన్సరీ డాక్టర్ ఈశ్వర్, ఎలక్ట్రిసిటీ లైన్ ఇన్‌స్పెక్టర్ జాకీర్, హెచ్‌ఎం లీలాకృష్ణ, టీడీపీ నాయకులు కొండవీటి సుబ్రహ్మణ్యం, వేజండ్ల హనుమంతరావు, పట్టణ అభివృద్ధి కమిటీ కన్వీనర్ షేక్ యాసిన్ బాబా, ఆర్‌వో బి.సోమశేఖరయాదవ్, ఏఈ రమేష్‌బాబు, మున్సిపల్ ఆర్‌ఐ శ్యామ్, వీఆర్వో క్రాంతికుమార్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ జ్యోతి, ఆర్‌పీ ఉషారాణి మాట్లాడారు. మున్సిపల్ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

పొన్నూరు, జనవరి 5: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో ప్రతిఒక్కరు భాగస్వాములై సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ డీఈఈ, జన్మభూమి టీమ్‌లీడర్ పాములపాటి సాంబశివరావుచౌదరి కోరారు. నిడుబ్రోలులో 14, 15 వార్డుల్లో శుక్రవారం నిర్వహించిన జన్మభూమి - మా ఊరు కార్యక్రమానికి డీఈఈ అధ్యక్షత వహించారు. తొలుత టీమ్‌లీడర్ సీఎస్.చౌదరి ప్రతిజ్ఞ చేయించగా, మున్సిపల్ ఏఈ టి.రాజాఫణీంద్ర ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. అనంతరం చంద్రన్న బీమా బాండ్లు, పిల్లలకు ఉపకార వేతనాలు, కొత్త రేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలు, వడ్డీలేని రుణాలు పంపిణీ చేశారు. చిన్నారులకు జన్మదిన వేడుకలు, గర్భిణులకు సీమంతాలు నిర్వహించి ఆశీస్సులు అందించారు.

## అంతర్జాతీయ కరాటే పోటీలకు శ్రీనివాస విద్యార్థుల ఎంపిక


ఎంపికైన విద్యార్థులు

పెదనందిపాడు, జనవరి 5: మండల పరిధిలోని నాగులపాడు ఎనిమిది మంది విద్యార్థులు అంతర్జాతీయ కుంగ్‌ఫూ, కరాటే పోటీలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం శాంతకుమారి శుక్రవారం తెలిపారు. ఈ విద్యార్థులు గత నెల హైదరాబాద్‌లో జరిగిన నేషనల్ కరాటే పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనపరచటంతో అంతర్జాతీయ పోటీలకు ఖాదర్‌ఖాన్, మణిశంకర్, ఫణికుమార్, ప్రవీణ్‌పాల్, పవనసాయి, భూలక్ష్మి, జాషువా, మనోజ్‌కుమార్‌లు ఎంపికయ్యారని, వీరు నేపాల్‌లో జరిగే పోటీల్లో పాల్గొన్నట్లు తెలిపారు. ఎంపిక కావటం పట్ల గౌరవ అధ్యక్షులు దాసరి శేషగిరిరావు, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ విద్యాసాగర్‌గుప్తా, అధ్యక్షులు ముద్దన రాఘవయ్య, పాలకవర్గ సభ్యులు, ఉపాధ్యాయులు అభినందించారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యాబోధన

పొన్నూరుటౌన్, జనవరి 5: ప్రభుత్వ పాఠశాలల్లో కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా సౌకర్యాలను కల్పించటంతో పాటు మెరుగైన విద్యాబోధన అందిస్తున్నామని ఎంపీపీ బొర్రు సీతమ్మ అన్నారు. మండల పరిధిలోని మన్నవ, దొప్పలపూడి, కట్టెంపూడి, తాళ్ళపాలెం గ్రామాల్లో శుక్రవారం జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో విద్యార్థులకు నిర్వహించిన అవగాహన ర్యాలీలో ఎంపీపీ పాల్గొన్నారు. అనంతరం జరిగిన గ్రామసభల్లో మండల పరిషత్ అధ్యక్షురాలు బొర్రు సీతమ్మ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యాభివృద్ధికి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయటానికి కృషి చేస్తుందన్నారు. గ్రామసభల్లో మండల జన్మభూమి కమిటీ సభ్యుడు బొర్రు రామారావు, ఎంపీడీవో టి.శ్రీనివాసరావు, తహశీల్దార్ ఆర్‌వి.రమణానాయక్, ఎఎంసి వైస్‌చైర్మన్ బండ్లమూడి బాబూరావు, మండల పరిషత్ కోఆప్షన్‌సభ్యురాలు షేక్ మహిముదా, డిసి చైర్మన్ దొప్పలపూడి సాంబశివరావు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

## ఆరుతడి పంటలకు సాగునీరు

పెదనందిపాడు, జనవరి 5: సాగర్ కెనాల్ ద్వారా ఆరుతడి పంటలకు నీరు అందిస్తున్నట్లు ఎన్‌ఎస్‌పి డీఈ గురజాల అన్నారు. శుక్రవారం కాకుమాను మేజర్ కాల్వను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడో విడత కూడా సాగునీరు అందించటం జరుగుతుందని, రైతులు నీరును వృథా చేయకుండా వినియోగించుకోవాలన్నారు.

## విద్యార్థులు విషయ పరిజ్ఞానం కలిగి ఉండాలి

చేబ్రోలు, జనవరి 5: విద్యార్థులు మారుతున్న కాలానికి అనుగుణంగా విషయపరిజ్ఞానంపై మరింత అవగాహన పెంపొందించుకోవాలని ఎమ్‌వెబ్‌వేర్ సాఫ్ట్‌వేర్ కంపెనీ ప్రతినిధి పార్థసారధి అన్నారు. చేబ్రోలు ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు ఇంటిల్‌జెన్స్, మిషన్‌లెర్నింగ్ పై విద్యార్థులకు అవగాహన చేశారు. విద్యార్థులకు సాంకేతికపై పూర్తిస్థాయి అవగాహన ఉంటే ప్రాంగణ ఎంపికల్లో ఉద్యోగ సాధన ఎంతో సులభతరంగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని విజ్ఞాన్ నిరులా, మల్లినేని, ఎన్‌ఈఎస్, బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల నుంచి 40 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీటెక్ నాల్గవ సంవత్సర విద్యార్థులకు ప్రాంగణ ఎంపికలపై పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కొత్తపల్లి హరిబాబు, కళాశాల యాజమాన్యం విద్యార్థులను పాల్గొన్నారు.

## వేజండ్లలో స్వచ్ఛభారత్

చేబ్రోలు, జనవరి 5: ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం గృహ విజ్ఞాన కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామీణ పని - అనుభవంలో భాగంగా స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రహదారులను శుభ్రం చేశారు. పారిశుద్ధ్యాన్ని మెరుగుపరుచుకోవాలని, సంక్షేమ పథకాలు, స్వచ్ఛ భారత్ కార్యక్రమంపై ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో గృహ విజ్ఞాన కళాశాల విద్యార్థులు కావ్య, మేఘన, నిహారిక, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వీఎన్‌ఆర్ కళాశాలలో దంత వైద్య పరీక్షలు

పొన్నూరు, జనవరి 5: స్థానిక వెలగా నాగేశ్వరరావు ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం లయన్స్‌క్లబ్ స్వర్ణపురి మహిళ, సిబార్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డెంటల్ అండ్ సైన్సెస్ తక్కెళ్ళపాడు సంయుక్త ఆధ్వ ర్యంలో నిర్వహించారు. ఈ సందర్భం గా కళాశాల కార్యదర్శి వి.నాగకళ్యాణి మాట్లాడుతూ విద్యార్థులు, అధ్యాపకులకు వైద్య పరీక్షలు నిర్వహించారన్నారు. ఇంజనీరిం గ్ కళాశాల ఏవో జి.తిరుమలరావు, లయన్స్‌క్లబ్ రీజనల్ చైర్మన్ ఆకుల సాంబశివరావు, ప్రెసిడెంట్ జి.కృష్ణకుమారి, సబలదేవి, కోశాధికారి ఉమాకుమారి, జోనల్ చైర్మన్ వై.విజయలక్ష్మి, సిబార్‌డెంటల్ ఇన్‌స్టిట్యూట్ అసోసియేట్ ఎన్‌పిఎం పావని, ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ ఎ.అరుణ్‌కుమార్, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్.శ్రీణివాసరావు పాల్గొన్నారు.

## సినిమా గైడ్

| | |
|---|---|
| శ్రీలక్ష్మి | హలో |
| పీవీఎస్ | ఎంసీఏ - మిడిల్ క్లాస్ అబ్బాయి |
| శ్రీనివాస | టు కంట్రీస్ |
| సుబ్బరాయ | ఒక క్షణం |

# ప్రత్తిపాడు వార్తలు

## గొట్టిపాడులో మహిళల ధర్నా


గొట్టిపాడులో ధర్నా చేస్తున్న ఎస్సీ కాలనీ మహిళలు

ప్రత్తిపాడు, జనవరి 5: మండల పరిధిలోని గొట్టిపాడులో నూతన సంవత్సరం రోజున మొదలైన గొడవ చిలికి చిలికి గాలి వానగా మారుతోంది. ఏదో విధంగా ఇరు వర్గాల మధ్య సంధి చేయాలని ఎన్ని ప్రయత్నాలు చేసినా ఎస్సీ కాలనీ వాసులు మాత్రం పలు కారణాలు చూపుతూ, తమకు న్యాయం చేయాలంటూ సంధికి ససేమిరా అంటూ వస్తున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం గ్రామానికి చెందిన మహిళలు జొన్నలగడ్డ జయభాగ్యం ఆధ్వర్యంలో ఉదయం నుండి సాయంత్రం వరకు ఆందోళన కార్యక్రమం చేపట్టారు. స్థానికంగా వున్న స్టేజి ముందు కాలనీకి చెందిన మహిళలు మొత్తం బైఠాయించి పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఎస్పీ ఆదేశాల మేరకు డీఎస్పీ సరిత గొట్టిపాడు వచ్చి మహిళలతో మాట్లాడారు. మీకు తప్పకుండా న్యాయం చేస్తామంటూ వారి డిమాండ్ ప్రయారం లాయర్ వైకేను గొట్టిపాడు గ్రామానికి తీసుకు వచ్చే విధంగా జిల్లా ఉన్నతాధికారులతో ఆమె మాట్లాడి ఒప్పించారు. ఆయన వచ్చిన తరువాత ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరపమని గ్రామస్థుల నుండి హామీ తీసుకున్న తరువాత డీఎస్పీ సాయంత్రం ఐదు గంటల సమయంలో గ్రామానికి లాయర్ వై కోటేశ్వరరావు తీసుకువచ్చారు. తరువాత స్థానికంగా వున్న పాఠశాలలో సమావేశం ఏర్పాటు చేశారు. పోలీసుల సమక్షంలో లాయర్ వైకేకు స్థానికులు తమ సమస్యలను చెప్పుకున్నారు. ఎలాంటి కేసులు పెట్టారో లాయర్ తెలుసుకుని గ్రామస్థులకు పలు సూచనలు సలహాలు అందించారు.

## జిల్లాలో మరిన్ని సుగంధ ద్రవ్యాల పరిశోధనలు


సుగంధ ద్రవ్యాల పంటను పరిశీలిస్తున్న పోపూరి శివరామకృష్ణ, శాస్త్రవేత్త నారమనాయుడు

వట్టిచెరుకూరు, జనవరి 5 : జిల్లాలో ఉద్యాన రంగంలో సుగంధ ద్రవ్యాల పరిశోధనలు మరితం విస్తరించనున్నాయని ఉద్యాన విశ్వవిద్యాలయం పాలక మండలి సభ్యులు పోపూరి శివరామకృష్ణ అన్నారు. గుంటూరు, ప్రకాశం, కృష్ణా జిల్లాలకుగాను గుంటూరు లాం పరిశోధనా స్థానంలోని ఏకైన సుగంధ ద్రవ్యాల పరిశోధనా స్థానానికి అదనంగా మరో 21.93 ఎకరాల దేవాదాయ శాఖకు చెందిన భూములను ప్రభుత్వం కేటాయించిందని శివరామకృష్ణ తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత పరిశోధన స్థానానికి పక్కనే ఉన్న భూములను పరిశోధనా సంస్థ ప్రధాన శాస్త్రవేత్త ఎల్ నారమనాయుడుతో కలిసి పరిశీలించారు. ఇప్పటి వరకు పరిశోధనా స్థానంలో మిరప, పసుపు, ధనియాలు, మెంతులు పై కేవలం 12.5 ఎకరాల విస్తీర్ణంలో పరిమితంగా పరిశోధనలు జరుగుతున్నాయన్నారు.

## మౌలిక సదుపాయాల కల్పనలో ముందున్నాం

ప్రత్తిపాడు, జనవరి 5: గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనలో ముందున్నామని ప్రత్తిపాడు ఎమ్మెల్యే రావెల కిషోర్ బాబు అన్నారు. ప్రత్తిపాడు మండల పరిధిలోని గనికపూడిలో శుక్రవారం ఎస్సీ కాలనీలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులతో నిర్మించిన సీసీ రోడ్లు నిర్మాణాలను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంతో కాలంగా అభివృద్దిని నోచుకోని పల్లెలు మొత్తం నేడు బాగు పడ్డాయన్నారు. కార్యక్రమంలో జీడీసీసీబీ వైస్ చైర్మన్ కుర్రి సుబ్బారెడ్డి, ఎంపీపీ చెన్నుబోయిన శ్రీనివాసరావు, ఇన్‌చార్జి ఎంపీపీ పోతురాజు పద్మావతి, సర్పంచ్ వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహిళా విద్యను ప్రోత్సహిస్తేనే అభివృద్ధి


జన్మభూమి గ్రామసభలో మాట్లాడుతున్న ఎంపీపీ శైలజ

కాకుమాను, జనవరి 5: సమాజం అభివృద్ధి చెందాలంటే మహిళా విద్యను ప్రోత్సహిం చాలని ఎంపీపీ నక్కల శైలజ అన్నారు. మండల పరిధి బీకే పాలెంలో శుక్రవారం జన్మభూమి - మా ఊరు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీపీ శైలజ గ్రామంలో ఏర్పాటుచేసిన ఉచిత పశువైద్యశాలను ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి జన్మభూమి ఒక వేదిక అని తెలిపారు. కార్యక్రమంలో గ్రామసర్పంచి భీమవరపు కోటేశ్వరమ్మ, ఎంపీడీవో బ్రహ్మయ్య, ఈవోపీఆర్డీ వరప్రసాద్, పీహెచ్‌సీ చైర్మన్ అగస్టీన్, కొల్లా వీరయ్యచౌదరి, మామిళ్ళపల్లి రాంగోపాల్, నువ్వుల సునీల్‌చౌదరి, ఎంఆర్ఐ బాలాజీ, ఏఈ విజేయుడు, విఆర్వో సుధారాణి, కార్యదర్శి శరత్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ ముద్దన నగరాజకుమారి

అన్నవరం(పెదనందిపాడు), జనవరి 5: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ ముద్దన నగరాజకుమారి అన్నారు. మండల పరిధిలోని అన్నవరం, గోగులమూడిలో శుక్రవారం జన్మభూమి - మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నవరంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీపీ నగరాజకుమారి మాట్లాడుతూ పేదల ఆర్థికాభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. అనం తరం అర్హులైనవారికి రేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలను అందచేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ బత్తిని శారద, సర్పంచి నంగినేని శివశంకరరావు, ఎంపీడీవో షేక్ ఖాజాబీ, తహశీల్దార్ కె.మోహన్‌రావు, డిటి జె.ప్రసాద్ రావు, ఈవోపీఆర్డీ శ్రీనివాసరావు, ఎంపీటీసీ వెంకట్రావు, పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గొట్టిపాడు నిందితులను కఠినంగా శిక్షించాలి


కలెక్టరేట్ ఎదుట జరిగిన ధర్నాలో పాల్గొన్న మస్తాన్‌వలి, దళిత నాయకులు

గుంటూరు (పాతగుంటూరు)జనవరి 5 : ప్రత్తిపాడు మండలం గొట్టిపాడు గ్రామంలోని దళితులపై నూతన సంవత్సరం రోజున దాడి చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని ధళిత సంఘాలు నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం కలెక్టరేట్ ఎదురుగా దళిత సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. పలు ప్రజా సంఘాలు, రాజకీయ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మె ల్యే షేక్ మస్తాన్‌వలి మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వంలో రాష్ట్రంలో దళితులపై దాడులు పెరిగిపోయాయన్నారు. .జిల్లాలో ఇద్దరు మంత్రులు ఉండి, అదే నియోజకవర్గానికి చెందిన ఎమ్మెల్యే దళితుడై ఉండి నిందితులపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరమన్నారు. ౕక్షణమే నిందితులను అరెస్ట్ చేయాలని కోరారు. దళిత బహుజన ఫ్రంట్ ప్రధాన కార్యదర్శి మేళం భాగ్యారావు మాట్లాడుతూ రాజధాని జిల్లా కేంద్రంలో దళితులపై మూకుమ్మడిగా దాడిచేస్తే ఇప్పటి వరకు చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు. దాడికి పాల్పడిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి, ఐపీసీ 307 కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయాలన్నారు. ఇప్పటి వరకు 144 సెక్షన్ పెట్టి, దళిత నాయకులను గ్రామంలోకి వెళ్ళకుండా చేస్తున్న పోలీస్ ఆంక్షలు ఎత్తివేయాలన్నారు. తక్షణమే నిందితులను అరెస్ట్ చేయకపోతే జిల్లా బంద్‌కు పిలుపునిస్తామన్నారు. అంతే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో పాగళ్ళ ప్రకాశ్, కృష్ణమోహన్, జోన్నలగడ్డ శ్రీకాంత్, వరప్రసాద్ యాదవ్, న్యాయవాధి శాంతకుమార్, అరుణ, షేక్ ఖాజావలీ, చంద్రశేఖర్, కె వెంకటేశ్వర్లు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రసవత్తరంగా ఎడ్ల బండలాగుడు పోటీలు

ప్రత్తిపాడు, జనవరి 5: గింజుపల్లి బాపయ్య మెమోరియల్ ఎడ్ల బండలాగుడు పోటీలు ప్రత్తిపాడులో రసవత్తరంగా సాగుతున్నాయి. శుక్రవారం సాయంత్రానికి రెండు సభ్ జూనియర్స్, సీనియర్స్‌కు సంబందించి పోటీలు ముగిశాయి. పలు జిల్లాలకు నుండి ఎద్దుల జతలు ఇందులో పాల్గొన్నాయి. ఈ పోటీలను జడ్‌పీ చైర్ పర్సన్ జానీమూన్ దంపతులు సందర్శించారు. విజేతలకు బహుమతులను అందజేశారు. సభ్ జూనియర్స్ విభాగంలో కృష్ణా జిల్లా పెనుమలూరుకు చెందిన కోయ జగన్‌మోహన్‌రావు ఎద్దులు 3863 అడుగుల దూరం లాగి ప్రథమ స్థానంలో నిలిచాయి. గుంటూరు జిల్లా మాచవరం మండలం, కొత్తపాలెం గ్రామానికి చెందిన యామిని మోహనశ్రీ ఎద్దులు 3772.10 అడుగులు లాగి ద్వితీయ స్థానంలో నిలిచాయి. నాదేండ్లకు చెందిన నల్ల మోతు హేమంట్ కుమార్ ఎద్దులు 3513 అడుగులు లాగి తృతీయ స్థానంలో, ప్రకాశం జిల్ల ఇంకొల్లుకు చెందిన జువాజ సుధాకర్ 2750 అడుగులు లాగి నాలుగవ స్థానంలో, ఉన్నవకు చెందిన కరీదు శ్రీనివాసరావు, కాకుమానుకు చెందిన గొట్టిముక్కల రాంబాబు ఎద్దులు 2474 అడుగులు లాగి ఐద వ స్థానంలో నిలిచాయి. అలాగే సీనియర్స్ విభాగంలో కొప్పురావూరుకు చెందిన తోట శ్రీనివాసరావు ఎద్దులు 3550 అడుగులు లాగి ప్రథమ స్థానంలో, కృష్ణా జిల్లా మోపిదేవి మండలం, బొబ్బర్లంకకు చెందిన కోనేరు నిరూప్‌బాబు ఎద్దులు 3052.10 అడుగులు ద్వితీయ స్థానంలో, విజయవాడ గుణదలకు చెందిన ఇందిరా ఫుడ్స్ ఎద్దులు 3027.08 అడుగులు లాగి తృతీయ స్థానంలో, కడప జిల్లా వెలివెల్లికి చెందిన కసునూరి హెస్సేన్‌మీరా ఎద్దులు 2881.1 అడుగులు లాగి నాలుగవ స్థానంలో, కృష్ణా జిల్లా ముమ్వకు చెందిన తాతినేని పిచ్చేశ్వరరావు ఎద్దులు 2605 అడుగులు లాగి ఐదవ స్థానంలో నిలిచాయి. గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు.

## ప్రాంగణ ఎంపికల్లో మలినేని విద్యార్థులకు ఉద్యోగాలు

వట్టిచెరుకూరు, జనవరి 5 : గుంటూరు సమీపంలోని మలినేని పెరుమాళ్లు, లక్ష్మయ్య మహిళా కళాశాలల సంయుక్త నిర్వహణలో ప్రాంగణ ఎంపికలు జరిగాయి. ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీ ఎఫ్ట్రానిక్స్ సంస్థ నిర్వహించిన రాత పరీక్ష, బృందచర్చలు, ముఖాముఖి సమావేశ పరీక్షల్లో తమ కళాశాల విద్యార్థులు 11 మంది సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు సాధించారని మలినేని విద్యాసంస్థల ప్రిన్సిపాల్ జెట్టి అప్పారావు తెలిపారు. ఆయా విద్యార్థులను డైరెక్టర్ డాక్టర్ పాటిబండ్ల నాగేశ్వర రావు, అకడమిక్ గైడ్ డాక్టర్ జంపని కిషోర్‌బాబు, విభాగాధిపతులు అభినందించారు. మలినేని విద్యాసంస్థల ఉపాధికల్పన విభాగాధిపతి ఎ హేమా చౌదరి, కార్యనిర్వాహక కన్వీనర్ ప్రఫుల్లచంద్ ప్రాంగణ ఎంపిక ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## బీజేపీ నేత రఘుపతిరావు మృతి



పొన్నూరుటౌన్, జనవరి 5: పట్టణానికి చెందిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు పొన్నూరు రఘుపతి రావు (77) శుక్రవారం అనారోగ్యంతో మృతిచెందారు. రఘుపతి రావు భారతీయ జనతా పార్టీ స్టేట్ కౌన్సిల్ సభ్యులుగా రెం డు పర్యాయాలు, జిల్లా ప్రచార కార్యదర్శిగా పదవులను నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ ఆవిర్భావం నుంచి కీలక నాయకుడిగా పనిచేస్తున్నారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. రఘుపతిరావు మృతివార్త తెలుసుకున్న బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలు పరాశరం రంగవల్లీ, స్టేట్ కౌన్సిల్ సభ్యులు ఆరె వెంకటరావు, కిసాన్ మోర్చ రాష్ట్ర నాయకుడు పూల సుబ్రహ్మణ్యం, పట్టణ బీజేపీ అధ్యక్షుడు కలపాల శ్రీనివాసరావు, గోగినేని వెంకయ్య, దాసరి వెంకటనాగేశ్వరరావు, తదితర నాయకులు రఘుపతిరావు భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.

## బాలికను వేధిస్తున్న యువకుడిపై దాడి

పొన్నూరు, జనవరి 5: పెళ్ళి చేసుకోవాలంటూ బాలికను వేధిస్తున్న యువ కుడిపై బాలిక బంధువులు దాడిచేసి గాయపర్చారు. స్థానిక అర్బన్ పోలీసుల కథనం ప్రకారం... పట్టణంలోని 24 వార్డుకు చెందిన చొప్పవరపు వినీంద్ర అనే యువకుడు బేల్‌దార్ పనిచేస్తుంటాడు. స్థానిక 25 వార్డులోని ఓ బాలికను కొన్ని నెలలుగా వేధింపులకు గురిచేస్తుండడంతో బాలిక తల్లిదండ్రులు ఈ విషయాన్ని ఆ యువకుడి పెద్దలకు తెలిపారు. అయినప్పటికీ వారి మాటలు ఖాతరు చేయకుండా అతడు వేధింపులు కొనసాగిస్తున్నాడు. ఈ నేపథ్యంలో బుధవారం మధ్యాహ్నం బాడవడొంకలోని ఓ షెడ్డులో అతడిని నిర్బంధించి చితకబాదారు. ఆ తర్వాత గురువారం అర్ధరాత్రి అతడిని ట్రాక్టర్‌లో పొలాల్లోకి తీసుకువెళ్తుండగా వారి నుంచి తప్పించుకున్నాడు. శుక్రవారం అర్బన్ పోలీసులను ఆశ్రయించగా చికిత్స కోసం స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. క్షతగాత్రుడి ఫిర్యాదు మేరకు అర్బన్ స్టేషన్ ఎస్సై షేక్ మౌలా సాహెబ్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.



ఎస్టీయూ ఉపాధ్యాయ సంఘం 2018 డైరీ, క్యాలెండర్‌ను ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కోడె గౌరీశంకర్, ఎస్టీయూ నాయకులు ఎన్.సాంబశివరావు, ఎ.కిషోర్ కుమార్, ఇమాముద్దీన్ ఖాద్రి, ఎం.వెంకటేశ్వరరావు, పి.శివరామకృష్ణ, కె.చిన్నప్ప, కె.వెంకటేశ్వరరావు, డి.సాయిబాబు పాల్గొన్నారు. - రేపల్లె.

# కార్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు : అనగాని

చోడాయపాలెం(రేపల్లె), జనవరి 5: గ్రామాల్లో విద్యార్థులు చదువుకునేందుకు కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను రూ.37 కోట్లతో అభివృద్ధి చేస్తున్నట్లు ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ అన్నారు. శుక్రవారం చోడాయపాలెంలో జన్మభూమి-మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేపల్లె మండలంలో రూ.50 కోట్లతో రహదారులు అభివృద్ధి చేశామన్నారు. నియోజకవర్గంలోని పాఠశాలల అభివృద్ధిలో భాగంగా ఒక్కో పాఠశాలకు 7 నుంచి పది లక్షల రూపాయలు నిధులు మంజూరు చేశామని, వాటితో ప్రహరీగోడలు, తరగతి గదులు, క్లాస్‌రూంలో బెంచీలు, కుర్చీలు తదితర వాటిని సమకూర్చనున్నట్లు తెలిపారు. ఒక్క చోడాయపాలెం పంచాయితీకే కోటిన్నర రూపాయలతో అభివృద్ధి చేశామన్నారు. ప్రభుత్వం ఎన్టీఆర్ గృహకల్ప కింద గృహాలను మంజూరు చేస్తుందని, గ్రామాల్లో స్థలం ఉన్న ప్రతి ఒక్కరూ ఎన్టీఆర్ గృహానికి దరఖాస్తు చేసుకుంటే తక్షణమే గృహాలను మంజూరు చేస్తామన్నారు. అనంతరం గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. అర్హులైన వారికి రేషన్ కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కారుమూరు జ్యోతి, జడ్పీటీసీ కాగితాల సుబ్బారావు, ఈవోపీఆర్‌డీ శివశంకరరావు, మార్కెట్ యార్డు చైర్మన్ పంతాని మురళీధరరావు, టీడీపీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు, గూడవల్లి బాబూరావు, ఎస్ఎన్‌బిటి కళాశాల అధినేత ఖాదర్‌షరీఫ్, సర్పంచ్ గుడిసేవ రమాదేవి, వెల్లటూరు నాగులు, పూర్ణ, వినోద్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

**పట్టణంలో...**

రేపల్లె, జనవరి 5: సంక్షేమ పథకాలతోనే రాష్ట్రాభివృద్ధి జరుగుతుందని మున్సిపల్ చైర్మన్ తాడివాక శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని 11, 12, 13 వార్డుల్లో జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురపాలక సంఘంలో విడతల వారీగా ఎన్నడూ లేనివిధంగా అభివృద్ధి చేశామన్నారు. ప్రభుత్వం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, ప్రతి ఇంటికి మరుగుదొడ్డి నిర్మాణం తప్పనిసరిగా చేసుకోవాలన్నారు. ఖాళీ స్థలాలు ఉన్న వారికి ఎన్టీఆర్ గృహ కల్ప ద్వారా రూ.2.50 లక్షల ఆర్థికసాయాన్ని అందిస్తుందని, అవసరమైన వారు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. రేషన్‌కార్డులు, వృద్ధాప్య పింఛన్‌లకు దరఖాస్తు చేసుకున్నవారిలో కొంతమేర మంజూరయ్యాయని, మిగతావారికి రెండవ దశలో మంజూరు చేయటం జరుగుతుందని, ప్రజలు ఎలాంటి అపోహలు చెందాల్సిన అవసరం లేదన్నారు. అనంతరం సంక్రాంతి కానుకలు, వృద్ధాప్య, వితంతు పెన్షన్లు, స్కాలర్‌షిప్‌లను అందించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ టికెవి గుప్త, కమిషనర్ మారుతీ దివాకర్, డీఈ ఏడుకొండలు, ఏఈ వెంకటేశ్వరరావు, కౌన్సిలర్లు గోగినేని పట్టాభి రామారావు, పాల్గొన్నారు



చోడాయపాలెం సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్



విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు పంపిణీ చేస్తున్న మున్సిపల్‌చైర్మన్, కమిషనర్

**చెరుకుపల్లిలో...**

చెరుకుపల్లి, జనవరి 5: విద్యా ప్రమాణాలు మెరుగుపర్చాలని నియోజకవర్గ ప్రత్యేక అధికారి ఎం.ధనుంజయ్ అన్నారు. జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఆరుంబాక, కనగాల గ్రామంలో గ్రామసభలు నిర్వహించారు. ఆరుంబాక గ్రామ సభలో ధనుంజయ్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యకు అధిక ప్రాధాన్యతనిస్తూ మధ్యాహ్న భోజన పథకం, ఉచిత పాఠ్య, రాత పుస్తకాలు, ఏకరూప దుస్తులు అందించటంతోపాటు ఉపకార వేతనాలు అందించటం జరుగుతుందన్నారు. గ్రామసభలో 126 అర్జీలు అందాయని, ఎస్సీ కాలనీలో తాగునీటి ఇబ్బంది ఉందన్నారు. అదేవిధంగా కనగాల గ్రామ సభలో 265 అర్జీలు అందాయని ప్రత్యేక అధికారి ఎం.శ్రీనివాస్ తెలిపారు. జేడి శీలం మంచినీటి పథకాన్ని పునరుద్ధరించాలని, రేషన్‌కార్డులు, సామాజిక పింఛన్లు అందించాలని అర్జీలు అందాయన్నారు. పొన్నపల్లి ఎంపియూపీ, శివాని గ్లోబల్ స్కూల్, మేరీ రోజ్‌వుడ్స్, హోలీయర్ వరల్డ్ స్కూల్ విద్యార్థులు గ్రామ పురవీధుల్లో స్వచ్ఛభారత్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సుభాని, తహసీల్దార్ శేషకుమార్, సర్పంచ్‌లు షేక్ నసీమా, వేము ప్రసన్నత, ఎంపీటీసీ వేము మోహన్‌బాబు, ఎస్.అరుణ, సాక్షరభారత్ ఎంసీ ప్రసాద్, మెడికల్ ఆఫీసర్ పద్మ పాల్గొన్నారు.





సమావేశంలో మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి ధనుంజయ్

## సంక్షిప్త వార్తలు

### విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

నిజాంపట్నం, జనవరి 5: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎంపీటీసీ ఫోరం అధ్యక్షుడు నర్రా సుబ్బయ్య, మాజీ సర్పంచ్ హరినాథ్‌బాబు శుక్రవారం స్టడీ మెటీరియల్స్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెటీరియల్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. కార్యక్రమంలో నాజర్‌ఖాన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### బొర్రావారిపాలెంలో గ్రామసభ

నిజాంపట్నం, జనవరి 5: మండలంలోని బొర్రావారిపాలెం పంచాయతీలో తహసీల్దార్ అబ్దుల్ వహీద్, కళ్ళిపలలో ఎంపీడీవో పృథ్వీరాజ్ ఆధ్వర్యంలో జన్మభూమి గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులకు పథకాలపై అవగాహన కల్పించి సద్వినియోగం చేసుకోవాలన్నారు. చంద్రన్న బీమా లబ్ధి, ఉపకార వేతనాలు, డ్వాక్రా రుణాలు అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ కేసన బేబీ సరోజిని రమురామయ్య, నీలా కుమారి, డివిఆర్, అధికారులు పాల్గొన్నారు.

### 7న ముగ్గుల పోటీలు

నగరం, జనవరి 5: శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి దేవస్థానం నగరం, సంతూర్ సబ్బుల కంపెనీ సంయుక్తంగా ఈనెల 7వ తేదీన శ్రీలక్ష్మీ పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయం ఆవరణలో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు వాసవీ క్లబ్ అధ్యక్షుడు పేర్ల నాగేశ్వరరావు తెలిపారు. ఆయన మాట్లాడుతూ ముగ్గుల పోటీలు ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతాయన్నారు. పోటీల్లో పాల్గొనే వారు ముగ్గు, రంగులను వారే తెచ్చుకోవాలన్నారు. ఆసక్తిగలవారు పేర్లను నమోదు చేయించుకోవాలన్నారు. విజేతలకు ప్రథమ బహుమతి రూ.5 వేల విలువ గల నాన్‌స్టిక్ కళాయిల సెట్, ద్వితీయ బహుమతిగా రూ.3వేల విలువ గల రైస్‌కుక్కర్ సెట్, తృతీయ బహుమతిగా రూ.1200 విలువ గల హాట్‌బాక్స్‌ల సెట్టు, కన్సోలేషన్ బహుమతులు అందిస్తామన్నారు. వివరాలకు 9393693669, 9959114977లను సంప్రదించాలని కోరారు. సమావేశంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు తాడికొండ దేవేంద్రవర ప్రసాద్, మంగయ్య,స్వామిలక్ష్మణరావు పాల్గొన్నారు.

### తెగుళ్లపై అప్రమత్తంగా ఉండాలి

చెరుకుపల్లి, జనవరి 5: తలమాడు తెగులుపై రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయాధికారి వి.వేణు గోపాల్ అన్నారు. రబీసీజన్‌లో మండలంలో 4వేల హెక్టార్లలో మినుము, 800 హెక్టార్లలో పెసర సాగు జరుగుతుందని, గత యేడాది తలమాడు తెగులుతో మినుము దెబ్బతిందన్నారు. తలమాడు తెగులు, మొవ్వకుళ్ళు తెగులు వైరస్ వల్ల ఏర్పడుతుందని, తెగులు వ్యాప్తికి తామర పురుగులు దోహదపడతాయన్నారు. కార్యక్రమంలో ఏఈవోలు ప్రసన్న, తిరుపతమ్మ, శ్రీగౌతమి, పావని పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

రేపల్లె, జనవరి 5 : వివిధ అనారోగ్యాలతో బాధపడుతున్న లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన నగదు చెక్కులను శుక్రవారం ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ వారికి పంపిణీ చేశారు. మండలంలోని నల్లూరు గ్రామానికి చెందిన టి.బుచ్చిరామకృష్ణకు రూ.2.17 లక్షలు, గుడ్డికాయలంకకు చెందిన బెల్లంకొండ శ్రీవల్లికి రూ.50 వేలు, పోటుమెరకకు చెందిన గరికపాటి శశిదేవికి రూ.40వేలు, పిరాట్లంకకు చెందిన తాడివాక శ్రీనివాసరావుకు రూ.60 వేలు, పట్టణానికి చెందిన వీరవల్లి పేరయ్యబాల్జీకి రూ.1.43లక్షలు, నాళం అనంత నారాయణరావుకు రూ.20వేలు, నగరం మండలం మంత్రిపాలేనికి చెందిన కె.భీమయ్యకు రూ.26,650, వి.సత్యనారాయణకు రూ.30వేలు, సజ్జావారిపాలేనికి చెందిన డి.సాయిబాబాకు రూ.70వేలు, చెరుకుపల్లి మండలం ఆరుంబాకకు చెందిన ఎం.వి.ఎస్ నాగేశ్వరికి రూ.60 వేల నగదు చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ రాజేశ్వరరావు, శ్రీనివాసరావు, బండ్రెడ్డి రాజకిషోర్ పాల్గొన్నారు.



లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే అనగాని



వెంకటేశ్వరస్వామి కల్యాణం జరిపిస్తున్న ప్రధాన అర్చకుడు కృష్ణస్వామి

## ఘనంగా శ్రీవేంకటేశ్వరస్వామి కల్యాణం

చెరుకుపల్లి, జనవరి 5: మండలంలోని పొన్నపల్లి గ్రామంలోని గ్రామదేవత కారుమూరమ్మ దేవస్థానం ఆవరణలో తిరుమల తిరుపతి దేవస్థానం తిరుపతి, సమరసత సేవా ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వరస్వామి కల్యాణం అర్చకస్వాములచే అత్యంత వైభవంగా జరిగింది. పుణ్యాహవచనం, కలశస్థాపన, అంకురార్పణ, రక్షాబంధన్ పూజ, అగ్నిహోమం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం నిర్మించి స్వామివారిని ప్రతిష్ఠించిన అనంతరం స్వామివారి కల్యాణం నిర్వహించటం ఆనవాయితీ అని శ్రీనివాస కల్యాణ ప్రాజెక్ట్ ప్రత్యేక అధికారి ప్రభాకర్‌రావు తెలిపారు. ధనుర్మాసంలో స్వామివారి కల్యాణం వీక్షించటం భక్తుల అదృష్టంగా భావించాలన్నారు. ప్రధాన అర్చకులు కృష్ణసాయి రుత్విజులతో స్వామివారి కల్యాణం అంగరంగవైభవంగా జరిపించారు. వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోపిదేవి వెంకట రమణరావు స్వామివారి కల్యాణంలో పాల్గొన్నారు. ధార్మిక మండలి కార్యదర్శి సీహెచ్‌వీఎస్ఎన్ ప్రసాద్, ఉపాధ్యక్షులు పూర్ణయ్య, సమరసత సేవాఫౌండేషన్ కార్యదర్శి పాకాల ప్రసాద్, జిల్లా ధర్మప్రచారక్ సదాశివరావు, మండల ధర్మ ప్రచారక్ ఉప్పు సాంబశివరావు, దండి నిర్మలానందస్వామి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ విద్యుత్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈనెల 27 నుంచి రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న నిరవధిక సమ్మెలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సీఐటీయు డివిజన్ కార్యదర్శి సీహెచ్ మణిలాల్ అన్నారు. దీనిలో భాగంగా ఎలక్ట్రికల్ ఏడీ కార్యాలయం నుంచి కార్మికులు నల్లరిబ్బన్‌లు ధరించి పురవీధుల్లో ర్యాలీ చేశారు. కార్యక్రమంలో విద్యుత్ కాంట్రాక్ట్ యూనియన్ నాయకులు సురేష్, కాంట్రాక్ట్ వర్కర్స్, కార్మికులు, సీఐటీయు నాయకులు పాల్గొన్నారు. - రేపల్లె.



ఆంధ్రజ్యోతి 4
గుంటూరు • శనివారం 6 జనవరి 2018
www.andhrajyothy.com

# సత్తెనపల్లి





## నేడు పేదలకు చీరలు, దుప్పట్లు పంపిణీ

సత్తెనపల్లి, జనవరి 5: ఈ నెల 6 తేదీ సత్తెనపల్లి మాజీ సర్పంచ్ మాడా పుల్లారావు జయంతిని పురస్కరించుకొని శనివారం సాయంత్రం గాంధీ చౌక్‌లో అభ్యుదయ విజ్ఞాన సమితి ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు, చీరల పంపిణీ జరుగుతుందని అభ్యుదయ విజ్ఞానసమితి అధ్యక్షులు మాడా మల్లిఖార్జునరావు గురువారం తెలిపారు. స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు, యువనేత డాక్టర్ కోడెల శివరాం, ఏపి ఫిలిం డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ అంబికా కృష్ణ తదితరులు పాల్గొంటారని ఆయన తెలిపారు.

## రేపటి నుంచి కాంగ్రెస్ పోలవరం పాదయాత్ర

సత్తెనపల్లి, జనవరి 5 : పోలవరం ప్రాజెక్టు పూర్తయి ఫలితాలు ప్రజలందరికీ అందుబాటులోకి వచ్చినప్పుడే ఆంధ్రప్రదేశ్ స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మారుతుందని పీసీసీ కార్యదర్శి మాదంశెట్టి వేదాద్రి, డీసీసీ కార్యదర్శి తవిటి భవన్నారాయణ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు దాసరి జ్ఞాన్ రాజ్‌పాల్‌లు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పోలవరం పనులు వేగవంతంగా, నాణ్యమైన విధంగా జరిగేందుకు కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు రాష్ట్ర కాంగ్రెస్ ఈ నెల 7 నుంచి 9 వరకు పోలవరం పాదయాత్ర చేపట్టిందన్నారు. యాత్రలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

## రేపు ఏఐటీయూసీ కార్యాలయం ప్రారంభం

సత్తెనపల్లి, జనవరి 5: ఏఐటీయూసీ ఏపీ రాష్ట్ర సమితి నూతన భవనం ప్రారంభోత్సవం ఈ నెల 7వ తేదీ ఆదివారం ఉదయం 10:30 నిమిషాలకు విజయవాడ సమీపంలోని గొల్లపూడిలో జరుగుతుందని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కంభాల శ్రీనివాస్ శుక్రవారం తెలియజేశారు. ఏఐటీయూసీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలి.

## డీఎస్సీ మ్యాథ్స్‌పై అవగాహన సదస్సు

సత్తెనపల్లి, జనవరి 5: పట్టణంలోని రెయినీస్ కాలేజి ఫర్ కాంపిటేటివ్ ఎగామ్స్ సెంటర్‌లో ఈ నెల 7వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు డిఎస్సీ మాథ్స్, ఎస్జీటి అభ్యర్థులకు ఉచిత అవగాహన జరుగుతుందని సెంటర్ నిర్వాహకులు ముదవర్తి రమేష్‌బాబు శుక్రవారం విలేకరులకు తెలిపారు. డిఎస్సీ మాథ్స్, టెట్‌కు సిద్ధమయ్యే అభ్యర్థులు అవగాహన సదస్సును వినియోగించుకోవాలన్నారు. వివరాలకు 7799244255 నెంబర్‌లో సంప్రదించాలన్నారు.

## పిచ్చిచెట్లు తొలగించిన ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

నందిగామ(సత్తెనపల్లిరూరల్), జనవరి 5: పట్టణంలోని అన్నం గురవమ్మ కృష్ణమూర్తి డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో మండలంలోని నందిగామలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ సేవా శిబిరం శుక్రవారం మూడో రోజుకు చేరుకుంది. హైస్కూల్ వెలుపల ఉన్న పిచ్చికంపను, చెట్లను విద్యార్థులు తొలగించారు. పోలేరమ్మ గుడి చుట్టుపక్క ప్రాంతాలను శుభ్ర పరిచారు. జన్మభూమి - మావూరు కార్యక్రమంలో భాగంగా హైస్కూల్ విద్యార్థులు ర్యాలీ నిర్వహించగా ఎన్ఎస్ఎస్ విద్యార్థులు కూడా ర్యాలీలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగాం ఆఫీసర్ సత్యన్నారాయణ, హైస్కూల్ హెచ్ఎం సోమనాథ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# 'స్వచ్ఛ సర్వేక్షణ్'కు అధికారుల కృషి

సత్తెనపల్లి, జనవరి 5: స్వచ్ఛ సర్వేక్షణ్‌కు అవసరమైన ఏర్పాట్లను పురపాలక సంఘ అధికారులు చేశారు. దేశంలో పరిశుభ్రమైన నగరంగా గుర్తింపు పొందేందుకు అధికారులు తీవ్ర కృషి చేస్తున్నారు. దీనిలో ర్యాంకు సాధించటమే లక్ష్యంగా పనిచేస్తున్నారు. పురపాలక సంఘంలో సుమారు 65 వేల మంది జనాభా ఉన్నారు. 14 వేల గృహాలు, 35 వార్డులు ఉన్నాయి. కుటుంబాల నుంచి, వాణిజ్య సముదాయాలు, ఆసుపత్రులు, పాఠశాలల నుంచి రోజూ 22 మెట్రిక్ టన్నుల చెత్త ఉత్పత్తి అవుతుంది. దానిని పారిశుధ్య కార్మికులు డంపింగ్‌యార్డుకు తరలిస్తూ వర్మీ కంపోస్టు తయారుచేస్తున్నారు. పట్టణంలో 186 కిలోమీటర్ల మేర మురుగుకాల్వలు ఉన్నాయి. 98 కిలోమీటర్ల మేర రోడ్లు ఉన్నాయి. రోడ్లను, మురుగుకాల్వలను, 120 మంది కాంట్రాక్ట్ పారిశుధ్య కార్మికులు, 20 మంది రెగ్యులర్ కార్మికులు ప్రతిరోజూ శుభ్రం చేస్తున్నారు. పురపాలక సంఘ సిబ్బంది పట్టణంలో తడిచెత్త, పొడిచెత్తను కూడా ఇంటింటికి వేర్వేరుగా సేకరిస్తున్నారు. పట్టణంలో 90 శాతం కుటుంబాలు ఇంటి వద్దకు వచ్చే కార్మికులకు చెత్త ఇస్తున్నారు. పట్టణంలోని అన్ని కళాశాలల్లో స్వచ్ఛ సర్వేక్షణ్ గురించి కమిషనర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు ముమ్మరంగా ప్రచారం చేశారు. కరపత్రాలు, బ్యానర్ల ద్వారా కూడా పట్టణంలో ప్రచారం నిర్వహిస్తున్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్ 2018లో ర్యాంకు సాధించేందుకు సహకరించాలని పట్టణ ప్రజలను కోరుతున్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా సర్వే బృందం నాలుగు పద్ధతుల్లో పరిశీలన చేయనుంది. స్వచ్ఛ సర్వేక్షణ్ 2018 పోటీ కఠినతరమైంది. మైనస్ మార్కులు ఉంటాయి. స్వచ్ఛభారత్ మిషన్ జారీచేసిన నిబంధనల ప్రకారం స్వచ్ఛత కార్యక్రమాలు ఉండాలి. లేనిపక్షంలో మైనస్ మార్కులు వేస్తారు.



పట్టణంలో నిర్మించిన పబ్లిక్ మరుగుదొడ్లు, మురుగుకాల్వలను శుభ్రం చేస్తున్న పారిశుధ్య కార్మికులు

### డాక్యుమెంటేషన్

మొదట పట్టణానికి సంబంధించిన సాలీడ్‌వేస్ట్ మేనేజ్‌మెంట్ నిబంధనల అమలుకు డాక్యుమెంటేషన్ రూపొందించాలి.

### క్షేత్రస్థాయి పరిశీలన

పురపాలక సంఘం సమర్పించిన డాక్యుమెంటేషన్ వివరాలు క్షేత్రస్థాయిలో అమలవుతున్నాయో లేదో పరిశీలన చేస్తారు. లేకపోతే మైనస్ మార్కులు ఇస్తారు.

### తనిఖీలు

ఢిల్లీ నుంచి వచ్చే స్వచ్ఛభారత్ బృందం సభ్యులు పట్టణంలో తనిఖీలు నిర్వహిస్తారు. రైల్వే, బస్‌స్టేషన్లు, పాఠశాలలు, కళాశాలలు, ప్రధాన రహదారులు, పార్కులు, కూరగాయలు, మాంసం, వ్యవసాయ మార్కెట్లను పరిశీలిస్తారు. ముందస్తు సమాచారం ఇవ్వకుండానే తనిఖీలు చేస్తారు.

### సిటిజన్ ఫీడ్ బ్యాక్

ఇంటింటింటా చెత్త సేకరణ, తడి, పొడి చెత్తను వేరుచేయటం, శాస్త్రీయ పద్ధతిలో చెత్తను తగులబెట్టడం, శానిటేషన్ పనితీరు, 1969 టోల్‌ఫ్రీ నెంబర్‌కు వచ్చిన ఫీడ్‌బ్యాక్ తీసుకుంటారు.

# జన్మభూమిలో దరఖాస్తు చేసుకోవాలి

### సంక్షేమ పథకాలపై ఎంపీపీ సీహెచ్ ఉమాదేవి

ముప్పాళ్ళ, జనవరి 5 : అర్హత ఉండి పింఛన్లు, ఎన్‌టీఆర్ గృహాలు, ఇతర సంక్షేమ పథకాలను పొందనివారు జన్మభూమి - మా ఊరులో దరఖాస్తు చేసుకోవాలని ఎంపీపీ సీహెచ్ ఉమాదేవి అన్నారు. ముప్పాళ్ళలో జరిగిన జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో శుక్రవారం ఆమె పాల్గొన్నారు. చాగంటివారిపాలెంలో జరిగిన జన్మభూమి- మా ఊరు గ్రామసభను స్టేట్ ప్రత్యేకాధికారి డాక్టర్ ఎం రమేష్, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ పి సైమన్‌రాజులు పరిశీలించారు. ఈ సందర్భంగా హైస్కూల్ విద్యార్థులు ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్ స్టాల్స్‌ను పరిశీలించి విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. జన్మభూమి గ్రామసభలలో విద్యార్థులకు ఆటల పోటీలు, ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందించారు. గర్భవతులకు సీమంతాలు నిర్వహించారు. ముప్పాళ్ళలో అంగన్‌వాడీ కార్యకర్తలు ఏర్పాటుచేసిన తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉన్న పిండివంటలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఉప ఎంపీపీ రావిపాటి మధుబాబు, మండల టీడీపీ అధ్యక్షుడు నలబోతు పాపారావు, యువత అధ్యక్షుడు గంగారాం ఖాసిం, సర్పంచ్‌లు ముసలయ్య, మధిర సీతమ్మ, ఎంపీడీవో ఉషారాణి, తహసీల్దార్ జి సుజాత, ఈవోపీఆర్డీ ఏవీవీ కుమారి, నాయకులు ఎస్‌కె సైదా, సిలారుద్దీన్‌బాషా, కందుల అంబేద్కర్, గనికపూడి శ్యాంసన్, మదిర రామ్మోహన్‌రెడ్డి, జి వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు.

### నేడు కుందురువారిపాలెంలో జన్మభూమి - మా ఊరు

ముప్పాళ్ళ, జనవరి 5: మండలంలోని కుందురువారిపాలెంలో శనివారం జరగనున్న జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో సభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు పాల్గొంటారని మండల టీడీపీ అధ్యక్షుడు నలబోతు పాపారావు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులకు భూమిపూజ చేస్తారని తెలిపారు. కార్యక్రమానికి మండలంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు.



సత్తెనపల్లిలో వాలీబాల్ విజేతలకు సర్టిఫికెట్లను అందజేస్తున్న మున్సిపల్ ఛైర్మన్ యెల్లినేడి రామస్వామి

### వాలీబాల్ విజేతలకు సర్టిఫికెట్లు అందజేత

సత్తెనపల్లి, జనవరి 5 జన్మభూమి వార్డుసభల్లో భాగంగా 14 వ వార్డులో శుక్రవారం జరిగిన సభలో మున్సిపల్ ఛైర్మన్ యెల్లినేడి రామస్వామి ఆధ్వర్యంలో హైస్కూల్ విద్యార్థులకు వాలీబాల్ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను, సర్టిఫికెట్లను అందించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి మోహన్‌రావు, కమిషనర్ శ్రీనివాసరావు, ఎంఈఓ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ఓటీ డ్యూటీలను రద్దు చేయాలి

సత్తెనపల్లి, జనవరి 5 : సత్తెనపల్లి ఆర్టీసీ డిపోలో అక్రమ ఓటీలను రద్దు చేయాలని ఎన్ఎంయూ ఆధ్వర్యంలో శుక్రవారం బస్టాండ్‌లో ఆందోళన చేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు ఎస్ శ్రీరాములు, జీఎన్ఎస్ హరిప్రసాద్, ఎంవీ రావులు మాట్లాడుతూ డిపోలో 22 ఓటీ డ్యూటీలు ఉండగా అమరావతి రూట్‌లో మరొక ఓటీ డ్యూటీ పెట్టడాన్ని ఖండించారు. ఈ డ్యూటీల వల్ల చాలామంది కార్మికులు అనారోగ్యం పాలవుతున్నారన్నారు. అందువల్ల ఓటీ డ్యూటీలను తక్షణమే రద్దు చేయాలన్నారు. కార్యక్రమంలో ఆంజనేయనాయక్, వీఎస్ రావు, రాఘవరావు, ఎస్‌వి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ రాస్తారోకో

సత్తెనపల్లి, జనవరి 5: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగను అక్రమంగా అరెస్టు చేసినందుకు నిరసనగా శుక్రవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పట్టణంలో రాస్తారోకో నిర్వహించారు. రాస్తారోకోలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణపై మాట్లాడేందుకు అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్ళాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాదిగలను మోసం చేస్తున్నాయన్నారు. కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నేతలు గరికపాటి రవికుమార్, పల్లెపోగు రామచంద్రరావు, బండారు నాగరాజు, బాబూరావు, కిరణ్, వంశీ, వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

## నేడు జన్మభూమి సభలు జరిగే గ్రామాలివే

సత్తెనపల్లిరూరల్, జనవరి 5: మండలంలోని కొమెరపూడి, ధూళిపాళ్ళ, కట్టావారిపాలెం గ్రామాల్లో ఈ నెల 6వ తేదీ శనివారం జన్మభూమి - మా ఊరు గ్రామసభలు జరుగుతాయి.

## కూరగాయల ధరలు

టమాటా : 9 వంకాయ-19 బెండకాయ-19, బీరకాయ - 34, కాకరకాయ -23 పచ్చిమిర్చి -24, క్యారెట్ - 48, క్యాబేజి-18 గోరుచిక్కుడు-22, దోసకాయ -17, పొట్లకాయ-19, క్యాలీఫ్లవర్-19, బీట్‌రూట్ -31, కీరదోస -19 క్యాప్సికం- 48 బీన్స్ - 38, దొండకాయ- 28, సొరకాయ-10 చిక్కుడుకాయలు- 35, ఉల్లిగడ్డలు - 42, అరటికాయ- 5-6, మునగకాయ-10-12

## సినిమా గైడ్

| | |
|---|---|
| శ్రీలక్ష్మి టాకీస్ | ఒక్క క్షణం |
| ఈశ్వరసాయి | ప్రొజెక్ట్ |
| శ్రీనివాసా | ఎంసీఏ |
| సాయికృష్ణ | 2 కంట్రీస్ |
| నాజ్(పేరేచర్ల) | ఒక్క క్షణం |

## గోదాం పరిశీలన



గోదాంను పరిశీలిస్తున్న మార్కెటింగ్‌శాఖ ఎస్‌ఈ శ్రీనివాస్, ఈఈ సిద్ధారెడ్డి తదితరులు

సత్తెనపల్లిరూరల్, జనవరి 5: స్థానిక వ్యవసాయ మార్కెట్‌యార్డు ఆవరణలో 60 లక్షల రూపాయల ఆర్డీఎఫ్ నిధులతో నిర్మించిన 1000 మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యం గల గోదాంను మార్కెటింగ్ శాఖ ఇంజనీరింగ్ అధికారులు శుక్రవారం పరిశీలించారు. నిబంధనలు, ఇచ్చిన కొలతల ప్రకారం గోదాంను నిర్మించారా లేదా అని కొలతలు వేయించారు. గోదాం లోపలి, వెలుపలి భాగాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. వీరిలో ఆ శాఖ ఎస్‌ఈ ఎం శ్రీనివాస్, ఈఈ సిద్ధారెడ్డి, డీఈ నారాయణ, ఏఈ కిషోర్‌లు ఉన్నారు.

## 'పది' విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత



విద్యార్థులకు చంద్రన్న విద్యాజ్యోతి స్టడీమెటీరియల్‌ను అంద జేస్తున్న హెచ్‌ఎం జి మరియమ్మ

ముప్పాళ్ళ, జనవరి 5: మండలంలోని దమ్మాలపాడులో 10వ తరగతి విద్యార్థులకు చంద్రన్న విద్యాజ్యోతి స్టడీమెటీరియల్‌ను హెచ్‌ఎం గార్లపాటి మిరియమ్మ, సర్పంచ్ శిరిగిరి రాధాకుమారి వెంకటరావుకు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా స్టడీమెటీరియల్ విద్యార్థులు పాఠ్యాంశాలను సులభతరంగా నేర్చుకోవటానికి, ఉత్తమ ఫలితాలు సాధించటానికి ఉపయోగపడతాయని అన్నారు. 48 మంది 10వ తరగతి విద్యార్థులకు స్టడీమెటీరియల్‌ను అందించినట్లు హెచ్‌ఎం మిరియమ్మ తెలిపారు. కార్యక్రమంలో విద్యాకమిటీ ఛైర్మన్ నాగరాజు, గ్రామపెద్దలు శిరిగిరి వెంకటరావు, శిరిగిరి సాంబశివరావు, ఉపాధ్యాయులు ఆర్ నరసింహారావు, ఎం రామిరెడ్డి, ఎం విజయకుమార్, టి హనుమంతరావు, కె గోపయ్య, ఎన్ రత్నబాబు, పివి కోటేశ్వరరావు ఉన్నారు.

## వ్యాసరచన పోటీలు

దాచేపల్లి: జనవరి 5 : మండలంలోని కేసానుపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు స్వచ్ఛభారత్‌లో విద్యార్థుల పాత్ర అన్న అంశంపై వ్యాసరచన పోటీ నిర్వహిం చారు.

# విద్యతోనే అభివృద్ధి సాధ్యం

### తాడికొండ ఎమ్మెల్యే శ్రావణకుమార్

మేడికొండూరు, జనవరి 5 : సమాజం అభివృద్ధి సాధించాలంటే విద్య ద్వారానే సాధ్యమని తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణకుమార్ చెప్పారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా మండంలోని సిరిపురం గ్రామంలో శుక్రవారం జరిగిన సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. సభకు సర్పంచ్ నల్లమోతు రాధిక అధ్యక్షత వహించారు. సభలో ఎమ్మెల్యే శ్రావణ కుమార్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యమని నమ్మిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో విద్యకు పెద్ద పీట వేశారని, విద్యలో నూతన సాంకేతిక పరిజ్ఞానం తీసుకువచ్చి డిజిటల్ క్లాసులు, ఆన్‌లైన శిక్షణా తరగతులు ఏర్పాటు చేసి విద్యార్థులను ప్రోత్సహిస్తున్నారని చెప్పారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు అభివృద్ధి సాధిస్తే వారి గ్రామం దిశ మారిపోతుందని అన్నారు. ఆటలతో మానసికంగా, శారీరక ఆరోగ్యం మెరుగుపడుతుందని, సాంకేతిక శిక్షణ ద్వారా విద్యార్థుల భవిష్యత్ తీర్చిదిద్దుకోవచ్చునని తెలిపారు. రాష్ట్రం అర్థిక సమస్యలలో ఉన్నప్పటికీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు పూర్తిగా అమలు చేస్తున్నదని, దీనికి ఫించన్, గృహ నిర్మాణాలు, రేషన్ కార్డులు, గ్యాస్ కనెక్షన్‌లు ప్రత్యక్ష ఉదాహరణలని అన్నారు. గిరిజనులు కుటుంబాలలో బాలికల వివాహాలు చిన్న వయస్సులో జరగటం వల్ల ఆడపిల్లలకు ప్రభుత్వం ఇచ్చే సహాయం అందడం లేదని అన్నారు. జడ్పిటిసి సభ్యులు గుంటుపల్లి సాంబశివరావు మాట్లాడుతూ విద్యావంతుడైన వ్యక్తి తాడికొండ ఎమ్మెల్యేగా ఉండడం అదృష్టమని తెలిపారు. అనేక ప్రజా



జన్మభూమి సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రావణకుమార్

సమస్యలను ఆయన పరిష్కరించిన విధానం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ ప్రత్యేకాధికారి, ఎక్సైజ్ అండ్ ప్రోహిబిషన్ కమిషనర్ పి. లక్ష్మీనరశింహం, నియోజకవర్గ కో-ఆర్డినేటర్ మల్లేశ్వర కుమార్, టీడీపీ నాయకులు మొక్కల సుబ్బారావు, పాములపాటి శివన్నారాయణ, మర్రిపూడి రాంబాబు, తహశీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంఈవో విజయకుమారి, మల్లిపెద్ది రమేష్, నార్నె శ్రీనివాసరావు, చిగురుపాటి వీరభద్రరావు, షేక్ నన్నె, పాములపాటి శ్రీనివాస్ తదితరులున్నారు.

# స్వీయ నియంత్రణ పాటిస్తాం

- సీఎం ఆదేశాలను శిరసా వహిస్తాం
- బ్లాస్టింగ్‌లపై స్పష్టం చేసిన క్వారీ యాజమానులు



సమావేశంలో మాట్లాడుతున్న క్వారీ యాజమానుల సంఘం నాయకులు

మేడికొండూరు: బ్లాస్టింగ్‌లకు సంబంధించి స్వీయ నియంత్రణ పాటిస్తామని, ముఖ్యమంత్రి ఆదేశాలను శిరసా క్వారీ యాజమానుల సంఘం జిల్లా అధ్యక్షుడు లావు వీరయ్య తెలిపారు. శుక్రవారం పేరేచర్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్వారీల, క్రషర్ల నుంచి దుమ్ము, ధూళి రాకుండా స్వీయ నియంత్రణ పాటిస్తామన్నారు. పేరేచర్ల ప్రాంతంలోని 94 హెక్టార్ల క్వారీలకు సంబందించి ప్రభుత్వ అనుమతులతో పాటు పర్యావరణ అనుమతులు కూడా పొందామన్నారు. క్వారీ యాజమానులు ఇటీవల ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అనేక జాగ్రత్తలు తీసుకుంటున్నారని తెలిపారు. బ్లాస్టింగ్‌లు కూడా క్రమపద్ధతిలో నిబంధనలకు అనుగుణంగా చేస్తున్నామని తెలిపారు. ప్రతి క్వారీలో మైన్స్ సేఫ్టీ మేనేజర్లు పర్యవేక్షణలో బ్లాస్టింగ్‌లు నిర్వహిస్తున్నామన్నారు. క్వారీ పరిసరాల్లో సుమారు 6వేల మొక్కలు నాటేందుకు చర్యలు చేపట్టామని చెప్పారు. క్వారీల క్రషర్ల పరిసర ప్రాంతంలోని రహదారులపై నిత్యం నీటిని వెదజల్లే విధానం కొనసాగిస్తామన్నారు. దీంతో దుమ్ము బయటకు వచ్చే అవకాశం ఉండదని చెప్పారు. ఇక్కడ తయారయ్యే మెటల్‌లో 80 శాతం ప్రభుత్వ పనులకు ఉపయోగిస్తున్నందునే బిల్లులు చెల్లింపు సమయంలోనే ట్యాక్స్ ప్రభుత్వానికి జమ అవుతుందన్నారు. క్వారీలలో కార్మికుల భద్రతకు అనేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. క్వారీలపై ఆధారపడి ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది మంది కార్మికులు జీవనోపాధి పొందుతున్నారన్నారు. ఈ సమావేశంలో సంఘం కోశాధికారి ద్రాక్షారం రవికుమార్, నాయకులు పాములపాటి చంద్రయ్య, కర్లపూడి రామకృష్ణ, నూతి నాగేశ్వరరావు, బందలపాటి ఇంద్ర పాల్గొన్నారు.

## 20 టన్నుల పీడీఎస్ బియ్యం స్వాధీనం

మేడికొండూరు, జనవరి 5 : మండలంలోని గుండ్లపాలెం అడ్డరోడ్డు లోగల ఒక పౌల్ట్రీ పారమ్ గోడౌన్‌లో దాచి ఉంచిన ప్రజా పంపిణీ బియ్యాన్ని శుక్రవారం స్పెషల్ బ్రాంచి పోలీసులు పట్టివేశారు. ముందుగా అందిన సమాచారం మేరకు మినీలారీలో బియ్యంను తరలిస్తున్నట్టు తెలియడంతో స్పెషల్ బ్రాంచి డీఎస్పీవెంకటరెడ్డి ఆదేశాల మేరకు పీసీలు రత్నం, శ్రీనివాస్‌లు దానిని అనుసరించి కృష్ణా పౌల్ట్రీ పారమ్‌లోని గోడౌను వద్ద అన్‌లోడు చేస్తుండగా పట్టుకున్నారు. అనంతరం అక్కడకు చేరుకున్న మేడికొండూరు సీఐ బిలాలుద్దీన్ బియ్యాన్ని పరిశీలించి రెవెన్యూ అధికారులకు సమాచారం అందించారు. అనంతరం రంగంలోకి దిగిన రెవెన్యూ సిబ్బంది బియ్యాన్ని బస్తాలతో నింపి మరో గోడౌన్‌కు తరలించారు. ఈ బియ్యం ఎక్కడి నుంచి తీసుకువచ్చారనే దానిపై అధికారులు దర్యాప్తు చేపట్టారు.



బియ్యాన్ని పరిశీలిస్తున్న మేడికొండూరు సీఐ బిలాలుద్దీన్, స్పెషల్ బ్రాంచి పోలీసులు



చాగంటివారిపాలెంలో అంగన్‌వాడీ భవన నిర్మాణాన్ని పరిశీలిస్తున్న పీఆర్‌ఏఈ అజయ్‌కుమార్, మండల టీడీపీ అధ్యక్షుడు నలబోతు పాపారావు

## అంగన్‌వాడీ భవన నిర్మాణ పనులు పరిశీలన

ముప్పాళ్ళ, జనవరి 5: మండలంలోని చాగంటివారిపాలెం బిసి ఏరియాలో అంగన్‌వాడీ కేంద్రం నిర్మాణాన్ని పంచాయితీరాజ్ ఏఈ అజయ్‌కుమార్ పరిశీలించారు. శుక్రవారం అంగన్‌వాడీ భవన స్లాబ్ వేశారు. ఈ సందర్భంగా ఏఈ మాట్లాడుతూ 7 లక్షలతో అంగన్‌వాడీ భవనం నిర్మించినట్లు తెలిపారు. వారి వెంట టీడీపి నాయకులు మదిర రామ్మోహన్‌రెడ్డి, మలిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఇరుకుపాలెం సర్పంచ్ దరువూరి శ్రీనివాసరావు, బండ్లమూడి శ్రీను, వర్క్ ఇన్‌స్పెక్టర్లు నాగరాజు, కోటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## పోస్టుమాస్టర్ నిమ్మయ్య సేవలు ప్రశంసనీయం

ముప్పాళ్ళ, జనవరి 5: పోస్ట్‌మాష్టర్‌గా 40 సంవత్సరాలపాటు పలుదేవర్లపాడులో నేలపాటి నిమ్మయ్య అందించిన సేవలు ప్రసంశనీయమని నరసరావుపేట డివిజన్ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ జి రవికుమార్ అన్నారు. మండలంలోని పలుదేవర్లపాడులో పోస్టుమాష్టర్‌గా పనిచేసి శుక్రవారం ఉద్యోగ విరమణ చేసిన నిమ్మయ్యకు పోస్టాఫీసులో ఉద్యోగ విరమణ అభినందన సభ జరిగింది. సభలో పాల్గొన్న పలువురు ఆయన అందించిన సేవలను కొనియాడారు. నిమ్మయ్య దంపతులను పూలమాలలు, దుశ్శాలువలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పోస్టుమాష్టర్ వై శ్రీనివాసరావు, సుధారాణి, నిమ్మయ్య కుటుంబసభ్యులు, బంధువులు, గ్రామస్థులు పాల్గొన్నారుని

## అన్నివర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఛైర్మన్

సత్తెనపల్లి, జనవరి 5: జన్మభూమి - మా ఊరు కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరించటం జరుగుతుందని మున్సిపల్ ఛైర్మన్ యెల్లినేడి రామస్వామి అన్నారు. పట్టణంలోని 4, 14, 24 వార్డుల్లో శుక్రవారంజన్మభూమి వార్డుసభలు ఆయా వార్డుల కౌన్సిలర్ల అధ్యక్షతన జరిగాయి. సభల్లో పాల్గొన్న రామస్వామి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నివర్గాల సంక్షేమం కోసం పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. జన్మభూమి కార్యక్రమంలో ప్రజల సమస్యలు ప్రాధాన్యత క్రమంలో వాటిని పరిష్కరించటం జరుగుతుందన్నారు. అర్హులైన వారికి ప్రభుత్వం పెన్షన్లు, రుణాలు, పక్కా గృహాలు మంజూరు చేస్తుందన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ విద్య




జన్మభూమి ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎమ్మెల్యే ఆలపాటి , ఎరుకలపూడిలో డస్ట్‌బిన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ఆలపాటి

తెనాలి టౌన్, జనవరి 5 : ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ స్థాయి విద్యనందించేందుకు ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టడంతో పాఠశాలలో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. జన్మభూమి-మా ఊరులో భాగంగా 13, 14, 15, 16 వార్డులలో శుక్రవారం జన్మభూమి గ్రామ సభలలో ఆయన పాల్గొన్నారు. విద్యా వికాసం అంశంలో భాగంగా విద్యపై అవగాహన కల్పించేందుకు వివిధ పాఠశాలల విద్యార్థులు ర్యాలీగా జన్మభూమి సభకు వచ్చారు. ఎమ్మెల్యే ఆలపాటి కొద్దిసేపు వారితో ముచ్చటించారు. విద్యతోనే ఉపాధి, విజ్ఞానం, సర్వతో ముఖాభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాష్ట్రంలో విద్యా రంగానికి బడ్జెట్‌లో రూ.18-19 వేల కోట్లు నిధులు కేటాయిస్తూ విద్యా రంగ అభివృద్ధికి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందన్నారు. జన్మభూమి ప్రత్యేక అధికారి కె.ప్రసన్నలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కమిషనర్ శకుంతల మాట్లాడుతూ పట్టణంలో 46 ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయడంతో పాటు ప్రభుత్వ సూచనల మేరకు ఐటీ శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. మున్సిపల్ ఆరోగ్య శాఖాధికారి రమణ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహార ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థులకు ధ్రువీకరణ పత్రాలు, రేషన్, పెన్షన్లు, చంద్రన్న బీమా కార్డులు, డ్వాక్రా మహిళలకు రుణాల పత్రాలు పంపిణీ చేశారు.

## విద్యతోనే వికాసవంతమైన సమాజ నిర్మాణం..

తెనాలి క్రైం, జనవరి 5 : విద్యతోనే వికాసవంతమైన సమాజ నిర్మాణం సాధ్యపడుతుందని ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని ఎరుకలపూడి, కఠెవరంలో జన్మభూమి-మా ఊరు నిర్వహించారు. ఎరుకలపూడికి చెందిన కానిస్టేబుల్ నాగరమేష్ రూ.30 వేలతో గ్రామస్తులకు చెత్త వేసేందుకు డస్ట్‌బిన్‌లను ఎమ్మెల్యే ప్రజలకు అందజేశారు. కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ పెండేల వెంకట్రావు, మార్కెట్ యార్డు చైర్మన్ గడవర్తి సుబ్బయ్య, ఎంపీపీ సూర్యదేవర వెంకట్రావు, జడ్పీటీసీ అన్నాబత్తుని జయలక్ష్మి, చందు శాంతి కుమార్, చందు సుబ్బారావు, సర్పంచ్ వెంకాయమ్మ, ఎంపీటీసీ బి.వెంకటేశ్వర్లు, తహసీల్దార్ జీవీ సుబ్బారెడ్డి, ఎంపీడీవో వాణి, కావూరి చంద్రమోహన్, కంచర్ల ఏడుకొండలు, కౌన్సిలర్లు దనావత్ దుర్గ, గౌసియాబేగం, కటకం శాంత, కాళిదాసు విజయ శ్రీ, డీఈ మన్నె నరసింహారావు, అసిస్టెంట్ కమిషనర్ విజయసారథి, ఖుద్దూస్, కమ్మెల రజనీకుమారి, వసంతం అశోకవర్ధన, చావా సుమతి, ఎంఈవో లక్ష్మీనారాయణ, సర్పంచ్ గంపల శివనాగేశ్వరరావు, ఎంపీటీసీలు సంకూరు బుజ్జిబాబు, పిడపర్తి కిరణ్ పాల్గొన్నారు. లబిదారులకు చంద్రన్న సంక్రాంతి కానుక, రేషన్ కార్డులు పంపిణీ చేశారు.

## పాఠశాల అభివృద్ధికి కృషి



కొల్లిపర, జనవరి 5 : ఉర్దూ పాఠశాలల అభివృద్ధికి తన వంతు కృషి చేయనున్నట్లు జాఫర్ సాదిక్ బాషా ముస్లిం మైనార్టీ వెల్ఫేర్ ట్రస్టు అధ్యక్షుడు షేక్ ఖలీల్ తెలిపారు. శుక్రవారం స్థానిక ముస్లిం కాలనీలో ఉర్దూ పాఠశాలకు ఆయన విద్యుత్ మోటార్‌ను అందజేశారు. ఉర్దూ పాఠశాలల అభివృద్ధికి దాతలు కూడా ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో ట్రస్టు కమిటీ సభ్యులు జాఫర్ సాదిక్ బాషా, గౌసియా బేగం, స్థానిక నాయకులు షేక్ రఫీ, షేక్ ఇర్ఫాన్, షేక్ జబీర్, షేక్ సలీమ్, షేక్ హేసన్, షేక్ హఫీజుల్లా, షేక్ అబ్దుల్ రజాక్ పాల్గొన్నారు.

## జన్మభూమి పరిశీలన



తెనాలి క్రైం, జనవరి 5 : జన్మభూమి - మాఊరు పరిశీలన ప్రత్యేక అధికారి కె.వి జయానంద్ శుక్రవారం తెనాలి మండలం కఠెవరం వచ్చారు. ప్రజల వినతులు, సంక్షేమ పథకాలపై అవగాహన పరిశీంచారు. జన్మభూమి సభల నిర్వహణ తీరుపై సంతోషకరంగా స్పందించారు. ఆయన వెంట విద్యుత్ శాఖ ఎస్‌ఈ జయభారతరావు, సీఈ ప్రవీణ్‌కుమార్, డీఈ ఆవుల మురళీకృష్ణ యాదవ్, ఏడీఈ విశ్వేశ్వర ప్రసాద్ ఉన్నారు.

## 'వాసవి' ఆధ్వర్యంలో శిక్షణ



తెనాలి కొత్తపేట, జనవరి 5 : స్థానిక నందులపేటలోని కవిరాజా పార్కులో వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ రీజియన్ అధ్యక్షుడు కొలిపాకుల సాంబశివరావు ఆధ్వర్యంలో శుక్రవారం ఆఫీసు బేరర్లకు శిక్షణ సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇంటర్నేషనల్ ఆఫీసర్ మాదల జగదీష్ పాల్గొన్నారు. కార్యక్రమంలో మాడా సుబ్బారావు, తుమ్మల సాయి, వెచ్చా నాగరాజ రావు, అన్నవరపు సీతాదేవి, ఉదయభాస్కరరావు, ఆర్.బాబు, జె.లక్ష్మీసుకన్య, వాసవీ క్లబ్ అధ్యక్షులు, సెక్రటరీ, క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణపై బీజేపీ స్పందన



తెనాలి కొత్తపేట, జనవరి 5: బీజేపీ కార్యాలయంలో శుక్రవారం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి చిలకా కిరణ్ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ చేయాలని, మందకృష్ణ మాదిగను అరెస్టును వ్యతిరేకించాలని వినతిపత్రం సమర్పించారు. యడ్లపాటి రఘునాథబాబు స్పందిస్తూ బీజేపీ సిద్ధాంతపరంగా రిజర్వేషన్‌కు అనుకూలమని, తమ నాయకుడు వెంకయ్యనాయుడు గతంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు సమస్యకు మద్దతు ప్రకటించారన్నారు. సమస్యను పార్టీ జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా దృష్టికి తీసుకు వెళ్లి బిల్లును పార్లమెంట్‌లో పెట్టేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో స్వరూపరాణి, కాట్రగడ్డ విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ కార్యకర్తల దీక్షలు



తెనాలి కొత్తపేట, జనవరి 5 : స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ కార్యకర్తల ఉపవాస దీక్షలు శుక్రవారం మూడో రోజుకు చేరాయి. శిబిరాన్ని టీడీపీ నాయకులు సుద్దపల్లి రాజేష్, రవీంద్ర, వేజెండ్ల రోశయ్య, పాటిబండ్ల వెంకటేశ్వరరావు, అమరపూడి మోహనరావు, మల్లవరపు విజయ్ సందర్శించి సంఘీభావాన్ని తెలిపారు. వర్గీకరణ బిల్లు పార్లమెంట్ సమావేశాల్లో ప్రవేశపెట్టాలని కిరణ్, రమేష్ డిమాండ్ చేశారు. మహిళా సమాఖ్య నాయకులు బాలనాగమ్మ, గాజులవర్తి స్వామి, దావులూరి విజయ, యువసేన పట్టణ అధ్యక్షుడు రాయల ప్రతాప్, మోహన్, బుజి పాల్గొన్నారు.

## ఓడీఎఫ్‌పై అవగాహన ర్యాలీ



మున్నంగి(కొల్లిపర), జనవరి 5 : మండలంలోని మున్నంగిలో వివిధ పాఠశాలల విద్యార్థులు జన్మభూమి - మా ఊరులో భాగంగా ఓడీఎఫ్‌పై ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని పురవీధుల్లో కొనసాగించారు. ప్రతి ఇంటికి మరుగుదొడ్డి ఉండాలని, బహిరంగ మలవిసర్జన నేరమంటూ ఉపాధ్యాయులు, విద్యార్థులు నినాదాలు చేశారు. మండలంలోని వల్లభాపురం, కొల్లిపర, తూములూరు గ్రామాల్లోని విద్యార్థులు ఓడీఎఫ్‌పై ర్యాలీని నిర్వహించారు. మరుగుదొడ్ల నిర్మాణాలపై ప్రజలకు అవగాహన కలిగించారు. ఆయా కార్యక్రమంలో ఎంఈవో ఆరిమండ బసవకుటుంబరెడ్డి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ విద్యోన్నతిపై కళా రూపకాలు



తెనాలి టౌన్, జనవరి 5 : స్థానిక చినరావూరు పార్కు సెంటర్‌లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కళాశాల ఆధ్వర్యంలో శుక్రవారం ఎన్టీఆర్ విద్యోన్నతి, విదేశీ విద్యపై అవగాహనకు కళా రూపకాల ప్రదర్శన నిర్వహించారు. ఎంఈవో లక్ష్మీనారాయణ ప్రదర్శన ప్రారంభించారు. విదేశీ విద్యకు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు, సౌకర్యాలపై కళాశాలకు చెందిన విద్యార్థులు కళా రూపకాలను ప్రదర్శించారు. ప్రభుత్వ విద్యారంగ పథకాలపై కళా రూపకాలు ప్రదర్శన ఏర్పాటు అభినందనీయమని అన్నారు. విద్య ప్రాముఖ్యతను తెలిపే చదువు - చదివించు పాటను విద్యార్థులు ఆలపించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జె.సుధీర్, ప్రోగ్రాం ఆఫీసర్ కిరణ్‌కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు శ్రీదేవి, శ్రీలత, ఎన్‌సీసీ ఆఫీసర్ సౌమ్యనాయక్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు త్యాగరాజస్వామి ఆరాధన

తెనాలి అర్బన్, జనవరి 5 : త్యాగరాజ గాన సభ తెనాలి ఆధ్వర్యంలో శనివారం వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవస్థానంలో శ్రీత్యాగరాజ స్వామి ఆరాధన నిర్వహిస్తున్నట్లు పర్యవేక్షకుడు ధన్వంతరీ తెలిపారు. ఉదయం 9 గంటలకు శ్రీరామచంద్రమూర్తి, నాదబ్రహ్మ త్యాగరాజస్వామికి పంచామృతాభిషేకం, విశేష పూజలు, 11 గంటలకు శ్రీదేవి నాదస్వర బృంద స్వామి కీర్తనలు, పంచరత్నకృతుల ఆలాపన, నాదస్వర విద్వాన్ ఎస్‌కే వెంకటేశ్వర సాహెబ్, ఎస్‌కే మస్తాన్‌బీలు గాత్రం వినిపిస్తారన్నారు. సాయంత్రం ఆరు గంటలకు శాస్త్రీయ సంగీత కచేరీ నిర్వహిస్తామన్నారు. సంగీత ప్రియులు, ధార్మిక వేత్తలు జయప్రదం చేయాలని కోరారు.



## వైకుంఠపురంలో నేటి కార్యక్రమాలు

**తెనాలి:** వైకుంఠపురంలోని శ్రీలక్ష్మీపద్మావతీ సమేత శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం ఉదయం 4.30 గంటలకు స్వామికి బిందె తీర్థం, 5.30 గంటలకు బాల భోగం, నివేదన, అనంతరం సర్వదర్శనం, విశేష పూజలు. ఉదయం 10 గంటలకు శాంతి కల్యాణం నిర్వహిస్తారు. 11.30 గంటలకు 250 మందికి అన్నదానం, మధ్యాహ్నం 1.30 గంటలకు మహానివేదన, 2 గంటలకు ఆలయ తీర్మానం. తిరిగి 3.30 గంటలకు సర్వ దర్శనం, విశేష పూజలు ప్రారంభం, సాయంత్రం 6.00 గంటలకు ఊంజల్ సేవ, రాత్రి 8.30 గంటలకు అవసర నివేదన నిర్వహించి 9 గంటలకు ఆలయ తీర్మానం చేస్తారు.

## తెనాలి సినిమాగైడ్

**పెమ్మసాని-** టు కంట్రీస్, **స్వరాజ్-** గృహం, **వీనస్-** టెన్, **గెయిటీ** - ఆక్సిజన్, **ప్రియ-** ఎంసీఏ, **శ్రీప్రియ** - హలో, **అలంకార్** - పటాస్, **లక్ష్మి** - ఎంసీఏ, **శ్రీలక్ష్మి** - ఒక్క క్షణం, **సంగమేశ్వర-** అమెజాన్ అడ్వెంచర్, **మినీ సంగమేశ్వర-** జూమంజీ

## హలో... ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవి కాదు) సమస్యలు ఉన్నాయా? అలా ఉన్న సమస్యల గురించి ఫోన్‌చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

**సమయం :** ప్రతి రోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య

**ఫోన్ నెంబర్** : 08644-225900

## రైతు బజారులో

**కూరగాయల ధరలు : కిలో రూపాయల్లో**

టమోటా 8, వంకాయ 20, బెండ 24, మిర్చి 26, కాకర 20, బీర 38, క్యాబేజి 15, క్యారెట్ 46, దొండ 22, బంగాళాదుంప 15, ఉల్లిపాయలు 42, గోరుచిక్కుడు 24, దోస 20, పొట్ల 10, సొర 10, అరటి(1) 5, పెద్దచిక్కుడు 24, చామ 34, ములక్కాయ 12, ఆకుకూర-కట్ట 3, బీట్ రూట్ 26, కీర 18, బీన్స్ 36, క్యాప్సికం 44, నిమ్మకాయలు (డజను) 10

# పేదల జీవితాల్లో వెలుగు నింపేందుకు సీఎం కృషి

**ఎమ్మెల్యే ఆలపాటి**

అన్నవరం (కొల్లిపర ), జనవరి 5 : పేదల జీవితాల్లో వెలుగు నింపేందుకు సీఎం చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్రప్రసాద్ తెలిపారు. శుక్రవారం మండలంలోని అన్నవరం పంచాయతీ వద్ద జన్మభూమి-మా ఊరులో ఆయన ముఖ్యఅతిథిగా ప్రసంగించారు. తహసీల్దార్ వెంకటరమణమూర్తి అధ్యక్షత వహించారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్ళేందుకు జన్మభూమి-మా ఊరు ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. పేదలకు ఉచితంగా ఆరోగ్య సేవలు అందించటానికి ప్రభుత్వం ధ్యేయమని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ తాతా శ్రీలక్ష్మి, పౌరసరఫరాల, వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి రాజశేఖర్, ఎంపీడీవో విజయాలక్ష్మణ్, టీడీపీ మండల అధ్యక్షుడు భీమవరపు చినకోటిరెడ్డి, దుగ్గిరాల



అన్నవరంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్రప్రసాద్

మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ వంగా సాంబిరెడ్డి, టీడీపీ నాయకులు పాలడుగు సుబ్బారావు, హర్షతేజ, తాతా అంజనేయులు, అమృతరాజు, శేఖర్ పాల్గొన్నారు.

**బొమ్మువానిపాలెంలో..**

పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే ధ్యేయమని పౌరసరఫరాల, వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి రాజశేఖర్ అన్నారు. మండలంలోని బొమ్మువానిపాలెం, అన్నవరం జన్మభూమి-మా ఊరులో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. గ్రామస్తులు సమస్యలు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ప్రజా సమస్యలను పరిష్కారానికి జన్మభూమి వేదికగా మారిందన్నారు. సర్పంచ్ మైలా శ్రీలక్ష్మి, తహసీల్దార్ వెంకటరమణమూర్తి, ఎంపీడీవో విజయాలక్ష్మణ్, టీడీపీ మండల అధ్యక్షుడు భీమవరపు చినకోటిరెడ్డి, దుగ్గిరాల మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ వంగా సాంబిరెడ్డి, నాయకులు కొల్లి శివరామిరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

# సబ్‌స్టేషన్ పరిశీలన

తెనాలి టౌన్, జనవరి 5 : పట్టణంలోని చెంచుపేటలో గల 133/22 విద్యుత్ సబ్ స్టేషన్‌ను శుక్రవారం ట్రాన్స్ కో సీఎండీ విజయానంద్, సీఈ ప్రవీణ్‌కుమార్ తదితరులు పరిశీలించారు. సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ వినియోగం, కొత్త లైన్ల ఏర్పాటు ఫీడర్ స్థాయి సబ్ స్టేషన్ల నిర్మాణం వంటి వివిధ అంశాలపై అధికారులతో చర్చించారు. కొత్త లైన్లతో ప్రజలకు మెరుగైన విద్యుత్‌ను అందించేందుకు చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. సబ్ స్టేషన్‌లో ఉన్న పిటిఆర్ పరిధిలో 32 నుంచి 50 ఎంఈఏకు విస్తరించాలని ఆదేశించారు. జిల్లాలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి 200 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. జిల్లాలో వెల్దుర్తి, యడవల్లి ప్రాంతాలలో నిర్మించిన సబ్‌స్టేషన్లను త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఈలు జయభారతిరావు, శ్రీనివాసరావు, డీఈ మురళీకృష్ణయాదవ్, ఏడీఈ విశ్వేశ్వర ప్రసాద్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యా వికాసంపై అవగాహన ర్యాలీ



తెనాలి టౌన్, జనవరి 5 : పురపాలక సంఘ ఆధ్వర్యంలో జన్మభూమి-మా ఊరులో భాగంగా శుక్రవారం విద్యా ఆవశ్యకతపై అవగాహన ర్యాలీ ఏర్పాటు చేశారు. పట్టణంలో పలు పాఠశాల విద్యార్థులు విద్యారంగ పథకాలపై ప్లకార్డులను ప్రదర్శించారు. బోస్‌రోడ్డులోని నెహ్రూనికేతన్ నుంచి చినరావూరు కమ్యూనిటీ హాలు వరకు ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని అన్ని ప్రాథమిక ఉన్నత పాఠశాలను ఆధునికీకరించినట్లు కమిషనర్ కె.శకుంతల తెలిపారు. కార్యక్రమంలో చైర్మన్ పెండేల వెంకట్రావు, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ రమణ, ఎంఈవో లక్ష్మీనారాయణ, సూపర్‌వైజర్ బషీర్‌అహ్మద్, అన్నం మల్లేశ్వరి పాల్గొన్నారు.

## వైభవంగా అయ్యప్ప పూజ

వేమూరు, జనవరి 5 : మండల కేంద్రం వేమూరులోని లక్ష్మీగణపతి ఆలయం వద్ద అయ్యప్ప భక్త బృందం అయ్యప్ప స్వామి వార్షిక గ్రామ పూజను శుక్రవారం వైభవంగా నిర్వహించారు. మన్నె గురుస్వామి కేరళ సంప్రదాయ ప్రకారం పంచ మండపాల పూజ చేశారు. అయ్యప్ప పంచలోహ విగ్రహానికి పంచామృతస్నానం జరిపారు. వినాయక, సుబ్రహ్మణ్య, లక్ష్మీ, వెంకటేశ్వర, అయ్యప్ప స్వాములకు పదునెట్టాంబడి (పడి)కి పూజలు చేశారు. భాస్కర్ బృందం నిర్వహించిన అయ్యప్ప భజన కీర్తనలు భక్తులను అలరించాయి. దీక్షాపరుల శరణుఘోషతో గ్రామం మార్మోగింది. పలు గ్రామాల భక్తులు పూజలో పాల్గొని స్వామి తీర్థ, ప్రసాదాల వినియోగం చేశారు.

## సమర్థ పాలనకు జన్మభూమి-మా ఊరు దోహదం



రేషన్‌కార్డు అందజేస్తున్న ప్రత్యేక అధికారి రత్నాకర్ జవహరి

### డివిజన్ జన్మభూమి
### ప్రత్యేక అధికారి జవహరి

తురుమెళ్ల (అమృతలూరు) జనవరి 5 : ప్రభుత్వ సమర్థ పాలనకు జన్మభూమి-మా ఊరు దోహదపడుతుందని డివిజన్ జన్మభూమి-మా ఊరు ప్రత్యేక అధికారి రత్నాకర్ జవహరి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని తురుమెళ్లలో జన్మభూమి-మా ఊరు ఆయన పరిశీలించారు. సర్పంచ్ పేర్ల వెంకట సుబ్బారావు అధ్యక్షత వహించారు. ప్రభుత్వ పథకాల పనితీరును డ్వాక్రా మహిళలు, గ్రామస్థులను అడిగి ఆయన తెలుసుకున్నారు. సమస్యలు ఏవైనా ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని, లేదా 1100 ఫోన్ చేయవచ్చన్నారు. సర్వశిక్ష అభియాన్ సీఎంవో అరుణకుమారి, తహసీల్దార్ అజయ్ కుమార్‌రాజు, ఎంపీడీవో శ్రీనివాసులు, ఎంఈవో చీకటి రవికాంత్, ఏపీఎం త్యాగరాజు, ఐసీడీఎస్ సూపర్ వైజర్ సుచిత్ర, ఎంపీవో లక్ష్మీ, తది తరులు పాల్గొన్నారు. మోపర్రులో సర్పంచ్ తూమాటి బాలరాజు అధ్యక్షతన సభలో మోపర్రు డ్రెయిన్‌లో గుర్రపు డెక్క ఆకు తీయించా లని రైతులు కోరారు. సీడీపీవో అనురాధ, ఈవోపీఆర్డీ మరియదేవి, డిప్యూటీ తహసీల్దార్ నాంచారయ్య పాల్గొన్నారు.

### విద్యా ప్రణాళికలపై చర్చ..

వేమూరు, జనవరి 5 : మండలంలోని బలిజేపల్లి, వరహాపురం గ్రామాల్లో శుక్రవారం జన్మభూమి-మా ఊరులో విద్యా ప్రణాళికలపై చర్చించారు. బలిజేపల్లిలో సర్పంచ్ గ్రిగ్గాజరు కాగా, ప్రత్యేక అధికారిణి సువర్చల అధ్యక్షత వహించారు. ఇన్‌చార్జి ఎంపీడీవో సత్యకుమార్ ప్రధాన అంశాలను వివరించారు. వరహాపురంలో సర్పంచ్ యల్లమాటి మరియమ్మ అధ్యక్షత వహించారు. తహసీల్దార్ కోటిరెడ్డి ఆధ్వర్యంలో విద్యా ర్యాలీ నిర్వహించారు. ఏఎంసీ చైర్మన్ జె.విజయబాబు, డీటీ నాగేశ్వరరావు, ఏవో విజయబాబు, ఏఈలు నాయక్, శ్రీనివాసరావు, చంద్రశేఖరరావు, కోటేశ్వరరావు, శరత్, వెంకటేశ్వరరావు, సీఎంవో అరుణకుమారి, ఎస్ఐ మన్మథరావు, తదితరులు పాల్గొన్నారు.

### జన్మభూమిలో అర్జీల వెల్లువ..

దుగ్గిరాల, జనవరి 5 : మండలంలోని వీర్లపాలెం, చినపాలెం గ్రామాల్లో శుక్రవారం జన్మభూమిలో 201 అర్జీలు వచ్చాయని అధికారులు తెలిపారు. జడ్పీటీసీ యేళ్ల జయలక్ష్మి, ఎంపీపీ చల్లపల్లి భారతీదేవి, తహసీల్దార్ ఎం. స్వర్ణలత, ఈవోపీఆర్డీ ఎన్. నాగలక్ష్మి, ఎంపీటీసీలు పాటిబండ్ల ధనలక్ష్మి, పెందుర్తి మాధురి, సొసైటీ డైరెక్టర్ పెందుర్తి రవికాంత్, అధికారులు పాల్గొన్నారు.

### ఓడీఎఫ్ గ్రామంగా మారాల్సిందే

చుండూరు, జనవరి 5 : మొదటి ఓడీఎఫ్ గ్రామంగా తీర్చిదిద్దిన గ్రామస్థులకు ధన్యవాదాలు అంటూ మోదుకూరు సర్పంచ్ కొల్లి శ్రీనివాసరెడ్డి జన్మభూమి-మా ఊరులో కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీడీవో శ్రీదేవి ప్రభుత్వం వివిధ నిధుల ద్వారా లబ్ధి పొందాలని కోరారు. తొట్టెంపూడి సభలో తహసీల్దార్ ఎ ద్వర్డ్ ఎంఈవో వెంకటేశ్వర్లు, ఏవో ఆది లక్ష్మి, వైద్యాధికారి ఏసుబాబు పాల్గొన్నారు.



వరహాపురంలో ప్రసంగిస్తున్న ఏఎంసీ చైర్మన్ విజయబాబు

### అర్హులకు సంక్షేమ ఫలాలు..

కొల్లూరు, జనవరి 5 : అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తున్నట్లు ఎంపీపీ డాక్టర్ కనగాల మధుసూదనప్రసాద్ తెలిపారు. శుక్రవారం మండలంలోని సుగ్గునలంక, ఈపూరులంక, చింతర్లలంక, పెదలంక గ్రామాల్లో జన్మభూమి-మా ఊరు గ్రామ సభలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో జడ్పీటీసీ కోసూరి అప్పయ్య, కృష్ణా పశ్చిమ డెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ మైనేని మురళీకృష్ణ, తహసీల్దార్ శ్రీకాంత్ కేదార్‌నాథ్, ఎంపీడీవో జీవీ సత్యనారాయణ, ఈవోపీఆర్డీ మల్లికార్జున, వేమూరు మార్కెట్ యార్డు వైస్‌చైర్మన్ శిగిలిశెట్టి రాఘవరావు, ఏపీఎం కృపాసాగర్, ఏవో ప్రేమసాగర్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## మంత్రి పరామర్శ



వేమూరు, జనవరి 5: మండలంలోని బూతుమల్లికి చెందిన టీడీపీ కార్యకర్త భీమినేని సుబ్బారావు తల్లి రాజేశ్వరి ఇటీవల మృతి చెందారు. శుక్రవారం రాష్ట్ర మంత్రి నక్కా ఆనందబాబు వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఆమె చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఆయన వెంట ఏఎంసీ చైర్మన్ విజయబాబు, రాహుల్, కేశవరావు, సత్యనారాయణవరప్రసాద్, మదనమోహనరావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా వికాస్ ర్యాలీ

చుండూరు, జనవరి 5 : ప్రభుత్వం విద్యాభివృద్ధికి పెద్ద పీట వేస్తోందని మండూరు జడ్పీ స్కూల్ హెచ్ఎం పి.మధుసూదనరావు శుక్రవారం విద్యావికాస్ ర్యాలీలో ప్రసంగించారు. ర్యాలీలో తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ పిల్లి రజనీకుమారి, కార్యదర్శి శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, దేవిరెడ్డి నాగేశ్వరరావు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తరగతి గదికి విరాళం



అమృతలూరు, జనవరి 05 : ఆనందహరి (అల) తరగతి గది అలంకరణకు మాజీ ఎంపీపీ మైనేని రత్నప్రసాద్ విరాళం ఇచ్చారు. దళితవాడలోని ఎంపీపీ పాఠశాలను ప్రభుత్వం ఆనందలహరి అమలుకు ఎంపిక చేసింది. హెచ్ఎం మాజేటి వెంకటేశ్వరరావు అభ్యర్థన మేరకు ఎంపీపీ తల్లిదండ్రులు మైనేని శివరామయ్య, హైమావతి స్మారకార్థం రూ.10 వేలు విరాళం శుక్రవారం అందజేశారు.

## ప్రయాణికుల హర్షం

దుగ్గిరాల, జనవరి 5: కరకట్టపై విజయవాడ బస్సు సర్వీసును ఎట్టకేలకు ప్రారంభించారు. కేవలం 2.30 గంటలో రేపల్లె నుంచి విజయవాడకు చేరుకుంటుంది. కొల్లూరు, పెదకొండూరు, రామచంద్రపురం, చిర్రావూరు, మణిపాల్ హాస్పిటల్ మీదుగా విజయవాడ మార్గం. పెదకొండూరు నుంచి విజయవాడకు రూ.13 చార్జి నిర్ణయించారు. రోజుకు నాలుగు సర్వీసులు నడపనున్నట్లు డిపో అధికారులు తెలిపారు. ఉపాధ్యాయులు, భవన నిర్మాణ కూలీలు, గ్రామీణ ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## పరస్పర కేసుల నమోదు

అమృతలూరు, జనవరి 5 : దళితవాడలో ఉత్తర, దక్షిణ చర్చిల రెండు వర్గాలపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్రీనివాస్ శుక్రవారం తెలిపారు. పమిడిపాటి ప్రేమ్ కుమార్, చుండూరు ప్రసాద్‌లతో మరికొంత మంది సంఘస్థులపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

## కళారంగం అభివృద్ధికి ప్రభుత్వం కృషి

### మంత్రి నక్కా ఆనందబాబు



మాట్లాడుతున్న మంత్రి ఆనందబాబు, ఆలపాటి

తెనాలి టౌన్, జనవరి 5 : రాష్ట్రంలో కళారంగాన్ని అభివృద్ధి చేసి పూర్వ వైభవం తెచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి నక్కా ఆనందబాబు చెప్పారు. రామకృష్ణ కవి కళాక్షేత్రం శుక్రవారం శశిరేఖా పరిణయం కూచిపూడి యక్ష గాన ప్రదర్శన ప్రేక్షకులను అలరించింది. ప్రదర్శనను ప్రారంభించిన మంత్రి మాట్లాడుతూ, ప్రఖ్యాత కళాకారుడు స్థాపించిన టీడీపీ కళాకారుల అభివృద్ధి విషయంలో ఆశ్రద్ధ చూపదని, నాటక అకాడమీ ఏర్పాటు చేసి ఇప్పటికే విధి విధానాలను ఖరారు చేశామన్నారు. ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ కళాక్షేత్రం విరాజిల్లేల ప్రదర్శనలు ఇవ్వాలన్నారు. ఈ నెల 26 నుంచి మూడు రోజుల పాటు భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో సంబరాలు జరపనున్నట్లు చెప్పారు. దర్శకుడు రామలింగశాస్త్రిని సన్మానించారు. మున్సిపల్ చైర్మన్ పెండేల వెంకట్రావు, జడ్పీటీసీ అన్నాబత్తుని జయలక్ష్మి, కృష్ణ బలిజ ఫెడరేషన్ చైర్ పర్సన్ కావేటి సామ్రాజ్యం, సోమవరపు నాగేశ్వరరావు, కమిషనర్ శకుంతల, జానీబాషా, శాఖమూరి చిన్న, సత్యనారాయణశెట్టి, గౌసియాబేగం, అయినాల మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీరామపట్టాభిషేకం

భట్టిప్రోలు, జనవరి 5: రామనామక్షేత్రం అద్దేపల్లిలో జరుగుతున్న శ్రీరామ నామ స్మరణకోటి మహోత్సవాలలో భాగంగా శుక్రవారం శ్రీరామ పట్టాభిషేకం వైభవంగా నిర్వహించారు. పట్టాభిరామ ప్రభువు నగరోత్సవం చేశారు. మచిలీపట్నంకు చెందిన భాగవతార్ ఎం.రాంబాబు హరికథ భక్తులను అలరించింది. ప్రసన్న ఆంజనేయస్వామికి ఆకుపూజను వేల్పూరి శ్రీనివాసరావు, సునీత దంపతులు నిర్వహించారు. కార్యక్రమంలో కె.వెంకటేశ్వరరావు, కె.ఆంజనేయులు, కె.దుర్గా ప్రసాద్, శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

### చౌక ధరల దుకాణాల తనిఖీ..

కొల్లూరు, జనవరి 5 : చౌక ధరల దుకాణాలను ప్రత్యేక బృందాలు గురువారం రాత్రి ఆకస్మిక తనిఖీలు చేశారు. మండల కేంద్రం కొల్లూరులో రేషన్ దుకాణాలను జిల్లా తూనికల అధికారి పి.లిల్లీ తనిఖీ చేశారు. చంద్రన్న కానుకలు నిత్యావసర సరుకులు లబ్ధిదారులకు సక్రమంగా అందుతున్నాయా లేదా అని తనిఖీలు చేస్తున్నట్లుగా ఆమె పేర్కొన్నారు.

## బిల్లు ఉపసంహరించాలని డిమాండ్

తెనాలి అర్బన్, జనవరి 5 : డ్రైవర్ల పాలిట యమపాశంగా మారిన రహదారి భద్రత బిల్లును ఉపసంహరించుకోవాలని సీఐటీయూ డివిజన్ అధ్యక్షుడు ములకా శివసాంబిరెడ్డి డిమాండ్ చేశారు. బిల్లుకు నిరసనగా శుక్రవారం కార్మికులతో ర్యాలీ నిర్వహించారు. డివిజన్ కార్యదర్శి షేక్ హుస్సేన్‌వలి మాట్లాడుతూ డ్రైవర్లు లేని విదేశీ వాహనాలను బీజేపీ ప్రభుత్వం అనుమతించేందుకు ప్రయత్నిస్తోందని విమర్శించారు. కార్యక్రమంలో ముద్దన సాంబశివరావు, భీమవరపు శ్రీనివాసరావు, విశ్వేశ్వరరావు, బాలిరెడ్డి, నాగరాజు, సుబ్రహ్మణ్యం, జోనేష్, మోహనరావు పాల్గొన్నారు.

## జన్మభూమి విజయవంతం చేయాలి

తెనాలి అర్బన్, జనవరి 5 : జన్మభూమి విజయవంతం చేయాలని జడ్పీటీసీ అన్నాబత్తుని జయలక్ష్మి చెప్పారు. మండలంలోని అంగలకుదురులో హైస్కూల్ విద్యార్థులతో శుక్రవారం ర్యాలీలో పాల్గొన్నారు. ఎంపీపీ సూర్యదేవర వెంకట్రావు మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా జన్మభూమి సభలో ప్రజలు సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు.

## బడి రుణం తీర్చుకుందాం

కొల్లూరు, జనవరి 5 : బడి రుణం తీర్చుకుందాం శుక్రవారం నిర్వహించారు. మండలంలోని సుగ్గునలంక ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నాన్ రెసిడెంట్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జన్మభూమి సభలో బ్యాగులు, బెల్టులు, ఐడీ కార్డులు, మాస్, నోటు పుస్తకాలను ఎంపీపీ డాక్టర్ కనగాల మధుసూదన ప్రసాద్ అందజేశారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు గోగ సాంబశివరావు, కార్యదర్శి సాంబశివరావు, సభ్యులు పాల్గొన్నారు.

## రేపు వైద్య శిబిరం

తెనాలి అర్బన్, జనవరి 5 : మార్కెట్ యార్డులో ఆదివారం నేత్ర వైద్య శిబిరం నిర్వహించనున్నారు. శంకర కంటి ఆసుపత్రి అంధత్వ నివారణ సంస్థ సహకారంతో కుమార్ పంప్స్ సంస్థ ఆధ్వర్యంలో శిబిరం జరుగుతుంది.

## యార్డు పాలకవర్గ నియామకం ఏకపక్షం

### మండల టీడీపీ నేతలు

దుగ్గిరాల, జనవరి 5: దుగ్గిరాల యార్డు పాలకవర్గ నియామకంలో మండల పార్టీ నేతలతో సంబంధం లేకుండా నియోజకవర్గ ఇన్‌చార్జి ఏకపక్ష నిర్ణయం తీసుకున్నారని యార్డు మాజీ వైస్‌చైర్మన్ మొవ్వా చంద్రశేఖరరావు విమర్శించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరుల తో ఆయన మాట్లాడారు. పాలకవర్గం విషయంలో పార్టీలో సీనియర్ నేతల నిర్ణయాన్ని తీసుకోవాలని, జిల్లా, నియోజకవర్గ నేతల దృష్టికి పలుమార్లు తీసుకువెళ్లినా పట్టించుకోలేదన్నారు. ఇంటింటికీ టీడీపీ విజయవంతంగా పూర్తి చేశామని తెలిపారు. ప్రధాన కార్యదర్శి యేమినేని కోటేశ్వరరావు మాట్లాడుతూ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారికి పదవులిచ్చారని అన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు గూడూరు వెంకట్రావు మాట్లాడుతూ నియోజకవర్గ, జిల్లా నేతలు, యార్డు పాలకవర్గం ఎంపిక భిన్నమైన రీతిలో వ్యవహరించారని, పార్టీ అభివృద్ధికి సమష్టిగా తోడ్పడేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. మండల, గ్రామపార్టీ అధ్యక్ష, కార్యదర్శులు, సీనియర్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామాల్లో విద్యార్థుల మనబడి ర్యాలీ

ఈపూరు, జనవరి5: మండలంలోని వివిధ గ్రామాల్లో శుక్రవారం మనబడి కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు, ప్రజాప్రతినిధులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాఠశాలలో టీఎల్ఎం మేళా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాపర్ల రామాంజమ్మ, సర్పంచ్ మోదుగుల నరసింహారావు, జన్మభూమి మండల కమిటీ సభ్యుడు రాపర్ల జగ్గారావు, ఉపసర్పంచ్ దండే సురేష్, విడపలపాటి హనుమయ్య,కొలగాని ప్రసాదు,ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, ఉమాలక్ష్మి , ఆంజనేయులు, గాయత్రీ, మాధురి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షిప్తం

### ఆదర్శ పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

ఈపూరు, జనవరి 5: ఈపూరులోని ఆదర్శ పాఠశాలలో ఆరో తరగతి ప్రవేశం కోసం దరఖాస్తు చేసుకోవచ్చని ప్రిన్సిపాల్ వేళంగిణి మేరీ ఒక ప్రకటనలో కోరారు. ఇంగ్లీషు మీడియంలో బోధన ఉంటుం దన్నారు. ఐదవ తరగతి విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా ఈ నెల 10 నుంచి 16 వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రూ.50, ఇతరులకు రూ.100 రుసుం చెల్లించాల్సి ఉంటుందని అన్నారు. పూర్తి చేసిన ధరఖాస్తులను కులం, ఆదాయం సర్టిఫికెట్లతో పాస్‌పోర్టు సైజు ఫొటో జతచేసి ఈపూరు ఆదర్శ పాఠశాల కార్యాలయంలో అందజేయాలని సూచించారు. ఏప్రిల్ 8న ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు.

### మోడల్ పాఠశాల ప్రవేశానికి...

వినుకొండ రూరల్, జనవరి 5: మండలంలోని చీకటీగలపాలెం గ్రామంలో ఆదర్శ పాఠశాల 6వ తరగతి ప్రవేశానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ వి.పద్మావతి శుక్రవారం తెలిపారు. ఈ నెల 16 నుంచి ఫిబ్రవరి 16 లోపు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు పాఠశాలలో సంప్రదించాలని అన్నారు.

### బీసీ సంఘం సమావేశం

వినుకొండ, జనవరి 5: స్థానిక పల్నాడు రోడ్డులో బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో సంఘ సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా రాష్ట్ర వడ్డెర ఫెడరేషన్ చైర్మన్ దేవళ్ల మురళి మాట్లాడుతూ వడ్డెరలను మొట్టమొదటి సారిగా గుర్తించిన పార్టీ టీడీపీ అని, వడ్డెర ఫెడరేషన్ ద్వారా మూడేళ్లలో రూ.82కోట్లు కేటాయించారని కొనియాడారు. వడ్డెర కులంలో కార్మికులు ఎక్కువగా ఉన్నారని, సరైన పనులు లేక ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లి ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. చంద్రన్నబీమా ద్వారా సీఎం చంద్రబాబునాయుడు ప్రతికుటుంబాన్ని ఆదుకుంటూన్నారని అన్నారు. బీసీలకు చంద్రన్న పెళ్లికానుక రూ.30వేలు ఇస్తున్నట్లు తెలియజేశారు. ఈ ప్రభుత్వ పథకాలను ప్రతిఒక్కరూ ఉపయోగించుకోవాలన్నారు. ఈ సమావేశంలో వడ్డెర సంఘం రాష్ట్ర నాయకులు బత్తుల లక్ష్మీకాంతయ్య, పీట్ల శివశంకర్, బీసీ నాయకులు వేముల శ్రీను, గంజి వాసు, చల్లా రమణయ్య, బత్తుల శ్రీను, గంజి శేషయ్య, గంజి ఏడుకొండలు, ఉప్పు ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వడ్డెర ఫెడరేషన్ సభ్యులు

# విద్యతోనే అభివృద్ధి సాధ్యం : ఎమ్మెల్యే జీవీ

వినుకొండ, జనవరి 5: విద్యతోనే అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. పట్టణంలోని 10, 11, 12 వార్డుల్లో 5వ విడత జన్మభూమి-మా ఊరు కార్యక్రమాలు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా వార్డుల్లో చంద్రన్న కానుకలు, మంజూరైన నూతన రేషన్‌కార్డులు, పెన్షన్లు, డ్వాక్రా మహిళలకు మంజూరైన రుణాలను ఆయన పంపిణీ చేశారు. 10వ వార్డులో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఎమ్మెల్యే జీవీ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమపథకాలు పారదర్శకంగా అందేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నామన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన కాల్‌సెంటర్ 1100ను ప్రతి ఒక్కరు వినియోగించాలని కోరారు. డ్వాక్రా మహిళలకు చంద్రన్న పసుపు కుంకుమ, బ్యాంక్ లింకేజీ, స్కాలర్‌షిప్‌ల చెక్కులను అందజేశారు. గర్భిణులకు సీమంతాలు, చిన్నారులకు భోగిపళ్లు పోసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ కమిషనర్ డి.రవీంద్ర, మున్సిపల్ చైర్‌పర్సన్ సమీరాషమీమ్ ఖాన్ తదితర అధికారులు పాల్గొన్నారు.



డ్వాక్రా మహిళలకు రుణాలు అందజేస్తున్న ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

### మండలంలో...

వినుకొండరూరల్, జనవరి 5: మండలంలోని నడిగడ్డ గ్రామంలో ఎంపీడీవో రాధాకృష్ణ, ఉమ్మడివరంలో తహసీల్దార్ షేక్ గౌస్ బుడేసాహెబ్, గోనుగుంట్లవారిపాలెంలో ఈవోపీఆర్‌డీ లిల్లీపుష్పం ఆధ్వర్యంలో జన్మభూమి-మాఊరు కార్యక్రమాలను శుక్రవారం నిర్వహించారు. ఆయా గ్రామాల జన్మభూమి-మాఊరు కార్యక్రమాల్లో అధికారులు జన్మభూమి ప్రతిజ్ఞ చేసి అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించారు. ఆయా గ్రామాల్లో అధికారులు కబడ్డీ ఆడి యువతను ఉత్సాహపరిచారు. నడిగడ్డలో 70 దరఖాస్తులు, ఉమ్మడివరం గ్రామంలో 12దరఖాస్తులు, గోనుగుంట్లవారిపాలెంలో 20 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. అంగన్‌వాడి ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతాలు, సంక్రాంతి సందర్భంగా పిల్లలను భోగిపళ్లు పోసి ఆశీర్వదించారు.

### రాష్ట్రంలో పేదల ప్రభుత్వం..

శావల్యాపురం, జనవరి 5: రాష్ట్రంలో పేదల ప్రభుత్వం నడుస్తుందని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. మండలంలోని కనమర్లపూడి, పొట్లూరు, శావల్యాపురం గ్రామాల్లో శుక్రవారం జన్మభూమి కార్యక్రమాలు జరిగాయి. ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు రైతు రథం పథకం ద్వారా ట్రాక్టర్లను, చంద్రన్న కానుకలను అందజేశారు. వెలుగు ద్వారా విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను పంపిణీ చేశారు. పొట్లూరులో సీసీ రోడ్లకు భూమిపూజ, గర్భిణులకు సీమంతాలు, అంగన్‌వాడి చిన్నారులకు భోగిపళ్లతో ఆశీర్వదించి అంగన్‌వాడి స్టాల్స్‌ను పరిశీలించారు. శావల్యాపురం, పొట్లూరు గ్రామాల్లో పాఠశాలల విద్యార్థులు నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమాల్లో ఎంపీపీ యరమాసు అనంతమ్మకోటేశ్వరరావు, జడ్పీటీసీ రవికుమార్, స్పెషలాఫీసర్, నెడ్‌కాప్‌పీడీ హరనాథబాబు, డీసీ చెరుకూరి కోటినారాయణ, మండల జన్మభూమి కమిటీ సభ్యులు పారా హైమారావు, బోడెపూడి ప్రసాద్, గడిపూడి విశ్వనాథం, గోరంట్ల హనుమంతరావు, జుంజు యోహాను, సర్పంచ్‌లు బోడెపూడి అంజలీప్రసాద్, గడిపూడి సుందరమ్మ, ముట్లూరి ఎమేలమ్మ, ఎంపీడీవో చంద్రశేఖర్, తహసీల్దార్ కోటేశ్వరరావు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

### నడిగడ్డ అభివృద్ధికి కృషి..

వినుకొండరూరల్, జనవరి 5: నడిగడ్డ గ్రామ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తాని ప్రముఖ పారిశ్రామికవేత్త బోడెపూడి వెంకటసుబ్బారావు (బీఎస్ఆర్) తెలిపారు. శుక్రవారం నడిగడ్డ గ్రామంలో జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గ్రామంలో రూ.4లక్షలతో చర్చికి ప్రహరీ నిర్మించడం జరిగిందని, ప్రతిఒక్కరూ సామాజిక బాధ్యతగా సేవా కార్యక్రమాలు చేయడం ద్వారా గ్రామాలు త్వరితగతిన అభివృద్ధి సాధిస్తాయని అన్నారు. మున్ముందు గ్రామంలో ఆర్వో ప్లాంట్‌ను స్థాపించి ప్రతిఒక్కరికి మినరల్ వాటర్‌ను సరఫరా చేయడం జరుగుతుందని అన్నారు. అనంతరం జెడ్పీ హైస్కూల్ క్రీడాకారులకు రూ.15వేలు విలువ చేసే క్రీడాసామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంపీపీ యాదగిరి రామయ్య, సర్పంచ్ పోగుల పద్మ, ఎంపీడీవో రాధాకృష్ణ, టీడీపీ నాయకులు బోడెపూడి గోవిందరాజులు, గాడిపర్తి నాగేశ్వరరావు, డాక్టర్ బోడెపూడి హనుమయ్య, వెలుగు, డ్వాక్రా సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

### పమిడిపాడులో..

నూజెండ్ల, జనవరి 5 : మండలంలోని పమిడిపాడులో ఎంపీడీవో టి.రవికుమార్, తెల్లపాడులో తహసీల్దార్ సీహెచ్. పద్మాదేవి, మారెళ్లవారిపాలెంలో ఈవోపీఆర్‌డీ పి.శ్రీనివాసరావులు జన్మభూమి-మాఊరు కార్యక్రమాలను శుక్రవారం నిర్వహించారు. పమిడిపాడులో నియోజకవర్గ స్పెషలాఫీసర్, డిప్యూటీ కలెక్టర్ విజయ్‌చందర్, మండల స్పెషలాఫీసర్ ఆదినారాయణారావు ప్రభుత్వ ప్రాధాన్యతను తెలియజేస్తూ విద్యావికాసంపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. మోడల్ స్కూల్ విద్యార్థులు ర్యాలీ చేపట్టారు. ఆటలు, సైన్స్ ఎగ్జిబిషన్, వక్తృత్వ, వ్యాసరచన పోటీలు జరిగాయి. జన్మభూమి లోగో ఆకృతిగా ఏర్పడి చూపరులను ఆకట్టుకున్నారు. మారెళ్లవారిపాలెంలో విద్యార్థులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో జడ్పీటీసీ మురుగుల ఆదెమ్మ, ఎంపీపీ నంబుల అంజమ్మ, మాజీ ఎంపీపీ లగడపాటి వెంకట్రావు, మండల పార్టీ అధ్యక్షులు రావుల మల్లేశ్వరరావు, నంబుల గుర్నాధరావు, సర్పంచ్‌లు కొమ్మా వెంకాయమ్మ, మారెళ్ల పేరిరెడ్డి, ఎంపీటీసీ ప్రేమానందం తదితరులు పాల్గొన్నారు.

### మహిళల అభివృద్ధి కోసం...

ఈపూరు, జనవరి 5: ప్రతి మహిళ ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపీపీ రాపర్ల రామాంజమ్మ అన్నారు. మండలంలోని బొమ్మరాజుపల్లి, భద్రుపాలెం గ్రామాల్లో శుక్రవారం జన్మభూమి గ్రామ సభలు నిర్వహించారు. తహసీల్దారు టీ ప్రశాంతి మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలను సభ దృష్టికి తీసుకు వస్తే పరిష్కరించడం జరుగుతుందన్నారు. అనంతరం బొమ్మరాజుపల్లి తండా, నాగార్జున తండా, బొమ్మరాజుపల్లి, భద్రుపాలెం గ్రామస్థులకు చంద్రన్న కానుకలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల జన్మభూమి కమిటీ సభ్యుడు జగ్గారావు, సర్పంచ్ హర్జానాయక్, చొక్కా పార్వతమ్మ, జడ్పీటీసీ బందెల కన్నయ్య, ఉపఎంపీపీ కాటం సైదమ్మ, ప్రత్యేకాధికారిని సుభాషిని, ఎంపీడీవో బూసిరెడ్డి, ఏఈలు సతీష్, నరేంద్రరెడ్డి, ఎంఈవో గోవిందరాజులు, సీడీపీవో కే ప్రవీణ, ఏపీఎం సతీష్, టీడీపీ గ్రామ అధ్యక్షుడు బాబు, మరియదాసు, కోటేశ్వరరావు, పిండి యలమంద, తదితరులు పాల్గొన్నారు.

### బొల్లాపల్లిలో..

బొల్లాపల్లి, జనవరి 5 : మండలంలోని కనుమలచెరువు, రావులాపురం, అయ్యన్నపాలెం గ్రామాల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమాల్లో స్పెషలాఫీసర్ రమేష్‌బాబు, తహసీల్దార్ కె.సాంబశివరావు, ఎంపీడీవో ఎం.అశోక్‌బాబు నిర్వహించారు. కనుమలచెరువులో ముందుగా మహిళలకు ముగ్గుల పోటీలు, స్కూల్ విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి పెమ్మసాని నాగేశ్వరరావు మాట్లాడుతూ పేదల సంక్షేమమే టీడీపీ ధ్యేయమన్నారు. అనంతరం విద్యార్థులకు వెలుగు ఆధ్వర్యంలో స్కాలర్‌షిప్‌ల పంపిణీ, అంగన్‌వాడీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శించారు. చంద్రన్నకానుకలు, నూతన రేషన్‌కార్డులు, పెన్షన్లు పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్‌లు ఈ. ఎర్రయ్య, దేవయ్య, వెంకటేశ్వర్లు, మండల టీడీపీ అధ్యక్షులు ఆరికట్ల వాసుదేవరెడ్డి, హెచ్‌ఎం రాజేశ్వరరావు, ఎంసీటీసీలు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## వినుకొండను ఉద్యాన పంటల కేంద్రంగా చేయడమే లక్ష్యం

నూజెండ్ల, జనవరి 5: వినుకొండను ఉద్యాన పంటల కేంద్రంగా తయారు చేయడం ద్వారా రైతులకు ప్రయోజనకరంగా ఉంటుందని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. మండల కేంద్రంలో గురువారం రాత్రి జరిగిన శ్రీరామయోగిస్వామి తిరునాళ్ల సందర్భంగా టీడీపీ అభిమానులు ఏర్పాటు చేసిన ప్రభలపై ఆయన మాట్లాడారు. బొల్లాపల్లిలో రిజర్వాయర్‌ను నిర్మించడం ద్వారా వినుకొండ ప్రాంతం సస్యశ్యామలం అవుతుందన్నారు. టీడీపీ అభిమానులు నిర్మించిన రెండు ప్రభలపై ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులును శాలువాలు, పూలదండలతో టీడీపీ నాయకులు సన్మానించారు. కార్యక్రమాల్లో టీడీపీ నాయకులు పాల్గొన్నారు. అలాగే, కాంగ్రెస్ అభిమానులు ఏర్పాటు చేసిన ప్రభపై డీసీసీ అధ్యక్షుడు మక్కెన మల్లికార్జునరావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేదలకు న్యాయం జరుగుతుందని అన్నారు. కాగా, వైసీపీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన ప్రభపై ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బొల్లా బ్రహ్మనాయుడు మాట్లాడుతూ జన్మభూమి కమిటీలు అన్యాయాలు, అక్రమాలు చేస్తున్నారని ఆరోపించారు. ఉపాధిహామీ పథకం అమలులో కూలీలకు అన్యాయం చేస్తూ టీడీపీ నాయకులు లబ్దిపొందుతున్నారన్నారు.



ఎమ్మెల్యే జీవీని సన్మానిస్తున్న టీడీపీ నాయకులు

## జన్మభూమిపై విద్యార్థుల ర్యాలీ

బొల్లాపల్లి, జనవరి 5: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులతో జన్మభూమి-మాఊరు కార్యక్రమంపై గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వెల్లటూరు హెచ్ఎం జి.బి.చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల కోసం ఉచితపుస్తకాలు, మధ్యాహ్న భోజన పథకం, స్కాలర్‌షిప్‌లు, ఆరోగ్య రక్ష, పేదవిద్యార్థులకు సైకిళ్ల పంపిణీ, వివిధ సేవాకార్యక్రమాలను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బేతపూడి వెంకటేశ్వర్లు, దాసరి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పీడబ్ల్యూయూడీ క్యాలెండర్ ఆవిష్కరణ

వినుకొండ, జనవరి 5 : పీడబ్ల్యూయూడీ వర్క్‌షాప్, కెనాల్ వర్కర్స్ యూనియన్ నూతన క్యాలెండర్‌ను ఏఐటీయూసీ కార్యాలయంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఐ ఏరియా కార్యదర్శి ఎ.మారుతివరప్రసాదరావు మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా ప్రతికార్మికుడు శ్రమించి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని అన్నారు. వర్క్‌చార్జెడ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఇన్సాఫ్ ఏరియా కార్యదర్శి ఎస్.కె.సిలార్, కరిముల్లా ఖాన్, ఎం.ఎ.సాలార్, ఎం.కాలేషాబేగ్, ఎం.అహ్మద్, కె.నారాయణ, పి.పుల్లయ్య, ఖాశీంపీర, ఎన్ఎస్‌పీ సిబ్బంది తదితరులున్నారు.

## ఎన్టీఆర్, పరిటాల విగ్రహాల శిలాఫలకాలు ధ్వంసం


ధ్వంసమైన శిలాఫలకాలు

శావల్యాపురం, జనవరి 5: స్థానిక సెంటర్‌లో ఉన్న ఎన్టీఆర్, పరిటాల రవీంద్ర విగ్రహాలకు ఏర్పాటు చేసిన శిలాఫలకాలను గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. 13 సంవత్సరాల క్రితం ఈ శిలాఫలకాలను ఏర్పాటు చేశారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్ఐ వెంకటసురేష్ సంఘటనాస్థలాన్ని పరిశీలించారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమానికి వచ్చిన స్థానిక ఎమ్మెల్యే, జిల్లా టీడీపీ అధ్యక్షుడలు జీవీ ఆంజనేయులు గ్రామాల్లో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా నేరస్తులను త్వరగా పట్టుకోవాలని పోలీసులను ఆదేశించారు.

## తాపీ కార్మికుల కూలి రేట్ల పెంపుదల


నూతన కార్యవర్గాన్ని సన్మానిస్తున్న కార్మికులు

వినుకొండ, జనవరి 5: తాపీ కార్మికుల కూలి రేట్లను పెంపుదల చేసినట్లు యూనియన్ గౌరవాధ్యక్షుడు సంద్రపాటి సైదా, ఏఐటీయూసీ ఏరియా అధ్యక్షుడు ఎ.మారుతివరప్రసాద్ తెలిపారు. స్థానిక ఏఐటీయూసీ అనుబంధ కార్మికులైన తాపీవర్కర్స్ యూనియన్ సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెరిగిన నిత్యావసర వస్తువుల రేట్లకు అనుగుణంగా కూలీ రేట్లను పెంచడం జరిగిందని అన్నారు. మేస్త్రికి రూ.500, కూలీకి రూ.370 చొప్పున నిర్ణయించడం జరిగిందన్నారు. అనంతరం యూనియన్ నాయకులను కార్మికులు ఘనంగా సన్మానించారు.

## సంక్షిప్త సమాచారం..

### ప్రచార రథానికి స్వాగతం

బాపట్ల జనవరి 5 : తిరుమల తిరుపతిదేవస్థానం నుంచి శుక్రవారం బాపట్లకు చేరిన ప్రచార రథానికి సమరసత సేవా ఫౌండేషన్ సభ్యులు స్వాగతం పలికారు. శనివారం రామ్‌నగర్‌లో జరగనున్న శ్రీనివాస కల్యాణానికి ఈ రథాన్ని తీసుకొచ్చినట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొనాలని డాక్టర్ ఎస్.శ్రీనివాస్,చిల్లా సత్యనారాయణ, రామిశెట్టి నరసింహారావు, పులుగు వెంకటేశ్వరరెడ్డి, బెజవాడ వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

### పెన్షన్ సాధన సమితి నూతన కమిటీ ఎన్నిక

బాపట్లటౌన్ జనవరి 5 : ఏపీఎన్జీవో అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం పెన్షన్ సాధన సమితి నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కమిటీలో కన్వీనర్‌గా పి.నాగేశ్వరరావు, సభ్యులుగా మద్దాల సురేష్, గాజుల కిరణ్‌కుమార్, జి.ఇస్సాకు, పి.తాతాయ్య, జి.రాజశేఖర్, బి.ప్రసాద్, పి.వెంకటేశ్వర్లు తదితరులను ఎన్నికైనట్టు కన్వీనర్ నాగేశ్వరరావు తెలియజేశారు.

### అక్రమాలకు పాల్పడితే చర్యలు

**తహసీల్దార్ తిరుమలశెట్టి వల్లయ్య**

బాపట్ల జనవరి 5 : రేషన్ డీలర్లు అక్రమాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ వల్లయ్య హెచ్చరించారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రేషన్ సరుకులు అక్రమ రవాణా చేసినా, ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న సంక్రాంతి కానుకను దుర్వినియోగం చేసినా క్రిమినల్ కేసులు పెడుతామన్నారు. డిప్యూటీ తహసీల్దార్ రమేష్ కుమార్ ఆధ్వర్యంలో ప్రతిరోజు దుకాణాల తనిఖీ ఉంటుందన్నారు. తనిఖీలో పట్టుబడిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

## సినిమా గైడ్

| | |
|---|---|
| విజయకృష్ణ (ఏసీ) | -ఎంసీఏ |
| అన్నపూర్ణ | - ఒక్క క్షణం |
| శ్రీనివాస | -గృహం |
| అలంకార్ | - వివేకం |
| తిరుమల పిక్చర్ ప్యాలెస్ (కర్లపాలెం) | - అదిరింది |
| విజయలక్ష్మి (ఖాజీపాలెం) | - గృహం |
| వెంకటరమణ పిక్చర్ ప్యాలెస్ (పిట్టలవానిపాలెం) | - జైలవకుశ |

## బాపట్ల కూరగాయల ధరలు (రూ.) 1 కిలో

వంకాయలు:30, బీర:40, బెండ:35, టమోట:10 దొండ:20, దోస:20, పెద్ద కాకర:20, చిన్న కాకర:35, క్యారెట్:50, క్యాబేజి:16, పచ్చిమిర్చి:20, చేమ:35, బంగాళదుంప:16, ములక్కాయ:10, సొరకాయ:15, కీరదోస:25, గోరుచిక్కుడు:20, పెద్దచిక్కుడు: 30.

# ప్రతి అర్జీ పరిష్కరిస్తాం.. నూరుశాతం అభివృద్ధి సాధిస్తాం : ఎమ్మెల్సీ




సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్

బాపట్ల జనవరి 5 : జన్మభూమి కార్యక్రమానికి వచ్చే ప్రతి అర్జీని పరిష్కరిస్తామని, మార్చి నాటికి నూరుశాతం రోడ్లు నిర్మిస్తామని ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ స్పష్టం చేశారు. బాపట్ల పట్టణంలోని 4,5 వార్డులకు సంబంధించి పొట్టి శ్రీరాములు పార్కు వద్ద జన్మభూమి-మాఊరు గ్రామసభను నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ టి.వెంకటకృష్ణయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ సతీష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రజల సమస్యలు పెద్దఎత్తున పరిష్కరించేందుకు జన్మభూమి ద్వారా అన్ని శాఖల అధికారులతో మీ ముందుకొచ్చామన్నారు. చేసిన పనులు గురించి వివరించడంతోపాటు ప్రజలకు అందిస్తున్న సేవలను తెలియజేస్తూ వారి సమస్యలు తెలుసుకునేందుకు జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమస్యల పరిష్కారంలో నూరుశాతం సఫలమయ్యాయమని ఆయన అన్నారు. గత జన్మభూమిలో వచ్చిన ప్రతి అర్జీని పరిష్కరించినట్లు తెలిపారు. బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా పెద్దఎత్తున రుణ సౌకర్యం కల్పించి స్వయం ఉపాధి అవకాశాలు ఏర్పాటు చేసుకొని ఆర్థికాభివృద్ధి సాధించే విధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. అర్హతగలవారు ఇంకా ఉంటే పెన్షన్‌లు, రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అనంతరం లబ్ధిదారులకు రేషన్‌కార్డులు, పెన్షన్ మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. చంద్రన్న సంక్రాంతి కానుకను అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ తోట మల్లేశ్వరి, వైస్‌ఛైర్మన్ లేళ్ల రాంబాబు, కౌన్సిలర్ పరిశా రమేష్‌గౌడ్, నక్కల ప్రమీల, తెలుగుదేశం పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి బండి శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి తోటనారాయణరావు, జి.గిరిజారాణి, తాతా చినబాబు, వై.నాగరాజు, చల్లా ధనలక్ష్మీ, ఎం.డి తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

అదేవిధంగా 18, 27, 29 వార్డులలో కూడా జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని మూలపాలెం, వెస్ట్ బాపట్ల గ్రామ పంచాయతీలలో కూడా జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాలలో తెలుగుదేశం పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు తానికొండ దయాబాబు, కావూరి శ్రీనివాసరెడ్డి, తెలుగురైతు జిల్లా అధ్యక్షులు రావిపూడి నాగమల్లేశ్వరరావు, ఎంపీపీ మానం విజేత, బడుగు నాగేశ్వరరావు, చాట కొండసాయిరాం, పకృద్దీన్, చప్పిడి వెంకటేశ్వరరావు, ఐనంపూడి యోహాను, చింతా దేవసహాయం తదితరులు పాల్గొన్నారు.

# 'ఆపదలో ఉన్న కుటుంబాలను ఆదుకుంటాం'

బాపట్ల, జనవరి 5: అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థికస్థోమత లేక ఇబ్బంది పడుతున్న అన్ని కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని తెలుగుదేశం పట్టణాధ్యక్షులు తానికొండదయాబాబు తెలిపారు. బాపట్ల పట్టణంలోని వివిధ వార్డులకు చెందిన 5కుటుంబాలవారికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా చెక్కులను శుక్రవారం పంపిణీ చేశారు. బాధిత కుటుంబాల ఇళ్ళకు పార్టీశ్రేణులతో కలిసి వెళ్ళి ఆయన చెక్కులు అందజేశారు. ఎమ్మెల్సీ అన్నంసతీష్ ప్రభాకర్ ఆధ్వర్యంలో వీటిని పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. 21వవార్డుకు చెందిన శ్రీనివాసుల శాంతకుమారికి 30వేల రూపాయలు, వెక్కలగడ్డ భావన్నారాయణకు 20వేల రూపాయలు, భీమావారిపాలెంకు చెందిన కారుమూరి శ్రీనివాసరావుకు 1,02,400 రూపాయలు, ఎస్ఎన్‌పి అగ్రహారంకు చెందిన గొలపల రామచంద్రరావుకు 70,200 రూపాయలు, 34వవార్డుకు చెందిన ఆవులమంద పుష్పాలకు 30వేల రూపాయల చొప్పున మొత్తం 2,52,600 రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి నారాయణరావు, జి.శ్రీనివాసరావుయాదవ్, ఎన్.హనువంతరావు, వైస్‌ఛైర్మన్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబాలకు సీఎం సహాయ నిధి చెక్కు అందజేస్తున్న టీడీపీ పట్టణ అధ్యక్షుడు దయాబాబు తదితరులు



పోతనకట్టవారిపాలెంలో మాట్లాడుతున్న ఎంపీపీ వెంకటసులోచన



పిట్టువారిపాలెం సభలో మాట్లాడుతున్న జన్మభూమి ప్రత్యేకాధికారి ఉషారాణి

# త్వరలో చంద్రన్న పెళ్ళి కానుక : ఉషారాణి

పిట్టువారిపాలెం (పిట్టలవానిపాలెం) జనవరి 5 : చంద్రన్న పెళ్ళి కానుక ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు వివాహ కానుకగా రూ.50వేలను రెండు విడతలుగా త్వరలో అందజేయనున్నట్లు జన్మభూమి స్పెషలాఫీసర్ ఉషారాణి తెలిపారు. మండలంలోని ఖాజీపాలెం శివారు పిట్టువారిపాలెంలో జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, బీసీలకు మాత్రం 30వేలు అందిస్తారన్నారు. పెళ్ళికుమార్తెకు 18ఏళ్లు , పెళ్ళికుమారుడు 21 సంవత్సరాలు నిండి ఉండాలన్నారు. లగ్నపత్రిక రాసుకున్న రోజున సగం, పెళ్ళిరోజున మరో సంగం నగదు అకౌంట్‌లో జమ చేస్తారన్నారు. కులాంతర వివాహం చేసుకున్నా ఈ పథకం వర్తిస్తుందన్నారు. వికలాంగులను వివాహం చేసుకుంటే లక్ష నగదు అందిస్తుందన్నారు. తొలుతు ప్రతిజ్ఞ చేశారు. అనంతరం రేషన్ కార్డులు, డ్వాక్రా రుణాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ సిహెచ్.సుధారాణి, సర్పంచ్ పిట్టు విఘ్నేశ్వరరెడ్డి, పిట్టు సాంబశివమ్మ, వ్యవసాయాధికారి లోకేశ్వరి, ఎంఈవో ఉయ్యూరి వెంకటేశ్వరరావు, అధికారులు గ్రామస్థులు పాల్గొన్నారు.

### పేదల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం : ఎంపీపీ

పోతనకట్టవారిపాలెం (పిట్టలవానిపాలెం) జనవరి 5 : అన్ని వర్గాల పేదల అభ్యున్నతే తెలుగుదేశం పార్టీ ధ్యేయమని ఎంపీపీ బొలగాని వెంకటసులోచన అన్నారు. మండలంలోని ఖాజీపాలెం శివారు పోతనకట్టవారిపాలెంలో జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, ప్రజల కష్టాలు తెలుసుకొని వారిని ఆదుకోవాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు శ్రీకారం చుట్టారని అన్నారు. అర్హులైన వారికి పింఛన్లు, డ్వాక్రా రుణాలు, స్కాలర్‌షిప్‌లు అందజేస్తున్నామన్నారు. పక్కాగృహాలు, రేషన్‌కార్డులు, పింఛన్లు కావాలని కోరుతూ పలువురు అర్జీదారులు అందజేశారని తెలిపారు. అనంతరం ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అన్నపూర్ణ గర్భిణులకు సీమంతం చేశారు. అంగన్‌వాడీ కార్యకర్తలు స్టాల్స్‌ను ఏర్పాటు చేసి, ఆకుకూరలు, వివిధ వంటకాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో సర్పంచ్ యెనుముల కృష్ణకుమారి, ఈవోపీఆర్డీ సుజాత, ఏపీఎం సుజాత, ఉషారాణి, ఆర్ఐ స్వప్న, విద్యుత్ శాఖ ఏఈ పి.శ్రీనివాసరావు, హౌసింగ్ ఏఈ శ్రీనివాసరావు, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

### యాదవులకు సముచిత స్థానాన్ని కల్పించాలి

- **అఖిల భారత యాదవ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు సాంబయ్య**

బాపట్లటౌన్ జనవరి 5: దేశంలో అధిక సంఖ్యలో ఉన్న యాదవులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సముచిత స్థానాన్ని కల్పించాలని అఖిల భారత యాదవ సంఘం బాపట్ల నియోజకవర్గ అధ్యక్షుడు అంకపల్లి సాంబయ్య అన్నారు. శుక్రవారం స్థానిక యాదవ కల్యాణమండపంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, దేశంలో యాదవులు 23.4శాతం, ఆంధ్రప్రదేశ్‌లో 16.8శాతం ఉన్నారన్నారు. వారికి ప్రభుత్వాలు రాజకీయంగా ప్రాధాన్యం ఇవ్వడంలేదని విమర్శించారు. ఇప్పటికి కూడా యాదవులు ఆవులు, గొర్రెలు కాచుకుంటూ జీవిస్తున్నానని తెలిపారు. యాదవులకు ప్రభుత్వం ప్రత్యేక కార్పోరేషన్‌ను ఏర్పాటు చేసి, 10వేల కోట్లు బడ్జెట్‌తో సబ్సిడీపై రుణాలను అందించాలని కోరారు. ప్రధాన కార్యదర్శి గవిని సుధాకర్‌బాబు మాట్లాడుతూ, ఈ నెల 7వ తేదీన స్థానిక ఎన్జీవోహోమ్‌లో నియోజకవర్గ యాదవ మహాసభ జరుగుతుందని తెలిపారు. సమావేశంలో గవిని హరిప్రసాద్, చప్పిడి వెంకట్రావు, కె.సాంబయ్య, స్వర్ణచెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాలకు అతీతంగా సంక్షేమ ఫలాల అందజేత

## కల్లుగీత ఫైనాన్స్ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ జయప్రకాష్ నారాయణగౌడ్



గ్రామసభలో ప్రసంగిస్తున్న కల్లుగీత ఫైనాన్స్ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ తాతా జయప్రకాష్‌నారాయణగౌడ్

బాపట్ల జనవరి 5 : రాజకీయాలకు అతీతంగా ప్రజలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సంక్షేమ ఫలాలు అందిస్తున్నట్లు కల్లుగీత ఫైనాన్స్ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ తాతా జయప్రకాష్ నారాయణగౌడ్ తెలిపారు. మండలంలోని తూర్పుబాపట్ల పంచాయతీలో శుక్రవారం జన్మభూమి-మాఊరు కార్యక్రమం జరిగింది. ఎంఈవో ఎస్.నిరంజన్ అధ్యక్షత వహించగా, జయప్రకాష్‌నారాయణగౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ, తూర్పుబాపట్ల గ్రామపంచాయతీలో ఇప్పటికే 386మందికి పెన్షన్‌లు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రాంతంలో ఎకరం పొలం ఉండి, కౌలుకిస్తే ఏడాదికి రూ.10వేలు మాత్రమే వస్తుందని, కానీ, ఏడాదికి పెన్షన్ ద్వారా రూ.12వేలు అందజేస్తున్నట్లు తెలిపారు. జన్మభూమిలో మరో 47మందికి పెన్షన్‌లు మంజూరైనట్లు తెలిపారు. ఇంకా దరఖాస్తులు వస్తున్నాయని, వాటిని కూడా పరిశీలిస్తామన్నారు. ఎంపీపీ విజేత మాట్లాడుతూ, పట్టిసీమ నీటిని తీరప్రాంత గ్రామాలకు తీసుకొచ్చి సస్యశ్యామలం చేసిన ఘనత ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడుకే దక్కుతుందన్నారు. ఆయన చేసిన ఈ కార్యక్రమం వల్ల తీరంలో ఎకరానికి 40బస్తాలకు పైగా ధాన్యం పండుతున్నట్లు తెలిపారు. అనంతరం అంగన్‌వాడీ సూపర్‌వైజర్లఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతాలు చేశారు. లబ్ధిదారులకు పెన్షన్‌లు, రేషన్‌కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మరీదు వెంకటేశ్వరమ్మ, స్పెషల్ ఆఫీసర్ ఇ.రత్నావతి, పార్టీ జిల్లా నాయకులు గోపీకృష్ణ, మండల ప్రధానకార్యదర్శి కిషోర్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ రామారావు, సొసైటీ అధ్యక్షుడు శ్రీనివాసరావు, ఉపసర్పంచ్ ఝాన్సీ, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సలోమి, నాయకులు మరీదు వెంకటేశ్వరరావు, ముక్కామల శివ, ఇనగంటిశ్రీనివాసరావు, కార్యదర్శి జె.మరియమ్మ, డాక్టర్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



సీఎం చంద్రబాబుతో క్యాలెండర్‌ను ఆవిష్కరింపచేస్తున్న ఎంపీపీ, నరేంద్రవర్మ, తదితరులు

## ఎన్టీఆర్ కళాపీఠం క్యాలెండర్ ఆవిష్కరణ

బాపట్ల జనవరి 5 : ఎన్టీఆర్ కళాపీఠంవారు ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను శుక్రవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆవిష్కరించారు. విజయవాడ సీఎం క్యాంప్ ఆఫీస్‌లో ఎన్టీఆర్ కళాపీఠం వ్యవస్థాపకుడు చంద్రశివరామప్రసాద్, కన్వీనర్ డొక్కా మాణిక్య వరప్రసాద్, ఆర్గనైజింగ్ కార్యదర్శి, బాపట్ల ఎంపీపీ మానం విజేత, సభ్యులు వేగేశన ఫౌండేషన్ చైర్మన్ నరేంద్రవర్మ, చుండూరుపల్లి ఉపసర్పంచ్ ముక్కామల శివ, కొమ్మినేని తులసీరాం, మెట్ల శ్రీనివాసరావు తదితరులు ముఖ్యమంత్రికి క్యాలెండర్ అందించారు. అనంతరం ఆయన దానిని ఆవిష్కరించి, వారికి అభినందనలు తెలిపారు.



ఎం.వి.రాజుపాలెంలో సంక్రాంతి కానుకను పంపిణీ చేస్తున్న టీడీపీ మండల అధ్యక్షుడు వెంకటస్వామి

## అందరూ సంక్రాంతిని జరుపుకునేందుకే చంద్రన్న కానుక

కర్లపాలెం జనవరి 5 : ప్రతి కుటుంబం సంక్రాంతి పండుగను ఘనంగా జరుపుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సంక్రాంతి చంద్రన్న కానుకను ప్రతి కుటుంబానికి అందజేస్తున్నారని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు నక్కల వెంకటస్వామి అన్నారు. కర్లపాలెం పంచాయతీ ఎం.వి.రాజుపాలెం చౌకధరల దుకాణ పరిధిలో తెల్లరేషన్ కార్డుదారులకు ఆయన చంద్రన్న కానుకను శుక్రవారం పంపిణీ చేశారు. ప్రజలందరూ సంక్రాంతి పండుగను ఘనంగా జరుపుకోవాలని కోరుతూ, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొద్దుకూరి విజయ, పిట్ల వసంతరెడ్డి, ఎంపీటీసీలు కట్టా సుజాత, షేక్. బాజి, అణిశెట్టి బసవయ్య, స్టాలిన్, బుల్లియ్య తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

బాపట్లటౌన్ జనవరి 5 : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లెళ్ళమూడి సర్పంచ్ బూదరాజు వాణి అన్నారు. శుక్రవారం జన్మభూమి కార్యక్రమంలో భాగంగా విద్య-వికాసంపై గ్రామంలో ఓరియంటల్ డిగ్రీ కళాశాల విద్యార్థులు ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రగతి కోసం ప్రభుత్వం నిర్దేశించిన అభివృద్ధి కార్యక్రమాలను తెలుసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రతి ఒక్కరు మరుగుదొడ్డిని నిర్మించుకోవాలన్నారు. అనంతరం విద్య-వికాసంపై విద్యార్థులకు వక్తృత్వ పోటీ నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రధానోపాధ్యాయులు కె.ప్రేమ్‌కుమార్, అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

**ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల..**

బాపట్ల సైన్స్ కళాశాల ఆధ్వర్యంలో శుక్రవారం ఎన్‌సీసీ, ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు విద్య-వికాసంపై పాఠశాలల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.ఎల్.స్వరూప్ మాట్లాడుతూ, మన ఇంటి పరిసరాల్లో మురుగు, వర్షపునీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులకు వక్తృత్వ పోటీ జరిపారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ఆఫీసర్ కె.శ్రీనివాసరావు, ఎ.వి.రాజ్యలక్ష్మీ, కె.సుబ్బారావు, ఎన్‌సీసీ ఆఫీసర్ మాణిక్యారావు తదితరులు పాల్గొన్నారు.

**ప్రభుత్వ జూనియర్ కళాశాల..**

ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో విద్యార్థులు పట్టణ ప్రజలకు పర్యావరణంపై అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించారు. ప్రిన్సిపాల్ కె.నాగేశ్వరరావు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు మొక్కలను పెంచి, కాలుష్యాన్ని నియంత్రించాలని తెలిపారు. చదువు మధ్యలో ఆపివేసిన విద్యార్థులను తిరిగి పాఠశాలలో చేర్చాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు

## ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన : చైర్‌పర్సన్

బాపట్లటౌన్, జనవరి 5 : ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ తోట మల్లేశ్వరి అన్నారు. శుక్రవారం జన్మభూమి కార్యక్రమంలో భాగంగా విద్యావికాసంపై పట్టణంలోని మున్సిపల్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ముందుగా ఆమె జెండా ఊపి, ర్యాలీని ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటకృష్ణయ్య, పాఠశాల ఎన్‌సీసీ ఆఫీసర్ కత్తి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు ఎండీ.సాధిక్, విద్యార్థులు పాల్గొన్నారు.

**కొండుభొట్ల వారిపాలెం జిల్లా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ఆధ్వర్యంలో..**

మండల పరిధిలోని కొండుభొట్లవారిపాలెం జిల్లాపరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ఆధ్వర్యంలో విద్యావికాసంపై గ్రామంలో విద్యార్థులు శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కెవి.రమేష్ మాట్లాడుతూ, బడిబయట పిల్లలను పాఠశాలలో చేర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ విజయనిర్మల, జి.కె.నాయుడు, ఉపాధ్యాయులు తిరుమల, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# పదిలో నూరు శాతం ఫలితాలు సాధించాలి : జడ్పీటీసీ



స్టడీ మెటీరియల్ అందజేస్తున్న జడ్పీటీసీ గుంపుల కన్నయ్య

కర్లపాలెం జనవరి 5 : మండలంలోని పలుపాఠశాలలో పదో తరగతి చదువతున్న విద్యార్థులు జిల్లా పరిషత్ అందిస్తున్న చంద్రన్న స్టడీ మెటీరియల్‌ను ఉపయోగించుకొని నూరు శాతం ఫలితాలు సాధించాలని జడ్పీటీసీ గుంపుల కన్నయ్య అన్నారు. కర్లపాలెంలోని ఎం.వి.రాజుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటిరియల్‌ను కన్నయ్య శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, బెజ్జం వెంకటేశ్వర్లు, జి.శ్రీనివాసరావు, హుస్సేన్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

**గణతంత్ర వేడుకలకు చింతాయపాలెం జడ్పీ పాఠశాల విద్యార్థులు**

మండలంలోని చింతాయపాలెం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయుడు దాసరి శ్రీనివాసరావు తెలిపారు. ఈ నెల 4వ తేదీన గుంటూరులోని మెడికల్ కాలేజి గ్రౌండ్స్‌లో రిపబ్లిక్ డే పెరేడ్‌కు సెలక్షన్స్ నిర్వహించగా చింతాయపాలెం హైస్కూల్ విద్యార్థులు ఏడుగురు అత్యంత ప్రతిభను కనబరిచి నవ్యాంధ్రప్రదేశ్ రిపబ్లిక్ పెరేడ్‌కు ఎంపికయ్యారన్నారు. వారిలో 9వ తరగతి జి.తేజస్విని, పి.వసుంధర, సిహెచ్.నాగజ్యోతి, ఎ.శివనంది, 8వ తరగతి విద్యార్థులు యు.మేర్సీ రాణి, టి.లక్ష్మీత్రివేణి, ఎన్.నందినిదేవిఉన్నారు. వీరు జనవరి 26వ తారీఖున రాష్ట్రగణతంత్రదిన వేడుకల్లో పాల్గొంటారన్నారు. విద్యార్థులను, గైడ్ ఇన్‌చార్జి బి.ఇంద్రాదేవి, ట్రైనర్ యు.సింధుప్రశాంతులను సర్పంచ్ దొప్పలపూడి హైమావతి, సొసైటీ మాజీ అధ్యక్షుడు పెదమల్లు రంగారావు, పాఠశాల చైర్మన్ బి.తిరుపతయ్య, టీడీపీ గ్రామ అధ్యక్షుడు దొప్పలపూడి రాజశేఖర్, పి.ఎస్ ఉపాధ్యాయులు పి.మల్లికార్జునరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు ఎం.గోపి అభినందించారు.



ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

## కేసుల సత్వర పరిష్కారానికి చర్యలు : డీఎస్పీ

యడ్లపాడు, జనవరి 5 : స్టేషన్‌లో నమోదైన కేసుల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డీఎస్పీ నాగేశ్వరరావు ఆదేశాలు జారీచేశారు. సంవత్సరాంత తనిఖీల్లో భాగంగా ఆయన శుక్రవారం యడ్లపాడు స్టేషన్‌ను సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ బాధితులకు సత్వర న్యాయం అందించినప్పుడే పోలీసులపై ప్రజలకు విశ్వాసం కలుగుతుందన్నారు. పెండింగ్‌లో ఉన్న కేసులను విచారించి పరిష్కరించాలని, రికార్డులు సక్రమంగా ఉంచాలని ఎస్ఐ కోటేశ్వరరావుకు ఆదేశాలు జారీచేశారు.

### వార్తలు

## నేడు మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు పర్యటన

చిలకలూరిపేట టౌన్, జనవరి 5 : పట్టణంలోని 18, 19, 20 వార్డులకు జన్మభూమి-మాఊరు సభలు శనివారం టీడీపీ కార్యాలయం వెనుక ఖాళీ స్థలంలో నిర్వహించనున్నారు. ఉదయం 8గంటలకి జరిగే ఈ కార్యక్రమానికి మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ము ఖ్యఅతిథిగా హాజరుకానున్నారు. దీనితోపాటు ఉదయం 7 గంటలకు పాత పశువుల సంతలో జాతీయస్థాయి ఎడ్లపోటీల పనులను మంత్రి ప్రత్తిపాటి భూమిపూజ చేసి ప్రారంభించనున్నారు. మధ్యాహ్నం చిలకలూరిపేట మండలంలోని గోవిందపురం అనంతరం యడ్లపాడు మండలంలోని కారుచోల గ్రామాల్లో జన్మభూమి సభల్లో మంత్రి పాల్గొంటారు.

## నైస్ పాఠశాలలో అన్నదానం

నాదెండ్ల, జనవరి 5 : ఇన్నర్‌వీల్ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో మండలంలోని కనపర్రు గ్రామ పరిధిలోగల నైస్ పాఠశాలలో శుక్రవారం 250 మంది విద్యార్థులకు అన్నదానం జరిగింది. కొల్లా చిన్నసుబ్బారావు, రమాదేవిల మనుమడు ధ్రువన్ జన్మదినాన్ని పురస్కరించుకుని రూ.15వేల ఆర్థికసాయంతో ఈ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షురాలు వలేటి శోభారాణి, ప్రిన్సిపాల్ శ్రీదేవి, క్లబ్ కార్యదర్శి ఉష, సుశీల, తులసి, విజయలక్ష్మి పాల్గొన్నారు.

## త్రుటిలో తప్పిన ప్రమాదం

చిలకలూరిపేట టౌన్, జనవరి 5 : జాతీయ రహదారిపై ఎన్ఆర్‌టీ సెంటర్లో శుక్రవారం తృటిలో పెద్ద రోడ్డు ప్రమాదం తప్పింది. నాదెండ్ల మండలంలోని గణపవరంలోని వైఎస్ఆర్ స్పిన్నింగుమిల్లుకు చెందిన కార్మికులు మినీ బస్సులో విధులు ముగించుకుని చిలకలూరిపేటవకు వస్తున్నారు. ఈ క్రమంలో నరసరావుపేట సెంటర్ ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద మినీబస్సు నిలిచి ఉంది. ఈ సమయంలో ఉత్తరప్రదేశ్ నుంచి చెన్నై వెళుతున్న కంటెయినర్ లారీ నిలిచి ఉన్న మినీ బస్సును తాకుతూ ముందుకు వెళ్లింది. బస్సు డివైడర్‌ను ఆదుకుని కిందపడకుండా నిలవడంతో ప్రమాదం తప్పింది. పోలీసులు ఘటనా స్థలానికి వచ్చిన ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టారు.

## ఆధార్ నమోదు కేంద్రం ప్రారంభం

చిలకలూరిపేట అర్బన్, జనవరి 5 : పట్టణంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మెయిన్ బ్రాంచిలో శుక్రవారం ఆధార్ నమోదు కేంద్రాన్ని ప్రారంభించారు. నూతన ఆధార్, సవరణలు, బయోమెట్రిక్ తదితర వాటికి ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ప్రభుత్వం ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు కొప్పుల రమేష్ తెలిపారు.

# డెకాయ్ ఆపరేషన్.. వ్యాపారుల హడల్..!

- వ్యాపార దుకాణాలపై ఐటీ కొరడా
- బిల్లు ఇవ్వకపోతే రూ.20 వేలు జరిమానా
- రెండు నెలల్లో 36 కేసులు నమోదు

చిలకలూరిపేట అర్బన్, జనవరి 5 : బిల్లులు ఇవ్వని వ్యాపార దుకాణాలపై వాణిజ్య పన్నుల శాఖ కొరడా ఝులిపిస్తోంది. ఆయా దుకాణాలకు వినియోగదారుడి వలె వెళ్లి వస్తువులు కొనుగోలు చేసి, బిల్లు ఇవ్వకపోతే రూ.20 వేలు జరిమానా వేస్తున్నారు. డెకా ఆపరేషన్ పేరుతో రెండు నెలలుగా కొనసాగుతున్న దాడులతో వ్యాపారులు హడలెత్తుతున్నారు. చిలకలూరిపేట పరిధిలో 1,600 మంది డీలర్లు ఉన్నారు. వారిలో కోటి రూపాయల టర్నోవర్ లోపు వారు కాంపోజిట్ స్కీం పరిధిలోకి వస్తారు. వీరు 450 మంది వరకు ఉన్నారు. మిగిలిన వారు రెగ్యులర్ జీఎస్టీ పరిధిలోకి వచ్చారు.



పట్టణంలోని ఓ షాపింగ్‌మాల్



హోటల్‌లో భోజనం చేస్తున్న చిత్రం

### తలనొప్పిగా మారిన వ్యవహారం..

వస్తు సేవల పన్ను(జీఎస్టీ) వచ్చినప్పటి నుంచి వ్యాపారులకు తలనొప్పిగా మారింది. ఇప్పటిదాకా వారు కొనుగోలు చేసిన సరుకును, విక్రయించిన సరుకుకు లెక్క చూపేవారు. కానీ కొనుగోలు చేసిన సరుకుతో పాటు విక్రయించే ప్రతి వస్తువుకూ వినియోగదారుడికి బిల్లు ఇవ్వాలని, అలాగైతే పన్ను ప్రభుత్వానికి చేరుతుందని వాణిజ్యపన్నుల శాఖ చెబుతోంది. కొందరు వ్యాపారులు బిల్లులు ఇవ్వకుండా పన్నుల ఎగ్గొడుతున్నారని ఆశాఖ వాదన. ఇందులో భాగంగా కొన్ని రోజులుగా చిలకలూరిపేట వ్యాప్తంగా అధికారులు దాడులు నిర్వహిస్తున్నారు.

### ప్రొఫార్మా ప్రకారమే బిల్లు..

ప్రభుత్వం సూచించిన ప్రొఫార్మా ప్రకారమే బిల్లు ఇవ్వాల్సి ఉంటుంది. ఉదాహరణకు ఒక వస్తువు ఎంఆర్‌పీ రూ.100 ఉందనుకుంటే అందులో స్టేట్, సెంట్రల్ జీఎస్టీ ఎంత ఉందో పేర్కొనాలి. అంటే ప్రతి వస్తువుపై ఎంఆర్‌పీ ముద్రించి ఉంటే, దానికి అదనంగా జీఎస్టీ వసూలు చేయకూడదు. దీనిని పట్టణంలోని కొన్ని డిపార్ట్‌మెంటల్ స్టోర్స్ అమలు చేస్తున్నాయి. కానీ ఇప్పటికీ చాలా మంది వ్యాపారులు బిల్లులు లేకుండానే వస్తువులు విక్రయిస్తున్నారు. ఈ విషయాన్ని గుర్తించిన కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా బిల్లులు ఇచ్చేలా దాడులు నిర్వహించాలని వాణిజ్య పన్నుల శాఖకు స్పష్టమైన ఆదేశాలు వచ్చాయి.

### దాడులు ఇలా..

ఆశాఖ అధికారులు వినియోగదారుడిగా వెళ్లి ఏదైనా వస్తువు కొనుగోలు చేస్తున్నారు. వారు కొన్న వస్తువుకు బిల్లు ఇస్తే సరి, లేకపోతే వెంటనే రూ.20 వేలు జరిమానా విధిస్తున్నారు. ఈ మేరకు వారు నెలకు 60 కేసులు నమోదు చేయాలనే లక్ష్యాన్ని కూడా నిర్దేశించారు. రెండు నెలల్లో 500 దుకాణాలపై దాడులు నిర్వహించి బిల్లులు ఇవ్వని, నిబంధనలు పాటించని వారిపై ఇప్పటికీ 36 కేసులు నమోదు చేసి, 22 మంది వ్యాపారుల నుంచి రూ.20వేల చొప్పున అపరాధ రుసుం వసూలు చేశారు.

### బోర్డు ఏర్పాటు తప్పనిసరి



ఏడాదికి కోటి రూపాయలలోపు టర్నోవర్ ఉన్నవారు జీఎస్టీ లైసెన్స్‌లేని సాధారణ బిల్లు ఇస్తే సరిపోతుంది. ఈ మేరకు సదరు వ్యాపారులు తాము కాంపోజిట్ స్కీంలో ఉన్నామని, వినియోగదారుల నుంచి జీఎస్టీ వసూలు చేయడం లేదన్న బోర్డు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలి. వీరు మూడు నెలలకు ఒకసారి మాత్రమే రిటర్న్స్ దాఖలు చేయాలి. ఒక శాతం మాత్రమే పన్ను కడితే సరిపోతుంది.

**- సురేష్, వాణిజ్యపన్నులశాఖ సహాయ కమిషనర్**

## విద్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం : జడ్పీటీసీ

చిలకలూరిపేట, జనవరి 5 : విద్యాభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోందని జడ్పీటీసీ రాయిపూడి సుజ్ఞానమ్మ అన్నారు. మండలంలోని లింగంగుంట్ల, కావూరు గ్రామాల్లో శుక్రవారం జన్మభూమి-మా ఊరు సభలు జరిగాయి. జడ్పీటీసీ మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్య అందుతోందన్నారు. పాఠశాలల్లో మౌలిక సౌకర్యాల కల్పన, డిజిటల్ తరగతులు, మధ్యాహ్న భోజనం, ఆరోగ్య పరీక్షలు, యూనీఫాం, బాలికలకు సైకిళ్ల పంపిణీ కార్యక్రమాలు నిర్వస్తోందన్నారు. రెండు గ్రామాల్లో జరిగిన అభివృద్ధి పనులు, అమలవుతున్న పథకాల గురించి అధికారులు వివరించారు. తహసీల్దార్ పీసీహెచ్ వెంకయ్య, ఎంపీడీవో వి.వసంతలక్ష్మి, ఈవో పీఆర్డీ హేమలతాదేవి, ఎంఈవో లక్ష్మి, సర్పంచులు పెదవల్లి చిన్నబాబు, నాయుడు నాగవేణి, జన్మభూమి కమిటీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.



లింగంగుంట్ల సభలో మాట్లాడుతున్న జడ్పీటీసీ సుజ్ఞానమ్మ

## మెరుగైన విద్యకు డిజిటల్ తరగతులు దోహదం

• తిమ్మాపురంలో డిజిటల్ తరగతులు ప్రారంభించిన ఆర్డీవో

తిమ్మాపురం(యడ్లపాడు), జనవరి 5 : విద్యార్థులకు మెరుగైన విద్యనందించేందుకు డిజిటల్ తరగతులు ఎంతో దోహదం చేస్తాయని ఆర్డీవో రవీందర్ అన్నారు. మండలంలోని తిమ్మాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (ఎల్ఈ)లో డిజిటల్ తరగతులను ఎంపీపీ కరుణాకర్‌తో కలసి ఆర్డీవో శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ప్రాథమిక స్థాయి నుంచే ప్రభుత్వం సాంకేతిక విద్యను అందించాలనేది ప్రభుత్వ ఉద్దేశమన్నారు. దాతల సహకారంతో మండలంలోని పలు పాఠశాలల్లో డిజిటల్ తరగతులు ప్రారంభించారన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సాయిబాబు, సర్పంచి రాఘవులు, ఎంఈవో దేవదత్తం, హెచ్ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మురికిపూడిలో చంద్రన్న విద్యాజ్యోతి పంపిణీ

చిలకలూరిపేట, జనవరి 5 : మండలంలోని మురికిపూడిలో కందిమళ్ల శారదాంబ జడ్పీ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు శుక్రవారం చంద్రన్న విద్యాజ్యోతి స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. జడ్పీటీసీ సుజ్ఞానమ్మ, ఇన్‌చార్జి హెచ్ఎం షేక్ నజీర్ అహ్మద్, ఎస్ఎంసీ చైర్మన్ మస్తానమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. జన్మభూమి కార్యక్రమంలో భాగంగా కోమటినేనివారిపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యావికాస కార్యక్రమం జరిగింది. ఉదయం విద్యార్థుల ర్యాలీ, మధ్యాహ్నం పురాతన నాణేల, బోధనాసామగ్రి ప్రదర్శన, సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి.

## కార్మికుల జీవనోపాధికి విఘాతం కలిగించే చట్టం వద్దు

ఆటో వర్కర్స్ యూనియన్ నాయకుడు వెంకటేశ్వర్లు

చిలకలూరిపేట అర్బన్, జనవరి 5 : ఆటో కార్మికుల జీవనోపాధికి విఘాతం కలిగించే రవాణా చట్టం వద్దని సీఐటీయూ పట్టణ అధ్యక్షుడు, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకుడు పేరుబోయిన వెంకటేశ్వర్లు అన్నారు. రాజ్యసభలో నూతన మోటారు వాహన చట్టం ప్రవేశపెట్టడాన్ని నిరసిస్తూ సీఐటీయూ, ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కళామందిర్ సెంటర్‌లో శుక్రవారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని కార్మికసంఘాలు ఈ చట్టాన్ని వ్యతిరేకిస్తున్నా కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా రాజ్యసభలో ప్రవేశపెట్టి ఆమోదించాలని చూస్తున్నదన్నారు. చట్టం ఆమోదం జరిగితే అన్ని సంఘాలతో కలిసి దేశవ్యాప్తంగా ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సుభాని, రాజు, నర్సింగ్, మల్లి, ప్రభుదాస్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



కళామందిర్ సెంటర్లో ఆందోళన నిర్వహిస్తున్న ఆటో వర్కర్స్ యూనియన్ సభ్యులు

## విద్యా వికాసంపై గ్రామాల్లో ప్రదర్శనలు, మానవహారం

చిలకలూరిపేట, జనవరి 5 : జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం అంశమైన విద్యావికాసాన్ని పురస్కరించుకుని మండలంలోని 21 పంచాయతీల పరిధిలోని గ్రామాల్లో విద్యార్థులు పెద్దఎత్తున ప్రదర్శనలు నిర్వహించారు. గ్రామాల్లోని కూడళ్లలో మానవహారం ఏర్పాటు చేసి విద్య ప్రాముఖ్యాన్ని గ్రామస్థులకు వివరించారు. ఈ సందర్భంగా పోతవరంలోని కస్తూర్బాగాంధీ ఉన్నత పాఠశాలతోపాటు అన్ని ప్రభుత్వ పాఠశాలల ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయంలో బోధనాభ్యసన సామగ్రి ప్రదర్శన నిర్వహించారు. హెచ్ఎం సుజాత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ తరహా విద్య



గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహిస్తున్న అధికారులు



తిమ్మాపురం జన్మభూమి గ్రామసభలో మాట్లాడుతున్న ఆర్డీవో రవీందర్

- సమస్యల పరిష్కారానికే జన్మభూమి-మాఊరు
- ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమానికి ప్రాధాన్యం
- విద్యార్థులకు ఉపకార వేతనాల పంపిణీ

చిలకలూరిపేట టౌన్, జనవరి 5 : ప్రభుత్వ పాఠశాలల్లోనూ కార్పొరేట్ తరహా విద్యను అందిస్తున్నామని పలువురు జన్మభూమి-మాఊరు నోడల్ అధికారులు పేర్కొన్నారు. పట్టణంలోని 13, 14, 15, 16 వార్డుల్లో శుక్రవారం జన్మభూమి-మాఊరు సభలు జరిగాయి. ఈ సందర్భంగా నోడల్ అధికారులు మాట్లాడుతూ పట్టణంలో 26 మున్సిపల్ పాఠశాలలు ఉన్నాయన్నారు. ఆయా పాఠశాలల్లో ఇంగ్లిషు మీడియం విద్యాబోధనను అందుబాటులోకి తీసుకువచ్చినట్టు తెలిపారు. ఉన్నత పాఠశాలలో ఐఐటీ శిక్షణ ఇస్తున్నట్టు వివరించారు. అన్ని పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పించినట్టు వివరించారు. పేద పిల్లలు ఎక్కువశాతం చదువుకునే మున్సిపల్ పాఠశాలల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధపెట్టిందని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని అన్నారు. బాలికలకు సైకిళ్లు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు విద్యార్థుల విదేశీ విద్యకు ఆర్థికసాయం తదితర విద్యా పథకాలను వివరించారు. కొత్త రేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. రేషన్‌కార్డులు, పెన్షన్ల దరఖాస్తులు స్వీకరించారు. కాగా ఆయా వార్డుల్లో దరఖాస్తు చేసుకున్న అందరికీ పెన్షన్లు మంజూరు కాకపోవడంపై కౌన్సిలర్‌లు నిరసన వ్యక్తం చేశారు. దరఖాస్తు చేసుకున్నవారందరూ అర్హులేనని అందరికీ పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. 13వవార్డులో డీఈ వి.శ్రీనివాసరావు, 14వవార్డులో మేనేజర్ కె.అమర్‌నాథ్, 16, 17 వార్డుల్లో మేనేజర్ పి.ఫణికుమార్‌ల అధ్యక్షతన సభలు జరిగాయి. కౌన్సిలర్లు షేక్ అబ్దుల్ రజాక్, షేక్ మహ్మద్‌పాచాబుడే, రాచుమల్లు బదరీనారాయణమూర్తి, నాయుడు శ్రీనివాస్, టీపీవో, ఏఈలు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, గృహనిర్మాణ, రెవెన్యూ, వైద్య, విద్య, ప్రజారోగ్యం, పోలీసు తదితరశాఖల అధికారులు పాల్గొన్నారు.

### యడ్లపాడు మండలంలో..

యడ్లపాడు, జనవరి 5 : అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజలను నేరుగా కలుసుకుని వారి సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని చేపట్టిందని ఆర్డీవో గంధం రవీందర్ అన్నారు. శుక్రవారం మండలంలోని తిమ్మాపురం, దింతెనపాడు గ్రామాల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమాలు జరిగాయి. తిమ్మాపురంలో పాల్గొన్న ఆర్డీవో మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా జన్మభూమి కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారులకు తెలియజేసి పరిష్కరించుకునేందుకు ఇది చక్కని వేదికన్నారు. అభివృద్ధి అంటే రోడ్లు, కాలువల నిర్మాణం మాత్రమే కాదని, విద్య అనేది కూడా అభివృద్ధిలో భాగమేనన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు ప్రాథమికస్థాయి నుంచే ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లిషు మీడియం ప్రవేశపెట్టామన్నారు. జడ్పీటీసీ సాయిబాబు, ఎంపీపీ కరుణాకర్, ఎంపీడీవో స్వరూపరాణిలు ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు అలరించాయి. అనంతరం 232 మంది విద్యార్థులకు రూ.2.78 లక్షల ఉపకార వేతనాలు అందించారు. రేషన్ కార్డులు, సంక్రాంతి కానుకలు, చంద్రన్న బీమా నగదును లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఎస్సీ సబ్‌ప్లాన్ క్రింద మంజూరైన రూ.40వేలు చొప్పున ఇద్దరికి, పౌష్టికాహారం తయారుచేసే ఇద్దరు మహిళలకు రూ.20వేల చొప్పున అందజేశారు. అంగన్‌వాడీల ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంత వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జన్మభూమి ప్రత్యేక అధికారి వాణిశ్రీ, గ్రామాభ్యుదయ కమిటీ అధ్యక్షుడు పావులూరి శ్రీనివాసరావు, సర్పంచ్ ఎలికా రాఘవులు, ముద్దన నాగేశ్వరరావు, సర్పంచ్ రాఘవులు, అధికారులు పాల్గొన్నారు.



నాదెండ్ల మండలంలో మాట్లాడుతున్న తహసీల్దార్ మేడూరి శిరీష

### నాదెండ్ల మండలంలో..

నాదెండ్ల, జనవరి 5 : సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని ప్రారంభించిందని నియోజకవర్గ పరిశీలకురాలు హేమమునివెంకటప్ప అన్నారు. మండలంలోని గొరిజవోలు, అమీన్‌సాహెబ్‌పాలెం గ్రామాల్లో శుక్రవారం గ్రామసభలను నిర్వహించారు. ఈ సందర్భంగా గొరిజవోలులో జరిగిన సభలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూర్చడంతోపాటు సభకు వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఆర్డీవో గంధం రవీందర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో గర్భిణులకు సీమంతాలు నిర్వహించడంతోపాటు చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. పలు ఫిర్యాదులను స్వీకరించారు. కార్యక్రమాల్లో ఎంపీడీవో కాశియ్య, తహసీల్దార్ శిరీష, సర్పంచులు చంద్రయ్య, పసల స్వప్న, నాయకులు వెంకయ్య చౌదరి, గుర్రం పూర్ణయ్య, కె సురేష్, నాగేశ్వరరావు, పెద్దారావు, సామ్రాజ్యం, మస్తాన్‌రావు పాల్గొన్నారు.

## విద్యావికాసంపై ర్యాలీలు

చిలకలూరిపేట అర్బన్, జనవరి 5 : జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా విద్యావికాసంపై పట్టణంలోని పలు పాఠశాలల విద్యార్థులు శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. గురుకుల పాఠశాల విద్యార్థులు, మర్రి చెన్నారెడ్డి మున్సిపల్ పాఠశాల, కృష్ణనగర్‌లోని ఎంవీఎల్‌పీ మున్సిపల్ పాఠశాల విద్యార్థులు ప్లకార్డులతో ప్రదర్శన నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కల్పిస్తున్న వసతులను ప్లకార్డుల ద్వారా ప్రదర్శించారు. అనంతరం పాఠశాలల్లో బోధనా పరికరాల ప్రదర్శన నిర్వహించి ఎస్ఎంసీ సభ్యులకు, తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు వివరించారు. కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కె.అనంతయ్య, మున్సిపల్ పాఠశాల హెచ్ఎం నాగమణి, ఉపాధ్యాయులు పి.శ్రీనివాసరావు, కె.అనిల్ కుమార్, సుధ తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎస్ రద్దుపై అసెంబ్లీ తీర్మానం చేయాలి

చిలకలూరిపేట అర్బన్, జనవరి 5 : ఉద్యోగ, ఉపాధ్యాయులకు గుదిబండగా మారిన సీపీఎస్ రద్దుపై అసెంబ్లీ తీర్మానం చేయాలని ఎస్టీయూ రాష్ట్ర నాయకులు పి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో ఎస్టీయూ చిలకలూరిపేటశాఖ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా వచ్చిన ఆయన మాట్లాడుతూ 11వ పీఆర్సీ కమిటీని ప్రభుత్వం వెంటనే ప్రకటించడంతోపాటు 10వ పీఆర్సీలోని పది నెలల బకాయి నగదును వెంటనే చెల్లించాలని కోరారు. అలాగే రెండు విడతల డీఏను నూతన సంవత్సర కానుకగా ప్రకటించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ ఉపాధ్యాయుల సీనియారిటీ జాబితాను మెరిట్ కమ్ రోస్టర్ పద్ధతిన తయారుచేసి పదోన్నతులు వెంటనే ఇవ్వాలని, హెల్త్‌కార్డుల అమలుకై ఉద్యోగ ఉపాధ్యాయులతో కమిటీని ఏర్పాటు చేయాలన్నారు.

## ఉపాధ్యాయుల సేవలు మరువలేనివి : సర్పంచి



జాతీయ ఉత్తమ అవార్డు గ్రహీత చాగంటిని సత్కరిస్తున్న ఉపాధ్యాయులు

బొప్పూడి(చిలకలూరిపేట), జనవరి 5 : అంకితభావంతో పని చేసే ఉపాధ్యాయుల సేవలు ఎన్నటికీ మరువలేనివని బొప్పూడి సర్పంచి పూసల హరిబాబు అన్నారు. గ్రామంలోని పూసల సుబ్బయ్య, గుంటు వెంకటప్పయ్య జడ్పీ ఉన్నతపాఠశాల విద్యార్థులు శుక్రవారం బోధనాభ్యసన సామగ్రి ప్రదర్శన నిర్వహించారు. అనంతరం జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత చాగంటి శ్రీనివాసరావును సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచి హరిబాబు మాట్లాడుతూ వ్యక్తి పరిపూర్ణంగా అభివృద్ధి చెందడానికి విద్య చాలా అవసరమన్నారు. గ్రామంలో విద్యార్థులు విద్యావికాసం, స్వచ్ఛభారత్‌ల ప్రాముఖ్యాన్ని తెలియచేస్తూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బి.వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ మస్తాన్‌వలి, వీఆర్వో బాజి, ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయుడు మోజెస్, శివలింగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు కోటి సుబ్బారావు, కోటేశ్వరరావు, శ్రీనివాసరావు, రేణుకాదేవి, సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

## ఆఫీసర్స్ వాయిస్

### రైతులకు భూసార పత్రాలు

**సునీల్‌కుమార్, వ్యవసాయాధికారి**



నాదెండ్ల, జనవరి 5 : మండలంలోని ప్రతి రైతుకు భూసార ఆరోగ్య పత్రాలు ఇవ్వాలన్న లక్ష్యంతో భూసార పరీక్షలు నిర్వహిస్తున్నాం. ప్రతి ఆరున్నర ఎకరాలకు ఒక భూసార నమూనాను సేకరిస్తున్నాం. ఏప్రిల్ నాటికి ఈ ప్రక్రియ పూర్తి చేస్తాం. భూమిలో జింకు, బోరాన్, జిప్సమ్ వంటి సూక్ష్మపోషకాల లోపం కనిపిస్తే ఆయా రైతులకు ఉచితంగా వాటిని సరఫరా చేస్తాం. మండలంలో రైతురథం పథకానికి మొత్తం 24 దరఖాస్తులు వచ్చాయి. వాటిలో 11 మంజూరుకాగా 5 ట్రాక్టర్లను పంపిణీ చేశాం. మిగిలినవారికి త్వరలోనే అందజేస్తాం. ట్రాక్టర్లలో టూవీలర్ సామర్థ్యం కలిగిన వాహనానికి రూ.1.5 లక్షలు, 4 వీల్ సామర్థ్యం కలిగిన దానికి రూ.2 లక్షల రాయితీని ప్రభుత్వం అందిస్తోంది.

## ముఖ్యమైన ఫోన్ నంబర్లు

### యడ్లపాడు మండలం

| | |
|---|---|
| తహసీల్దార్ | 9849904026 |
| ఎంపీడీవో | 9849903371 |
| మండల వ్యవసాయాధికారి | 8886614172 |
| మండల విద్యాధికారి | 9440240602 |
| యడ్లపాడు ఎస్ఐ | 9440796256 |
| పోలీస్‌స్టేషన్ | 08647-276633 |
| ఎలక్ట్రికల్ ఏఈ | 9440817542 |
| ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ | 9966510314 |
| పీహెచ్‌సీ డాక్టర్ -1 | 9440465388 |

## చిలకలూరిపేట కూరగాయల ధరలు 1 కిలో రూపాయల్లో

టమోటా-రూ.10, వంకాయ-రూ.28, బెండకాయలు-రూ.30, పచ్చిమిర్చి-రూ.24, కాకరకాయలు-రూ.30, బీరకాయలు- రూ.30, దొండకాయలు-రూ.26, గోరుచిక్కుళ్ల-రూ.24, చిక్కుళ్లు-రూ.40, దోసకాయలు -రూ.20, పొట్లకాయ- రూ.24, సొరకాయ-1రూ.10, మునగకాయ-1రూ.10, అరటి- 1రూ.10, బంగాళదుంప-రూ.18, క్యారెట్- రూ.50, క్యాబేజి-రూ.20, క్యాలీఫ్లవర్- రూ.20, బీట్‌రూట్-రూ.40, ముల్లంగి-రూ.40, చేమదుంప-రూ.40, ఉల్లిపాయలు- రూ.45

## సినిమా గైడ్

| | |
|---|---|
| కృష్ణమహల్ | టెన్ |
| విజయభాస్కర్ | ఒక్క క్షణం |
| కేఆర్ మినీ | ఇన్‌సిడియోస్ ది లాస్ట్ కీ |
| భాస్కర్ | ఎంసీఏ |
| మంగాడీలక్స్ | అడ్వెంచర్ |
| శ్రీనివాసా | జవాన్ |
| విజయలక్ష్మి | ఆక్సిజన్ |
| విశ్వనాథ్ | నెక్స్ట్‌నువ్వే |
| రామకృష్ణ | మాతంగి |
| కళామందిర్ | హలో |
| వెంకటేశ్వర | అదిరింది |
| సిటి సెంటర్‌స్క్రీన్-1 | జూమాంజి 3డి తెలుగు |
| సిటి సెంటర్‌స్క్రీన్-2 | 2 కంట్రీస్ |

### యడ్లపాడులో..

| | |
|---|---|
| జయలక్ష్మి మూవీల్యాండ్ | ఒక్కక్షణం |